# నిశ్చయబుద్ధి యొక్క గుర్తులు - నిశ్చిత విజయీ మరియు సదా నిశ్చింతాస్థితి యొక్క అనుభవం ... 9-1-95

ఈరోజు పిల్లలందరి యొక్క రక్షకుడు మరియు శిక్షకుడు అయిన బాప్‌దాదా తన బ్రాహ్మణ పిల్లలందరి పునాదిని చూస్తున్నారు. ఇది అందరికీ తెలుసు కదా - వర్తమాన శ్రేష్టజీవితానికి పునాది నిశ్చయం. ఎంతగా నిశ్చయం అనే పునాది గట్టిగా ఉంటుందో అంతగా ఆది నుండి అంతిమం వరకు సహజయోగి, నిర్మల స్వభావం,శుభభావన యొక్క వృత్తి మరియు ఆత్మిక దృష్టి సదా స్వతహాగా అనుభవం అవుతాయి. ప్రతి సమయం నడవడిక, ముఖం ద్వారా వాటి మెరుపు అనుభవం అవుతుంది. ఎందుకంటే బ్రాహ్మణ జీవితంలో నేను ఇది, బాబా ఇది అని కేవలం తెలుసుకోవటం కాదు కానీ తెలుసుకోవటం అంటే ఏది తెలుసుకున్నారో దానిని అంగీకరించాలి మరియు నడవాలి.

బాప్‌దాదా చూస్తున్నారు- బ్రాహ్మణ పిల్లలుగా పిలవబడుతున్న వారు మేము నిశ్చయబుద్ధి ఆత్మలం అని నషాగా చెప్తున్నారు.బాప్‌దాదా నిశ్చయబుద్ధి పిల్లలందరినీ అడుగుతున్నారు - మీరందరు అంటారు కదా నిశ్చయబుద్ధి విజయంతి అని అది కూడా మీలో పక్కాగా ఉందా? ఒకొక్కసారి విజయం, ఒకొక్కసారి ఓటమి అలా ఎందుకు జరుగుతుంది?ఎప్పుడైనా అప్పుడప్పుడు అలజడి జరిగిన సమయంలో నిశ్చయం ఉండటంలేదా? ఎందుకంటే నిశ్చయబుద్ధికి గుర్తు - విజయీ, అయితే సదా విజయీగా ఉంటున్నారా? లేక ఒకొక్కసారి విజయీగా, ఒకొక్కసారి కొంచెం అలజడి ఉంటుందా? కొంచెం కొంచెం ఉంటుందా? ఇప్పుడు అవును అనటంలేదు. కానీ ఆ సమయంలో ఏమి అవుతుంది? నిశ్చయం సమాప్తి అయిపోతుందా? సదా నిశ్చయబుద్ధియేనా లేక సదా విజయీనా? లేక మధ్యమధ్యలో గుటకలు మ్రింగుతున్నారా, లొంగుపాటు అయిపోతున్నారా? నిశ్చయం యొక్క పునాది నాలుగు వైపులా గట్టిగా ఉందా లేదా అప్పుడప్పుడు ఒకవైపు, అప్పుడప్పుడు రెండు వైపులా ఢీలా అయిపోతుందా? ఏదైనా వస్తువుని గట్టిగా చేయాలంటే నాలుగు వైపులా బిగిస్తారు కదా! ఒకవేళ ఒక వైపు అయినా కానీ కొంచెంగా అలజడి ఉంటే అది పక్కాగా ఉంటుందా? కదులుతుంది కదా? అయితే నాలుగువైపుల నిశ్చయం గురించి తెలుసా? నాలుగు రకాలైన నిశ్చయం అంటే బాబాపై, స్వయంపై, డ్రామాపై మరియు బ్రాహ్మణ పరివారంపై - ఇలా నాలుగువైపుల నిశ్చయాన్ని తెలుసుకోవటం కాదు అంగీకరించి నడవాలి. ఒకవేళ తెలుసుకుంటున్నారు కానీ నడవకపోతే విజయం అలజడి అవుతుంది. విజయం అలజడిగా ఉన్నప్పుడు నలువైపులలో ఏ వైపు అలజడి ఉంది? అని పరిశీలించుకోవాలి. బాప్‌దాదా చూస్తున్నారు - కొంతమంది పిల్లలకు బాబాపై పూర్తి నిశ్చయం ఉంది, దీనిలో పాస్ అయ్యారు కానీ స్వయంపై నిశ్చయంలో తేడా వస్తుంది. తెలుసుకుంటున్నారు కూడా, అంటున్నారు కూడా నేను ఇది, నేను అది అని, కానీ ఏదైతే తెలుసుకున్నారో, అంగీకరించారో దానిని స్వరూపంలో, నడవడికలో, కర్మలోకి తీసుకురావాలి. దానిలో తేడా వచ్చేస్తుంది. ఒకవైపు ఆలోచిస్తున్నారు నేను మాస్టర్ సర్వశక్తివాన్‌ని, విశ్వ కళ్యాణకారిని అని మరలా రెండవ వైపు చిన్న పరిస్థితులపై కూడా విజయం పొందలేకపోతున్నారు. మాస్టర్ సర్వశక్తివంతులే కానీ ఈ పరిస్థితి ఇంత పెద్దది, ఈ విషయం ఇలాంటిది అని అంటున్నారు. అయితే ఇది నిశ్చయమా అయ్యిందా లేక

Created by Universal Document Converter

కేవలం తెలుసుకుని అంగీకరించి నడవటం లేదా? అంటారు లేదా ఆలోచిస్తారు మేము విశ్వ కళ్యాణకారులం అని కానీ విశ్వాన్ని వదిలివేయండి స్వకళ్యాణంలోనే బలహీనంగా ఉంటున్నారు ఆ సమయంలో మీరు స్వయాన్ని పరివర్తన చేసుకునే స్వకళ్యాణులు కాదా అని ప్రశ్నిస్తే ఏమి జవాబిస్తారు? విశ్వకళ్యాణకారులమే కానీ స్వకళ్యాణ చాలా కష్టం. ఈ విషయం మారటం చాలా కష్టం అంటారు. అటువంటి వారిని ఏమంటారు? విశ్వకళ్యాణకారి అంటారా లేక బలహీనులు అంటారా? అందువలన స్వయంలో కూడా పరిస్థితి ప్రమాణంగా, సమయ ప్రమాణంగా, సంబంధ సంపర్కాలు ప్రమాణంగా నిశ్చయం అనేది స్వరూపంలోకి రావాలి. అటువంటి నిశ్చయబుద్ధి పిల్లలకి విజయం లభించే ఉంది. నేను శ్రేష్ఠ ఆత్మను అని పక్కాగా ఉంది కదా? లేక ఈ పాఠం కూడా రాలేదా? పక్కా అయ్యిందా? మంచిది. ప్రపంచంలోని వైజ్ఞానికులు ఎవరైనా కానీ మిమ్మల్ని కదవడానికి ప్రయత్నించి మీరు ఆత్మ కాదు; శరీరం అంటే అంగీకరిస్తారా లేక వారిని అంగీకరింపచేస్తారా? ఎలాగైతే నేను శరీరం కాదు ఆత్మని అని పక్కా అయిపోయిందో అలాగే నేను ఎటువంటి ఆత్మని అని ఇది కూడా పక్కాగా ఉండాలి. అటువంటి నిశ్చయబుద్ధి ఆత్మలకు విజయం కూడా నిశ్చయం అయిపోయింది. ఓటమి అసంభవం, విజయం నిశ్చితం. ఎప్పుడైనా కానీ ఏ రకమైన విషయం ఎదురుగా వచ్చినా కానీ ఇవి అంతిమం వరకు వస్తాయి ఇది నిశ్చితం అయిపోయింది అనుకుంటారు కానీ వాటిలో విజయీగా అయ్యేటందుకు ఒకే సమయంలో నలువైపుల నిశ్చయం సమానంగా ఉండాలి. మూడువైపుల సమానంగా ఉండి ఒకవైపు సరిగా లేకపోతే విజయం నిశ్చితం కాదు. కానీ శ్రమతో విజయం పొందుతారు. విజయం నిశ్చితం అయిపోయిన వారు శ్రమ చేయనక్కరలేదు.

కొంతమంది ఒకొక్కసారి అంటున్నారు బాప్‌దాదా అయితే చాలా మంచివారు, ఇదైతే పక్కాగా ఉంది – బాబా మా తండ్రి, మేము పిల్లలం మాకు బాబాతోనే సంబంధం ఉంది కానీ దైవీ పరివారంతో గొడవలు వస్తున్నాయి కనుక దానిలో నిశ్చయం అలజడి అవుతుంది అందువలన పరివారాన్ని వదిలేస్తున్నాం, తేలిక అయిపోతున్నాం అని అంటే ఒకవైపు బలహీనం అయిపోయినట్లే కదా! పరివారం లేకుండా మాలలోకి ఎలా వస్తారు? రావాలా? వద్దా? మాలలోకి రావాలా? అందరూ రావాలా? 108 లేదా 16108లోకి రావాలి. 108లోకి రావాలి కానీ ఇక్కడ కూర్చున్న వారు మూడు వేల మంది. అయితే మూడు వేలమందిలో ఎవరెవరు 108లోకి వస్తారు? అందరూ వస్తారా? అయితే మాల యొక్క నెంబర్ పెరిగిపోతుంది. మాల ఎప్పుడు తయారవుతుంది? పూస, పూసతో కలిసినప్పుడే ఒకే దారంలో గ్రుచ్చబడి ఉంటాయి. వేర్వేరు దారంలో వేర్వేరు పూసలుగా ఉంటే దానిని మాల అనరు. పరివారం అంతా కలిసి మాల అవుతుంది, పరివారాన్ని వదిలేసి మిగిలిన మూడు నిశ్చయాలు పక్కాగా ఉంటే విజయం నిశ్చితం కాదు. పరివారం యొక్క గొడవలు నుండి వేరుగా బాబా తోడుగా ఉంటే అవుతుందా? అవ్వదా? పని అయితే బాబాతో ఉందా లేదా అక్కయ్యలు, అన్నయ్యలతో ఉందా? బాబాతో పని ఉంది, వారసత్వం కూడా బాబా నుండే లభిస్తుంది. అన్నయ్యలు, అక్కయ్యల ద్వారా ఏమి లభిస్తుంది? అనుకుంటారు కానీ బ్రాహ్మణ జీవితంలో అతీతస్థితి ఏమిటంటే ధర్మం మరియు రాజ్యం రెండూ స్థాపన అవుతున్నాయి. కేవలం ధర్మమే కాదు. దర్మపితలు అయితే కేవలం ధర్మాన్ని స్థాపన చేస్తారు కానీ బాబా యొక్క విశేషత – ధర్మం మరియు రాజ్యం యొక్క స్థాపన చేయటం అందువలనే మీరు [illegible] అని

Created by Universal Document Converter

అంటారు. అయితే రాజ్యంలో ఒకే రాజు ఏమి చేస్తాడు? చాలామంచి కిరీటం, సింహాసనం ఉన్నా కానీ ఏం చేస్తాడు? రాజధాని కావాలి కదా! అయితే రాజధాని అంటే బ్రాహ్మణ పరివారమే రాజపరివారం. బ్రాహ్మణ పరివారంలో ప్రతి పరిస్థితిలో నిశ్చయబుద్ధిగా ఉండటం అంటే రాజ్యభాగ్యంలో కూడా సదా రాజ్యాధికారిగా అవ్వటం. అందువలన పరివారంతో లేకపోయినా ఏమీ పర్వాలేదు. పరివారం నుండి ఏమీ రాదు, బాబా నుండి వస్తుంది అని భావించకూడదు. డ్రామా మర్చిపోతే బాబా జ్ఞాపకం ఉంటారు కదా! కానీ ఏ బలహీనత అయినా ఒకే సమయంలో ఉంటుంది, స్వస్థితి అంటే స్వ నిశ్చయం ఒకవేళ బలహీనంగా ఉంటే విజయం నిశ్చితం అవ్వటానికి బదులు అలజడి అవుతుంది.

బాప్‌దాదా నిశ్చయం యొక్క పునాదిని పరిశీలిస్తున్నారు. ఏమి చూశారు? సదా నాలుగు రకాలైన నిశ్చయం ఒకే సమయంలో వెనువెంట ఉండటం లేదు. ఒకొక్కసారి ఉంటుంది; ఒకొక్కసారి కదులుతుంది. అందువలన సదా విజయం యొక్క అనుభవాన్ని చేసుకోలేకపోతున్నారు. మరలా ఆలోచిస్తున్నారు ఇది అవ్వాలి కానీ ఎందుకు అవ్వలేదో తెలియదు అని. చాలా శ్రమ చేశాను, చాలా బాగా ఆలోచించాను .... కానీ ఆలోచించటం మరియు చేయటం ఈ రెండింటిలో తేడా వచ్చేస్తుంది. దీని అర్ధం ఏమిటంటే నలువైపుల నిశ్చయం గట్టిగా లేదు. కానీ నవ్వు వచ్చే విషయం ఏమిటంటే డ్రామా, డ్రామా అని అంటున్నారు. డ్రామాయే, డ్రామాయే..... కానీ మరలా మంచిగా కదులుతున్నారు. ఒకొక్కసారి సంకల్పంలో కదులుతున్నారు, ఒకొక్కసారి మాట వరకు కదులుతున్నారు, ఒకొక్కసారి కర్మ వరకు కూడా వచ్చేస్తుంది. ఆ సమయంలో ఏమి అనిపిస్తుంది? ఆ దృశ్యం ఎదురుగా తెచ్చుకోండి. డ్రామా, డ్రామా అని అంటున్నారు కదులుతూ ఊగుతూ ఉంటున్నారు. నిశ్చయబుద్ధి ఆత్మల గుర్తు ఏమి చెప్పాను? విజయం అనేది నిశ్చితం. ఒకవేళ విధి సరిగ్గా ఉంటే సిద్ధి లభించకపోవటం అనేది ఉండదు. ఎప్పుడైనా ఏ విషయంలోనైనా విజయం లభించడం లేదు అంటే నిశ్చయంలో లోపం ఉన్నట్లు భావించండి. నలువైపుల పరిశీలించుకోండి. ఒకవైపు కాదు. నిశ్చయబుద్ధికి గుర్తు విజయం ఎలా అయితే నిశ్చితం అయిపోయిందో అలాగే నిశ్చింతగా కూడా ఉంటారు.

ఏ వ్యర్ధచింతన రాదు. శుభచింతన తప్ప వ్యర్ధం యొక్క నామరూపాలు ఉండవు. వ్యర్ధం వచ్చింది, పోగొట్టుకున్నాను... ఇలా ఉండరు. నిశ్చయబుద్ధి ఆత్మల ముందుకు వ్యర్ధం రాలేదు. ఎందుకంటే వ్యర్ధం అంటే ఏమిటి? ఎందుకు? ఎలాగ..... ఇదే వ్యర్ధం కదా! డ్రామా రహస్యం తెలిసినవారు, సృష్టి యొక్క ఆది, మధ్య, అంత్యాలు తెలిసినవారు చిన్న విషయం యొక్క ఆది, మధ్య, అంత్యాలను తెలుసుకోలేరా? తెలుసుకోని కారణంగానే ఎందుకు, ఏమిటి, ఎలా, ఇలా అనే వ్యర్ధ సంకల్పాలు వస్తున్నాయి. ఒకవేళ డ్రామాపై అంచంచల నిశ్చయం, నాలెడ్జ్‌ఫుల్‌గా (జ్ఞానస్వరూపంగా), పవర్‌ఫుల్‌గా (శక్తిశాలిగా) ఉంటే మిమ్మల్ని కదపడానికి వ్యర్ధ సంకల్పాలకు ధైర్యం చాలదు. ఒకవేళ చలింపచేస్తే మాత్రం ఏమి అయిపోయిందో తెలియదు అని ఆలోచిస్తారు. బాప్‌దాదా నవ్వుతున్నారు. డ్రామా యొక్క ఆది, మధ్య, అంత్యాలు తెలుసుకున్నారు, మీ యొక్క 84 జన్మల గురించి తెలుసుకున్నారు కానీ ఈ చిన్న విషయం గురించి తెలుసుకోలేకపోతున్నారు అని. చాలా తెలివైన వారు కూడా ప్రతి సమయం తెలివి చూపిస్తారు కదా! కల్పవృక్షం యొక్క ప్రతి ఆకు గురించి తెలుసా లేక తెలియదా? అందరు వృక్షం యొక్క పునాది దగ్గర కూర్చున్నారా? లేక

Created by Universal Document Converter

7,8 మందే కూర్చున్నారా? మూలం దగ్గర కూర్చుని వృక్షం గురించి తెలుసుకుంటున్నారా? ఆకు, ఆకు గురించి తెలుసా లేదా ఇది ఎలాగో తెలియదు అంటారా? నిశ్చయానికి గుర్తు నిశ్చింతా స్థితిని అనుభవం చేసుకోండి. అవుతుందో, అవ్వదో, ఏమౌతుందో, చేయటం అయితే చేస్తున్నాము, ఏమౌతుందో చూడాలి అని అంటున్నారు. దీనిని నిశ్చింత అనరు. బాబా ముందు కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. " బాబా నీవు సహాయకారివి కదా, నీవు రక్షకుడివి కదా, నీవు ఇది కదా? అది కదా....అంటూ ఫిర్యాదులు చేయటం అంటే అధికారాన్ని పోగొట్టుకోవడం. అధికారి ఎప్పుడూ ఫిర్యాదు చేయరు. ఇది చేసి పెట్టు, ఇది అవుతుంది కదా! అని. నిశ్చయబుద్ధి అంటే నిశ్చింత. ఈ ప్రత్యక్ష గుర్తులను మీలో పరిశీలించుకోండి. మేము నిశ్చయబుద్ధి ఆత్మలమే అని సోమరిగా ఉండవద్దు. ఏ నిశ్చయం బలహీనంగా ఉందో పరిశీలించుకోండి మరియు పరివర్తన చేసుకోండి. కేవలం పరిశీలించుకోవడమే కాదు. బాప్‌దాదా చెప్పారు కదా! చెకర్‌గా అవ్వటంతో (పరిశీలించు కునేవారు)పాటు మేకర్‌గా (తయారయ్యేవారు)అవ్వండి. కేవలం పరిశీలించుకునే వారిగా కాదు. పరిశీలించుకోవడం అంటే సెకనులో పరివర్తన అవ్వటం; పరిశీలించుకుని పరివర్తన కాకపోతే ఏమౌతుంది? చాలా సమయం నుండి స్వయంలో మనస్సుని బలహీనంగా చేసుకునే సంస్కారం పక్కా అయిపోతుంది. చాలా కాలం యొక్క సంస్కారమే అంతిమంలో కూడా తప్పకుండా ఎదుర్కొంటుంది. కొందరు ఆలోచిస్తారు అలాకాదు అంతిమంలో నేను బాబాని తప్ప ఇంకేమీ జ్ఞాపకం చేయను అని. కానీ అలా జరుగదు. చాలా కాలం యొక్క అభ్యాసం కావాలి. లేకపోతే ఒక్క సెకను శివబాబా, శివబాబా అనుకుంటారు మరలా ఇంకొక సెకను మాయ అంటుంది, అది కాదు నీలో శక్తి లేదు, నువ్వు బలహీనుడివి అని ఇలా యుద్ధం నడుస్తూ ఉంటుంది. అంతిమంలో మనం ఎలా ఉండాలి అని బ్రాహ్మణ జీవితం యొక్క లక్ష్యం ఉంది కదా అది మీకు తెలుసు కదా? అంతిమకాలం గురించి వర్ణన చేస్తారు కదా అది నిశ్చింతగా ఉన్నప్పుడే సహజం అవుతుంది. లేకపోతే ఈ వ్యర్ధసంకల్పాలే భూతాల రూపంలో, యమదూతల రూపంలో వస్తాయి. ఇక ఏ యమదూతలు రారు. యమదూతలు ఏం చేస్తాయి? భయపెడతాయి. మిగిలిన వారు విమానాలలో వెళ్ళిపోతారు అంటే ఎగిరేకళతో దాటి వెళ్ళిపోతారు. అంతే కానీ విమానాలు ఏమీ ఉండవు. అది ఎగిరేకళ యొక్క అనుభవం. అందువలన ఏమి చేయాలి? మొదటి నుండే పరిశీలించుకుని పరివర్తన చేసుకుంటారా లేక కేవలం పరివర్తన చేసుకుంటారా? రెండూ చేస్తారా? ఎప్పటి వరకు చేస్తారు? చేస్తాం అని చెప్పి బాప్‌దాదాని సంతోషపెడుతున్నారు. ఇప్పుడు కూడా చూడండి. మధువనం వారు ప్రతిజ్ఞ చేశారు కదా అది కేవలం కాగితం వరకే ఉందా లేక జీవితం వరకు ఉందా?

ఈరోజు మధువన నివాసీల యొక్క టర్న్. మధువనం వారితో బాప్‌దాదాకి విశేష స్నేహం. అందరితోనూ ఉంటుంది కానీ మధువనం వారితో కొంచెం విశేషంగాఉంటుంది. ఎందుకంటే నిమిత్తమైనవారు కదా! మీరు వచ్చారంటే మర్యాద చేస్తున్నారు కదా! మర్యాద చేయటంలో మధువనం వారు పాస్ అయ్యారు కదా! అతిథులను గౌరవించటమే మహోన్నత. ఎవరికైతే అతిథులను గౌరవించటం వస్తుందో వారు మహాన్‌గా అవుతారు. కేవలం తినటం, త్రాగటం విషయంలో కాదు మనస్సు యొక్క స్నేహంతో అతిథులను గౌరవించాలి అది అన్నిటికంటే శ్రేష్ఠమైనది. ఎన్ని విహారయాత్రలు చేసినా మనసు యొక్క స్నేహం లభించకపోతే ఏమీ లభించలేదు అంటారు. అయితే మధువనం వారు మనస్పూర్వక స్నేహంతో అతిథులను గౌరవిస్తారు. చేస్తారు కదా? లేక

Created by Universal Document Converter

ఏమైనా అలజడి చేసి బాబా ఇలాగే చెప్పారు అని అంటారా? అలా చేయకూడదు. స్నేహ సాగరుని పిల్లలు కదా అంతే కానీ చిన్న బిందె స్నేహం గలవారి పిల్లలు కాదు కదా! సాగరుని పిల్లలు ఎప్పటివరకు స్నేహం ఇస్తాం, ఎంతవరకూ ఇస్తాం .... అని అనకూడదు. చిన్న బిందె కాదు, సాగరుని పిల్లలు కనుక బేహద్.

అందరి దగ్గర స్నేహం యొక్క స్టాక్ ఉందా? మాతల దగ్గర, కుమారీల దగ్గర, పాండవుల దగ్గర కూడా ఉంది కదా! సాగరంగా ఉ ఉందా లేదా కొంచెమే ఉందా? సాగరమేనా? మంచిది. ఎప్పుడు కోపంలోకి రావటం లేదు కదా? స్నేహ సాగరులు అయితే క్రోధం ఎక్కడి నుండి వస్తుంది? ఇతరుల యొక్క సంస్కారాలను తెలుసుకుని సంతృప్తి చేస్తున్నారు కదా! వారు తప్పు అయినా కానీ మీరు జ్ఞానసాగరులు కదా వీరు ఏమిటి? అనేది మీకు తెలుసు కదా అయినా కానీ ఆ సమయంలో వీరు ఇలా చేసారు కదా అందువలనే నేను చేశాను అని అంటున్నారు. తప్పు చేసిన వారితో కలిసి మరలా తప్పు చేస్తే ఇక ఏమి అద్భుతం చేసినట్లు? వారు తప్పు చేసారు మరియు మీరు దానికి బదులు తప్పే ఇచ్చారు. కొంతమంది అంటారు కదా ఒకసారి కోప్పడితే ఏమీ అవ్వదు, మాటిమాటికి కోప్పడతామా ఏమిటి! అని. వారి స్వభావమే క్రోధం అయితే వారు కోపంలోకి రాకపోతే ఇంకేమి చేస్తారు? వారి పని కోప్పడటం మరియు మీ పని స్నేహం ఇవ్వటమా లేదా కోప్పడటమా? వారు 10 సార్లు కోపంలోకి వస్తే మీరు ఒకసారే జవాబు ఇస్తారు కదా? ఇవ్వకపోతే అప్పుడు వారు 20 సార్లు కోపంలోకి వస్తారు.అప్పుడేమి చేస్తారు? అంత సహనశక్తి ఉందా? లేదా వారు 10 సార్లు చేస్తే మీరు సగం చేసినా పర్వాలేదా? వారు అసత్యం మాట్లాడారు మీరు కోపంలోకి వచ్చారు ఇది బావుంటుందా? రెండూ ఒకటి అయిపోయినట్లే కదా! మరలా చాలా గొప్పగా అంటారు, వారు అసత్యం మాట్లాడారు కదా అందువలన కోపం వచ్చింది అని వారు అసత్యం మాట్లాడటం మంచిది కాదు, మీరు కోపంలోకి రావటం మంచిదా? మీరు స్నేహసాగరుని మాస్టర్ స్నేహసాగరులు. స్నేహసాగరుల నయనాలు, వృత్తి, దృష్టిలో కొంచెం కూడా వేరే భావం రాదు. కొంచెం కొంచెం ఆవేశం వచ్చేసింది అంటే స్నేహ సాగరులు అంటారా? లేక చిన్న పాత్రనిండుగా(లోటా) స్నేహం ఉన్నట్లా?ఏది ఏమైపోయినా మొత్తం ప్రపంచం క్రోధం చేసినా కానీ మాస్టర్ స్నేహసాగరులు ప్రపంచం గురించి చింతించరు. నిశ్చింతా చక్రవర్తులుగా ఉంటారు. ఏ చింత ఉండదు. దేని గురించి చింత ఉండేదో అది పొందేశారు. పొందారు కదా? ఇప్పుడు ఈ వ్యర్థ విషయాలతో నిశ్చింతా చక్రవర్తులుగా ఉండాలి. పరిశీలన యొక్క చింత చేయండి. పరివర్తన యొక్క చింత చేయండి. కానీ వ్యర్థంలో నిశ్చింతగా ఉండండి. చేయగలరా లేక వెళ్ళిన తర్వాత కొంచెంగా పిల్లలపై, మనవలపై క్రోధం చేస్తారా, కొంచెం పైకి క్రిందకి అవుతారా? స్నేహానికి బదులు వేరే భావన కూడా వచ్చేస్తుందా? ఆఫీస్‌కి వెళ్ళినప్పుడు, వ్యాపారంలోకి వెళ్ళినపుడు, నౌకర్లు ఎలా ఉన్నా, వాయుమండలం ఎలా ఉన్నా కానీ వ్యర్థంతో నిశ్చింతా చక్రవర్తిగా ఉండాలి. సమర్థంలో నిశ్చింతగా కాకూడదు. వ్యర్థంతో నిశ్చింతా చక్రవర్తిగా కావాలి. కొందరు దీనిని వ్యతిరేకంగా తీసుకుని మర్యాదలలో కూడా – బాబా చెప్పారు కదా, నిశ్చింతా చక్రవర్తిగా అవ్వమని అని అంటారు. కానీ మర్యాదలలో నిశ్చింతా చక్రవర్తిగా కాకూడదు. మీ బిరుదు ఏమిటి? మర్యాదా పురుషోత్తములు ఈ మర్యాదలే బ్రాహ్మణ జీవితం యొక్క అడుగులు. అడుగుపై అడుగు వేయకపోతే గమ్యం ఎలా లభిస్తుంది? బ్రహ్మాబాబా అడుగుపై అడుగు వేయండి. ఈ మర్యాదలే

Created by Universal Document Converter

అడుగులు. ఈ అడుగుకి పైకి కిందకి అయితే గమ్యం నుండి దూరం అయిపోతారు. మరలా శ్రమ చేయాల్సి వస్తుంది. బాప్‌దాదాకి పిల్లల శ్రమ మంచిగా అనిపించదు. సహజయోగి అని అంటూ శ్రమ చేస్తున్నారు. అలా అయితే బాగా అనిపిస్తుందా? అందరూ మంచిగా ఉన్నారా? మూలగా కూర్చున్న వారు బాప్‌దాదా చూడనే చూడలేదు అని అనుకుంటున్నారా? మూలగా చలిలో వేడిగా కూర్చున్నారు కదా! (బాప్‌దాదా డ్రిల్ చేయించారు).

ఎవరెడియేనా? ఇప్పుడిప్పుడే బాప్‌దాదా అందరు కలిసి వెళ్ళిపోదాము అని అంటే వచ్చేస్తారా? మేం వెళ్తున్నాం అని ఫోన్ లేదా టెలిగ్రామ్ ఇవ్వాలి అని అనుకుంటున్నారా? టెలిఫోన్ లైన్ కలవదు. మీ ఇంట్లో వాళ్ళు ఎక్కడికి వెళ్ళిపోయారో అనుకుంటే ఏం చేస్తారు? అసలు అయితే మంచిదే కదా? సెకనులో ఆత్మ వెళ్ళిపోతుంది లేదా ఈ సబ్జక్టులో బలహీనం అని జ్ఞాపకం వస్తుందా? వస్తువులు అన్నీ సర్దేసి వచ్చేస్తాం అని వస్తువులు జ్ఞాపకం వస్తాయా? లేక మేము వెళ్ళిపోతున్నాం అని చెప్పేసి వస్తాం అనే ఆలోచన రాదు కదా? అందరు బంధనముక్తులుగా అవుతారా! అందువలనే ఇప్పటి నుండి పరిశీలించుకోండి. ఏదైనా బంగారపు, వెండి దారాలు మిగిలి ఉన్నాయా? అని. ఇనుపవి అయితే లావుగా ఉండి కనిపిస్తాయి కానీ బంగారంతో, వెండితో ఉన్నవి ఆకర్షితం చేస్తాయి. ఎవరెడీ అంటే ఆజ్ఞ ఇవ్వగానే వెళ్ళిపోవాలి. అంతగా నాది అనే భావన నుండి ముక్తులేనా? అన్నిటికంటే పెద్ద నాది అనే భావన విన్పించాను కదా – దేహభ్రాంతితో పాటూ దేహాభిమానం యొక్క బంగారపు, వెండి దారాలు చాలా ఉన్నాయి అందువలన సూక్ష్మ బుద్ధితో, స్థూలబుద్ధితో కాదు నాది అంటూ ఏమీ లేదు, ఏమీ లేదు అని కాదు. లోతైనబుద్ధితో పరిశీలించుకోండి. ఏదైనా అల్పకాలిక నషా దారంగా అయ్యి ఆపటానికి నిమిత్తం కావటం లేదు కదా? అని. అనుసరించటంలో సదా బ్రహ్మాబాబాని అనుసరించండి. సర్వుల పట్ల గుణ గ్రాహకులుగా అవ్వటం వేరే విషయం కానీ అనుసరించటంలో తండ్రిని అనుసరించాలి. కొందరు అన్నయ్యలను, అక్కయ్యలను అనుసరించాలి అని అనుకుంటున్నారు. కానీ వారు కూడా ఎవరిని అనుసరిస్తున్నారు? వారు బ్రహ్మాబాబాని అనుసరిస్తారు. మరలా మీరు వారిని అనుసరిస్తున్నారు. డైరెక్ట్‌గా ఎందుకు అనుసరించటంలేదు? అందరూ బ్రహ్మాకుమారులు కదా? లేక ఫలానా అక్కయ్య కుమారులు లేదా అన్నయ్య కుమారులా? కాదు కదా! తండ్రి ఎవరు? బ్రహ్మా కదా తండ్రిని అనుసరించండి అని అంటారా లేదా అన్నయ్యలను, అక్కయ్యలను అనుసరించమని చెప్పారా? అందరిలో విశేషతలను చూడండి కానీ అనుసరించటంలో తండ్రిని అనుసరించండి. గౌరవం ఉంచుకోండి. కానీ దారి చూపే వారు బాబా ఒక్కరే. అన్నయ్య, అక్కయ్య ఎవరూ దారి చూపేవారు అవ్వరు. దారి చూపేవారు ఒక్కరే. మరియు సాకారఉదాహరణ బ్రహ్మాబాబా, అంతే. తండ్రిని అనుసరిస్తున్నారా లేక బ్రహ్మాబాబాని చూడలేదు కదా అని ఆలోచిస్తున్నారా, బ్రహ్మా బాబాని చూడలేదు. తెలియదు అయితే ఎలా అనుసరించాలి? అనుసరించటం అంటే అడుగుపై అడుగు వేయటం అది అయితే తెలుసు కదా లేక తెలియదా? బ్రహ్మాబాబా మాకు తెలియదు, చూడలేదు, టీచర్స్‌ని అయితే చూశాం, అన్నయ్యలు, అక్కయ్యలని చూసాం, బాబాని అయితే చూడలేదు అని ఆలోచించటం లేదు కదా? ఎవరు నిమిత్తం అయినా కానీ నిమిత్తంగా చేసినది ఎవరు? మీకు మీరే నిమిత్తంగా కాలేదు కదా? బాబా చేశారు కదా? అంటే బాబా స్మృతి వస్తుంది కదా? మంచిది. అందరు బాగా సెట్ అయ్యారు కదా! నిద్రపోవటంలో, తినటంలో మంచిగా ఉంచు? లేదు బాగా మూలగా

Created by Universal Document Converter

పంపించేసారు అనుకుంటున్నారా? భక్తిమార్గంలో యాత్రలలో ఎంత దూరం నడుస్తారు కానీ మీకైతే దూరంగా ఉన్నా కూడా తీసుకువెళ్ళడానికి బస్సు వస్తుంది. విశ్రాంతిగా వస్తున్నారు కదా? మరియు బ్రహ్మాబాబా ఉన్నప్పుడు అయితే ఈ కోచ్‌లు, కుర్చీలు లేవు కానీ ఇప్పుడు కోచ్‌లు, కుర్చీలు ఉన్నాయి. ఎంత విశ్రాంతిగా కూర్చున్నారు! బాప్‌దాదాకి కూడా తెలుసు పాత శరీరం కనుక పాత శరీరాలకు సాధనాలు కావాలి అని. కానీ ఈ అభ్యాసం తప్పకుండా చేయండి- ఏ సమయంలో అయినా సాధనాలు లేకపోయినా సాధనలో విఘ్నం రాకూడదు. ఏది లభిస్తే అది మంచిది. కుర్చీ దొరికినా మంచిదే, నేల లభించినా మంచిదే. అందరు విశ్రాంతిగా ఉన్నారా లేదా మంచాలు కావాలా? ఇంటి వద్ద అయితే మంచాలపై నిద్రపోతారు కదా ఇక్కడ కూడా మంచాలు దొరికితే ఏముంటుంది! మార్పు కావాలి కదా! మార్పు కోసం ఎంతగా ఖర్చు చేసి వెళ్తారు! అక్కడ మంచాలపై పడుకుంటారు, ఇక్కడ పట్టాపై పడుకుంటున్నారు అంటే మార్పు వచ్చింది కదా! ఇదైతే చెప్పాను కదా - ఎంతగా సాధనాలు పెరుగుతూ ఉంటాయో అంతగా సంఖ్య డబల్,(రెండు రెట్లు) త్రిబుల్ (మూడు రెట్లు) అవుతుంది అని. ఇదైతే నడుస్తూనే ఉంటుంది. ఇప్పుడు జ్ఞానసరోవరం తయారుచేస్తున్నారు మరలా సంవత్సరం జ్ఞానసరోవరం చిన్నది అయిపోయింది అంటారు. ఇది జరగవలసిందే. ఎందుకంటే సేవ కూడా సమాప్తి చేయాలా లేదా అలా నడుస్తూనే ఉండాలా? సంపన్నం చేసి సమాప్తి చేయాలి. సంపన్నం కూడా ఎప్పుడవుతుందంటే తక్కువలో తక్కువ 9 లక్షల మాలను తయారుచేయండి. మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ నిశ్చయబుద్ధి శ్రేష్ఠాత్మలకు, సదా నిశ్చిత విజయీ ఆత్మలకు, సదా నిశ్చింతా ఆత్మలకు, సదా శ్రేష్ఠవిధి ద్వారా వృద్ధి చేయడానికి నిమిత్తమయ్యే విశేషాత్మలకు, సదా ఒకే బాబా, ఒకే బలం, ఒకే నమ్మకంతో అచంచలంగా,అఢోల్‌గా ఉండే సమీపాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## జ్ఞాన సరోవరం ప్రారంభ శుభ ముహూర్తంలో అవ్యక్త బాప్‌దాదా యొక్క మధుర మహావాక్యాలు (ఉదయం 11.00) .... 18-1-95

ఈ స్నేహసంపన్న రోజున స్నేహసాగరుడైన బాప్‌దాదా తన యొక్క అతి స్నేహి, స్నేహంలో లీనం అయిన లవలీన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. అందరి యొక్క స్నేహ గీతాలు బాప్‌దాదా వింటున్నారు మరియు వింటూ ఉంటారు. బాప్‌దాదా ప్రతి ఒక్కరి యొక్క స్నేహాన్ని చూసి బాబా కూడా పాట పాడుచున్నారు - ఓహో నా స్నేహి పిల్లలు ఓహో అని. పిల్లలు కూడా ఈ సమర్థరోజున సేవని సాకారం చేసారు మరియు చేస్తూ ఉంటారు. బ్రహ్మాబాబా కూడా పిల్లల యొక్క గుణగానం చేస్తున్నారు. కానీ సాకారరూపం కంటే అవ్యక్తరూపంలో ఇంకా సమీపంగా మరియు తోడు యొక్క విశేష అనుభవం చేయిస్తున్నారు. బాబా మాతో లేరు అని పిల్లలకి అనిపిస్తుందా? అనిపిస్తుందా? బాబాతో జన్మ తీసుకున్నారు, సేవాధారిగా, సహయోగి ఉన్నారు మరియు ఇక ముందు కూడా వెంట ఉంటారు మరియు వెంట నడుస్తారు. బ్రహ్మాబాబాకి కూడా ఒంటరిగా ఉండటం ఇష్టం అనిపించటం లేదు. మీకు ఒంటరిగా ఉన్నాం అని అనిపిస్తుందా?

Created by Universal Document Converter

పంపించేసారు అనుకుంటున్నారా? భక్తిమార్గంలో యాత్రలలో ఎంత దూరం నడుస్తారు కానీ మీకైతే దూరంగా ఉన్నా కూడా తీసుకువెళ్ళడానికి బస్సు వస్తుంది. విశ్రాంతిగా వస్తున్నారు కదా? మరియు బ్రహ్మాబాబా ఉన్నప్పుడు అయితే ఈ కోచ్‌లు, కుర్చీలు లేవు కానీ ఇప్పుడు కోచ్‌లు, కుర్చీలు ఉన్నాయి. ఎంత విశ్రాంతిగా కూర్చున్నారు! బాప్‌దాదాకి కూడా తెలుసు పాత శరీరం కనుక పాత శరీరాలకు సాధనాలు కావాలి అని. కానీ ఈ అభ్యాసం తప్పకుండా చేయండి- ఏ సమయంలో అయినా సాధనాలు లేకపోయినా సాధనలో విఘ్నం రాకూడదు. ఏది లభిస్తే అది మంచిది. కుర్చీ దొరికినా మంచిదే, నేల లభించినా మంచిదే. అందరు విశ్రాంతిగా ఉన్నారా లేదా మంచాలు కావాలా? ఇంటి వద్ద అయితే మంచాలపై నిద్రపోతారు కదా ఇక్కడ కూడా మంచాలు దొరికితే ఏముంటుంది! మార్పు కావాలి కదా! మార్పు కోసం ఎంతగా ఖర్చు చేసి వెళ్తారు! అక్కడ మంచాలపై పడుకుంటారు, ఇక్కడ పట్టాపై పడుకుంటున్నారు అంటే మార్పు వచ్చింది కదా! ఇదైతే చెప్పాను కదా - ఎంతగా సాధనాలు పెరుగుతూ ఉంటాయో అంతగా సంఖ్య డబల్,(రెండు రెట్లు) త్రిబుల్ (మూడు రెట్లు) అవుతుంది అని. ఇదైతే నడుస్తూనే ఉంటుంది. ఇప్పుడు జ్ఞానసరోవరం తయారుచేస్తున్నారు మరలా సంవత్సరం జ్ఞానసరోవరం చిన్నది అయిపోయింది అంటారు. ఇది జరగవలసిందే. ఎందుకంటే సేవ కూడా సమాప్తి చేయాలా లేదా అలా నడుస్తూనే ఉండాలా? సంపన్నం చేసి సమాప్తి చేయాలి. సంపన్నం కూడా ఎప్పుడవుతుందంటే తక్కువలో తక్కువ 9 లక్షల మాలను తయారుచేయండి. మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ నిశ్చయబుద్ధి శ్రేష్టాత్మలకు, సదా నిశ్చిత విజయీ ఆత్మలకు, సదా నిశ్చింతా ఆత్మలకు, సదా శ్రేష్టవిధి ద్వారా వృద్ధి చేయడానికి నిమిత్తమయ్యే విశేషాత్మలకు, సదా ఒకే బాబా, ఒకే బలం, ఒకే నమ్మకంలో అచంచలంగా,అఢోల్‌గా ఉండే సమీపాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## జ్ఞాన సరోవరం ప్రారంభ శుభ ముహూర్తంలో అవ్యక్త బాప్‌దాదా యొక్క మధుర మహావాక్యాలు (ఉదయం 11.00) .... 18-1-95

ఈ స్నేహసంపన్న రోజున స్నేహసాగరుడైన బాప్‌దాదా తన యొక్క అతి స్నేహి, స్నేహంలో లీనం అయిన లవలీన పిల్లలను కలచుకునేటందుకు వచ్చారు. అందరి యొక్క స్నేహ గీతాలు బాప్‌దాదా వింటున్నారు మరియు వింటూ ఉంటారు. బాప్‌దాదా ప్రతి ఒక్కరి యొక్క స్నేహాన్ని చూసి బాబా కూడా పాట పాడుచున్నారు - ఓహో నా స్నేహి పిల్లలు ఓహో అని. పిల్లలు కూడా ఈ సమర్థరోజున సేవని సాకారం చేసారు మరియు చేస్తూ ఉంటారు. బ్రహ్మాబాబా కూడా పిల్లల యొక్క గుణగానం చేస్తున్నారు. కానీ సాకారరూపం కంటే అవ్యక్తరూపంలో ఇంకా సమీపంగా మరియు తోడు యొక్క విశేష అనుభవం చేయిస్తున్నారు. బాబా మాతో లేరు అని పిల్లలకి అనిపిస్తుందా? అనిపిస్తుందా? బాబాతో జన్మ తీసుకున్నారు, సేవాధారిగా, సహయోగి ఉన్నారు మరియు ఇక ముందు కూడా వెంట ఉంటారు మరియు వెంట నడుస్తారు. బ్రహ్మాబాబాకి కూడా ఒంటరిగా ఉండటం ఇష్టం అనిపించటం లేదు. మీకు ఒంటరిగా ఉన్నాం అని అనిపిస్తుందా?

Created by Universal Document Converter

వెంటే ఉన్నారు, వెంటే ఉంటారు, వెంటే నడుస్తారు, వెంటే రాజ్యం చేస్తారు. శివబాబాకి అయితే విశ్రాంతి ఇచ్చేస్తారు మరియు మీతో పాటు బ్రహ్మాబాబా కూడా రాజ్యం చేస్తారు. మీ రాజ్యం స్మృతి ఉంది కదా? ఈరోజు సేవాధారులు మరియు రేపు రాజ్యాధికారులు. మీ రాజ్యం ఎదురుగా కనిపిస్తుంది కదా? కనిపిస్తుందా? మీ రాజ్యం యొక్క లేదా స్వర్గం యొక్క స్థానం. స్వర్గం యొక్క దివ్య శరీరం అందరి ఎదురుగా స్పష్టంగా ఉంది కదా! ఈ దివ్య మీ రాజ్యం యొక్క ఆ స్వర్గ స్థానం, స్వర్గం యొక్క దివ్యశరీరరూపీ వస్త్రం అందరి ఎదురుగా స్పష్టంగా ఉంది కదా! కేవలం దానిని ధారణ చేయాలి. ధారణ చేసేసారు. ఇలా అనుభవం అవుతుంది కదా? మీ భవిష్యత్తు స్పష్టంగా ఉంది కదా? ఈరోజు వర్తమానం మరియు రేపు భవిష్యత్తు కూడా వర్తమానం అయిపోతుంది. నిశ్చయం ఉంది కదా! నిశ్చయం ఉందా? పక్కాయేనా? అందరు పాతవారు. పక్కాయైనవారు వచ్చారు కదా! బాప్‌దాదాకి కూడా మరియు విశేషంగా బ్రహ్మాబాబాకి కూడా సంతోషంగా ఉంది, ఒకవైపు ఆది సహయోగి రత్నాలు ఎదురుగా కూర్చున్నారు రెండవవైపు వృద్ధి యొక్క శ్రేష్టరత్నాలు ఎదురుగా ఉన్నారు.అయితే ఈ సంఘటనలో బ్రహ్మాబాబా రెండు రకాలైన రత్నాలను చూసి హర్షిస్తున్నారు. పిల్లలు కూడా ఎంతో ఉత్సాహ, ఉల్లాసాలతో, శరీరం గురించి, సాధనాల గురించి కానీ ఆలోచించకుండా చల్లచల్లని గాలులలో కూడా చేరుకున్నారు. ఈ చల్లని గాలులు కూడా పిల్లలైన మీకు నమస్కారం చేయటానికి వస్తాయి. మీరు రాజ్య సింహాసనంపై కూర్చునప్పుడు వెనుక నుండి ఏం చేస్తారు? వినసకర్రతో విసురుతూ ఉంటారు. అప్పుడు దాని నుండి చల్లచల్లని గాలులు వస్తాయి. అయితే ఈ చల్లని గాలులు కూడా మీకు విసరడానికి వస్తున్నాయి. ఎందుకంటే మీరందరు కూడా ఉన్నతోన్నతమైన విశేష ఆత్మలు. నషా ఉంది కదా? ఈరోజు బ్రహ్మాబాబా విశేషంగా తన జన్మతో మరియు సేవలో సహయోగులు, (సేవకి నిమిత్తం అయిన మొదటి రత్నాలు మరియు జన్మ సమయంలో మొదటి రత్నాలు) ఇద్దరినీ చూస్తూ బాబా హర్షిస్తున్నారు.

మంచిది.ఈ హాలుని కూడా రాజ్యసభలా తయారుచేశారు. (జ్ఞానసరోవరం యొక్క ఆడిటోరియం హాల్) రాజ్యసభ జరుగుతూ ఉంటే గ్యాలరీలో కూర్చుంటారు. గ్యాలరీలోని వారు కూడా బావున్నారు. (హాలులో అన్నయ్యలు అందరు కూర్చున్నారు, మాతలు అందరు బయట కూర్చున్నారు). ఈరోజు మాతలు చేసిన త్యాగానికి భాగ్యం వారికి ఇప్పుడే లభిస్తుంది. మంచిగా తపస్సు చేస్తున్నారు. తపస్యకి ఫలం లభిస్తుంది. చల్లచల్లని గాలులు కూడా వస్తున్నాయి మరియు ఎండ కూడా వస్తుంది.మంచిది.

దీనిని జ్ఞాన సరోవరం అంటారా లేక స్నేహ సరోవరం అంటారా? జ్ఞాన సరోవరంలో స్నేహసరోవరం బావుంది. ఈ జ్ఞానసరోవరం సేవ యొక్క విశేష లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్. ఈ భూమి నుండి అనేక ఆత్మల యొక్క భాగ్యసితార మెరుస్తుంది. అనేకాత్మలు వేరు అయిన తమ తండ్రితో కలుసుకుంటాయి. అనేకాత్మల యొక్క దు:ఖాన్ని దూరం చేసేభూమి. సరోవరంలోకి రాగానే సుఖం యొక్క అలలలో తేలియాడుతున్నట్లు అనుభవం చేసుకుంటారు. ఈ జ్ఞాన సరోవరం ద్వారా మూడు రకాలైన వారు మూడు రకాలైన ప్రాప్తికి అధికారి అవుతారు - కొందరు వారసత్వానికి అధికారులు, కొందరు వరదానాలకు అధికారులు మరికొందరు ఆశీర్వాదాలకి అధికారిగా అవుతారు. మూడు రకాలైన ప్రాప్తికి సంపన్నులుగా చేసే శ్రేష్టసరోవరం ఇది. సాధారణఆత్మలు వస్తాయి

Created by Universal Document Converter

మరియు ఫరిస్తా జీవితాన్ని అనుభవం చేసుకుని వెళ్తాయి. మరియు అనేక బ్రాహ్మణాత్మల తపస్సు యొక్క సూక్ష్మ అనుభూతుల ద్వారా అవ్యక్తపాలన మరియు సూక్ష్మ యోగం యొక్క సహజ అనుభవం మరియు ఇతర ప్రాప్తుల యొక్క లాభం పొందుతారు. కొందరి బ్రాహ్మణాత్మల యొక్క స్వఉన్నతి పట్ల ఉండే శ్రేష్ఠఆశలు పూర్తి అయ్యే సాధనాలు చాలా శ్రేష్టంగా ఉన్నాయి. స్థానం అయితే సాధారణమైనదే కానీ స్థితిని శ్రేష్టంగా అనుభవం చేయిస్తుంది. విధి పూర్వకమైన జ్ఞానాన్ని విశ్వంలో ప్రత్యక్షం చేసే స్థానం మరియు అన్నింటికంటే మొదటి ప్రతిజ్ఞ – తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక. చూడండి డబల్ సంఖ్యలో కలుసుకుంటున్నారు కదా! బయట కూర్చున్నా లేక ఎక్కడ ఉన్నా కానీ డబల్‌సంఖ్యలో ఉన్నారు కదా. అందువలన అన్నింటికంటే ప్రత్యక్షఫలం డబల్‌సంఖ్యలో పిల్లల కలయిక జరుపుకుంటున్నారు. అర్ధమైందా? ఇటువంటి సరోవరంలో సరోవరాన్ని తయారు చేసేవారికి, సహయోగం ఇచ్చేవారికి, సంకల్పంతో ధైర్యాన్ని ఇచ్చేవారికి, దేశ, విదేశాల యొక్క స్నేహ చేతులతో సరోవరాన్ని సంపన్నం చేసినవారికి కోటానుకోట్ల శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఇదే మొదటి స్థానం దీనిలో చిన్న పిల్లల నుండి ఎవరైతే బ్రహ్మాణాత్మలు ఉన్నారో వారందరి యొక్క సహయోగం తనువు, మనసు, ధనాల ద్వారా చేశారు. తనువుతో ఇటుకలు మోయలేదు కానీ తనువుతో తమ సహయోగులను సహయోగిగా చేసారు, ఉల్లాసాన్ని ఇప్పించారు.ఇలా స్నేహం, సహయోగం, శక్తి యొక్క బిందువు,బిందువులతో అలంకరించ బడిన సరోవరం శ్రేష్ఠ సఫలతను అనుభవం చేయిస్తూ ఉంటుంది. కనుక సహయోగులందరికీ, కోనకోనలలోని దేశ విదేశాల వారికి మరియు విశేషంగా ఎవరైతే చల్లచల్లని గాలులలో, వర్షం వస్తున్నా కూడా ధైర్యాన్ని కోల్పోలేదు వారికి విశేషమైన శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఎక్కడ ధైర్యం ఉంటుందో అక్కడ బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల సహాయం ఉంటుంది. బాప్‌దాదాకి తెలుసు పిల్లలకి కొంచెం కష్టం అనిపించినా దానిని ప్రేమతో స్వీకరించారు. ప్రేమలో శ్రమని అనుభవం చేసుకోలేదు. అందువలన బాప్‌దాదా మసాజ్ చేస్తున్నారు మరియు చేస్తూనే ఉంటారు. మంచిది. ఇక్కడ ఇంజనీర్స్ ఎవరైతే ఉన్నారో వారు చేతులు ఎత్తండి! సమయానికి సంపన్నం చేసినందుకు చాలా చాలా అభినందనలు. మీరు కూర్చోవటానికి వీలుగా అయితే తయారు చేసి ఇచ్చారు కదా! బాబా అయితే వచ్చేశారు కదా. ఇదే ప్రతిజ్ఞ కదా. మీరందరూ కూడా వీరికి అభినందనలు ఇస్తున్నారు కదా! హాలుని అలంకిరించినవారు ఎక్కడ ఉన్నారు? (వారు మున్నీ పార్టీ) చూడండి, ఇది స్నేహ సరోవరం కదా అందువలనే కలకత్తా నుండి పువ్వులు వచ్చాయి. (కలకత్తా నుండి చాలా సుందరమైన రంగు,రంగుల పువ్వులు వచ్చాయి వాటితో మొత్తం స్టేజ్ అలంకరించబడి ఉంది) మంచిది. మీ అందరికీ కూడా అభినందనములు మరియు మాతలకి కోటానుకోట్ల శుభకాంక్షలు.

(జాల్ మిస్త్రీ, హాల్‌లో సౌండ్ ఏర్పాటు చేసారు) చూడండి, ఇతను ధైర్యం చేయకపోతే మీరు మురళి వినలేరు. మురళి యొక్క సాధనం అన్నింటికంటే శ్రేష్టమైనది. ఎంత మంచిగా ఏర్పాటు చేసారు! విశ్రాంతిగా వినిపిస్తుంది. బయటికి కూడా వినిపిస్తుంది. ఇది చాలా బాగా ఏర్పాటు చేసారు. ఎవరైతే సేవకు నిమిత్తమయ్యారో ఒక్కొక్క డిపార్ట్‌మెంట్ యొక్క పేరు చెప్పటంలేదు కానీ ప్రతి ఒక్కరు నాకు స్నేహ మరియు సహయోగం యొక్క శుభాకాంక్షలు ఇచ్చారు అని భావించండి. మంచిది, అందరి కంటే మొదటి శుభాకాంక్షలు ఎవరికి ఇవ్వను? దాదీకి. (బాప్‌దాదాకి) బాప్‌దాదా అయితే ఇచ్చేవారు కదా! బాప్‌దాదా సదా అంటారు పిల్లలకు నెంబర్‌వన్

Created by Universal Document Converter

సేవాధారి బాబా అని. బాబా అయితే సదా సేవాధారి కానీ పిల్లలు కూడా సేవలో బాబా కంటే కూడా సహయోగులు. ఒక్కొక్కరి పేరు చెప్పటంలేదు కానీ మనస్సులో ఒక్కొక్కరి పేరు ఉంది మరియు ప్రియస్మృతులు ఇస్తున్నారు. అన్ని డిపార్ట్‌మెంట్స్ వారికి శుభాకాంక్షలు. లైట్ లేకుండా కూడా పని జరగదు, మైక్ లేకుండా కూడా పని జరుగదు. లైట్, మైట్, మైక్ ఏర్పాటు చేసినవారందరికీ శుభాకాంక్షలు.

టీచర్స్ కూడా ఇక్కడ కూర్చున్నారా? మీరు లేకపోతే సెంటర్స్ తెరుచుకోవు. ఒక్కొక్కరు ఎన్ని సెంటర్స్ తెరిచారో చూడండి. ఇక్కడ సేవ యొక్క రాజధాని మరియు అక్కడ రాజ్యం యొక్క రాజధాని అవుతుంది. మంచిది పాండవులు కూడా చూస్తున్నారు. మంచి మంచి పాండవులు అందరూ వచ్చారు. పాండవులు లేకపోయినా కానీ గతి ఉండదు కానీ పాండవులు శక్తులని ముందుంచారు. మీరు ఉంచారా లేక బాబా ఉంచారా? తండ్రిని అనుసరించారు. ఎలాగైనా కానీ మీరందరూ కూడా బాబాకి సమీపంగా కూర్చున్నారు. వీరే సమీపంగా ఉన్నారు అని అనుకోకండి కానీ ఎవరైతే ఎదురుగా ఉన్నారో వారు అతి సమీపంగా ఉన్నారు.

డబల్‌విదేశీయులు కూడా వచ్చారు. వీరు కూడా అద్భుతం చేస్తున్నారు దేశ విదేశాలలో బాబాని ప్రత్యక్షం చేసే సేవ చాలా మంచిగా చేస్తున్నారు. మరియు ఇక ముందు చేస్తారు. మంచిది. బయట కూర్చున్న వారు ఎదురుచూస్తున్నారు. (తర్వాత బాప్‌దాదా జ్ఞానసరోవరం యొక్క విశాలస్టేజ్‌పై నిల్చున్నారు, ఇంజనీర్స్‌తో క్రొవ్వొత్తి వెలిగించారు మరియు ముఖ్య టీచర్స్ మరియు దాదీలతో కలిసి కేక్ కత్తిరించారు. తర్వాత ముఖ్యదాదీలు బాప్‌దాదాతో పాటు హాలుపైకి వచ్చారు. అక్కడ బాప్‌దాదా 2000 కంటే ఎక్కువ సంఖ్యలో కూర్చున్న మాతలకు చేయి ఊపుతూ పలకరించారు మరియు జెండా ఎగురవేశారు తర్వాత మహావాక్యాలను తెలియచేసారు)

బాప్‌దాదా మీ అందరి మనస్సులలో స్నేహం అనే జెండా ఎగరటం చూసి హర్షిస్తున్నారు. ఇది సేవ కోసం మరియు బాబా మరియు పిల్లల మధ్య మనస్సులో స్నేహజెండా ఉంది. ఎలాగైతే జెండా ఆవిష్కరణ చేసేటప్పుడు జెండాని పైకి ఎగురవేస్తారు కదా అలాగే సదా స్నేహంలో ఉన్నతోన్నతంగా ఎగురుతూ ఉండండి. ఈ జెండా కూడా బాబాని ప్రత్యక్షం చేసే జెండా. ఇది వస్త్రపు జెండా కానీ ఈ జెండాలో బాబా వచ్చేశారు అనే మీ అందరి ధ్వని నిండి ఉంది. ఇదే ప్రత్యక్షతా జెండా కోనకోనల్లో ఎగురవేయబడుతుంది. ఇది మీరు చూస్తారు, వింటారు, హర్షితం అవుతారు. ఈరోజు జ్ఞానసరోవరంలో ఈ ప్రత్యక్షతా జెండా ఎగిరింది కానీ రేపు విశ్వంలో ఎగురుతుంది. మీరందరూ తపస్సు చేయాల్సివచ్చింది దానికి శుభాకాంక్షలు కానీ చాలా విశ్రాంతిగా మంచిగా కూర్చున్నారు కానీ చూడటంలో మీకు ఎంత బాగా కనిపిస్తుందో అంతగా లోపల కూర్చున్న వారికి, వెనక వారికి కనిపించటం లేదు. మీరు బయట కూర్చోలేదు కానీ మనసులో ఉన్నారు. అందరు చాలా చాలా అదృష్టవంతులు అందువలన సదా సంతోషాన్ని పంచుతూ ఉండాలి. సంతోషంగా ఉండాలి మరియు సంతోషం పంచి పెడుతూ ఉండాలి. (తర్వాత బాప్‌దాదా నలువైపులా తయారైన భవనాలను చూసారు. తిరిగి హాలులోకి వచ్చి ఇంజనీర్స్ అందరికి తన చేతులతో టోలీ ఇచ్చి వీడ్కోలు ఇచ్చారు).

Created by Universal Document Converter

# బ్రహ్మాబాబా అడుగుపై అడుగు వేసి ఆజ్ఞాకారి మరియు సర్వస్వత్యాగిగా అవ్వండి ....... 19-1-95

ఈరోజు బేహద్ బాప్‌దాదా తన యొక్క బేహద్ సేవా సహయోగులను చూస్తున్నారు. రెండు రకాలైన సహయోగులు ఉన్నారు - 1. స్నేహ సంబంధం యొక్క తోడు నిలుపుకునేవారు 2. స్నేహం, సంబంధం మరియు సేవ యొక్క తోడుని నిలుపుకునేవారు. రెండురకాలైన సహయోగులను చూస్తున్నారు. విశ్వంలోని చివరి మూలలో ఉన్నా కానీ బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. బాప్‌దాదా మరియు పిల్లల యొక్క ప్రతిజ్ఞ-ఎక్కడైనా ఉంటాం, ఎక్కడ ఉన్నా కానీ సదా తోడుగానే ఉంటాం అని. ఈ బ్రాహ్మణ జీవితం ఆది నుండి అంతిమం వరకు బాబా మరియు పిల్లలు అవినాశిగా తోడుగా ఉంటారు. పిల్లలు సాకారంలో, బాప్‌దాదా ఆకారంలో మరియు నిరాకారంలో ఉన్నా కానీ వేరుగా ఉన్నారా? లేరు కదా! దూరంగా ఉన్నారా లేక సమీపంగా ఉన్నారా? మంచిది (ఈరోజు 4 వేల మంది అన్నయ్యలు, అక్కయ్యలు కంటే ఎక్కువ మంది హాలులో కూర్చున్నారు) వెనుక ఉన్నవారు కూడా సమీపమేనా? మూల కూర్చున్నవారు కూడా సమీపమేనా? పాండవ భవనంలో కూర్చున్న వారు కూడా సమీపమేనా? లేక దూరంగా ఉన్నారా? మనస్సు యొక్క సమీపత సాకారంలో కూడా సమీపతను అనుభవం చేయిస్తుంది. ఏ దేశంలో ఉన్నా కానీ మనస్సు యొక్క సమీపత, తోడుగా ఉన్నట్లు అనుభవం చేయిస్తుంది. డబల్ విదేశీయులు చెప్పండి. దూరంగా ఉంటూ కూడా ఎక్కడ ఉంటున్నారు? సదా సమీపంగా కదా? ఈ రోజే కాదు సదా. వేరు కాలేరు. అసంభవం. అసంభవం కదా! లేక సంభవం అవుతుందా? అవ్వదు. పరమాత్మ ప్రతిజ్ఞ ఎప్పుడు కదలదు. అందువలన సదా సమీపంగా ఉన్నారు, సదా తోడుగా ఉన్నారు మరియు తోడుగా అయ్యి చేతిలో చేయి తీసుకుని ఎంత మజాగా నడుస్తున్నారు. మజాగా ఉంది కదా? లేక శ్రమగా ఉందా? మజా ఉందా? కొంచెం కొంచెం శ్రమగా ఉందా? ఏదైనా విషయం వచ్చేసరికి బాబా వేరు అయిపోతున్నారు.ఏ విషయం తీసుకురాకండి అప్పుడు బాబా కూడా వెళ్ళరు. విషయం బాబాని వేరు చేసేస్తుంది. ఎవరి మధ్యలో అయినా పరదా వచ్చేసిందనుకోండి పరదా వచ్చేస్తే ఏమి అవుతుంది? వేరుగా అయిపోతారు కదా! అలాగే విషయం అనే పరదా మధ్యమధ్యలో వచ్చేస్తుంది. కానీ తీసుకువచ్చేవారు ఎవరు? పరదా పని రావటం కానీ మీ పని ఏమిటి? తొలగించటమా లేక కొంచెం కొంచెం దాని నుండి మజా పొందాలా? బాప్‌దాదా చూస్తున్నారు,పిల్లలు అప్పుడప్పుడు విషయాలలో చాలా మజా పొందుతున్నారు.

ఎవరితో ప్రేమ ఉంటుందో ఆ ప్రేమకి గుర్తు -తోడుగా ఉండటం. తోడుగా ఉండటం అంటే ఆబూలో ఉండటం అని కాదు. ఆబూలో చూడండి, కొంచెం సంఖ్య ఎక్కువయ్యే సరికి నీళ్ళ ఇబ్బంది వచ్చేసింది కదా! అందువలన సాకారంలో తోడుగా ఉండటం కాదు కానీ మనస్సుతో తోడుని నిలుపుకోవాలి. ఒకవేళ మనస్సుతో తోడు నిలుపుకోకపోతే మధువనంలో ఉన్నా దూరంగా ఉన్నట్లే మరియు దేశం యొక్క చివరి దేశంలో ఉంటూ కూడా మనస్సుతో సమీపంగా ఉంటే వారు వెంట ఉన్నట్లే. అందువలనే బాప్‌దాదాని మనోభిరాముడు అని అంటారు కానీ శరీరరాముడు అని అనరు కదా! మనోభిరాముడు అంటారు. మనస్సు ఎక్కడ ఉంది? బాబాలో ఉంది కదా? బాబా మనస్సులో మీ మనస్సు, మీ మనస్సులో బాబా మనస్సు ఉంది. కనుక ఈ ఆత్మకి తోడు

Created by Universal Document Converter

గురించి మనస్సే తెలుసుకుంటుంది. అనుభవం ఉంది కదా? ఇక్కడినుండి వెళ్ళిన తర్వాత దూరం అయిపోయాము అంటారా? కాదు. సదా తోడు నిలుపుకోవాలి - ఇటువంటి తోడు ఏ ఆత్మ ఏ ఆత్మతో నిలుపుకోలేదు. పరమాత్మ ఒక్కరే ఆత్మలతో తోడు నిలుపుతారు. పరమాత్మ తోడు నిలిపే భాగ్యం ఎవరికైనా లభిస్తుందా? మీరందరు ఏమంటారు? మాకు ఉంది అంటారు. ప్రతి ఒక్కరు మాకు ఉంది అంటారు కదా? కొద్దిమందికే మీకు కాదు అంటారా? అందరికీ ఉందా? వెనుక ఉన్నవారు కూడా చేతులు ఊపుతున్నారు. మంచిది.

(ఈరోజు మొత్తం హాల్‌లో అన్నయ్యలు, అక్కయ్యలు అందరు పట్టాపై కూర్చున్నారు) చాలా మంచి దృశ్యం. బాప్‌దాదాకి ఈరోజు సభ యొక్క దృశ్యం చూసి స్మృతిచిహ్నం జ్ఞాపకం వస్తుంది. రుద్రమాలను స్మృతిచిహ్న రూపంలో చూపిస్తారు కదా! దీనిలో కేవలం ముఖాలను మాత్రమే చూపిస్తారు. శరీరాన్ని చూపించరు. అలాగే ఇక్కడి నుండి కూడా చూస్తూ ఉంటే కేవలం మీ అందరి ముఖాలే కనిపిస్తున్నాయి. ఇంకేమీ కనిపించడం లేదు. (ఈరోజు అక్కయ్యలు, అన్నయ్యలు అందరు పట్టాపై కూర్చుని ఉన్నారు) ఒకరి వెనుక ఒకరు కూర్చున్నారు కదా! అందువలన శరీరం కనిపించటం లేదు, ముఖాలే కనిపిస్తున్నాయి. బావుంది కదా! ఇది కూడా ఒక మాల కదా!

ఇది స్నేహానికి ప్రత్యక్షస్వరూపం - బ్రహ్మాబాబాపై అందరికీ స్నేహం ఉంది అందువలనే ఇక్కడికి వచ్చారు కదా! మరియు బ్రహ్మాకుమారి, కుమారులు అని పిలుచుకుంటారు కదా! శివకుమారి, కుమార్ అని అనటంలేదు. అంటే బ్రహ్మాబాబాతో ఎక్కువ ప్రేమ ఉంది కదా! బ్రహ్మాబాబాకు కూడా సదా పిల్లలపై ప్రేమ ఉంటుంది. అందువలనే అవ్యక్తం అయిపోయినా కానీ అవ్యక్త పాలన చేస్తున్నారు. అవ్యక్త పాలన లభిస్తుంది కదా? లేదా మేము బ్రహ్మాబాబా యొక్క పాలనను అనుభవం చేసుకోలేదు అని అంటారా? అంటున్నారా? అనుభవం చేసుకోలేదా? అయితే బ్రహ్మాకుమారి, కుమారులు అని ఎందుకు పిలుచుకుంటున్నారు? తండ్రి పాలన లేకుండానే జన్మించేసారా? పాలన యొక్క అనుభవం చేసుకుంటున్నారా? కొంచెం కొంచెం చేసుకుంటున్నారా? బ్రహ్మాబాబా యొక్క పాలన లేకుండా కేవలం నిరాకారి బాబా యొక్క పాలన ద్వారా యజ్ఞం యొక్క రచన, యజ్ఞం యొక్క వృద్ధి జరుగదు. డబల్ విదేశీయులకు బ్రహ్మాబాబా యొక్క పాలన లభిస్తుంది కదా? (లభిస్తుంది) అంటే బాబా విదేశాలకి వెళ్తున్నారు, కానీ భారతదేశంలో పాలన చేయటం లేదు? చేస్తున్నారా? పాలన లభిస్తుందా? (లభిస్తుంది) బాబాని మేము చూడలేదు అని నిందించరు కదా? సదా చూస్తున్నారు, సదా లభిస్తుంది, సదా తోడు ఉంటున్నారు. సాకార శరీరంతో సాకారరూపంలో సదా తోడుగా ఉండలేరు కానీ అవ్యక్తరూపంలో అందరికీ తోడు ఇవ్వగలరు. ఎప్పుడు కావాలంటే అప్పుడు మిలనం యొక్క తలుపులు తెరుచుకునే ఉంటాయి. అవ్యక్తవతనంలో స్థలం లేదు, సమయం లేదు అని అనరు. దేహంలో దేహం యొక్క బంధన ఉంటుంది. కానీ అవ్యక్తంలో దేహం యొక్క బంధన ఉండదు, దైహిక ప్రపంచం యొక్క నియమాల బంధన ఉండదు. ఇక్కడైతే నియమం పెట్టవలసివస్తుంది కదా - ముందు కూర్చోండి లేదా వెనుక కూర్చోండి అని. ఇప్పుడు సమయాన్ని అనుసరించి మీరు చాలా చాలా చాలా భాగ్యవంతులు. ఏదైనా కానీ కూర్చోవటానికి అయితే స్థలం లభించింది కదా! ఇక ముందు ముందు నిల్చోవటానికి కూడా స్థలం దొరకటం కష్టం అవుతుంది. ఎందుకంటే మీరందరు ఇతరులకి అవకాశం ఇవ్వవలసి వస్తుంది. ఇప్పుడైతే మీకు అవకాశం లభించింది కదా! ఎలాగైతే ఇప్పుడు మధువన నివాసీయులు

Created by Universal Document Converter

మీకు అవకాశం ఇవ్వవలసి వచ్చింది కదా! (మధుబన్ నివాసీయులు మరియు ఆబూ నివాసీయులు పాండవభవనంలో మురళి వింటున్నారు) ఇది కూడా పరివారిక ప్రేమ.

బ్రహ్మాబాబాతో ప్రేమ ఉంది అంటే బాబా సమానంగా అవ్వాలి. నిరాకారుని సమానంగా అవ్వటం అనేది కొంచెం సమయమే అనుభవం చేసుకుంటున్నారు. కానీ బ్రాహ్మణులు అంటే సదా బ్రహ్మాబాబా సమానంగా బ్రహ్మాచారి.బ్రహ్మాబాబా యొక్క ఆచరణయే సర్వ బ్రాహ్మణుల యొక్క ఆచరణ అంటే కర్మ. ఉచ్చారణ కూడా బ్రహ్మాబాబా సమానంగా ఉండాలి మరియు ఆచరణ కూడా బ్రహ్మాబాబా సమానంగా ఉండాలి. దీనినే తండ్రిని అనుసరించడం అంటారు. బ్రహ్మాబాబా యొక్క ప్రతి అడుగుపై అడుగు వేయటమే ఫాలోఫాదర్ అంటారు. అయితే బ్రహ్మాబాబా శివబాబా యొక్క శ్రీమతానుసారంగా మొదట ఏమి అడుగువేశారు?

మొదటి అడుగు–ఆజ్ఞాకారిగా అయ్యారు. ఏ ఆజ్ఞ లభించిందో ఆ ఆజ్ఞను ప్రత్యక్ష స్వరూపంలోకి తీసుకువచ్చారు. అయితే ఇప్పుడు పరిశీలన చేసుకోండి – ఆజ్ఞాకారి అనే మొదటి అడుగులో ఫాలో ఫాదర్ (తండ్రిని అనుసరించటం) చేశానా? అమృతవేళ నుండి రాత్రి వరకు మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంపర్కాలలో ఏదైతే ఆజ్ఞ లభించిందో ఆ ఆజ్ఞ ప్రకారం నడుస్తున్నానా లేదా కొన్నింటిని పాలన చేసి, కొన్నింటిని పాలన చేయడం లేదా? సంకల్పం కూడా ఆజ్ఞ ప్రకారం ఉన్నదా? లేక కల్తీ ఏదైనా ఉన్నదా? అని పరిశీలించుకోవాలి. ఏదైనా కల్తీ ఉంటే పూర్తి ఆజ్ఞాకారిగా అయినట్లా లేదా సగమే ఆజ్ఞాకారీలుగా అయినట్లా? ప్రతి సమయం ప్రతి సంకల్పం కొరకు ఆజ్ఞ స్పష్టంగా లభించింది. లభించింది కదా? అమృతవేళ ఏమి సంకల్పం చేయాలి? ఇది కూడా స్పష్టంగా ఉంది కదా? లేదా? అయితే దానిని అనుసరిస్తున్నారా? లేదా ఒక్కొక్కసారి పరంధామంలోకి ఒక్కొక్కసారి నిద్రాలోకంలోకి వెళ్ళిపోతున్నారా? ప్రతి కర్మలో, ప్రతి సమయం అడుగులో అడుగు వేస్తున్నారా? బాబా అడుగు ఒకటి, పిల్లల అడుగు మరొకటి అయితే వారిని ఆజ్ఞాకారి అని అనరు కదా! పరమార్ధంలో అయినా, వ్యవహారంలో అయినా రెండింటిలో దేనికి ఏవిధంగా ఆజ్ఞ లభించిందో ఆ ఆజ్ఞను పాలన చేయాలి కనుక దీని యొక్క శాతాన్ని పరిశీలించుకోండి. పరిశీలించటం వస్తుందా? మొదటి అడుగు–ఆజ్ఞాకారిగా అయ్యారు. అందువలన ఆజ్ఞాకారికి సదా బాబా యొక్క ఆశీర్వాదాలు స్వతహాగానే లభిస్తాయి మరియు వెనువెంట బ్రాహ్మణపరివారం యొక్క ఆశీర్వాదాలు కూడా లభిస్తాయి. కనుక పరిశీలించుకోండి – స్వయం గురించి అయినా, సేవ గురించి అయినా, స్థూలకర్మ గురించి అయినా, ఇతరాత్మల గురించి అయినా ఏదైతే సంకల్పం చేసామో దానిలో అందరి ఆశీర్వాదాలు లభించాయా? ఎందుకంటే ఆజ్ఞాకారి అవ్వటం ద్వారా సర్వుల ఆశీర్వాదాలు లభిస్తాయి.మరియు ఆశీర్వాదాలు లభించిన దానికి గుర్తు – ఆశీర్వాదాల ప్రభావం ద్వారా వారి హృదయం సదా సంతుష్టంగా ఉంటుంది, మనస్సు సంతుష్టంగా ఉంటుంది.బయటికి సంతుష్టంగా ఉండటం కాదు, మనస్సు యొక్క సంతుష్టత ఉండాలి. ఆ మనస్సు యొక్క సంతుష్టత కూడా యదార్ధమైనదా లేక పైపై గొప్ప కోసమా? అనే దానికి గుర్తు ఏమిటంటే ఒకవేళ యదార్ధరీతిలో యదార్ధ ఆజ్ఞాకారిగా అయ్యి ఆశీర్వాదాలు పొందితే సదా స్వయం మరియు ఇతరులు కూడా డబల్ లైట్‌గా ఉంటారు. ఒకవేళ డబల్ లైట్‌గా లేరు అంటే మనస్సు యొక్క సంతుష్టత లేదా ఆశీర్వాదాలు పొందనట్లే. బాబా యొక్క ఆశీర్వాదాలు మరియు పరివారం యొక్క ఆశీర్వాదాలు పొందనట్లే. పరివారం యొక్క ఆశీర్వాదాలు కూడా

Created by Universal Document Converter

అవసరం. మాకు బాబాతో సంబంధం ఉంది కనుక బాబా యొక్క ఆశీర్వాదాలు ఉన్నాయి కనుక పరివారం యొక్క ఆశీర్వాదాలు లేకపోయినా పర్వాలేదు అని అనుకోకండి. ఇంతకు ముందు కూడా వినిపించాను కదా, మీరు మాలలోని మణులేనా లేక కాదా! మాల అంటే కేవలం దంపత పూసతో మాల అయిపోతుందా!కనుక మాలలోకి రావాలి అందువలన పూర్తి లక్ష్యం పెట్టుకోండి – ప్రతి ఒక ఆత్మ నన్ను చూసి సంతోషంగా ఉండాలి, నన్ను చూసి తేలిక అవ్వాలి, భారం సమాప్తి అయిపోవాలి అని. మనస్సు యొక్క సంతుష్టత లేదా ఆజ్ఞాకారి యొక్క ఆశీర్వాదాలు స్వయాన్ని మరియు ఇతరులను కూడా తేలికగా చేస్తాయి. దీని ద్వారా ఎంతవరకు ఆజ్ఞాకారిగా అయ్యాము? అని అర్ధంచేసుకోండి. ఎలా అయితే బ్రహ్మాబాబాని చూసి చిన్నవారు, పెద్దవారు కూడా సంతుష్టం అయ్యి సంతోషంతో నాట్యం చేసేవారు. నాట్యం చేసే సమయంలో తేలికగా ఉంటారు కదా! తేలికగా ఉంటేనే నాట్యం చేయగలరు. స్థూలంగా లావుగా ఉన్నా కానీ తేలికగా ఉంటే నాట్యం చేయగలరు. మాట ఎలా ఉండాలంటే దాని ద్వారా స్వయంతో స్వయం కూడా సంతుష్టంగా ఉండాలి మరియు ఇతరులు కూడా సంతుష్టత అవ్వాలి. అలా ఉన్నారా? ఇది మా భావం కాదు, లేదా ఇది మా భావన కాదు అని అనకూడదు,కానీ ఆ భావం మరియు భావన ఎందుకు చేరుకోవటంలేదు? భావం మరియు భావన మంచిగా ఉంటే ఆ వైబ్రేషన్స్ (తరంగాలు) ఇతరులకు ఎందుకు చేరుకోవటం లేదు, కారణం ఏమిటి? ఏదోక కారణం ఉంటుంది కదా? అందువలన పరిశీలించుకోండి ఆశీర్వాదాలకు పాత్రునిగా ఎంత వరకు అయ్యాను? అని.ఎంతగా ఇప్పుడు బ్రాహ్మణఆత్మల మరియు బాబా యొక్క ఆశీర్వాదాలకు పాత్రులు అవుతారో అంతగానే రాజ్యానికి కూడా పాత్రులుగా అవుతారు. ఒకవేళ ఇప్పుడు బ్రాహ్మణ పరివారాన్ని సంతుష్టం చేయలేకపోతే ఇక రాజ్యం ఏమి నడిపిస్తారు! ఏమి సంతుష్టం చేస్తారు! ఎందుకంటే బ్రాహ్మణాత్మలు మీ యొక్క ఉన్నత కుటుంబీకులుగా అవుతారు ఆ కుటుంబీకులనే సంతుష్టం చేయలేకపోతే ఇక ప్రజలను ఏమి సంతుష్టం చేస్తారు? చేయగలరా? ఆ సంస్కారాన్ని ఇక్కడే నింపుకోవాలి కదా! లేక అక్కడ యోగం చేసి నింపుకుంటారా? ఇక్కడే నింపుకోవాలి. ఒకవేళ వర్తమానంలో బ్రాహ్మణ పరివారంలో కారణాన్ని నివారణ చేయలేకపోతున్నారు, కారణాలే కారణాలు చెప్తున్నారు అంటే ఎక్కడ కారణాలు ఉఉంటాయో అంటే అక్కడ నివారణాశక్తి లేనట్లే. ఒకవేళ పరివారంలోనే నివారణశక్తి లేదు అంటే విశ్వం యొక్క రాజ్యాన్ని ఏమి నివారణ చేస్తారు! ఎందుకంటే మీ రాజ్యంలో ప్రతీ ఆత్మ సదా నివారణాస్వరూపంగా ఉంటుంది. అక్కడ కారణాలు ఉంటాయా? ఎలా అయితే ఇక్కడ రాజ్యసభలో కారణాలు చెపుతూఉంటారు కదా, ఈ కారణం, ఈ కారణం, ఈ కారణం...అని. కానీ అక్కడ రాజ్యసభలో కూడా కారణాలు ఉంటాయా? అక్కడ కేవలం సంతోషం యొక్క యోగక్షేమాలు అడుగుతారు. కేవలం అది సభగా కాదు కానీ చాలా మంచి కలయికగా ఉంటుంది. అందువలన కారణాలు చెప్పి మిమ్మల్ని మీరు ఆశీర్వాదాల నుండి వంచితం చేసుకోకండి. బ్రహ్మాబాబా కారణాలను నివారణ చేసారు అందువలనే నెంబర్‌వన్ అయ్యారు. బాప్‌దాదా దగ్గర అందరి కారణాల యొక్క ఫైల్స్ అన్నీ ఉన్నాయి.అందరి ఫైల్స్ ఉన్నాయి, కొంతమందివి పెద్దగా, కొంతమందివి చిన్నగా ఉన్నాయి. ఇప్పుడు కూడా ఈ ఫైల్స్ పెట్టుకుంటూ, పెంచుకుంటూ ఉండాలా, లేక రిఫైన్ (పరిశుద్ధంగా) అవ్వాలా? అయితే ఈ రోజు నుండి అన్ని ఫైల్స్‌ను సమాప్తి చేసేస్తారా? మరలా ఇక కొత్త ఫైల్ పెట్టవలసిన అవసరం లేదు, కొత్త ఫైల్ పెట్టడం అంటే ఫైన్ (శిక్ష)

Created by Universal Document Converter

పడుతుంది. ఆలోచించుకోండి, ఏమి ఆలోచించారు? సమాప్తి చేసేస్తారా? చెప్పండి. సమాప్తి చేసేస్తారా? లేక కొన్ని రోజులు ఉంచుకుంటారా? శివరాత్రి వరకు ఉంచుతారా? ఎవరైతే మాకు శివరాత్రి వరకు అవకాశం కావాలి, అప్పటికి పురుషార్థం చేసి రిఫైన్ అయిపోతాం అనేవారు చేతులు ఎత్తండి! కొద్దిమంది ఎత్తుతున్నారు. ఇక మిగిలిన వాళ్ళు అందరు సమాప్తి చేసేస్తారు. చూసుకోండి మరలా ఏ కారణాలు చెప్పకూడదు. బావుంది, ధైర్యం పెట్టుకోవటం కూడా మంచి విషయం కానీ, కేవలం ఇప్పుడు ధైర్యం పెట్టుకోవటమే కాదు. బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు కనుక ధైర్యం ఉంది, క్రిందికి దిగేసరికి కొంచెం తగ్గిపోయింది, ఇంక ఎవరి దేశం వారు వెళ్ళేసరికి ఇంకా తగ్గిపోయింది ఇలా ఉండకూడదు. ఇలా చేయరు కదా? ఏదైనా విషయం వచ్చేసరికి ఇంకా తగ్గిపోయింది ఇలా ఉండకూడదు. అలా చేయరు కదా! ఏదైనా కారణం ఎదురుగా వస్తే ఆ కారణం కారణంగా ధైర్యం తక్కువ అయిపోతుంది, బలహీనత వచ్చేస్తుంది, మరలా ఆ విషయం సమాప్తి అయిపోయినప్పుడు, మీ పై మీకు ఏమని అనిపిస్తుంది! సిగ్గు అనిపిస్తుంది కదా! మీ పై మీకే సంకోచం వస్తుంది. ఇది మంచిగా చేయలేదు, ఇది మంచిగా జరగలేదు అని. ఈ విధంగా అవుతుంది కదా! చేసిన తర్వాత పశ్చాత్తాపం పడటం అనేది మీ ప్రజల యొక్క పనా లేక మీ పనా? పశ్చాత్తాపం పడేవారు రాజుగా అవుతారా?కనుక సాక్షిస్థితి అనే సింహాసనంపై కూర్చోండి మరియు మీకు మీరే నిర్ణయం తీసుకోండి. మీకు మీరు న్యాయమూర్తిగా అవ్వాలి, కానీ ఇతరులకు కాదు, ఇతరులకు న్యాయమూర్తిగా అవ్వటం అందరికీ వస్తుంది. ఇతరులకు న్యాయమూర్తిగా చాలా తొందరగా అవుతున్నారు కానీ స్వయానికి న్యాయవాదిగా అవుతున్నారు. న్యాయవాదిగా అవుతున్నారు అని కూడా తెలుసు. సాక్షిస్థితి సింహాసనంపై కూర్చుంటే మీకు మీరు చాలా మంచి నిర్ణయం తీసుకుంటారు. సింహాసనం క్రింద ఉండి నిర్ణయిస్తున్నారు అందువలన మంచిగా ఉండటంలేదు. సెకనులో సింహాసనాధికారిగా అయిపోండి. ఈ స్థితి మీ సింహాసనం. సాక్షి స్థితి యొక్క సింహాసనమే యదార్థ సహజ నిర్ణయాన్ని ఇస్తుంది. సాక్షిగా ఉండటం లేదు, ఇతరుల విషయాలు, ఇతరుల నడవడిక ఎక్కువగా ఎదురుగా వస్తుంది, స్వయం గురించి రావడం లేదు. సాక్షిగా అయ్యి చూస్తే మీ విషయాలు దృష్టిలోకి వస్తాయి, ఇతరుల విషయాలు కూడా దృష్టిలోకి వస్తాయి. అప్పుడు నిర్ణయం యదార్థంగా ఉంటుంది. లేకుంటే యదార్థంగా ఉండదు. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా వినిపించారు, డ్రామాలో ఏ విషయాలు అయితే వస్తున్నాయో ఆ విషయాలలో చాలా మంచి తెలివి ఉంటుంది కానీ అప్పుడప్పుడు బ్రాహ్మణ పిల్లలలో కొంచెం తెలివి తక్కువ అయిపోతుంది. ఏదైనా విషయం వస్తే ఆగిపోతున్నారా? లేక వెళ్ళిపోతున్నారా? బ్రాహ్మణులు ఏమి చేస్తున్నారు? విషయాన్ని పట్టుకుని కూర్చుంటున్నారు. ఆ విషయం ఆగటంలేదు, అది వెళ్ళిపోతుంది కానీ స్వయం విషయం వదలటంలేదు అంటే అప్పుడు ఆ విషయంలో తెలివి ఎక్కువగా ఉన్నట్లా? లేక బ్రాహ్మణులలో ఉన్నట్లా? ఆ విషయాలే తెలివిగా అయ్యాయి కదా? కొంతమంది పిల్లలు ఈ విషయం రెండు రోజుల నుండి ఉంటుంది లేదా రెండు గంటల నుండి ఉంటుంది అని కానీ రెండు గంటల్లో పోగొట్టుకున్నది ఎంత? రెండు రోజులలో పోగొట్టుకున్నది ఎంత? అందువలన తెలివైనవారిగా అవ్వండి. ఏమి విన్నారు! మొదటి అడుగు అజ్ఞాకారి, నేను ఎంత ఆజ్ఞాకారిగా ఉన్నాను అని చూసుకోండి. ఆజ్ఞాకారి గుర్తులు వినిపించాను కదా! ఈ గుర్తులు ఆధారంగా మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. ఇది కారణం, ఇది కారణం అనే దానిని సమాప్తి

Created by Universal Document Converter

చేయండి. మొదటి అడుగు - ఆజ్ఞాకారి మరియు రెండవ అడుగు - సర్వస్వత్యాగి. మొదట ఆజ్ఞాకారిగా అయిన కారణంగా ఆశీర్వాదాలు లభించాయి, ఆ ఆశీర్వాదాల ఆధారంతో సర్వస్వత్యాగిగా అయ్యారు. బ్రహ్మాబాబా త్యాగంలో కూడా నెంబర్‌వన్ ఉదాహరణగా అయ్యారు. దేహ సంబంధీకుల యొక్క త్యాగం అనేది గొప్ప విషయం కాదు. కానీ దేహం యొక్క పాత స్వభావ, సంస్కారాల యొక్క త్యాగం కూడా తప్పనిసరి. సంబంధీకుల యొక్క త్యాగం అయితే ఇతర ధర్మాల వారు కూడా చేస్తారు కానీ స్వభావ సంస్కారాలను సర్వ వంశ సహితంగా త్యాగం చేయాలి, కేవలం త్యాగం కాదు సర్వవంశం, అంశం కూడా ఉండకూడదు. వారినే సర్వస్వత్యాగి అంటారు. ఒకవేళ అంశమాత్రంగా అయినా కానీ, దేహం యొక్క స్వభావ సంస్కారాలు ఉండిపోతే అది సమయానుసారంగా వంశంగా పెరిగిపోతుంది. ఆ వంశం చాలా తేజంగా ఉంటుంది. ఎలా అయితే లౌకిక పరివారంలో చూసారు కదా? పెద్దవాళ్ళు, వృద్ధులు చాలా శీతలంగా ఉంటారు, కానీ మనవలు చాలా తేజంగా ఉంటారు. ఒకవేళ ఏదైనా పాత వంశం ఉండిపోతే అది కూడా విరుద్ధమైన అద్భుతం చేసి చూపిస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు,ఆ సమయంలో పరిస్థితి ఎలా ఉంటుందంటే ప్రపంచంలో ఎవరైనా దివాలా తీస్తే సెకనులో లక్షాధికారుల నుండి భిక్షాధికారులుగా అయిపోతారు కదా అలాగే ఇక్కడ కూడా ఒక్క సెకనులో సర్వఖజానాలు సమాప్తి అయిపోతున్నాయి. తర్వాత శ్రమ చేయవలసి వస్తుంది కదా! అందువలన సర్వస్వత్యాగి అంటే దేహం యొక్క సంబంధీకులు, దేహం యొక్క పాత స్వభావ సంస్కారాలతో త్యాగిగా అవ్వాలి. ఎప్పుడైనా గానీ మీ స్థితిని పరిశీలించుకోండి. మోసపోతున్నారు అంటే ఏది మోసం చేస్తుంది? స్వభావ సంస్కారాలే కదా! ఈ స్వభావ సంస్కారాలే త్యాగం యొక్క భాగ్యాన్ని కూడా సమాప్తి చేసేస్తాయి. అందువలన బాప్‌దాదా బ్రాహ్మణులకి ఇంకా అండర్‌లైన్ చేయిస్తున్నారు - త్యాగాన్ని కూడా త్యాగం చేయండి. నేను త్యాగిని అనే అభిమానాన్ని కూడా త్యాగం చేయండి. దీనినే త్యాగాన్ని కూడా త్యాగం చేయడం అంటారు. నేను చేసాను, సహించాను, ఇది చేసాను, అది చేసాను అని కథలు చెప్పకండి. ఒకవేళ ఎవరైనా సహించారు అంటే సహనం అని అనిన తర్వాత ఏమంటారు! శక్తి అంటారు కదా! కనుక సహనం అంటే కేవలం సహించటం కాదు, సహించటం అంటే శక్తిని ధారణ చేయటం. అందువలన సహనశక్తి అంటారు. సహించటం అంటే శక్తి రూపం యొక్క ప్రత్యక్ష రూపాన్ని చూపించడం. మంచిగానే జరిగింది కదా! ఏమి సహించారు. ఇంకా లాభం పొందారు కదా! మరియు ఎవరికోసం సహించారు? బాబా యొక్క ఆజ్ఞాకారిగా అయ్యేటందుకు సహించారు, ఇతరుల కోసం సహించలేదు. బాబా యొక్క ఆజ్ఞను పాటించారు, అప్పుడు ఆశీర్వాదాలు లభిస్తాయి కదా! అందువలన ఏమి సహించారు? ఆశీర్వాదాలు తీసుకున్నారు కదా! విషయాన్ని ఎదురుగా ఉంచుకుని ఆలోచిస్తున్నారు, చాలా చాలా సహించాము, ఎంతవరకు సహిస్తాము, సహించటానికి కూడా ఏదైనా హద్దు ఉండాలి కానీ ఎంత బేహద్‌గా సహిస్తారో అంతగా బేహద్ ఆశీర్వాదాలు లభిస్తాయి. ఎందుకంటే బాబా యొక్క ఆజ్ఞాకారిగా అవుతున్నారు. బాబా చెప్పారు సహించండి అని. ఇంకెవరైనా చెప్పారా? అయితే ఆజ్ఞను పాటించడం సంతోషకరమైన విషయమా? లేక కష్టమైన విషయమా? కష్టంతో సహించకండి. కొంతమంది సహిస్తున్నాం అంటున్నారు.సహిస్తున్నారు కూడా. మరలా నేను సహించినంతగా ఇంకెవరు సహించరు అంటున్నారు. మరలా దాదీల దగ్గరకు వచ్చి చెప్తున్నారు, మేము ఎంతగా సహించామో మీకు తెలియదు అని.కానీ సహించటం

Created by Universal Document Converter

వలన నష్టం ఏముంది, లాభమే పొందారు కదా! త్యాగం యొక్క పరిభాష అర్థమైందా? భక్తి మార్గంలో కూడా బలి ఇచ్చేటప్పుడు బలి ఇచ్చే మేక అరిస్తే అది ప్రసాదంగా భావించరు. అరవకుండా ఒక దెబ్బతో స్వాహా అయిపోతే అది ప్రసాదంగా భావిస్తారు. బలి ఇచ్చే మేక కూడా అరవకూడదు అని చెప్తారు అలాగే మీరు కూడా సహించాం, సహించాం అని అంటున్నారు. అది ఏమి అయినట్లు, అరిచినట్లు కదా? మనస్సు ద్వారా అయినా, నోటి ద్వారా అయినా కొంచెంగా అయినా అరుస్తున్నారు అంటే అది ప్రసాదం అవ్వదు. అది స్వీకరించరు కదా! అలాగే ఇక్కడ బాబా కూడా స్వీకరించరు. బాబా స్వీకరించకపోతే ఆశీర్వాదాలు ఎలా ఇస్తారు? ఇప్పుడు ఏమి చేస్తారు, కొద్ది కొద్దిగా బయటికి కాకుండా లోపల అరుస్తారా? అలా అరుస్తారా? ఎదురుగా టీచర్స్ ఉన్నారు, ఏ మూల అయినా కొంచెం ఒకటి, రెండు కన్నీళ్ళు ఉన్నాయా? బాత్‌రూమ్‌లో కొన్ని కన్నీళ్ళు దాచుకున్నారా? లేదు కదా! మాతలు పిల్లలు విసిగిస్తే ఏం చేస్తారు? కొద్దిగా మనస్సులో ఏడుస్తారా? మాతలు మనస్సులో ఏడుస్తున్నారా? కొద్ది,కొద్దిగా ఏడుస్తున్నారా? అన్నయ్యలు ఏం చేస్తున్నారు? అన్నయ్యలు కళ్ళతో ఏడవటంలేదు కానీ క్రోధంతో లోపల ఏడుస్తున్నారు. ఆవేశం రావటం కూడా ఏడవటమే. పాండవసేన ఏమని భావిస్తున్నారు? ఏడవడానికి కొద్దిగా అవకాశం కావాలా? ఎవరికైతే కొద్దిగా అవకాశం కావాలో వారు చేతులెత్తండి! అవసరం లేదా? అయితే ఈరోజు నుండి ఏడిచేటువంటి ఫైల్ కూడా సమాప్తి అయిపోయింది కదా లేదా చప్పట్లు కొట్టి సంతోషం చేసేస్తున్నారా? ఈరోజు నుండి పోస్ట్ కూడా తక్కువ అయిపోయింది. ఈ పోస్ట్‌కు చేసే వ్యర్థఖర్చు కూడా జ్ఞానసరోవరం కోసం జమ అవుతుంది. ఇలాంటి విషయాలు ఏవైనా వచ్చినప్పుడు ఆ పోస్ట్‌కు అయ్యే ఖర్చులు బండారీలో వేసేయండి. జ్ఞాన సరోవరం కోసం ఇప్పుడు కూడా ధనం వినియోగించాలి కదా!

జ్ఞాన సరోవరంతో అందరికీ చాలా బాగా ప్రేమ ఉంది. జ్ఞాన సరోవరంతో ప్రేమ అంటే సేవతో ప్రేమ, స్థానంతో ప్రేమ కాదు, కానీ సేవకు నిమిత్తమైన స్థానం కనుక సేవతో ప్రేమ ఉన్నట్లు. ఇక్కడ కూర్చున్న వారిలో జ్ఞానసరోవరం కోసం నయా పైసా కూడా వేయనివారు ఎవరైనా ఉన్నారా? ఉన్నారా? ఎవరు లేరు. ఎవరైతే వేసారో వారు చేతులు ఎత్తండి! అందరు వేసారు. మధువనం నివాసీయులు వేసారా? బండారీ నుండి తీసి వేసారా? హాస్పటల్ వారు వేసారా? చేతులు ఎత్తండి, క్రింద కూర్చున్న వారు కూడా వేసారు, సేవాధారులు కూడా వేసారు. వారు కూడా క్రిందే కూర్చున్నారు. అందరి సహయోగంతో ఎంత మంచి సేవా స్థానం తయారయ్యిందో చూడండి. అందరికి బావుందా? అందరూ చూసారా కదా? ఇష్టమనిపించిందా? ఇక్కడ ఉండటానికి అయితే కొంచెం కష్టపడాల్సి వచ్చింది అది కూడా సరి అయిపోతుంది. మరలా వచ్చేసరికి మజాగా ఉంటారు, ఇప్పుడయితే అప్పుడప్పుడు వేడినీళ్ళు లేవు, అప్పుడప్పుడు చన్నీళ్ళు లేవు క్రొత్త ఇంట్లో ఉన్నారు. అందరికి సంతోషమే కదా! జ్ఞాన సరోవరంలో ఉండేవారు అందరు సంతోషంగా ఉన్నారా? ఎవరు సంతోషంగా ఉన్నారో చేతులు ఎత్తండి. పాండవులు ఎక్కువ మంది ఉన్నారు. శక్తులు కూడా ఉన్నారు. చెప్పాను కదా! ఏది ఏమైనా కానీ ఇప్పుడు మీరు చాలా చాలా చాలా భాగ్యవంతులు, భక్తి మార్గంలో మేళాలో అయితే మట్టిపై పడుకుంటారు. మీకైతే ఇక్కడ పరుపు, రజాయి లభించింది కదా! అయినా కానీ చలి చాలా ఎక్కువగా ఉన్నది కదా! ముడుచుకుని పడుకోకూడదు. కలిసి పడుకుంటే ఇంకా వేడి వస్తుంది. బాబా

Created by Universal Document Converter

అంతా తిరిగారు. మంచిగా అనిపించింది, అందరు మంచిగా పడుకున్నారు. క్రొత్త పడకలు, క్రొత్త ఇల్లు, అయినా కానీ చూడండి. ఇంతమందికి వచ్చేటువంటి అవకాశం లభించింది కదా. మంచిది, దాదీలకు జ్ఞాన సరోవరం ఇష్టమే కదా!

జ్ఞాన సరోవరంలో రెండు లక్ష్యాలు ఉన్నాయి 1. విశేష సేవ, 2.బ్రాహ్మణుల యొక్క సౌకర్యార్థం ఈ రెండు లక్ష్యాలతో ఈవిధంగా తయారుచేయబడింది. పాండవ భవనంలోకి అయితే బ్రాహ్మణాత్మలని తప్ప మరెవ్వరినీ రానివ్వరు కదా కానీ అక్కడ అనేకమంది సంపర్కంలోని వారు సమీప సంబంధంలోకి వస్తారు. ఈశ్వరీయ విశ్వవిద్యాలయం అని ఏదైతే పేరు ఉందో ఆ విద్యాలయం యొక్క పేరుని కూడా ప్రత్యక్షం చేస్తారు. అంటే డబల్ సేవ కదా?పాండవభవనం బ్రాహ్మణుల కోసం తయారు చేశారు కానీ జ్ఞానసరోవరం విశ్వంలోని సర్వాత్మల కోసం తయారుచేసారు. అందువలన తేడా ఉంది కదా లక్ష్యంలో కూడా తేడా ఉంది కదా! మంచిది.

ఇక మిగిలిన అడుగుల గురించి తర్వాత చెప్తాను. కానీ ఈ రెండు అడుగులని మంచిగా పరిశీలించుకోవాలి మరియు మొత్తం ఫైల్స్ అన్నీ సమాప్తి చేయాలి. మర్చిపోకూడదు. ఏ ఫైల్స్? కారణాల యొక్క ఫైల్ మరియు ఏడుపు యొక్క ఫైల్. ఆవేశంలోకి రావటం కూడా ఏడవటమే. ఆవేశంలోకి రావటమనేది మనస్సు యొక్క ఏడుపు. మేము ఎక్కువ ఏడవలేదు కదా అని అనుకుంటారు కానీ మనస్సుతో చాలా ఏడ్చారు. అయితే ఈ రెండు ఫైల్స్ సమాప్తి చేయాలి. సమాప్తి అయిపోయాయా? డబల్ విదేశీయులు చెప్పండి సమాప్తియేనా? మీ పై మీరు ఫైన్ (శిక్ష) వేసుకోకూడదు. రిఫైన్‌గా అవ్వాలి.

బ్రహ్మాబాబా తన యొక్క ఆది సహయోగులను చూసి సంతోషిస్తున్నారు. సహయోగులే కదా? టీచర్స్ అందరు సహయోగులే కదా? పాండవులు కూడా ఆది సహయోగులు మరియు శక్తులు కూడా సహయోగులు. కుడిభుజం వంటివారు అందువలనే బ్రహ్మాబాబాకి చాలా భుజాలను చూపించారు. భుజాలు అంటే సహయోగులు,తోడుగా ఉండేవారు. అందరు కుడిభుజాలే కదా? ఎడమ భుజాలు కాదు కదా? ఇక్కడ ఎడమ కూడా కుడిగా అయిపోతుంది. ఎడమభుజాలను కూడా ఎడమ అని అనరు అందరు సహయోగులే. నలువైపుల నుండి వచ్చారు. పేర్లు అయితే చాలా ఉంటాయి. అందువలన డబల్ అవకాశం లభించింది. ఈ గ్రూప్‌కి డబల్ ఛాన్స్ లభించింది కదా!

ఒకటి భారతదేశం యొక్క సేవకు నిమిత్తమైన అన్ని జోన్స్ వారు వచ్చారు. భారతదేశం యొక్క సేవాధారి పిల్లలకు బాప్‌దాదా సేవ యొక్క శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు మరియు సదా సుపుత్రులైన వారికి, రుజువు చూపించే పిల్లలకు విశేషంగా దివ్యగుణాల యొక్క నగల సెట్ బహుమతిగా ఇస్తున్నారు. సుపుత్రుల యొక్క గుర్తు , రుజువు చూపించాలి మరియు ప్రతక్షరుజువు చూపించాలి. సుపుత్రులైన వారు తమ రుజువు సేవ యొక్క ఫలం ప్రమాణంగా చూపిస్తున్నారు మరియు ఇక ముందు కూడా చూపిస్తూ ఉంటారు. అందువలన సుపుత్రులైన పిల్లలకు బాప్‌దాదా, తల్లి సదా గొప్పగా సింగారిస్తున్నారు, అలంకరిస్తున్నారు. మంచి పిల్లలకు సదా గొప్ప వస్తువులను ఇస్తారు ఇక్కడైతే అందరు ఒకరి కంటే ఒకరు గొప్పవారు. అందువలన బాప్‌దాదా ఈవిధమైన సుపుత్రులకు మరియు రుజువు చూపించేవారికి విశేషంగా దివ్యగుణాల నగల సెట్‌ను బహుమతిగా ఇస్తున్నారు. ఈ బహుమతిని జాగ్రత్తగా ఉంచుకోవాలి. చెవులకు కూడా పెట్టుకోవాలి మరియు

Created by Universal Document Converter

మస్తకంలో కూడా పెట్టుకోవాలి, తలపై కిరీటం కూడా పెట్టుకోవాలి, తీయకూడదు, మాయ దొంగలించకూడదు. వీరికి బహుమతి లభిస్తుంది అని మాయకు కూడా తెలుస్తుంది. కనుక డబల్ తాళం వేసారా? స్మృతి మరియు సేవ రెండింటి సమానతలో సదా ఉండాలి మరియు డబల్‌తాళం వేయాలి. అందరి దగ్గర డబల్‌తాళం ఉందా లేదా ఒక తాళం మంచిగా, ఒక తాళం బలహీనంగా ఉందా? తాళం పోలేదు కదా అని చూసుకోవాలి. మీరు తాళం చాలా జాగ్రత్తగా ఉంది అని అనుకుంటున్నారు కానీ అవసరానికి కనిపించటంలేదు, ఇలా లేదు కదా? మంచిది.

నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క స్నేహాన్ని ప్రత్యక్షం చేసే వారికి, ఫాలోఫాదర్ చేసే శ్రేష్టాత్మలకు, సదా బాప్‌దాదా యొక్క అడుగుపై అడుగు వేసే ఆజ్ఞాకారి శ్రేష్టాత్మలకు, సదా ధృడ సంకల్పం ద్వారా బ్రహ్మాబాబా సమానంగా సర్వస్వత్యాగి విశేషాత్మలకు, సదా సుపుత్రులుగా అయ్యి రుజువు చూపించే సుపుత్రులైన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రహ్మాబాబా యొక్క మరియొక రెండు అడుగులు – ఆజ్ఞాకారి మరియు నమ్మకదారి .... 26-1-95

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న స్నేహి, సహయోగి పిల్లలను మరియు శక్తిశాలి సమాన పిల్లలను చూస్తున్నారు. అందరు స్నేహి పిల్లలే కానీ శక్తిశాలిగా శక్తిననుసరించి ఉన్నారు. స్నేహి పిల్లలకు స్నేహానికి ఫలితంగా కోటిరెట్లు స్నేహం మరియు సహయోగం ప్రాప్తిస్తుంది. శక్తిశాలి సమాన పిల్లలకు సదా విజయీభవ అనే వరదానం లభిస్తుంది. అందరికి లభిస్తుంది కానీ స్నేహి పిల్లలు శక్తిననుసరించి శక్తిశాలిగా ఉంటారు కనుక సదా సహజంగా విజయాన్ని అనుభవం చేసుకోలేరు. ఒక్కొక్కసారి సహజంగా, ఒక్కొక్కసారి కష్టంగా అనుభవం చేసుకుంటారు. బాప్‌దాదా స్నేహి పిల్లలకు కూడా శ్రమని సహజం చేసుకునే సహయోగం ఇస్తున్నారు ఎందుకంటే స్నేహి ఆత్మలే సహయోగులుగా కూడా ఉంటారు. సహయోగానికి ఫలితంగా బాప్‌దాదా తప్పక సహయోగాన్ని ఇస్తారు కానీ యోగం యదార్థంగా లేని కారణంగా సహయోగం లభిస్తున్నా కానీ అనుభవం చేసుకోవటం లేదు. యోగం ద్వారానే సహయోగం అనుభవం అవుతుంది. శక్తిశాలి సమాన పిల్లలు సదా యోగయుక్తంగా ఉంటారు అందువలన సహయోగం యొక్క అనుభవం చేసుకుంటూ సహజంగా విజయీగా అయిపోతారు. కానీ బాబాకి ఇద్దరు ప్రియమైన పిల్లలే. పిల్లలందరిపై ప్రేమ మరియు సదా విజయీ అవ్వాలి అనే శుభకోరిక అయితే ఉంటుంది కానీ శక్తి తక్కువగా ఉన్న కారణంగా సమయానుసారం సర్వశక్తులను కార్యంలోఉపయోగించలేక పోతున్నారు. బాబా వారసత్వ అధికారంగా సర్వశక్తుల యొక్క అధికారాన్ని పిల్లలందరికి ఇస్తున్నారు. అధికారం ఇవ్వటంలో బాప్‌దాదా తేడాగా ఇవ్వటంలేదు అందరినీ సంపూర్ణ అధికారిగా తయారు చేస్తున్నారు. అధికారం ఇవ్వటంలో బాబా నెంబర్‌వారీగా ఇవ్వటంలేదు కానీ తీసుకోవటంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. బాప్‌దాదా కొందరికి విశేషంగా, కొందరికి వేరుగా భోదిస్తున్నారా? లేదు కదా, చదువు అందరిదీ ఒక్కటే, పాలన కూడా అందరికీ ఒక్కటే. పాండవులకి వేరుగా,

Created by Universal Document Converter

మస్తకంలో కూడా పెట్టుకోవాలి, తలపై కిరీటం కూడా పెట్టుకోవాలి, తీయకూడదు, మాయ దొంగలించకూడదు. వీరికి బహుమతి లభిస్తుంది అని మాయకు కూడా తెలుస్తుంది. కనుక డబల్ తాళం వేసారా? స్మృతి మరియు సేవ రెండింటి సమానతలో సదా ఉండాలి మరియు డబల్‌తాళం వేయాలి. అందరి దగ్గర డబల్‌తాళం ఉందా లేదా ఒక తాళం మంచిగా, ఒక తాళం బలహీనంగా ఉందా? తాళం పోలేదు కదా అని చూసుకోవాలి. మీరు తాళం చాలా జాగ్రత్తగా ఉంది అని అనుకుంటున్నారు కానీ అవసరానికి కనిపించటంలేదు, ఇలా లేదు కదా? మంచిది.

నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క స్నేహాన్ని ప్రత్యక్షం చేసే వారికి, ఫాలోఫాదర్ చేసే శ్రేష్టాత్మలకు, సదా బాప్‌దాదా యొక్క అడుగుపై అడుగు వేసే ఆజ్ఞాకారి శ్రేష్టాత్మలకు, సదా ధృఢ సంకల్పం ద్వారా బ్రహ్మాబాబా సమానంగా సర్వస్వత్యాగి విశేషాత్మలకు, సదా సుపుత్రులుగా అయ్యి రుజువు చూపించే సుపుత్రులైన  ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రహ్మాబాబా యొక్క మరియొక రెండు అడుగులు - ఆజ్ఞాకారి మరియు నమ్మకదారి .... 26-1-95

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న స్నేహి, సహయోగి పిల్లలను మరియు శక్తిశాలి సమాన పిల్లలను చూస్తున్నారు. అందరు స్నేహి పిల్లలే కానీ శక్తిశాలిగా శక్తిననుసరించి ఉన్నారు. స్నేహి పిల్లలకు స్నేహానికి ఫలితంగా కోటిరెట్లు స్నేహం మరియు సహయోగం ప్రాప్తిస్తుంది. శక్తిశాలి సమాన పిల్లలకు సదా విజయీభవ అనే వరదానం లభిస్తుంది. అందరికి లభిస్తుంది కానీ స్నేహి పిల్లలు శక్తిననుసరించి శక్తిశాలిగా ఉంటారు కనుక సదా సహజంగా విజయాన్ని అనుభవం చేసుకోలేరు. ఒక్కొక్కసారి సహజంగా, ఒక్కొక్కసారి కష్టంగా అనుభవం చేసుకుంటారు. బాప్‌దాదా స్నేహి పిల్లలకు కూడా శ్రమని సహజం చేసుకునే సహయోగం ఇస్తున్నారు ఎందుకంటే స్నేహి ఆత్మలే సహయెగులుగా కూడా ఉంటారు. సహయోగానికి ఫలితంగా బాప్‌దాదా తప్పక సహయోగాన్ని ఇస్తారు కానీ యోగం యదార్ధంగా లేని కారణంగా సహయోగం లభిస్తున్నా కానీ అనుభవం చేసుకోవటం లేదు. యోగం ద్వారానే సహయోగం అనుభవం అవుతుంది. శక్తిశాలి సమాన పిల్లలు సదా యోగయుక్తంగా ఉంటారు అందువలన సహయోగం యొక్క అనుభవం చేసుకుంటూ సహజంగా విజయీగా అయిపోతారు. కానీ బాబాకి ఇద్దరు ప్రియమైన పిల్లలే. పిల్లలందరిపై ప్రేమ  మరియు సదా విజయీ అవ్వాలి అనే శుభకోరిక అయితే ఉంటుంది కానీ శక్తి తక్కువగా ఉన్న కారణంగా సమయానుసారం సర్వశక్తులను కార్యంలోఉపయోగించలేక పోతున్నారు. బాబా వారసత్వ అధికారంగా సర్వశక్తుల యొక్క అధికారాన్ని పిల్లలందరికి ఇస్తున్నారు. అధికారం ఇవ్వటంలో బాప్‌దాదా తేడాగా ఇవ్వటంలేదు అందరినీ సంపూర్ణ అధికారిగా తయారు చేస్తున్నారు. అధికారం ఇవ్వటంలో బాబా నెంబర్‌వారీగా ఇవ్వటంలేదు కానీ తీసుకోవటంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. బాప్‌దాదా కొందరికి విశేషంగా, కొందరికి వేరుగా భోదిస్తున్నారా? లేదు కదా, చదువు అందరిదీ ఒక్కటే, పాలన కూడా అందరికి ఒక్కటే. పాండవులకి వేరుగా,

Created by Universal Document Converter

శక్తులకి వేరుగా ఇలా ఏమైనా ఉందా? అందరికి ఒకే విధమైన చదువు మరియు పాలన కానీ తీసుకోవటంలో, ఫలితంలో ఎంత తేడా వచ్చేస్తుంది! ఎక్కడ అష్టరత్నాలు మరియు ఎక్కడ 16108 రత్నాలు ఎంత తేడా ఉంది! ఈ తేడా ఎందుకు వచ్చింది? చదువు మరియు పాలన, వరదానాలను ధారణ చేయటంలో మరియు కార్యంలో ఉపయోగించటంలో తేడా వచ్చేస్తుంది. కొందరు ధారణ కూడా చేస్తున్నారు కానీ సమయానుసారంగా కార్యంలో ఉపయోగించటం రావటం లేదు. బుద్ధి వరకు చాలా నిండుగా ఉంటున్నారు. కానీ కర్మలోకి రావటంలో తేడా వచ్చేస్తుంది. బ్రహ్మాబాబా నెంబర్‌వన్ ఏవిధంగా అయ్యారు? రెండు అడుగులు ఇంతకు ముందు చెప్పాను కదా! ఇక మూడవది - సదా తండ్రి, శిక్షకులు మరియు సద్గురువు యొక్క ఆజ్ఞాకారిగా అయ్యారు. ప్రతి ఆజ్ఞను పాటించేవారు. బాబా యొక్క ఆజ్ఞ ఏమిటంటే సదా సర్వ ఖజానాల యొక్క వారసత్వంతో సంపన్నంగా అవ్వండి మరియు సంపన్నంగా తయారుచేయండి అని. దానిని ప్రత్యక్షంగా చూశారు కదా సర్వఖజానాలు అంటే జ్ఞానము, శక్తులు, గుణాలు, శ్రేష్ఠసమయం, సంకల్పాల ఖజానాను మొదటి రోజు నుండి చివరి రోజు వరకు కార్యంలో ఉపయోగించారు చివరి రోజు కూడా సమయం, సంకల్పం కూడా పిల్లల కోసమే ఉపయోగించారు. జ్ఞానఖజానా, స్మృతిశక్తి మరియు సహనశీలత యొక్క గుణ స్వరూపం ఇలా అన్ని ఖజానాలు చివరి సమయం వరకు శరీరాన్ని కూడా మర్చిపోయి సేవలో ప్రత్యక్షంగా ఉపయోగించి చూపించారు. అటువంటి వారినే నెంబర్‌వన్ ఆజ్ఞాకారి పిల్లవాడు అని అంటారు. ఎందుకంటే బాబా యొక్క విశేష ఆజ్ఞ ఏమిటంటే స్మృతి మరియు సేవలో సదా బాబా సమానంగా ఉండండి. అయితే ఆది నుండి అంతిమ ఘడియ వరకు రెండు ఆజ్ఞలను ప్రత్యక్షంలో చూశారు కదా? స్నేహానికి గుర్తు అనుసరించటం. అందువలన పరిశీలించుకోండి ఆది నుండి ఇప్పటివరకు సర్వఖజానాలను స్వయంతో పాటు సేవలో కూడా ఉపయోగించానా? అని.బాబా యొక్క ఆజ్ఞ ఏమిటంటే ప్రతి శ్వాస, సంకల్పం, సెకను కూడా వ్యర్థం చేయకూడదు అని. అయితే రోజంతటిలో ఈ ఆజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారు? లేదా అప్పుడప్పుడు తీసుకువస్తున్నారు, అప్పుడప్పుడు తీసుకురావటం లేదా? ఒక్కొక్కసారి ఆజ్ఞాకారి అయ్యి ఒక్కొక్కసారి కాకపోతే ఏ జాబితాలోకి వెళ్తారు? బాప్‌దాదా ఆజ్ఞాకారుల జాబితా తీస్తే మీరు ఏ జాబితాలో ఉంటారు? మీ గురించి మీకు అయితే తెలుసు కదా? ఎందుకంటే మీరందరు సర్వ ఖజానాలకు నిమిత్తులు, యజమానులు. ఒక సంకల్పం కూడా బాబా ఆజ్ఞ లేకుండా ఉపయోగించటంలేదు. లేదా మేం బాబాకి పిల్లలం మరియు యజమానులం కనుక వ్యర్థంగా పోగొట్టినా, ఏమి చేసినా దీనిలో బాబాది ఏముంది? అని ఆలోచిస్తున్నారా! బాబా అయితే ఇచ్చేశారు ఇప్పుడు మరల లెక్క ఎందుకు తీస్తున్నారు? అని అనుకోకండి. ఎందుకంటే మీరు రోజూ బాబా ముందు అంటున్నారు అన్నీ నీవే, నావి కాదు అని లేదా ఒకో సమయంలో నాది మరొక సమయంలో నీది అని అంటారా! లేదా నాది అంటే నీది అనే అర్థం అని చతురత చేయటం లేదు కదా? బ్రహ్మాబాబాని చూసారు కదా - తన యొక్క విశ్రాంతి సమయాన్ని కూడా విచారసాగర మథనం చేసి పిల్లల కోసం ఉపయోగించేవారు రాత్రి కూడా మేల్కొని పిల్లలకి యోగశక్తిని ఇస్తూ ఉండేవారు. ఈ చరిత్ర అయితే విన్నారు కదా? బ్రహ్మాబాబా యొక్క కథ విన్నారు కదా? కేవలం విన్నారా లేక దానిని అనుసరించారా? వినటం అంటే చేయటం.

Created by Universal Document Converter

మూడవ అడుగు - సదా చిత్తం ప్రభూ! అని అనేవారు మరియు ప్రభువు సదా హాజరుగా ఉండేవారు. బ్రహ్మాబాబా నుండి శివబాబా ఎప్పుడూ వేరుగా ఉండేవారు కాదు. శివబాబా సదా హాజరుగా ఉండేవారు కదా, పిల్లలు తండ్రీ! అని అనేవారు, తండ్రి పిల్లలూ! అని అనేవారు. మనస్సు యొక్క ఆంతరంగిక స్థితిలో బాబా సదా హాజరుగా ఉన్నట్లు అనుభవం అయ్యేది. సేవలో సదా చిత్తం ప్రభూ! అని అనేవారు. రాత్రి అయినా, పగలు అయినా కానీ సేవ యొక్క ఆజ్ఞ లభించింది అంటే వెంటనే ప్రత్యక్షంలో ఆ సేవను చేసేవారు మరియు ప్రతి కర్మలో అలాగే అని అనేవారు. అలాగే అనే పాఠం చదివించారు కదా? మీరు ఏమి అనుసరిస్తున్నారు? ఒక్కొక్కసారి అలాగే అని ఒక్కొక్కసారి కాదు అని అంటున్నారా? ప్రేమ యొక్క రుజువు చూపించండి. నాకు బాబాపై ఉన్నంత ప్రేమ ఎవ్వరికీ లేదు అని ఆలోచించటంకాదు. నా హృదయంలో చూడండి ఏమి కనిపిస్తుందో, ఏమి వినిపిస్తుందో.... పిల్లలు ఇలా పాట పాడుతున్నారు కానీ రుజువు చూపించండి. రుజువు ఏమిటంటే బాబాని అనుసరించాలి. పరిశీలించుకోండి - స్థితిలో, సేవలో కర్మ అంటే సంబంధ సంపర్కాలలో (సంబంధం మరియు సంపర్కంలోకి రావటమే కర్మ) మూడింటిలో సదా బాబాని అనుసరిస్తున్నారా? ఫలితంలో ఏమి చూసారంటే ప్రతి ఆజ్ఞ కేవలం బుద్ధి వరకే ఉంటుందా? లేదా కర్మలోకి కూడా వస్తుందా? బుద్ధి మరియు వాణీలో 100 విషయాలు ఉంటున్నాయి కానీ కర్మలోకి వచ్చేసరికి 50 ఉంటున్నాయి. అయితే అటువంటి వారిని బాబాని అనుసరించేవారు అని అంటారా? సగం ఫలితం వచ్చిన వారిని ఫాలోఫాదర్ జాబితాలో ఉంచుతారా? వారు ఆజ్ఞాకారులేనా? లేక మీరు కూడా సగంలోనే రాజీ అయిపోతారా? కొంచెం కొంచెం తేడా ఉండటం ఇష్టమా? ఆదిలో మాల కూడా తయారు చేసేవారు, బంగారు, వెండియుగాల్లోకి వెళ్ళేవారి యొక్క జాబితా కూడా తీసేవారు. ఇప్పుడు మరలా జాబితా తీయమంటారా? లేదా వెండిలో పేరు చూసుకుని రాగిలోకి వెళ్ళిపోతారా?

సమయం యొక్క సూచన బాబా అయితే ఇస్తూనే ఉన్నారు కానీ ప్రకృతి కూడా ఇస్తుంది. ప్రకృతి కూడా మిమ్మల్ని హెచ్చరిస్తుంది మరియు సమయప్రమాణంగా మీరు కూడా ఇతరులకి సూచన ఇస్తూ ఉంటారు. ఉపన్యాసాలలో అందరికి చెప్తారు - సమయం వచ్చేసింది, వచ్చేసింది అని. అలాగే స్వయానికి స్వయం చెప్పుకుంటున్నారా లేదా కేవలం ఇతరులకే చెప్తున్నారా? ఇతరులకి చెప్పటం అయితే సహజం కదా? స్వయం కూడా ఆ ప్రతిజ్ఞను స్మృతిలోకి తెచ్చుకోండి. సమయ ప్రమాణంగా మీ పురుషార్థం యొక్క వేగం ఏమిటి? బాప్‌దాదా ఒక విషయం గురించి లోలోపలే నవ్వుకుంటున్నారు. ఏ విషయానికి నవ్వుకుంటున్నారో తెలుసా? ఒకవైపు చాలామంది పిల్లలు ఒక్కొక్కసారి ఒక సెకను అనుకుంటున్నారు సమయప్రమాణంగా పురుషార్థంలో తీవ్రత ఉండాలి అని మరల రెండవ వైపు మాయా ప్రభావం పడినప్పుడు రెండవ సెకను అనుకుంటున్నారు ఇవన్నీ ఇలా జరుగుతూనే ఉంటాయి, ఇది మహారథీల నుండి కూడా పరంపరగా వస్తుంది అని. అప్పుడు బాప్‌దాదా ఏం చేస్తారు? కోప్పడరు కదా! నవ్వుకుంటారు. దీనికి విశేష కారణం - సమయానుసారం పురుషార్థాన్ని చాలా సహజం చేసేశారు. స్వభావాన్ని సహజం చేయటంలేదు, స్వభావంలో గట్టిగా ఉంటున్నారు మరియు పురుషార్థంలో సహజంగా అయిపోతున్నారు. మరలా సహజయోగం కదా అని అనుకుంటున్నారు, కానీ జీవితంలో, పురుషార్థంలో సహజంగా ఉండటం అనేది సహజయోగం కాదు. ఎందుకంటే సహజంగా ఉండటం వలన శక్తులు గుప్తం

Created by Universal Document Converter

అయిపోతున్నాయి, ప్రత్యక్షం అవ్వటంలేదు. మీరందరు మీ బ్రాహ్మణ జీవితం యొక్క ఆది సమయాన్ని జ్ఞాపకం చేసుకోండి. ఆ సమయంలో ఏవిధమైన పురుషార్ధం ఉండేది? సహజ పురుషార్ధం ఉండేదా లేదా ధ్యాసతో కూడిన పురుషార్ధం ఉండేదా? ధ్యాసతో, ఉత్సాహ,ఉల్లాసాలతో ఉండేవారు కానీ ఇప్పుడు సోమరితనం యొక్క డన్‌లప్ పరుపు, తలగడ లభించాయి. విశ్రాంతిని ఇష్టపడేవారిగా సాధనాలు తయారుచేసేశాయి. మీ యొక్క ఆది పురుషార్ధం, సేవ మరియు ఉత్సాహ, ఉల్లాసాలు ఎలా ఉండేవో పరిశీలించుకోండి. ఎలా ఉండేవారు? విశ్రాంతిని ఇష్టపడేవారా? (లేదు) మరియు అయితే ఇప్పుడు కొద్ది,కొద్దిగా విశ్రాంతి కావాలా? సాధనాలు సేవకోసం లభించాయి కానీ స్వయానికి విశ్రాంతిని ఇచ్చేటందుకు కాదు. ఇప్పుడు ఆ డన్‌లప్ పరుపు, తలగడను తీసేయండి. పట్టాపై కూర్చునే రాణులు, రాజులుగా అవ్వండి. మంచంపై పడుకోండి కానీ స్థితి మాత్రం పట్టారాణి, రాజులుగా ఉండాలి. ఆదిలో సేవా సమయంలో సాధనాలు ఉండేవి కాదు కానీ సాధన ఎంత శ్రేష్టంగా ఉండేది! ఆదిలోని ఆ సాధనయే ఇంత వృద్ధి చేసింది. సాధన అనే బీజాన్ని విస్తారంలో దాచేయకండి. విస్తారం ఎక్కువైనప్పుడు బీజం కనిపించదు. అలాగే సాధన అనేది బీజం; విస్తారం అంటే సాధనాలు. సాధన యొక్క బీజాన్ని దాగనివ్వకండి. ఇప్పుడు మరల బీజాన్ని ప్రత్యక్షం చేయండి.

బాప్‌దాదా ఈ సీజన్‌లో పని ఇచ్చారు కానీ చేయలేదు. ఏమి పని ఇచ్చారో జ్ఞాపకం ఉందా? లేదా పుస్తకాలలో ఉందా? బాబా ఇచ్చిన పని ఏమిటంటే - బేహద్ వైరాగ్యవృత్తి గురించి స్వయంలో మరియు ఇతరులతో చర్చ చేయండి మరియు ఈ సాధన యొక్క బీజాన్ని ప్రత్యక్షంలోకి తీసుకుని రండి అని. అయితే చేశారా? ఒకరోజు డిబెట్, వర్క్‌షాప్ చేసేశారు కానీ అది కార్యంలోకి తీసుకురాలేదు. వర్తమాన సమయప్రమాణంగా ఇప్పుడు మీ యొక్క సేవ లేదా సేవాస్థానాల యొక్క దినచర్యలో బేహద్‌వైరాగ్యవృత్తి ఉండేలా తయారుచేసుకోండి. ఇప్పుడు విశ్రాంతి యొక్క దినచర్య కలిసిపోయింది. ఈ సోమరితనం శరీరం యొక్క చిన్న చిన్న రోగాలను కూడా సాకులుగా తయారుచేస్తుంది. ఆదిలో అనారోగ్యంగా ఉన్నా కానీ సేవ యొక్క ఉల్లాసం అనారోగ్యాన్ని కూడా మరిపింపజేసేది. మీ మనస్సుకి ఇష్టమైన సేవ ఏదైనా ఉంటే అనారోగ్యం జ్ఞాపకం వస్తుందా? మీకు ఆరోగ్యం సరిగా లేదు కదా ఈ సేవ ఇంకొకరిని చేయనివ్వండి అని ఇన్‌చార్జ్ అక్కయ్య చెప్తే చేయనిస్తారా? ఆ సమయంలో జ్వరం లేదా తలనొప్పి ఎక్కడికి వెళ్ళిపోతాయి? మరల ఏదైనా సేవ చేయటం ఇష్టం లేకపోతే ఏమౌతుంది? తలనొప్పి వచ్చేస్తుంది, కడుపు నొప్పి కూడా వచ్చేస్తుంది. ఒకవేళ జ్వరం అని సాకు చెప్తే టీచర్ థర్మామీటర్ పెట్టుకోమని అంటారు కానీ తలనొప్పి, కడుపునొప్పికి అయితే థర్మామీటరే లేదు కదా! మూడ్ సరిగ్గా లేకపోతే కడుపునొప్పి అంటారు. ఇవి సోమరితనం యొక్క సాకులు. బేహద్ వైరాగ్యవృత్తి గుప్తం అయిపోయింది. సాకులు ప్రత్యక్షం అయ్యాయి. బాప్‌దాదా చూస్తున్నారు - పిల్లలందరు చాలా స్నేహంతో మధువనం చేరుకున్నారు. స్నేహం అయితే చూపించారు దానికి శుభాకాంక్షలు. బాప్‌దాదాకి కూడా పిల్లలందరి సంతోషం చూసి సంతోషం వస్తుంది కానీ ఇక ముందు ఏమి చేయాలి? కేవలం మధువనం వరకు రావటమేనా లేదా స్నేహం యొక్క రుజువు చూపించటానికి ఫరిస్తా రూపంలో వతనానికి చేరుకోవాలా? ఏం చేయాలి? మధువనం వరకు చేరుకున్నారు దీనికైతే శుభాకాంక్షలు కానీ ఫరిస్తా అయ్యి వతనానికి ఎప్పుడు చేరుకుంటారు? నడుస్తూ, తిరుగుతూ అందరికి ఫరిస్తాగా

Created by Universal Document Converter

కనిపించాలి. మాట, నడవడిక, జీవనవిధానం అన్నింటిలో ఫరిస్తాగా అవ్వాలి. మరియు ఫరిస్తా అంటేనే డబల్‌లైట్ అని అర్ధం. దినచర్యలో తేలికగాఅవ్వకూడదు కానీ సంబంధ, సంపర్కాలలో, స్థితిలో తేలికగా ఉండాలి. తేలికగా అవ్వటం వస్తుందా లేదా బరువు ఆకర్షిస్తుందా? బాప్‌దాదా స్నేహానికి రుజువు చూడాలనుకుంటున్నారు. స్నేహానికి రుజువు ఇస్తే మీరు చప్పట్లు కొట్టవలసిన పని లేదు. మాయ, ప్రకృతి మీకు చప్పట్లు కొడతాయి. మాయ కూడా ఓహో విజయీ! ఓహో!! అంటూ చప్పట్లు కొడుతుంది, ప్రకృతి కూడా చప్పట్లు కొడుతుంది. ఇప్పుడు కొంచెం పరివర్తన చేయండి.

ఈరోజు సీజన్ యొక్క చివరి మేళా. విదేశీయుల సీజన్ వేరు కానీ భారతదేశం యొక్క ప్రోగ్రామ్ ప్రమాణంగా ఈరోజు చివరిరోజు. మేళా యొక్క విషయం వేరు. మొత్తం సీజన్‌లో కలుసుకోవటం, మనోరంజనంగా ఉండటం, సంతోషంగా జరుపుకోవటం ఇది చాలా బావుంది కానీ రుజువు ఏమిటి! అనేది బాప్‌దాదా చూస్తున్నారు. సెంటర్స్‌లో అయినా లేదా మీ కుటుంబంలో ఉంటున్నా కూడా మీ దినచర్యను పరివర్తన చేసుకోండి. ఇంకేమి పరివర్తన చేసుకోవాలి? తండ్రిని అనుసరించాలి. బ్రహ్మాబాబా ఏం చేసారు? బ్రహ్మాబాబా సోమరితనంగా ఉండేవారా? రుజువు ఉంది కదా, చివరి రోజు వరకు విశ్రాంతి తీసుకున్నారా? బ్రహ్మాబాబా అంటే స్నేహం ఉంది కదా? ఎంత స్నేహం ఉంది? (అతి స్నేహం ఉంది) మరియు రుజువు ఎంత చూపించారు? దీనిలో అతిగా చూపించాము అని అనటంలేదు. ఇప్పుడు స్వయాన్ని స్నేహంతో పాటు శక్తిశాలిగా తయారుచేసుకోండి. స్వయం యొక్క పరివర్తనలో శక్తిరూపంగా అవ్వండి. సహజయోగం, సహజయోగం అంటూ సోమరితనంలోకి రాకండి. బాప్‌దాదా చూస్తున్నారు, స్వయం పట్ల, సేవ పట్ల, ఇతరుల సంబంధ, సంపర్కాల పట్ల సోమరితనం ఎక్కువగా వచ్చేసింది. అందరూ ఇలాగే నడుస్తున్నారు అని ఆలోచించకండి. ఒకరినొకరు కాపీ చేయకండి, బాబాని కాపీ చేయండి. ఇతరులను చూసే అలవాటు కొద్దిగా ఎక్కువైపోయింది. తమని తాము చూసుకోవటంలో సోమరితనం వచ్చేసింది. బాప్‌దాదా చెప్పారు కదా, దగ్గరదృష్టి బలహీనం అయిపోయింది మరియు దూరదృష్టి ఎక్కువైపోయింది. ఇప్పుడు ఏం చేస్తారు? సీజన్ యొక్క ఫలం ఏమి ఇస్తారు? బాబా వచ్చారు, కలుసుకున్నాము, జరుపుకున్నాము, మురళి విన్నాము ఇదే ఫలమా? ప్రతి సీజన్ బట్టి ఫలం ఉంటుంది కదా? ఈ సీజన్‌లో బాప్‌దాదాకి ఏ ఫలం భోగ్ (నైవేద్యం) చేస్తారు? భోగ్ చేసేటప్పుడు ఫలం కూడా పెడతారు కదా! అవైతే బజార్‌లో దొరుకుతాయి అదేమీ గొప్పవిషయం కాదు. ఇప్పుడు ఈ సీజన్‌లో ఏ ఫలం పంచిపెడతారు లేదా భోగ్ చేస్తారు? చేస్తారా లేదా కష్టమా? నెంబర్‌వన్ భోగ్ ఎక్కడినుండి వస్తుందో చూస్తాను. ప్రతిజ్ఞలు అయితే చాలా బాగా చేస్తున్నారు, ఎప్పుడు కాదు అనటంలేదు, అవును అనే అంటున్నారు. సంతోషం చేసేస్తున్నారు కానీ ఇప్పుడేమి చేస్తారు? అందరి సెంటర్స్ యొక్క భోగ్ చూస్తాను. కుటుంబంలో ఉండేవారు కూడా భోగ్ చేస్తున్నారా లేదా స్వయమే తినేస్తున్నారు? ఇది కేవలం సెంటర్స్‌లో ఉండేవారి పనే అని అనుకోకండి. ఇది అందరి పని. ఆజ్ఞాకారి యొక్క అడుగు ప్రత్యక్షంలోకి తీసుకురావాలి.

నాల్గవ అడుగు - నమ్మకధారి. ఎప్పుడు మనస్సుతో, బుద్ధితో, సంకల్పంతో బాబాతో అవిధేయతగా ఉండకూడదు. నమ్మకధారి అంటే సదా ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు. సంకల్పంలో కూడా దేహం, దేహ సంబంధీకులు, దేహం యొక్క పదార్ధాలు, దేహధారి వ్యక్తులు

Created by Universal Document Converter

ఆకర్షితం చేయకూడదు. భార్యాభర్తలు పరస్పరం నమ్మకంగా ఉంటారు స్వప్నంలో అయినా ఇతరుల స్మృతి వస్తే నమ్మకధారి అని అనరు. బ్రహ్మాబాబాని చూడండి సంకల్పం కూడా ఇతరులవైపు ఉండేది కాదు. అన్నీ ఒకే బాబాయే అటువంటి వారినే నమ్మకధారి అంటారు. ఒకవేళ పదార్థాల యొక్క ఆకర్షణ కానీ, సాధనాల యొక్క ఆకర్షణ కానీ ఉంటే సాధన ఖండితం అయిపోతుంది. నమ్మకం ఖండితం అయిపోతుంది. ఖండితం అయినది ఎప్పుడు సంపన్నంగా, పూజ్యంగా కాలేదు. అందువలన పరిశీలించుకోండి సంకల్పంలో కూడా ఏ ఆకర్షణ అవిధేయతగా తయారు చేయటం లేదు కదా? అని.ఒకవేళ కొంచెంగా అయినా ఎవరి పట్ల అయినా విశేష తగుల్పాటు ఉంటే, కొంచెం అయినా వ్యక్తిగత తగుల్పాటు ఉంటే, ఏదైనా గుణంపై, మంచి సంస్కారాలపై అయినా ఎక్కువగా ప్రభావితం అయితే వారిని నమ్మకధారి అని అనరు. అందరి విశేషతపై, బేహద్ విశేషతపై ఆకర్షితం అవ్వటం అనేది వేరే విషయం కానీ ఎవరైనా విశేష వ్యక్తి లేదా వైభవానికి ఆకర్షితం అయితే నమ్మకధారి జాబితా నుండి ఖండితం అయిపోతారు. అందువలన పరిశీలించుకోండి ఖండిత మూర్తిని కాదు కదా?అని. పూజ్యులే కదా? ఎక్కడైనా ఎక్కువ తగుల్పాటు,లొంగుపాటు లేదు కదా? సంకల్పంలో కూడా తగుల్పాటు ఉండకూడదు. వాచా, కర్మణా విషయం వదిలేయండి కానీ సంకల్పంలో అయినా ఉంటే ఖండితుల జాబితాలోకి వచ్చేస్తారు. పరిశీలించుకోవటం వస్తుంది కదా? మంచిది.

ఇప్పుడు ఏదైనా నవీనత చూపించండి. క్రొత్త సంవత్సరం ప్రారంభం అయ్యింది. బాప్‌దాదాకి ఆదిలో బేహద్ వైరాగ్యం సదా జ్ఞాపకం వస్తుంది. ఆ సమయం యొక్క ఫలాలు మీరే. బేహద్ వైరాగ్యవృత్తి లేకపోతే స్థాపన యొక్క వృద్ధి ఇంతగా జరిగేది కాదు. బ్రహ్మాబాబా అంతిమం వరకు పెద్ద వయస్సు అయినా కానీ తనువు యొక్క కర్మలఖాతా పూర్తి చేసుకుంటూ కూడా బేహద్ వైరాగ్య స్థితిని ప్రత్యక్షంగా చూపించారు. సాధనాలను స్వయం కోసం స్వీకరించలేదు. సేవ కోసం ఉండటం వేరు. స్వయం కొరకు స్వీకరించటం మరియు సేవ కొరకు కార్యంలో ఉపయోగించటంలో ఉన్న తేడా తెలుసు కదా? స్వయం పట్ల బేహద్ వైరాగ్యవృత్తి ఉండాలి, సేవ కొరకు సాధనాలను కార్యంలో ఉపయోగించండి.కానీ సాధనాలు సోమరితనంలోకి తీసుకురాకూడదు.అయితే బాబాని అనుసరించాలి కదా లేదా ఇక ముందు వచ్చేవారు అనుసరించాలా? మీరే చేయాలి. పిల్లలని సదా ఏమంటారు? కులదీపాలు. బ్రాహ్మణకులంలో సదా వెలిగి ఉండే దీపాలే కదా? బాబా యొక్క శ్రేష్ఠ ఆశల దీపాన్ని వెలిగించే కులదీపాలే కదా!

**నలువైపుల ఉన్నటువంటి స్నేహానికి ఋజువు ఇచ్చేవారికి, ప్రతి ఆజ్ఞను సంకల్పం, మాట మరియు కర్మలోకి తీసుకు వచ్చేవారికి, సదా స్వయాన్ని బాబా సమానంగా సాధారణంగా (సింపుల్) మరియు ఉదాహరణగా(సేంపిల్)గా తయారు చేసుకునేవారికి, బ్రహ్మాబాబా యొక్క ప్రతి అడుగుపై అడుగు వేసేవారికి, ఈవిధంగా శక్తిశాలి బాబా సమానంగా అయ్యే ధృడసంకల్పధారి పిల్లలందరికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సంగమయుగం అంటే ఉత్సవం యొక్క యుగం, ఉత్సవం జరుపుకోవటం అంటే అవినాశి ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండటం ... 26-2-95

ఈరోజు త్రిదేవ రచయిత త్రిమూర్తి శివతండ్రి తన యొక్క ఆత్మిక వజ్రాలతో వజ్రతుల్య జూబ్లీ మరియు వజ్రతుల్య జయంతి జరుపుకునేటందుకు వచ్చారు. ఈ విచిత్ర జయంతిని వజ్రతుల్య జయంతి అంటారు. ఎందుకంటే బాబా అవతరించేదే, గుడ్డిగవ్వగా ఉన్నవారిని వజ్రతుల్యంగా చేసేటందుకు. ఈ అద్భుతమైన జయంతియే మొత్తం కల్పంలో, మొత్తం విశ్వంలో అన్నింటికంటే అతీతమైనది మరియు ప్రియమైనది. ఎవరైనా జయంతి జరిపితే ఆత్మల యొక్క జయంతి, దేహధారుల జయంతి జరుపుతారు కానీ ఈ శివజయంతి శరీరధారి ఆత్మలది కాదు, నిరాకార బిందురూపుడు యొక్క జయంతి. శివజయంతి అనగానే జ్యోతిర్బిందు రూపమే ఎదురుగా వస్తుంది. కనుక మొత్తం కల్పంలో ఎప్పుడు అవినాశి పరమాత్మ యొక్క జయంతి జరుపరు. అశరీరి అయిన త్రిమూర్తి శివతండ్రి యొక్క జయంతి విచిత్రమైనది మరియు ఈ శివజయంతియే తండ్రి మరియు పిల్లలు ఇద్దరి జయంతి. ఈరోజు కేవలం బాబా యొక్క జయంతియే జరపడానికి వచ్చారా లేదా బ్రాహ్మణాత్మల యొక్క జయంతి జరిపేటందుకు కూడా వచ్చారా? అందరికీ చెప్తారు కదా, శివజయంతియే త్రిమూర్తి జయంతి, బ్రాహ్మణ జయంతి, పరమాత్మ తండ్రితో పాటు ఇంతమంది ఆత్మల యొక్క జయంతి అంటే ఇది విచిత్రమే కదా! లౌకికంలో అయితే తండ్రి యొక్క జన్మదినం మరియు పిల్లల జన్మదినం ఒకటే ఉండదు. రోజు ఒకటే అయినా సంవత్సరం అయితే తేడా ఉంటుంది. ఈవిధమైన విచిత్రజయంతి, అతీతమైన మరియు ప్రియమైన జయంతి జరుపుకునేటందుకు ఎక్కడెక్కడి నుండి వచ్చారు! విశ్వం యొక్క మూల, మూలల నుండి ఎందుకు వచ్చారు? మీ జయంతి జరుపుకునేటందుకు వచ్చారా లేదా బాబా యొక్క జయంతి జరిపేటందుకు వచ్చారా? లేదా ఇద్దరిదీ జరుపుకునేటందుకు వచ్చారా? మీరు బాబాకి శుభాకాంక్షలు ఇస్తారా లేదా బాబా మీకు శుభాకాంక్షలు ఇస్తారా? మీరు బాబాకి శుభాకాంక్షలు అని చెప్తున్నారు మరియు బాబా మీకు కోటానుకోట్ల శుభాకాంక్షలు చెప్తున్నారు. ఒక్కొక్క బ్రాహ్మణాత్మ వజ్రం కంటే విలువైనది. ఈ స్థూలవజ్రాలు మీ ముందు తక్కువే. ఈ ప్రపంచంలో వజ్రాలకే ఎక్కువ విలువ అందువలనే బాబా వజ్రతుల్యం అని అంటారు. కానీ మీ విలువ ముందు వజ్రం ఎంత! ఏమీ కాదు. ఈ వజ్రాలైతే మీ మహల్‌లో, గోడలలో ఉంటాయి. ఒక్కొక్క బ్రాహ్మణాత్మ వజ్రం కంటే ఎక్కువ. బాప్‌దాదా నలువైపుల వజ్రం కంటే అమూల్యమైన పిల్లలందరినీ ఎదురుగా చూస్తున్నారు. బాప్‌దాదా ఎదురుగా కేవలం మధువనం యొక్క సభయే కాదు కానీ విశ్వంతో నలువైపుల ఉన్న బ్రాహ్మణాత్మల యొక్క సభ ఉంది. అందరి మనస్సు యొక్క శుభాకాంక్షల స్నేహమయ పాట లేదా మాటను బాబా సమీపంగా వింటున్నారు. మనస్సు యొక్క ధ్వని మనోభిరాముని వద్దకు ముందుగానే చేరిపోతుంది. బాప్‌దాదా చూస్తున్నారు, పిల్లల సేవకు ప్రత్యక్షప్రమాణంగా నలువైపుల ఉన్న అందరు మధువనం లేదా స్వీట్‌హోమ్ వరకు చేరుకుంటున్నారు. శివజయంతిని ఉత్సవం అని అంటారు. యదార్థమైన ఉత్సవం బ్రాహ్మణాత్మ లైన మీరే జరుపుకుంటారు. ఎందుకంటే ఉత్సవం అంటే అర్థం – అందరు ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండటం. ఇక్కడ ఎవరైతే కూర్చున్నారో అందరి మనస్సులో ఉత్సాహ, ఉల్లాసాలు ఎంతగా ఉన్నాయి? అవినాశిగా ఉన్నాయా లేదా కేవలం ఈరోజు వరకే ఉంటాయా?

Created by Universal Document Converter

అవినాశిగా ఉంటాయి కదా? అందువలనే బాప్‌దాదా ఈ శ్రేష్ఠ సంగమయుగాన్ని ఉత్సవం యొక్క యుగం అని అంటారు. ప్రతి రోజు మీకు ఉత్సవమే.

మహిమ కూడా ఉంది మరియు మీరు అనేకతలో ఏకత అని టాపిక్ పేరు పెడతారు కదా అంటే ప్రత్యక్షంగా అనేక దేశాలు, అనేక భాషలు, అనేక రంగురూపాలు ఉంటాయి కానీ అనేకతలో కూడా అందరి మనస్సులో ఏకత ఉంది కదా! ఎందుకంటే ఒకే తండ్రి. అమెరికా నుండి వచ్చినా, ఆఫ్రికా నుండి వచ్చినా కానీ మనస్సులో ఒకే బాబా ఉంటారు. ఒకే శ్రీమతంపై నడిచేవారు. బాప్‌దాదాకి మంచిగా అనిపిస్తుంది, అనేక భాషలలో ఉంటూ కూడా మనస్సు యొక్క పాట, మనస్సు యొక్క భాష ఒకటే. ఏ భాష వారైనా కానీ అందరికీ నల్ల కిరీటం అయితే లభించింది కదా! (అంటే అందరు హెడ్‌ఫోన్స్ ద్వారా తమ,తమ భాషలలో మురళి వింటున్నారు ) తర్వాత ఈ నల్లకిరీటమే బంగారంగా అయిపోతుంది కానీ అందరి మనస్సు యొక్క భాష ఒకటే మరియు మనస్సు యొక్క మాట ఒకటే, నా బాబా. అన్ని భాషల వారు అనండి, నాబాబా అని. అవును, ఇది ఒకటే. అంటే అనేకతలో ఏకత కదా!

ఉత్సాహంలో ఉండేవారు అంటే సదా ఉత్సవం జరుపుకునే శ్రేష్ఠాత్మలు. ఎప్పుడూ కూడా ఉత్సాహం తక్కువ అవ్వకూడదు. మొదట కూడా చెప్పాను, బ్రాహ్మణజీవితం యొక్క శ్వాసయే, ఉత్సాహ,ఉల్లాసాలు. ఒకవేళ శ్వాస ఆగిపోతే జీవితం సెకనులో సమాప్తి అయిపోతుంది కదా! అలాగే బ్రాహ్మణజీవితంలో ఉత్సాహ,ఉల్లాసాలనే శ్వాస లేకపోతే బ్రాహ్మణజీవితమే లేదు. ఎవరైతే సదా ఉత్సాహ,ఉల్లాసాలలో ఉంటారో వారు నిశ్చయంతో చెప్తారు, బ్రాహ్మణులు ఉన్నదే ఉత్సాహ, ఉల్లాసాలలో అని మరియు ఎవరికైతే ఉత్సాహ,ఉల్లాసాలు తక్కువ అయిపోతాయో వారి మాటే మారిపోతుంది. వారు ఇది సరైనదే.. అవ్వాలి..... అయిపోతుంది... ఈ భాషలో మరియు ఆ భాషలో ఎంత తేడా ఉంది! వారి ప్రతి మాటలో తప్పకుండా అవ్వాలి కదా, అవ్వాలి కదా,.... ఇలా కదా, కదా అంటూ ఉంటారు. ఉత్సాహ, ఉల్లాసాల యొక్క ప్రెషర్ తక్కువ అవ్వటం వలనే అటువంటి మాటలు,బలహీన మాటలు వస్తాయి. ఉత్సాహ, ఉల్లాసాలు ఎప్పుడు తక్కువ అవ్వకూడదు. ఉత్సాహ, ఉల్లాసాలు ఎందుకు తక్కువ అవుతున్నాయి? బాప్‌దాదా సదా ఓహో, ఓహో అనండి అంటే ఎందుకు, ఎందుకు అంటున్నారు. ఒకవేళ ఏ పరిస్థితిలో అయినా ఎందుకు అనే మాట వస్తే ఉత్సాహ,ఉల్లాసాల యొక్క ప్రెషర్ తక్కువ అయిపోతుంది. బాప్‌దాదా ఇంతకు ముందు సంవత్సరం కూడా విశేషంగా డబల్ విదేశీయులకు చెప్పారు, ఎందుకు అనే మాటను బ్రాహ్మణుల డిక్షనరీ నుండి తీసేయండి అని. ఎందుకు అనే మాట వచ్చినప్పుడు ఎగిరిపోవాలి అనే మాట జ్ఞాపకం ఉంచుకుంటే ఎందుకు అనే మాట సమాప్తి అయిపోతుంది. ఏ పరిస్థితిలో అయినా,చిన్నది పెద్దదిగా అయినప్పుడు ఎందుకు అనే మాట వస్తుంది. ఇది ఎందుకు, ఇది ఏమిటి....అలా కాకుండా ఎగిరిపోతే పరిస్థితి ఏమౌతుంది? చిన్న ఆటబొమ్మగా అయిపోతుంది. ఎప్పుడైనా ఎందుకు అనే మాట మనస్సులో వస్తే బ్రాహ్మణుల డిక్షనరీలో ఎందుకు అనేమాట లేదు, ఎగిరిపోవాలి అనుకోండి. ఎందుకంటే ఎందుకు,ఎందుకు అనేది అయ్యో,అయ్యో అనేలా చేస్తుంది. బాప్‌దాదాకి నవ్వు కూడా వస్తుంది, ఒకవైపు మాకు లభించిన భాగ్యం ఎవరి లభించలేదు అంటారు మరలా ఇప్పుడిప్పుడే ఉత్సాహం తక్కువైపోతే నా భాగ్యమే ఇలా ఉందేమో తెలియటం లేదు అంటారు. నా భాగ్యంలో ఇంతే ఉంది అంటారు అంటే అయ్యో,అయ్యో అంటున్నట్లే కదా!

Created by Universal Document Converter

ఎప్పుడైనా అయ్యో,అయ్యో అనే దృశ్యాలు వస్తే ఓహో,ఓహో అనండి అప్పుడు ఆ దృశ్యాలు కూడా మారిపోతాయి మరియు మీరు కూడా మారిపోతారు.

డబల్‌విదేశీయులు ఈరోజుల్లో శుభ సంకల్పాల గురించి (పాజిటివ్ థింకింగ్) కోర్స్ చెప్తున్నారు కదా! విదేశంలో అందరు విశేషంగా డబల్‌విదేశీయులు ఈరోజుల్లో శుభ సంకల్పాల గురించి (పాజిటివ్ థింకింగ్) కోర్స్ చెప్తున్నారు కదా! విదేశంలో అందరు విశేషంగా ఇదే కోర్స్ చేయిస్తున్నారా? మీకు మీరు కూడా చేసుకుంటున్నారా లేదా కేవలం ఇతరులచేతే చేయిస్తున్నారా? ఏ సమయంలోనైనా ఏదైనా పరిస్థితి వస్తే మీకు మీరు విద్యార్థిగా అయ్యి మరలా స్వయమే టీచర్‌గా అయ్యి మీకు మీరే ఈ కోర్స్ చేయండి. మీకు మీరు చేసుకోగలుగుతున్నారా లేదా కేవలం ఇతరులకే చేస్తున్నారా? ఇతరులచే చేయించటం సహజం. ప్రతి వ్యక్తిని, విషయాన్ని మంచి వృత్తితో చూస్తూ, వింటూ, ఆలోచిస్తూ ఉంటే స్థితి ఎలా ఉంటుంది? ఈరోజుల్లో విజ్ఞానం ద్వారా ఎటువంటి సాధనాలు వచ్చాయంటే పనికిరాని వస్తువులను కూడా చాలా సుందరరూపంగా తయారుచేస్తున్నారు. ఎలా ఉన్నవాటిని ఎలా తయారుచేస్తున్నారో చూస్తున్నారు కదా! మీ వృత్తిని ఇలా పరివర్తన చేసుకోలేరా? వారు వచ్చింది వ్యతిరేక రూపంలో అయినా మీరు వ్యతిరేకవృత్తిని మంచిలోకి పరివర్తన చేసుకోండి. ఒకవేళ అలజడిలోకి వస్తున్నారు అంటే దానికి కారణం, వ్యతిరేకతను వినటం, ఆలోచించటం, మాట్లాడటం లేదా చేయటం. ఈ మోడల్ తయారుచేస్తారు కదా – ఆలోచించకండి, చూడకండి, మాట్లాడకండి, చేయకండి అని. శాంతిశక్తి వ్యతిరేకాన్ని మంచిలోకి పరివర్తన చేయలేదా! మీ మనస్సు, బుద్ధి ఏవిధంగా అయిపోవాలంటే అసలు వ్యతిరేకతను తాకకూడదు, సెకనులో పరివర్తన అయిపోవాలి. ఇంత తీవ్రమైన వేగాన్ని అనుభవం చేసుకుంటున్నారా? మనస్సు మరియు బుద్ధి ఇంత తీవ్రవేగం కలిగిన యంత్రంలా అయిపోవాలి.అవుతున్నాయా లేదా సమయం పడుతుందా? ఏదైనా వ్యతిరేక విషయం వచ్చినప్పుడు కొద్దిగా ఆలోచించటం, చూడటం చేస్తే అది సరైనదా! చాలా వేగంగా పరివర్తన అయిపోవాలి. దీనినే బ్రాహ్మణజీవితం యొక్క ఆనందం,మజా అంటారు. జీవించాలంటే మజాగా జీవించాలి, ఆలోచిస్తూ, ఆలోచిస్తూ జీవిస్తే దానిని జీవితం అనరు. ఇతరులకు రాజయోగం అంటే జీవించే కళ అని చెప్తారు కదా! మీరందరు రాజయోగి జీవితం కలిగిన వారే కదా! లేదా కేవలం చెప్పేవారా? రాజయోగం జీవించే కళ అయితే రాజయోగుల యొక్క కళ ఏమిటి? అదే కదా? కనుక ఉత్సవం జరుపుకోవటం అంటే ఆనందంలో ఉండటం. మనస్సులో కూడా మజాగా ఉండాలి, తనువు కూడా మజాగా ఉండాలి, సంబంధ, సంపర్కాలలో కూడా మజాగా ఉండాలి.

కొంతమంది పిల్లలు మాతో మేము మంచిగా ఉంటున్నాము, మేము మజాలో ఉంటున్నాము కానీ సంబంధ, సంపర్కాలలో అప్పుడప్పుడు మజాగా ఉంటున్నాము అంటున్నారు కానీ సంబంధ, సంపర్కాలే మన స్థితికి పరీక్ష. ఎవరైనా విద్యార్థి నేను పాస్‌విత్‌ఆనరే కానీ పరిక్ష సమయంలో మార్కులు తక్కువగా వస్తే అటువంటి వారిని ఏమంటారు? ఇలా అయితే లేరు కదా! పూర్తి పాస్ అయ్యేవారే కదా? బాప్‌దాదా చెప్పారు కదా, ఎవరైతే సమీపంగా ఉంటారో వారే పాస్ అవుతారు అని. సమీపంగా లేకపోతే పాస్ అవ్వరు. కనుక సదా ఎక్కడ ఉంటున్నారు? దూరంగా ఉంటున్నారు, సమీపంగా ఉండటంలేదు. డబల్ విదేశీయులు డబల్‌పాస్ అవ్వాలి కదా! మంచిది.

Created by Universal Document Converter

డబల్‌విదేశీయులు ఈసారి హైజంప్ చేసారు. హైజంప్ చేసి మధువనానికి చేరుకున్నారు. (ఈసారి ప్రతి సంవత్సరం కంటే ఎక్కువ సంఖ్యలో విదేశీయులు మధువనానికి వచ్చారు) మంచిది, డబల్‌విదేశీయులలో కొంతమందికి పట్టపురాణీలుగా అయ్యే అవకాశం బాగా లభించింది. మీ బెడ్డింగ్ ఎంత ఉంటుంది అంటే మీరు దానిపైనే నిద్రపోతారు, ఎందుకంటే ఒకటి పెద్దది తెచ్చుకుంటారు, ఒకటి చిన్నది తెచ్చుకుంటారు, చిన్నది తలగడగా చేసుకోండి. స్థానం తగ్గుతుంది కదా! బాప్‌దాదా ఆ దృశ్యం చూస్తున్నారు, ఎంత పెద్ద బెడ్డింగ్‌లు గొలుసులు కట్టి మరీ తీసుకువస్తున్నారు. ఆ దృశ్యం బావుంటుంది కదా! సంగమయుగంలో ఈ శ్రమ కూడా కొద్ది సమయమే తర్వాత ప్రకృతి కూడా మీకు దాసీ అయిపోతే ఇక దాసీలు చాలా మంది ఉంటారు. అప్పుడిక మీరు సామాన్లు మోయవలసిన అవసరం ఉండదు. ఇప్పుడు మీ రాజ్యం స్థాపన అవుతుంది, ఈ సమయంలో గుప్త వేషంలో ఉన్నారు, సేవాధారులుగా ఉన్నారు, తర్వాత రాజ్యాధికారిగా అవుతారు అప్పుడు సేవాధారులు అన్ని రకాలుగా సేవ చేస్తారు. ఎంతగా ఇప్పుడు తనువు, మనస్సు, ధనం మరియు సంపర్కాల ద్వారా సేవ చేస్తారో అంతగా అక్కడ సేవాధారులు ఉంటారు. అన్నింటికంటే మొదట ఈ ప్రకృతి యొక్క పంచతత్వాలే మీకు సేవాధారిగా అయిపోతాయి. మీ రాజ్యభాగ్యం జ్ఞాపకం ఉంది కదా! ఎన్ని సార్లు రాజ్యాధికారిగా అయ్యారు! లెక్కలేనన్ని సార్లు అయ్యారు మరియు అవుతూనే ఉంటారు. కానీ ఆ రాజ్యాధికారి కంటే ఇప్పటి ఈ సేవాధారి జీవితం శ్రేష్ఠమైనది. ఎందుకంటే ఇప్పుడు బాబా మరియు పిల్లలు వెంట ఉన్నారు. ఇప్పుడు ఏరకంగా సేవ చేసినా సేవకు ప్రత్యక్షఫలం ఇప్పుడే లభిస్తుంది. బాబా యొక్క స్నేహం, సహయోగం మరియు బాబా ద్వారా లభించిన ఖజానా సేవకు ప్రత్యక్షఫల రూపంలో లభిస్తున్నాయి. ఎప్పుడైనా ఏదైనా విశేషసేవ చేస్తున్నప్పుడు మరియు యుక్తియుక్త సేవ చేస్తున్నప్పుడు ఎంత సంతోషంగా ఉంటుంది! ఆ సమయంలో మన ముఖం యొక్క ఫోటో తీస్తే ఎలా ఉంటుంది? ఒకవైపు సేవ చేస్తున్నారు మరియు రెండవవైపు మీ కోసం ప్రత్యక్షఫలం సదా తయారుగా ఉంటుంది. ఒక చేతితో సేవ చేయండి, రెండవ చేతితో ఫలం తినండి, ఇలా అనుభవం అవుతుందా? సేవలో చాలా కష్టం ఉందా? సేవలో అలజడి వస్తుందా, లేదా? అప్పుడప్పుడు వస్తుంది. ఈ అలజడియే పరిపక్వంగా చేస్తుంది, అనుభవీగా చేస్తుంది. అలజడిలోకి ఎందుకు వస్తున్నారంటే కేవలం వర్తమానాన్నే చూస్తున్నారు కానీ ఆ వర్తమానంలో దాగి ఉన్న భవిష్యత్తు స్పష్టంగా కనిపించటంలేదు అందువలన అలజడిలోకి వస్తున్నారు. పెద్ద, పెద్ద నాజుకు పరిస్థితులు ఏవైతే వస్తున్నాయో అవి వాస్తవంగా చాలా పెద్ద పాఠం చదివిస్తున్నాయి, అది పరిస్థితి కాదు, మీకు టీచర్. ఈ పరిస్థితి ఏమి పాఠం చదివించింది? అనే దృష్టితో చూడండి. దీనినే వ్యతిరేకాన్ని మంచిలోకి పరివర్తన చేసుకోవటం అంటారు. కేవలం పరిస్థితినే చూస్తే భయపడతారు. పరిస్థితి అనేది మాయ ద్వారా క్రొత్త, క్రొత్త రూపాలలో వస్తుంది. ఒకసారి ఏ రూపంలో వచ్చిందో మరలా అదే రూపంలో రాదు. క్రొత్త రూపంలో వస్తుంది. ఇది క్రొత్త విషయం, ఇది అవ్వటంలేదు, ఇది అవ్వకూడదు.....ఇలా వాటికి భయపడిపోతున్నారు. కానీ మాయ అంతిమం వరకు బహురూపిగా అయ్యి బహురూపాలు చూపిస్తుంది, ఇది అర్థం చేసుకోండి. మాయకు బహురూపిగా అవ్వటం చాలా బాగా వచ్చు మరియు చాలా తొందరగా కూడా అవుతుంది. మీ స్థితి ఎలా ఉంటే ఆ రూపంలో పరిస్థితి వస్తుంది. ఈరోజు ఒకవేళ సోమరితనం యొక్క అలలలో ఉన్నారనుకోండి మాయ కూడా

Created by Universal Document Converter

అప్పుడు సోమరితనం యొక్క పరిస్థితి రూపంలో వస్తుంది. ఒకరోజు మూడ్‌ఆఫ్‌గా ఉన్నారను కోండి, ఆరోజు మాయ కూడా మూడ్‌ఆఫ్ పరిస్థితి రూపంలోనే వస్తుంది.మరలా నేను మొదటే ఆలోచించాను కదా, మరలా ఏమయ్యింది? అంటున్నారు. అందువలన మాయను చూసేటందుకు, తెలుసుకునేటందుకు త్రికాలదర్శి మరియు త్రినేత్రి అవ్వండి. ముందు, వెనుక, ఎదురుగా త్రినేత్రి అవ్వండి.

మీరందరు త్రినేత్రి మరియు త్రికాలదర్శి కదా? డబల్‌విదేశీయులు త్రికాలదర్శియేనా, అవునా లేక కాదా? అవునా,కాదా అనేది అందరు చెప్పండి.(అవును) మీ భాషలో అయితే బాగా మాట్లాడుతున్నారు. అందరు సంతోషంగా ఉన్నారా? (ఉన్నాము) ఇంత పెద్ద సంఘటనలో మజా వస్తుందా? (వస్తుంది) వచ్చే సంవత్సరం ఇంత గుంపులో రాకూడదు, తర్వాత వద్దాము అని కొంతమంది ఆలోచించటంలేదు కదా? సంఘటన యొక్క మజా కూడా ప్రేమ. ప్రోగ్రామ్ ప్రమాణంగా రావలసి ఉంటుంది, ఎక్కువ మంది రాకూడదు కానీ అన్నింటిలో సర్దుకునేశక్తి యొక్క అలవాటు ఉండాలి. సర్దుకునేశక్తి సదా విజయీగా చేస్తుంది. బ్రహ్మాబాబాని చూస్తే పిల్లలతో పిల్లవానిగా అయ్యి సర్దుకుపోయేవారు, పెద్దవారితో పెద్దవానిగా అయ్యి సర్దుకుపోయేవారు. బీదజీవితంలో మరియు సాధనాల ఉన్న జీవితంలో రెండింటిలో కూడా సర్దుకుపోవాలి మరియు సంతోషంతో ఉండాలి, ఆలోచిస్తూ ఉండటం కాదు. ఇక్కడ దు:ఖమైతే ఉండదు కానీ సంతోషంగా ఉండడానికి బదులు ఇది ఎలా అయ్యింది, ఇది ఏమిటి.....ఇలా కొద్దిగా ఆలోచిస్తున్నారు. ఇలా ఆలోచించేవారికి సర్దుకునే మజాలో ఉండటానికి కొంచెం సమయం పడుతుంది. మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి - ఎటువంటి పరిస్థితి అయినా, మంచి పరిస్థితి అయినా, చలింపచేసేది అయినా కానీ ప్రతి సమయం, ప్రతి పరిస్థితిలో స్వయాన్ని సర్దుకోగలుగుతున్నానా? అని. డబల్‌విదేశీయులకు ఒంటరిగా ఉండటం కూడా బావుంటుంది మరియు తోడుని కూడా చాలా బాగా తయారుచేసుకుంటారు. కానీ అందరితో కలిసి ఉన్నా లేదా ఒంటరిగా ఉన్నా రెండింటిలో సర్దుకోవటమే బ్రాహ్మణజీవితం. సంఘటనలో ఉంటే తల బరువు అయిపోతుంది, నేను ఏకాంతంగా ఉండాలి, ఈ భయంకరయుద్ధం నాకు వద్దు, నేను ఒంటరిగా ఉండాలి.....ఇలా అనుకోకండి. మనస్సుతో ఒంటరిగా అంటే బాహర్ముఖత నుండి అంతర్ముఖతలోకి వెళ్ళిపోండి అదే ఒంటరితనం. కొంతమంది అంటారు కదా, నాకు ఒక్కరికే వేరే గది కావాలి వేరేవారు ఉండకూడదు అని కానీ ఒక్కరికే గది దొరికినా మజాగా నిద్రపోండి లేదా 10 మధ్యలో నిద్రపోవలసి వచ్చినా మజాతో నిద్రపోండి. విదేశీయులు 10 మందితో కలిసి పడుకుంటారా లేదా కష్టమనిపిస్తుందా? నిద్రపోగలరా? (అలాగే) మంచిది, వచ్చే సంవత్సరం 20,20 మందిని పడుకోపెడతారు. సమయం మారుతూ ఉంది మరియు మారుతూ ఉంటుంది. ప్రపంచం యొక్క పరిస్థితులు కూడా ఉంటున్నా అన్నీ చలిస్తాయి, అన్ని ఆధారాలు తెగిపోతాయి. అటువంటి సమయంలో ఏమి కావాలి? ఒకే బాబా యొక్క ఆధారం కావాలి. మీరు చాలా, చాలా, చాలా అదృష్టవంతులు, ఇక మీకు సహజసాధనాలు లభించే సమయం. మీ బ్రాహ్మణజన్మ సహజ సాధనాలతో ఉంటుంది. కానీ సాధనాలు మరియు సాధన రెండూ ఉండాలి, సాధనాలను చూస్తూ సాధనను మర్చిపోకూడదు. ఎందుకంటే చివరికి సాధనయే ఉపయోగపడుతుంది. అర్ధమైందా! బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, డబల్‌విదేశీయులు సందేశం ఇవ్వటంలో చాలా మంచి పాత్రను అభినయిస్తున్నారు. సేవాకేంద్రాలు

Created by Universal Document Converter

కూడా చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో తెరుస్తున్నారు. బాప్‌దాదా ఈరోజు మీ అందరికీ ఉత్సవం జరుపుకున్నందుకు శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు మరియు వెనువెంట సేవకు కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మరియు అండర్‌లైన్ కూడా చేయిస్తున్నారు-సేవ మరియు స్వస్థితి రెండింటిలో తీవ్రవేగంతో ఉండండి అని. స్వస్థితి మరియు సేవ రెండింటి సమానత సదా స్మృతితో ఉండాలి. అప్పుడప్పుడు బాప్‌దాదా వింటున్నారు మరియు చూస్తున్నారు కూడా, ఏదైనా సేవ ఉన్నప్పుడు పరుగుపెట్టుకుంటూ ఆ కార్యం చేస్తున్నారు కదా, కార్యం యొక్క ఉత్సాహంలో కార్యం చేసేస్తున్నారు, కానీ అప్పుడప్పుడు కొంతమంది అంటున్నారు, సేవకి వెళ్ళాము కనుక స్థితి కొద్దిగా బలహీనం అయ్యింది అని. అలా ఉండకూడదు. ఇప్పుడు యోగంలోనే కూర్చుంటాము, సేవ చేయము అని కూడా అనకూడదు. యోగం మరియు సేవ కలిసి ఉండాలి.

**నలువైపుల ఉన్నటువంటి అమూల్యమైన విశేష రత్నాలకు, సదా ప్రతి రోజు ఉత్సాహంతో ఉత్సవం జరుపుకునే శ్రేష్ఠాత్మలకు, సదా స్వస్థితి మరియు సేవ యొక్క ఉన్నతిలో సమానంగా ఉంటూ ఆశీర్వాదాలకు అధికారులుగా అయ్యే ఆత్మలకు, సదా పరిస్థితిని సహజంగా దాటే అచంచలమైన, స్థిరమైన, మహావీర్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బ్రాహ్మణులు అంటే ధర్మశక్తి మరియు స్వరాజ్యశక్తి యొక్క అధికారి ఆత్మలు ... 7-3-95

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలలో విశేషంగా రెండు శక్తులను చూస్తున్నారు. ఆరెండు శక్తులు 1. ధర్మశక్తి 2. స్వరాజ్యశక్తి. బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత - ఈ రెండు శక్తులు ప్రతీ ఒక్కరికి లభిస్తాయి. ధర్మశక్తి అంటే సత్యత, పవిత్రత యొక్క ధారణా స్వరూపం మరియు స్వరాజ్యశక్తి అంటే అధికారి అయ్యి సర్వకర్మేంద్రియాలను మీ అధికారంతో ఆజ్ఞానుసారం నడిపించాలి. స్వరాజ్యాధికారి, స్వరాజ్యం యొక్క శక్తి కలిగిన వారు ఏ పరిస్థితిలో, ప్రకృతి లేదా మాయ యొక్క సర్వరూపాలకి ఆధీనం అవ్వరు, అధికారిగా ఉంటారు. ప్రతి బ్రాహ్మణాత్మకి బాప్‌దాదా ఈ రెండు శక్తులను ఇచ్చారు కదా? అందరిలో ఈ రెండు శక్తులు ఉన్నాయా లేదా ఇప్పుడింకా పూర్తిగా రాలేదా? ఇప్పుడు ఈ రెండు శక్తులను పొందినవారే భవిష్యత్తులో ధర్మం మరియు రాజ్యశక్తికి అధికారిగా అవుతారు. రెండు శక్తులు ధారణ చేసారా? మీ చిత్రం చూసారా? మీకు చిత్రం ఉందా? లేదా భారతదేశం వారిదా? డబల్ విదేశీయులకి చిత్రం ఉందా?లేదా ఇతరుల చిత్రమా? అయితే ఆ చిత్రంలో రెండు శక్తుల యొక్క గుర్తులు చూసారా? తెలుసా? ఇక్కడ స్వర్గం యొక్క చిత్రం ఉంది కదా దానిలో గుర్తులు ఉన్నాయి కదా? ధర్మశక్తికి గుర్తు - ప్రకాశ కిరీటం మరియు రాజ్యశక్తికి గుర్తు - రత్న జడిత కిరీటం. ఇలా మీ చిత్రం చూసారా? ఈ రెండు శక్తులను ఈ సమయంలోనే ధారణ చేస్తున్నారు. అర్ధకల్పం ఈ రెండు శక్తులు మీ అందరి యొక్క ఒకే చేతిలో ఉంటాయి. ద్వాపరయుగం నుండి ధర్మశక్తి వేరు అయిపోయింది

Created by Universal Document Converter

కూడా చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో తెరుస్తున్నారు. బాప్‌దాదా ఈరోజు మీ అందరికీ ఉత్సవం జరుపుకున్నందుకు శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు మరియు వెనువెంట సేవకు కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మరియు అండర్‌లైన్ కూడా చేయిస్తున్నారు–సేవ మరియు స్వస్థితి రెండింటిలో తీవ్రవేగంతో ఉండండి అని. స్వస్థితి మరియు సేవ రెండింటి సమానత సదా స్మృతితో ఉండాలి. అప్పుడప్పుడు బాప్‌దాదా వింటున్నారు మరియు చూస్తున్నారు కూడా, ఏదైనా సేవ ఉన్నప్పుడు పరుగుపెట్టుకుంటూ ఆ కార్యం చేస్తున్నారు కదా, కార్యం యొక్క ఉత్సాహంలో కార్యం చేసేస్తున్నారు, కానీ అప్పుడప్పుడు కొంతమంది అంటున్నారు, సేవకి వెళ్ళాము కనుక స్థితి కొద్దిగా బలహీనం అయ్యింది అని. అలా ఉండకూడదు. ఇప్పుడు యోగంలోనే కూర్చుంటాము, సేవ చేయము అని కూడా అనకూడదు. యోగం మరియు సేవ కలిసి ఉండాలి.

**నలువైపుల ఉన్నటువంటి అమూల్యమైన విశేష రత్నాలకు, సదా ప్రతి రోజు ఉత్సాహంతో ఉత్సవం జరుపుకునే శ్రేష్ఠాత్మలకు, సదా స్వస్థితి మరియు సేవ యొక్క ఉన్నతిలో సమానంగా ఉంటూ ఆశీర్వాదాలకు అధికారులుగా అయ్యే ఆత్మలకు, సదా పరిస్థితిని సహజంగా దాటే అచంచలమైన, స్థిరమైన, మహావీర్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బ్రాహ్మణులు అంటే ధర్మశక్తి మరియు స్వరాజ్యశక్తి యొక్క అధికారి ఆత్మలు ... 7–3–95

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలలో విశేషంగా రెండు శక్తులను చూస్తున్నారు. ఆరెండు శక్తులు 1. ధర్మశక్తి 2. స్వరాజ్యశక్తి. బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత – ఈ రెండు శక్తులు ప్రతీ ఒక్కరికి లభిస్తాయి. ధర్మశక్తి అంటే సత్యత, పవిత్రత యొక్క ధారణా స్వరూపం మరియు స్వరాజ్యశక్తి అంటే అధికారి అయ్యి సర్వకర్మేంద్రియాలను మీ అధికారంతో ఆజ్ఞానుసారం నడిపించాలి. స్వరాజ్యాధికారి, స్వరాజ్యం యొక్క శక్తి కలిగిన వారు ఏ పరిస్థితిలో, ప్రకృతి లేదా మాయ యొక్క సర్వరూపాలకి ఆధీనం అవ్వరు, అధికారిగా ఉంటారు. ప్రతి బ్రాహ్మణాత్మకి బాప్‌దాదా ఈ రెండు శక్తులను ఇచ్చారు కదా? అందరిలో ఈ రెండు శక్తులు ఉన్నాయా లేదా ఇప్పుడింకా పూర్తిగా రాలేదా? ఇప్పుడు ఈ రెండు శక్తులను పొందినవారే భవిష్యత్తులో ధర్మం మరియు రాజ్యశక్తికి అధికారిగా అవుతారు. రెండు శక్తులు ధారణ చేసారా? మీ చిత్రం చూసారా? మీకు చిత్రం ఉందా? లేదా భారతదేశం వారిదా? డబల్ విదేశీయులకి చిత్రం ఉందా?లేదా ఇతరుల చిత్రమా? అయితే ఆ చిత్రంలో రెండు శక్తుల యొక్క గుర్తులు చూసారా? తెలుసా? ఇక్కడ స్వర్గం యొక్క చిత్రం ఉంది కదా దానిలో గుర్తులు ఉన్నాయి కదా? ధర్మశక్తికి గుర్తు – ప్రకాశ కిరీటం మరియు రాజ్యశక్తికి గుర్తు – రత్న జడిత కిరీటం. ఇలా మీ చిత్రం చూసారా? ఈ రెండు శక్తులను ఈ సమయంలోనే ధారణ చేస్తున్నారు. అర్ధకల్పం ఈ రెండు శక్తులు మీ అందరి యొక్క ఒకే చేతిలో ఉంటాయి. ద్వాపరయుగం నుండి ధర్మశక్తి వేరు అయిపోయింది

Created by Universal Document Converter

మరియు రాజ్యశక్తి వేరు అయిపోయింది. అందువలనే ధర్మపితలు రావల్సివచ్చింది. ధర్మపితలు మరియు రాజులు ఇద్దరు వేరువేరుగా ఉంటారు కానీ మీ రాజ్యంలో ధర్మం మరియు రాజ్యం వేరుగా ఉంటాయా? ప్రతి ఒక్కరి దగ్గర రెండు శక్తులు కలిసి ఉంటాయి అందువలనే అఖండ నిర్విఘ్న రాజ్యం నడుస్తుంది. అందువలన ప్రతి ఒక్కరిలో ఈ రెండు శక్తులను చూస్తున్నారు, ప్రతీ ఒక్కరు స్వయంలో ఎంత వరకు ధారణ చేశారు? అని. ఎంత వరకు అధికారిగా అయ్యారు? అని. సదా అధికారిగా ఉంటున్నారా లేదా అప్పుడప్పుడు ఆధీనం, అప్పుడప్పుడు అధికారిగా ఉంటున్నారా? ఇప్పుడిప్పుడే అధికారిగా, ఇప్పుడిప్పుడే ఆధీనం అయితే బావుంటుందా? లేక సదా అయినవారు మంచిగా ఉంటారా? సదా అధికారం కావాలా లేదా కొంచెం సమయం కోసం కావాలా? సదా కావాలా? మంచిది. అయితే సదా అధికారిగా ఉంటున్నారా? కావాలా అంటే అవును అన్నారు. కావాలి కదా? స్వయం బాబా అధికారం ఇస్తున్నారు. ఇచ్చేవారు ఇస్తున్నారు. తీసుకునే వారు ఏం చేయాలి? ఇవ్వటం సహజమా లేదా తీసుకోవటం సహజమా? తీసుకోవటంలో అయితే ఏమీ కష్టం లేదు కదా! ఇవ్వటంలో అయితే ఆలోచిస్తారు ఇవ్వనా, వద్దా, కొంచెం ఇవ్వాలా, ఎక్కువ ఇవ్వాలా.... అని కానీ తీసుకోవటంలో ఎంత లభిస్తే అంత తీసుకుంటాం అని అంటారు. తీసుకోవటంలో మొదటి నెంబరా లేదా రెండవ నెంబరా? తీసుకోవటంలో ఎవరు? ఇచ్చే విషయం తర్వాత అడుగుతాను. తీసుకోవటంలో మొదటి నెంబరేనా? దీనిలో ఎవరూ రెండవ నెంబర్‌గా అవ్వరు. మరలా ఇవ్వవలసి వచ్చినప్పుడు ......? ఇవ్వటంలో కూడా మొదటి నెంబరేనా లేదా ఆలోచించవల్సి వస్తుందా, ధైర్యం ఉంచుకోవలసి వస్తుందా! వాస్తవానికి మీరు ఇచ్చేది ఏమిటి? బ్రాహ్మణజీవితంలో ఇవ్వటమా లేక తీసుకోవటమా? ఇచ్చే వస్తువు కంటే తీసుకునే వస్తువు శ్రేష్టమైనది అయితే అది ఏమైనట్లు? ఇచ్చినట్లు అయ్యిందా లేదా తీసుకున్నట్లు అయ్యిందా? ఇవ్వవలసిందే, ఇవ్వాలి అని ఆలోచిస్తే బరువు అయిపోతారు. తీసుకోవటంలో అయితే సదా సంతోషంగా ఉంటారు, ధైర్యంగా ఉంటారు. ఇవ్వటంలో అయితే ఆలోచిస్తున్నారు ఇవ్వటం కష్టం అని కానీ మొదట తీసుకుంటున్నారు. మరలా మీరు ఇచ్చేది ఏదీ లేదు. బాబాకి ఇవ్వటానికి మీ దగ్గర ఏదైనా ఉందా? ఇచ్చేది మంచి వస్తువు ఇస్తారా లేక చెడు వస్తువు ఇస్తారా? అయితే మీ దగ్గర మంచిది ఏది ఉంది? తనువు మంచిగా ఉందా? మనస్సు మంచిగా ఉందా? ధనం మంచిగా ఉందా? పనికిరానివి ఉన్నాయి. మందుల యొక్క తోపిడితో శరీరాన్ని నడిపించు కుంటున్నారు. తోస్తే నడిచే వాహనం మంచిగా ఉంటుందా! బ్రాహ్మణ జీవితంలో తీసుకోవడమే తీసుకోవటం. బాబా అయితే నవ్వుకుంటున్నారు – పిల్లలు బాబా కంటే చతురులు అని. మొదట తీసుకుంటున్నారు మరలా ఇవ్వటానికి ఆలోచిస్తున్నారు. తెలివైన వారు కదా! మంచిది, తండ్రికి పిల్లలు తెలివైనవారిగా ఉంటే మంచిగా అనిపిస్తుంది కానీ నడుస్తూ,నడుస్తూ డల్‌గా అయిపోతే మంచిగా అనిపించదు. ఒక్కొక్కసారి పిల్లల యొక్క ముఖం ఎలా ఉంటుందంటే వారికి ఏమైందో కూడా తెలియటంలేదు. ఎలాగైతే శరీరంలో రక్తం తక్కువైపోతే బలహీనంగా అయిపోతారు కదా, ముఖం ద్వారా కూడా ఆ బలహీనత కనిపిస్తుంది, ముఖం పాలిపోతుంది. అలాగే ఇక్కడ కూడా సంతోషం, శక్తులు తక్కువ అయిపోయిన కారణంగా ముఖం ఎలా ఉంటుందంటే ... ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. అందరు అనుభవీలే. కదా! ఒకవైపు సంతోషాల యొక్క ఖజానా లభించింది అంటారు, అది అవినాశి అయినా కానీ ఎలా తక్కువ అవుతుంది? బాబా దగ్గర

Created by Universal Document Converter

రోజంతటి మీ అందరి మనస్సు యొక్క మూడ్ మరియు ఆ మనస్సు యొక్క మూడ్ అనుసరించి మీ ముఖం ఎలా మారుతుందో చిత్రాలు అక్కడ ఉంటాయి. మీరు చిత్రాలతో ప్రదర్శిని తయారు చేస్తారు కదా అలాగే బాబా దగ్గర మీ చిత్రాల యొక్క ప్రదర్శిని ఉంటుంది. అందువలన సదా జ్ఞాపకం ఉంచుకోండి నేను బ్రాహ్మణ ఆత్మను, రాజ్యశక్తి మరియు ధర్మశక్తి యొక్క అధికారి ఆత్మను అని. ఈ స్మృతి యొక్క నిశ్చయం ఉంటే నషా ఉంటుంది, నిశ్చయం తక్కువైతే నషా కూడా తక్కువ అవుతుంది. అందువలన పరిశీలించుకోండి - ఈ శక్తులు సదా వెంట ఉంటున్నాయా లేదా అప్పుడప్పుడు పోగొట్టుకుంటున్నారా, అప్పుడప్పుడు వస్తున్నాయా? అని. మంచిది, ఎక్కువమంది డబల్ విదేశీయులు ఉన్నారు. బాప్‌దాదా విశేషంగా డబల్ విదేశీయులని అడుగుతున్నారు రోజంతటిలో మీ అధికారం యొక్క సీట్‌పై సెట్ అవుతున్నారా లేక తొందరగా అప్‌సెట్ అయిపోతున్నారా? ఏమి అవుతుంది? సెట్ అవుతున్నారా; అప్‌సెట్ అవుతున్నారా? అవ్వటం లేదు అని చెప్పండి. అవునా? కాదా? అవుతున్నారా అప్‌సెట్? లేదా అది పూర్వపు విషయం, ఇప్పటిది కాదు కదా? ఆ విషయం గతించిపోయింది కదా! ఇప్పుడు అవ్వటం లేదు కదా ఎందుకంటే ఇప్పుడు జ్ఞానసాగరులుగా, శక్తిశాలిగా అయిపోయారు.

చిన్న విషయంలో అప్‌సెట్ అవ్వటం, ముఖం మారిపోవటం, మూడ్ మారిపోవటం ఇలా ఉండటం లేదు కదా, లేదా అప్పుడప్పుడు ఇంకా అప్‌సెట్ అవుతున్నారా? అప్పుడప్పుడు అవుతున్నారా? అవును అంటున్నారు. పాండవులు కూడా అవును అంటున్నారు. మంచిది. అప్‌సెట్ అవ్వటం అనేది ఏమిటో మర్చిపోయాం, అంత శక్తిశాలి ఆత్మలుగా అయిపోయాం అని భావించేవారు చేతులు ఎత్తండి! సత్యం (నిజం) చెప్తున్నారు, శుభాకాంక్షలు. ఇప్పుడు ఈ సీజన్‌లో మధువనంలో ఏదొకటి వదిలి, మరొకటి తీసుకుని వెళ్తారా? చాలామంది మధువనంలో శివరాత్రి జరుపుకున్నారు కదా! ఎవరి పుట్టినరోజు అయితే వారికి బహుమతి ఇస్తారు కదా! కనుక బాబాకి ఏమి బహుమతి ఇచ్చారు? అప్‌సెట్ అవ్వటం అనే దానిని బాబాకి బహుమతిగా ఇచ్చేయండి. ధైర్యం ఉందా? చేతులెత్తండి, టి.విలో అందరి చేతులు చూపించండి. ఆలోచించి, అర్ధం చేసుకుని పక్కాగా చేతులెత్తండి. అనువాదం చేసేవారు కూడా చేతులెత్తండి. అందరి చేతులు ఫోటో తీయబడినవి. బాప్‌దాదాకి ఆ ముఖం మంచిగా అనిపించటంలేదు. బాప్‌దాదా సదా ప్రతి బిడ్డను వికసించిన ఆత్మిక గులాబీగా చూడాలనుకుంటారు. వాడిపోయినట్లుగా కాదు. వికసించినట్లుగా చూడాలనుకుంటున్నారు. ఎవరితో ప్రేమ ఉంటుందో వారికి ఏది ఇష్టమో అదే చేస్తారు కదా! డబల్ విదేశీయులు అయితే చాలా ప్రేమ ఇస్తారు. అయితే బాబాతో ప్రేమ ఉందా? అందరికి ఉందా? ఎంత ఉంది? చాలా ఉంది. డబల్ విదేశీయులు బాబాని చాలా ప్రేమిస్తారు అయితే బాబాకి ఏది ఇష్టమనిపిస్తుందో అదే మీకు ఇష్టమనిపిస్తుంది కదా! ఏం చేయను, విషయం అటువంటిది అందువలన అప్‌సెట్ అయిపోయాం అనేలాంటి సమాచారం ఎవరి నుండి రాకూడదు. విషయం అప్‌సెట్ చేసేది అయినా మీరు అప్‌సెట్ అయ్యే స్థితిలోకి రాకండి. ఊయల ఊగుతారు కదా! ఊయల కూడా చాలా పైకి - క్రిందికి తీసుకుని వెళ్తుంది. అది కూడా అప్‌సెట్ (అయోమయం) చేస్తుంది. చాలా క్రిందికి లేదా పైకి వేగంగా ఊపుతూ శరీరాన్ని అప్‌సెట్ చేస్తుంది కదా కానీ దానిని ఆటగా భావిస్తారు అంతేకానీ అప్‌సెట్ అవుతారా? అవుతారా? ఎందుకు అవ్వటంలేదు? ఆటగా భావిస్తారు కనుక అప్ సెట్ అవ్వటానికి బదులు మనోరంజనంగా భావిస్తారు. కారణం

Created by Universal Document Converter

ఏమిటి? దానిని ఆటగా భావిస్తారు. ఇలా ఏవైనా అప్‌సెట్ చేసే విషయాలు వచ్చినా, తప్పక వస్తాయి, ఎవరైతే చేతులెత్తారో వారి దగ్గరికి ఇంకా ఎక్కువగా అప్‌సెట్ చేసే విషయాలు వస్తాయి. ఎందుకంటే మాయ కూడా మురళి వింటుంది. అందువలన ఇలాంటి విషయాలు వచ్చినా కానీ ఒక ఆటగా భావించండి. భయపడకండి. అది ఊపుతుంది ఊపనివ్వండి. కానీ మనస్సులో భయపడకూడదు. జ్ఞానసాగరులుగా, శక్తిశాలిగా అయిపోండి. ఆ సీట్‌ని వదలవద్దు. ఒకటి, రెండు సార్లు మాయ చూస్తుంది కానీ ఇక వీరు అప్‌సెట్ అయ్యేవారు కాదు అనుకుని స్వయం అప్‌సెట్ అయిపోతుంది. ఇక మిమ్మల్ని అప్‌సెట్ చేయదు. విషయాలను పంచుకోండి, ఏదైనా విషయం వస్తే జ్ఞానసాగరులు కనుక అనుకుంటారు కదా - ఇది సరైనది, ఇది సరైనది కాదు, ఇది ఇలా అవ్వాలి. ఇలా అవ్వకూడదు .... ఇలా విషయాన్ని ఇచ్చిపుచ్చుకోండి కానీ అప్‌సెట్ రూపంతో కాదు. ఒకవైపు మాట్లాడుతూ ఉంటారు. రెండవ వైపు గంగ, యమునలు (కన్నీళ్ళు) ప్రవహిస్తూ ఉంటాయి. మనస్సు ద్వారా ఏడవటం మరియు కళ్ళ ద్వారా ఏడవటం రెండూ కూడా మంచిది కాదు. అయితే బహుమతి ఇవ్వటానికి తయారుగా ఉన్నారా? ఆలోచించుకున్నారా లేదా మామూలుగా అవును అని అనేశారా?

బాప్‌దాదా చాలా సహజమైన మాటలతో యుక్తి చెప్తున్నారు ఏదైనా పరిస్థితి లేదా ప్రకృతి అలజడి రూపంలో వచ్చినా రెండు మాటలను జ్ఞాపకం ఉంచుకోండి - నాట్ మరియు డాట్. ఇదైతే సహజమే కదా, మర్చిపోరు కదా! ఏదైనా విషయం తప్పు అయితే దానిని నాట్ చేయండి అంటే చేయకండి. ఆలోచించకూడదు, చేయకూడదు, మాట్లాడకూడదు మరియు డాట్ అంటే బిందువు పెట్టేయండి అప్పుడది నాట్ అయిపోతుంది. అది ఆలోచించకండి, బిందువు పెట్టేయండి అంతే అది సమాప్తి అయిపోతుంది కానీ బిందువు పెట్టడం రావడంలేదు. ఆలోచించకండి, బిందువు పెట్టేయండి అంతే. బిందువు పెట్టడంలో ఎంత సమయం పడుతుంది? సెకను కంటే తక్కువ సమయం పడుతుంది.కానీ ఏమౌతుంది? ఇది చేయకూడదు, సరైనది కాదు అని ఆలోచిస్తున్నారు కానీ బిందువు పెట్టడం రావటంలేదు. జ్ఞానసాగరులుగా అయితే అయిపోయారు కానీ జ్ఞానంతో పాటూ ఇప్పుడు శక్తిశాలిగా కూడా అవ్వాలి. ఆ శక్తిశాలి స్థితి లోపంగా ఉంది అందువలనే బిందువు పెట్టలేకపోతున్నారు. బిందువు పెట్టడం ఎవరికి వస్తుందో వారు బాబాని కూడా మర్చిపోరు ఎందుకంటే బాబా కూడా బిందువే కదా! మీరు కూడా బిందువే. అప్పుడు అన్నీ జ్ఞాపకం వచ్చేస్తాయి. బిందువు పెట్టండి. ప్రశ్నార్థకం, ఆశ్చర్యార్థకం, కామా పెట్టకండి. బిందువు పెట్టండి. బిందువు గుర్తుపెట్టడం సహజం కదా! మిగిలిన గుర్తులు పెట్టడం కష్టం. అన్నింటికంటే కష్టమైనది ప్రశ్నార్థకం పెట్టడం కానీ అది పెట్టడం చాలా తొందరగా వస్తుంది.ఎందుకు(వై) అనే మాట వస్తే ఏమి చేయాలో చెప్పాను కదా వై (ఎందుకు) అనే మాట వస్తే ఫ్లై అంటే ఎగిరిపోవాలి. పైకి ఎగిరిపోవాలి.వై కాదు ఫ్లై, ఎగరటం వస్తుందా?

డబల్‌విదేశీయులలో మంచి,మంచి రత్నాలు వచ్చారు. అటువంటి రత్నాలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు.ఎటువంటి అమూల్యమైన రత్నాలంటే అటువంటి అమూల్య రత్నాలలో కొద్దిగా అయినా ఏదైనా మచ్చ ఉంటే అది బావుండదు. అది చిన్నమచ్చే అయినా కానీ మచ్చ అని అంటారు కదా! అమూల్య రత్నాలుగా అయిపోయినప్పుడు మరలా చిన్న మచ్చ ఎందుకు ఉంచుకుంటున్నారు? బావుంది అనిపిస్తుందా? చంద్రునిలో కూడా కళలు చూపిస్తారు కదా

Created by Universal Document Converter

అందువలన మంచిదే అనుకుంటున్నారా! డబల్ విదేశీయులు ఉదాహరణగా అయ్యి చూపించండి. కొద్దిగా కూడా ఏ లోపం ఉండకూడదు. మచ్చ పడడానికి కారణం ఏమిటి? మచ్చ పడాలి అనుకోవటంలేదు కానీ మచ్చ పడిపోతుంది. ఎందుకు పడుతుంది? ముఖ్య కారణం ఏమిటి? తెలుసుకోవటంలో అయితే తెలివైనవారు, తెలుసు కుంటున్నారు కూడా మరియు పరస్పరం వర్క్‌షాప్ చేసుకుంటున్నప్పుడు కూడా బాప్‌దాదా వర్క్‌షాప్ యొక్క ఫోటో కూడా చూస్తున్నారు. ఈ కారణం, ఈ కారణం.. అని చాలా మంచి విషయాలు వర్క్‌షాప్‌లో తీస్తున్నారు కానీ కార్యంలోకి తీసుకురావటంలేదు. చాలా సూక్ష్మమైన దేహాభిమానం యొక్క రూపాలను తయారుచేసుకుంటున్నారు. ఇప్పుడు పెద్ద రూపంలో దేహాభిమానం రావటంలేదు కానీ సూక్ష్మమైన మరియు రాయల్ రూపంలో వస్తుంది. బుద్ధిని మంచిగా నడిపిస్తున్నారు, మంచి,మంచి విషయాలు ఆలోచిస్తుంటే బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ మంచి విషయాలు ఆలోచిస్తున్నప్పుడు, చేస్తున్నప్పుడు కొద్దిగా అయినా ఏదైనా కలపటంలో, సరిదిద్దటంలో నాది అనేది వచ్చేస్తుంది. ఎలా అయితే మీ యొక్క ఆలోచనను సంతోషంతో చెప్తున్నారో అలాగే ఇతరుల ఆలోచనను కూడా తీసుకోండి. ఇది ఎలా అవుతుంది, వీరు ఏం చేసారు, ఇది జరగదు, ఇది నడవదు...... ఇలా భయపడకండి. ఎంతగా మీ విషయానికి గౌరవం ఇస్తున్నారో అంతగానే ఇతరుల యొక్క విషయానికి, సలహాకు కూడా గౌరవం ఇవ్వండి. ఆలోచన చెప్పటం వేరే విషయం కానీ వారి ఆలోచన మీకు మంచిగా అనిపించకపోతే దాని ప్రభావంలోకి రావటం, దాని ద్వారా స్థితి పైకి, క్రిందికి అయిపోతే ఆ సేవ సేవ అవ్వదు. కలుపుకోవటం, ఇతరుల ఆలోచనను కూడా మీ ఆలోచనల వలె ఆలోచించటం, అర్ధం చేసుకోవటం ఇదే ఇతరుల ఆలోచనలకు గౌరవం ఇవ్వటం. నేను ఇది ఆలోచించాను లేదా ఈ ఆలోచన చెప్పాను, ఈ పని చేసాను, నా ఆలోచనలకు విలువనివ్వాలి అని ఆలోచిస్తారు కదా, అలాగే ఇతరులకు కూడా గౌరవం ఇవ్వాలి, ఇలా ఇతరుల ఆలోచనలను కూడా మన ఆలోచనలతో కలుపుకోవాలి కానీ ఆ కలుపుకోవటం రావటంలేదు. ఇతరుల ఆలోచనలను ఇతర ఆలోచనలగానే భావిస్తున్నారు. ఎందుకంటే ఇప్పుడు డబల్ విదేశీయులు కూడా సేవాక్షేత్రంలో ప్లాన్ తయారుచేయటంలో మంచిగా ఉన్నతి అవుతున్నారు మరియు ఇక ముందు కూడా అవ్వవలసిందే. కానీ కలుపుకునే విశేషత ఉపయోగించండి. ఎవరైనా పిల్లలు ముందుకు వెళ్తుంటే బాప్‌దాదాకి కూడా సంతోషంగానే ఉంటుంది.వీరు ఎందుకు ముందుకువెళ్తున్నారు అని అనుకోరు. ఎవరు ముందుకు వెళ్తుంటే వారు చాలా మంచివారు. డబల్‌విదేశీయులంటే బాప్‌దాదాకి స్నేహం అయితే ఉంది కానీ సేవా ప్లాన్స్ మరియు సేవలో ప్రత్యక్షంలో ఏదైతే చేస్తున్నారో దానికి చాలా, చాలా గౌరవం ఇస్తున్నారు.

బాప్‌దాదా మొదటే చెప్పారు, ఒకవేళ డబల్‌విదేశీయులు లేకపోతే బాప్‌దాదా యొక్క ఒక బిరుదు ప్రత్యక్షంలో రుజువు అవ్వదు అని. అది ఏమిటి? విశ్వకళ్యాణకారి. ఇప్పుడు చూడండి, నలువైపుల బాబా యొక్క సందేశం ఇస్తున్నారు కదా! ఈ సీజన్‌లో నలువైపుల నుండి వచ్చారు కదా! మొత్తం ఎన్ని దేశాల నుండి వచ్చారు? (58 దేశాల నుండి వచ్చారు) ఇక ఎన్ని ముఖ్య దేశాలు ఉన్నాయి? (125) చిన్న,చిన్న దేశాలైతే చాలా ఉంటాయి కానీ ముఖ్యమైన దేశాలు 125 ఉన్నాయి. ఇప్పుడు డబల్‌విదేశీయులు చాలా పని చేయాలి. భారతదేశంలో కూడా సేవ చేయాలి మరియు విదేశంలో కూడా చేయాలి. రెండు స్థానాలలో చేయాలి. బాప్‌దాదా మొదటే చెప్పారు,

Created by Universal Document Converter

సేవ యొక్క సంపూర్ణ సఫలతకు గుర్తు ఏమిటంటే - మాకు సందేశం అందలేదు అని ఏ వైపు నుండి ఏ ఆత్మ నిందించకూడదు. సందేశం అందింది కానీ ఆ ఆత్మ విని కూడా తన భాగ్యం తయారుచేసుకోకపోతే అప్పుడు మీకు నింద రాదు, ఆ ఆత్మకే నింద వస్తుంది కానీ మీకు నింద రాకూడదు. మాస్టర్ విశ్వకళ్యాణకారులు అంటే విశ్వం యొక్క నలువైపుల సందేశం చేరాలి. భారతదేశంలో కూడా అందాలి మరియు విదేశంలో కూడా అందాలి. విజయీ జెండా ఎగురవేసే సమయంలో ఏ ఆత్మ అయినా వచ్చి ఈ నింద వేస్తే బావుంటుందా? ఒక వైపు జెండా ఎగురవేస్తున్నారు, రెండవవైపు ప్రజలు నిందిస్తూ ఉంటే బావుంటుందా? బావుండదు కదా! డబల్‌విదేశీయులకు ధైర్యం బావుంది, బాబా పై ప్రేమ అయితే ఉంది కానీ సేవతో కూడా ప్రేమ ఉంది. రెండింటి ప్రేమ యొక్క సర్టిఫికెట్ బావుంది. ఇప్పుడు ఏ సర్టిఫికెట్ తీసుకోవాలి? ఎంత సేవాధారిగా అవుతున్నారో అంతగా శక్తిధారిగా కూడా అవ్వండి. శక్తిస్వరూపంగా అయిపోయారు అనే సర్టిఫికెట్ తీసుకోవాలి. బాప్‌దాదా చూస్తున్నారు, చాలా మంది బాబాపై ప్రేమలో మరియు సేవపై ప్రేమలో పాస్ అయిపోయారు.

ఇప్పుడు ఈ సీజన్‌లో మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి! మొత్తం ఎంత మంది ఉన్నారు? 600 మంది మొదటిసారి వచ్చారు. మీరు చాలా అదృష్టవంతులు. ఎందుకంటే మీకు సేవ కొరకు అవకాశం చాలా బాగా లభించింది. ఇప్పుడు 100 స్థానాలలో సేవ మిగిలిఉంది కనుక 600 మంది ఇద్దరిద్దరు, ముగ్గురు,ముగ్గురు కలిసి చేసినా సేవ పూర్తయిపోతుంది. మీ కొరకు సేవ యొక్క ఆహ్వానం మొదటే తయారుగా ఉంది. చాలా బాగా ఉన్నతి చేసారు. ఈ సీజన్‌లో 600 మంది వచ్చారంటే సేవ చేసారు కనుకనే వచ్చారు కదా! కనుక ఎన్ని శుభాకాంక్షలు, కోటానుకోట్ల శుభాకాంక్షలు.

(బాప్‌దాదా డ్రిల్ చేయించారు) ఒక సెకనులో బిందువు పెట్టగలుగుతున్నారా? ఇప్పుడిప్పుడే కర్మలోకి రావటం మరియు ఇప్పుడిప్పుడే కర్మకి అతీతంగా, కర్మ సంబంధానికి అతీతంగా అవుతున్నారా? ఈ వ్యాయామం వస్తుందా? ఏ కర్మలో అయినా చాలా బిజీగా ఉన్నా, మనస్సు, బుద్ధి కర్మ యొక్క సంబంధంలో నిమగ్నమై ఉన్నా, బంధనలో కాదు కానీ సంబంధంలో ఉన్నా కానీ బిందువు పెట్టండి అని బాబా నుండి ఆజ్ఞ లభించగానే బిందువు పెడుతున్నారా లేదా కర్మ యొక్క ఆలోచన నడుస్తుందా? ఇది చేయాలి, ఇది చేయకూడదు, ఇది ఇలా, అది అలా.....అని ఆలోచిస్తున్నారా! ఈ అభ్యాసం ఒక సెకను కొరకు అయినా చేయండి కానీ అభ్యాసం చేస్తూ ఉండండి ఎందుకంటే ఒక సెకనులో బిందువు పెట్టటంలోనే అంతిమ సర్టిఫికెట్ లభిస్తుంది. సెకనులో విస్తారాన్ని మలుచుకోవాలి, సారస్వరూపంగా అవ్వాలి. ఈ అభ్యాసం ఎప్పుడు అవకాశం లభిస్తే అప్పుడు చేస్తూ ఉండండి. యోగంలో కూర్చున్నప్పుడే బిందువు పెట్టగలము అనే విధంగా ఉండకూడదు. అలజడిలో కూడా బిందువు పెట్టాలి. మీ బ్రేక్ ఇంత శక్తిశాలిగా ఉందా? లేదా ఇక్కడ బ్రేక్ వేస్తే వేరేచోట పడుతుందా! బిందువు పెట్టవలసిన సమయంలో బిందువు పెట్టకుండా సమయం అయిపోయిన తర్వాత బిందువు పెడితే దాని వలన లాభం ఉండదు.ఆలోచించగానే జరగాలి. నేను శరీరాన్ని కాదు, ఆత్మను,ఆత్మను అని ఆలోచిస్తూ ఉండకండి, నేను బిందువు పెట్టాలి ఏమీ ఆలోచించకూడదు ఇలా ఆలోచిస్తూ ఉంటే కూడా సమయం పడుతుంది. ఇది సెకనులో బిందువు పెట్టటం కాదు. స్వయమే ఈ అభ్యాసం చేయండి. ఎవరూ చేయించవలసిన

Created by Universal Document Converter

అవసరం లేదు. క్రొత్తవారైనా, పాతవారైనా అందరికి ఈ విధి అయితే తెలుసు కదా! ఈ అభ్యాసం చాలా సమయం నుండి ఉండాలి. ఆ సమయంలో నేను బిందువు పెట్టగలను అనుకుంటే పెట్టలేరు. ఇది మొదటి నుండే అర్ధంచేసుకోవాలి. ఆ సమయంలో ఆ సమయానుసారం చేస్తాను అంటే చేయలేరు,అది జరగదు.చాలా సమయం యొక్క అభ్యాసమే ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఈ సమయానికి ఆ సమయానికి సంబంధం ఉంటుంది. ఇక్కడి చాలా సమయం యొక్క అభ్యాసమే అక్కడ చాలా సమయం యొక్క రాజ్యాభాగ్యాన్ని పొందేలా చేస్తుంది. ఒకవేళ అల్పకాలికంగా అభ్యాసం ఉంటే ప్రాప్తి కూడా అల్పకాలికంగానే ఉంటుంది. మొత్తం రోజంతటిలో ఎప్పుడు అవకాశం లభిస్తే అప్పుడు చేస్తూ ఉండండి.ఒక సెకను వలన పనేమీ పాడవ్వదు, మరలా పని చేసుకోవటం ప్రారంభించండి కానీ అలజడిలో బిందువు పెట్టగలుగుతున్నానా, లేదా అనేది పరిశీలన చేసుకోండి. కర్మసంబంధంలోకి రావటం మరియు కర్మబంధనలోకి రావటంలో కూడా తేడా ఉంది. ఒకవేళ కర్మబంధనలోకి వస్తే కర్మ మిమ్మల్ని ఆకర్షిస్తుంది, బిందువు పెట్టనివ్వదు. మరియు అతీతంగా మరియు ప్రియంగా అయ్యి కర్మసంబంధంలోకి వస్తే సెకనులో బిందువు పెట్టగలరు ఎందుకంటే దానిలో బంధన ఉండదు. బంధన కూడా ఆకర్షిస్తుంది మరియు సంబంధం కూడా ఆకర్షిస్తుంది కానీ అతీతంగా అయ్యి సంబంధంలోకి రావాలి, ఇది అండర్‌లైన్ చేసుకోవాలి. ఈ అభ్యాసం ఉన్నవారే పాస్‌విత్‌ఆనర్‌గా అవుతారు. ఇది చివరి కర్మాతీతస్థితి. పూర్తిగా అతీతంగా అయ్యి, అధికారి అయ్యి కర్మలోకి రావాలి, బంధనకు వశం కాకూడదు.

కర్మ చేస్తూ, చేస్తూ కర్మబంధనలోకి రావటంలేదు కదా? అని పరిశీలన చేసుకోండి. చాలా అతీతంగా మరియు ప్రియంగా ఉండాలి. ఏమి అభ్యాసం కావాలో అర్ధమైందా? కష్టం అనిపించటంలేదు కదా? కొద్ది,కొద్దిగా కష్టం అనిపిస్తుందా? కర్మేంద్రియాలకు యజమానులు కదా? మిమ్మల్ని మీరు రాజయోగులు అనుకుంటున్నారు కదా దేనికి రాజులు? అమెరికాకు, ఆఫ్రికాకు రాజులా? కర్మేంద్రియాలకు రాజులు కదా! మరియు రాజు బంధనలోకి వస్తే రాజుగా ఉంటాడా? అందరి బిరుదు చాలా మంచిది, అందరు రాజయోగులే. రాజయోగులేనా లేదా ప్రజాయోగులా?అప్పుడప్పుడు రాజయోగులు, అప్పుడప్పుడు ప్రజాయోగులా? డబల్ విదేశీయులందరు పాస్‌విత్ ఆనర్ అవుతారా? బాప్‌దాదాకి అయితే చాలా సంతోషంగా ఉంటుంది, అందరు పాస్‌విత్‌హానర్ అవ్వాలి అని. కొద్దిగా కష్టమా లేదా సహజమా? మంచిది, కష్టం అనే మాట మీ డిక్షనరీ నుండి తీసేసారు. ఈ బ్రాహ్మణజీవితం కూడా ఒక డిక్షనరి. బ్రాహ్మణజీవితం యొక్క డిక్షనరీలో కష్టం అనే మాటే లేదు అప్పుడప్పుడు ఎగురుకుంటూ వచ్చేస్తుందా?

ఎన్ని వరదానాలు లభిస్తున్నాయి! ఇప్పటి వరకు ఎన్ని వరదానాలు లభించాయో వాటి లిస్ట్ తీయండి.చాలా లభించాయి కదా! రోజూ వరదానాలు లభిస్తున్నాయి. భక్తిమార్గంలో భక్తులు ఒక వరదానం లభించినా కానీ వారు ఏవిధంగా ఉన్నవారు ఏవిధంగా అయిపోతారు! మరి మీకు రోజూ భగవంతుడు వరదానం ఇస్తున్నారు అంటే ఎంత అదృష్టవంతులు! పాలన కూడా వరదానాల ద్వారానే జరుగుతుంది. వరదానం జ్ఞాపకం ఉంటుందా? లేదా వినే సమయంలోనే జ్ఞాపకం ఉంటుందా? 1.జ్ఞాపకం ఉంచుకోవటం 2.వరదానాన్ని కార్యంలో ఉపయోగించటం. వరదానం ఎలాంటిదంటే ఎటువంటి పరిస్థితి అయినా కానీ వరదానం యొక్క శక్తి పరిస్థితిని అగ్ని నుండి నీరుగా చేసేస్తుంది.అంత శీతలంగా చేసేస్తుంది. కేవలం ఉపయోగించుకునే విధి రావాలి. మరియు

Created by Universal Document Converter

రెండవ విషయం, సమయానికి కార్యంలో ఉపయోగించండి. సగం సమయం గడిచిపోయిన తర్వాత తెలివిలోకి వచ్చేవిధంగా ఉండ కూడదు. వరదానాన్ని ఉపయోగించుకోవటం వస్తుందా? ఉపయోగిస్తున్నారా లేదా విని సంతోషిస్తున్నారా? డైరీలో అయితే చాలా వరదానాలు నిండిపోయాయి, పుస్తకం కూడా తయారైపోయింది. పుస్తకం అలమారులో అయితే పెట్టేసారు కానీ కార్యంలో ఉపయోగించండి. మరియు ఎంతగా కార్యంలో ఉపయోగిస్తూ ఉంటారో అంతగా వరదానాలు ఇంకా పెరుగుతూ ఉంటాయి మరియు వరదానం యొక్క విశాలరూపం ఇంకా అనుభవంలోకి వస్తుంది. మంచిది.

**నలువైపుల ఉన్న ధర్మశక్తి యొక్క అధికారి ఆత్మలకు, సదా స్వరాజ్య శక్తి యొక్క అధికారి ఆత్మలకు, సదా డబల్ శక్తి కలిగిన డబల్ కిరీటధారి శ్రేష్టాత్మలకు, సదా సర్వశక్తుల ద్వారా శక్తి స్వరూపం యొక్క ప్రత్యక్ష స్వరూపం చూపించే శక్తిశాలి ఆత్మలకు, సదా లక్ష్యాన్ని లక్షణాల రూపంలో చూపించేవారికి, అనుభవం చేయించే శక్తిశాలి, మహావీర్, అచంచలమైన, స్థిరమైన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సర్వప్రాప్తి సంపన్న ఆత్మ యొక్క గుర్తు – సంతుష్టత మరియు ప్రసన్నత ... 16–3–95

ఈరోజు సర్వ ప్రాప్తులను ఇచ్చే బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్న ప్రాప్తి సంపన్న పిల్లలను చూస్తున్నారు. సర్వ ప్రాప్తుల దాత సంపన్న మరియు సంపూర్ణుడైన బాబా యొక్క పిల్లలు కనుక ప్రతి ఒక్కరికి బాబా సర్వ ప్రాప్తుల యొక్క వారసత్వాన్ని ఇచ్చారు. కొందరికి 10, కొందరికి 20 ఇలా ఇవ్వలేదు. పిల్లలందరికి సర్వ ప్రాప్తుల యొక్క అధికారం ఇచ్చారు. పిల్లలందరు పూర్తి వారసత్వానికి అధికారులు. బాప్‌దాదా చూస్తున్నారు ప్రతి ఒక్క అధికారి బిడ్డ తనలో ప్రాప్తుల యొక్క అధికారాన్ని ఎంత వరకు పొందాడు? అని. బాబా అయితే అన్నీ ఇచ్చారు. బాబాని సర్వశక్తివంతుడు లేదా సంపన్న సాగరుడు అని అంటారు కానీ పిల్లలు ఆ ప్రాప్తులను ఎంత వరకు తమ సొంతం చేసుకున్నారు? బాబా ఇచ్చిన వారసత్వం ఎంత సొంతం చేసుకుంటారో అంత నషా మరియు సంతోషం ఉంటుంది– నా ఖజానా అని. ఇచ్చింది బాబాయే కానీ వాటిని ధారణ చేసి మీ సొంతం చేసుకున్నారు. అయితే ఏం చూశారు? సొంతం చేసుకోవటంలో నెంబర్‌వారిగా ఉన్నారు. బాబా నెంబర్ తయారు చేయలేదు కానీ తమ తమ ధారణ యొక్క శక్తి నెంబర్‌వారిగా తయారు చేసింది. సంపూర్ణ అధికారి లేదా సర్వప్రాప్తులతో సంపన్న ఆత్మ సదా అమృతవేళ నుండి రాత్రి వరకు సర్వప్రాప్తుల యొక్క నషాలో ఉంటుంది మరియు అనుభవంలో ఉంటుంది వారి గుర్తు ఏమి ఉంటుంది? ప్రాప్తులకు గుర్తు సంతుష్టత. వారు సదా సంతుష్టమణిగా అయ్యి ఇతరులకి కూడా సంతుష్టత మెరుపు యొక్క తరంగాలు వ్యాపింపజేస్తూ ఉంటారు. వారి ముఖం సదా ప్రసన్నంగా కనిపిస్తుంది. ప్రసన్నచిత్ అంటే అన్ని ప్రశ్నల నుండి అతీతంగా

Created by Universal Document Converter

రెండవ విషయం, సమయానికి కార్యంలో ఉపయోగించండి. సగం సమయం గడిచిపోయిన తర్వాత తెలివిలోకి వచ్చేవిధంగా ఉండ కూడదు. వరదానాన్ని ఉపయోగించుకోవటం వస్తుందా? ఉపయోగిస్తున్నారా లేదా విని సంతోషిస్తున్నారా? డైరీలో అయితే చాలా వరదానాలు నిండిపోయాయి, పుస్తకం కూడా తయారైపోయింది. పుస్తకం అలమారులో అయితే పెట్టేసారు కానీ కార్యంలో ఉపయోగించండి. మరియు ఎంతగా కార్యంలో ఉపయోగిస్తూ ఉంటారో అంతగా వరదానాలు ఇంకా పెరుగుతూ ఉంటాయి మరియు వరదానం యొక్క విశాలరూపం ఇంకా అనుభవంలోకి వస్తుంది. మంచిది.

**నలువైపుల ఉన్న ధర్మశక్తి యొక్క అధికారి ఆత్మలకు, సదా స్వరాజ్య శక్తి యొక్క అధికారి ఆత్మలకు, సదా డబల్ శక్తి కలిగిన డబల్ కిరీటధారి శ్రేష్టాత్మలకు, సదా సర్వశక్తుల ద్వారా శక్తి స్వరూపం యొక్క ప్రత్యక్ష స్వరూపం చూపించే శక్తిశాలి ఆత్మలకు, సదా లక్ష్యాన్ని లక్షణాల రూపంలో చూపించేవారికి, అనుభవం చేయించే శక్తిశాలి, మహావీర్, అచంచలమైన, స్థిరమైన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సర్వ ప్రాప్తి సంపన్న ఆత్మ యొక్క గుర్తు – సంతుష్టత మరియు ప్రసన్నత ... 16-3-95

ఈరోజు సర్వ ప్రాప్తులను ఇచ్చే బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్న ప్రాప్తి సంపన్న పిల్లలను చూస్తున్నారు. సర్వ ప్రాప్తుల దాత సంపన్న మరియు సంపూర్ణుడైన బాబా యొక్క పిల్లలు కనుక ప్రతి ఒక్కరికి బాబా సర్వ ప్రాప్తుల యొక్క వారసత్వాన్ని ఇచ్చారు. కొందరికి 10, కొందరికి 20 ఇలా ఇవ్వలేదు. పిల్లలందరికి సర్వ ప్రాప్తుల యొక్క అధికారం ఇచ్చారు. పిల్లలందరు పూర్తి వారసత్వానికి అధికారులు. బాప్‌దాదా చూస్తున్నారు ప్రతి ఒక్క అధికారి బిడ్డ తనలో ప్రాప్తుల యొక్క అధికారాన్ని ఎంత వరకు పొందాడు? అని. బాబా అయితే అన్నీ ఇచ్చారు. బాబాని సర్వశక్తివంతుడు లేదా సంపన్న సాగరుడు అని అంటారు కానీ పిల్లలు ఆ ప్రాప్తులను ఎంత వరకు తమ సొంతం చేసుకున్నారు? బాబా ఇచ్చిన వారసత్వం ఎంత సొంతం చేసుకుంటారో అంత నషా మరియు సంతోషం ఉంటుంది- నా ఖజానా అని. ఇచ్చింది బాబాయే కానీ వాటిని ధారణ చేసి మీ సొంతం చేసుకున్నారు. అయితే ఏం చూశారు? సొంతం చేసుకోవటంలో నెంబర్‌వారిగా ఉన్నారు. బాబా నెంబర్ తయారు చేయలేదు కానీ తమ తమ ధారణ యొక్క శక్తి నెంబర్‌వారిగా తయారు చేసింది. సంపూర్ణ అధికారి లేదా సర్వప్రాప్తులతో సంపన్న ఆత్మ సదా అమృతవేళ నుండి రాత్రి వరకు సర్వప్రాప్తుల యొక్క నషాలో ఉంటుంది మరియు అనుభవంలో ఉంటుంది వారి గుర్తు ఏమి ఉంటుంది? ప్రాప్తులకు గుర్తు సంతుష్టత. వారు సదా సంతుష్టమణిగా అయ్యి ఇతరులకి కూడా సంతుష్టత మెరుపు యొక్క తరంగాలు వ్యాపింపజేస్తూ ఉంటారు. వారి ముఖం సదా ప్రసన్నంగా కనిపిస్తుంది. ప్రసన్నచిత్ అంటే అన్ని ప్రశ్నల నుండి అతీతంగా

Created by Universal Document Converter

ఉంటారు. ఏ ప్రశ్న ఉండదు, ప్రసన్నంగా ఉంటారు. ఎందుకు, ఏమిటి, ఎలా .... ఇవన్నీ సమాప్తి అయిపోతాయి. ఇలా ప్రసన్నంగా అయ్యారా? లేక ఇప్పుడు కూడా ఒక్కొక్కసారి ఏవైనా ప్రశ్నలు వస్తున్నాయా – ఇది ఏమిటి, ఇది ఎందుకు, ఇది ఎలా అవుతుంది, ఎప్పుడు అవుతుంది? ఇలా ప్రశ్నలు ఉన్నాయా, వస్తున్నాయా? మనస్సులో కానీ, ఇతరులతో కానీ ఈ ప్రశ్నలు వస్తున్నాయా? ప్రశ్నచిత్తులుగా ఉన్నారా లేదా ప్రసన్నంగా ఉన్నారా? లేదా ఒక్కొక్కసారి ప్రశ్నలతో, ఒక్కొక్కసారి ప్రసన్నంగా ఉంటున్నారా? ఎలా ఉన్నారు? నవ్వుతున్నారు, అవును అనటం లేదు. లేకపోతే అందరు నషాగా చెప్తారు – అవును ప్రసన్నంగా ఉన్నాము అని. మంచిది. మహిమ ఉంది కదా – బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు ఏదీ లేదు అని ఇది ఎవరి మహిమ? బ్రాహ్మణాత్మలైన మీదేనా లేదా ఇంకా తర్వాత వచ్చేవారిదా? మీరే కదా! ఏదైనా అప్రాప్తి ఉందా, అప్రాప్తి అనేదే అసంతుష్టతకు కారణం. మీ అనుభవంలో కూడా చూడండి, ఎప్పుడైనా మనస్సు అసంతుష్టం అవుతుంది అంటే కారణం ఏమిటి? ఏదోక అప్రాప్తి అనుభవం చేసుకున్నప్పుడే అసంతుష్టత వస్తుంది. అప్రాప్తి వస్తువు ఏదీ లేదు అని మహిమ ఉంది కదా అది ఈ సమయం యొక్క మహిమయా లేదా వినాశన సమయానిదా? వినాశన సమయంలో సంపన్నం అవుతారా లేదా ఇప్పుడే సంపన్నం అవ్వాలా? లేదా అయిపోయారా? లేక ఇప్పుడు అవ్వాలా? ఇప్పుడేనా లేదా ఎప్పుడో అవుతారా? ఇప్పుడే అవ్వాలి. అవ్వాలా లేదా అయిపోయారా? పాండవులు అవ్వాలా లేదా అయిపోయారా? సదాయేనా? లేక అప్పుడప్పుడు కొంచెం కొంచెం ... మేము సదా ప్రసన్నంగా ఉంటున్నాము, ఎప్పుడూ కూడా ఏ విషయంలోను, స్వ సంబంధంలో, ఇతరుల సంబంధంలో కూడా ప్రశ్న రావటం లేదు సదా సంతుష్టంగా ఉంటున్నాము అని అనే సంతుష్ట ఆత్మలు ఎంతమంది ఉంటారు? చాలా మంది ఉంటారు. మంచిది. మేము సదా ప్రసన్నంగా ఉంటున్నాము, మాయ ఎంతగా కదిలించినా కానీ మేము కదలటం లేదు, మాయని చలింప చేస్తున్నాము, మాయ ఓడిపోతుంది కానీ మేము విజయీలము, మాయ మాకు నమస్కారం చేస్తుంది, మేము కదలటం లేదు, మేము అంగదులం, మాయ ఓడిపోతుంది కానీ మేము విజయీలం అనేవారు చేతులు ఎత్తండి! సదా అనే మాట జ్ఞాపకం ఉంచుకోవాలి అప్పుడప్పుడు ఉండేవారిగా కాదు. అలాంటివారు చాలా కొద్దిమంది ఉంటారు, కోట్లలో కొద్దిమంది ఉంటారు. టీచర్స్ ఉన్నారు కదా! ప్రశ్నార్ధకం వస్తుంది కదా! ప్రశ్నార్ధకం అనేది డిక్షనరి నుండి తొలగిపోవాలి. అలజడి కూడా ఉండకూడదు. కంప్యూటర్‌లో బిందువు వస్తుంది కదా అలాగే మీ బుద్ధి రూపి కంప్యూటర్‌లో సదా బిందువు యొక్క గుర్తే రావాలి. ప్రశ్నార్ధకం, ఆశ్చర్యార్ధకం సమాప్తి అయిపోవాలి. అటువంటి వారినే సదా ప్రసన్న చిత్తులు అని అంటారు.

ఇలా ప్రసన్నంగా ఉండేవారు ఇతరుల ప్రశ్నలను కూడా సమాప్తి చేస్తారు. ఒకవేళ స్వయంలోనే ప్రశ్నార్ధకం ఉంటే ఏదైనా విషయం వినినా లేదా చూసినా ఇది జరగకూడదు కానీ అయిపోతుంది, జరగకూడదు అని నేను కూడా అనుకుంటున్నాను కానీ అయిపోతుంది ఇలా ప్రశ్నకి వారు అండర్‌లైన్ చేస్తారు. మొండిగా చెపుతారు అవును ఇది సరికాదు, ఇది అయిపోతుంది అని అంటే వారిని ప్రసన్నండి చేయకపోవడమే కాకుండా వారికి ఇంకా ప్రశ్నలు పెంచుతారు. ఇంకా ఎక్కువ అయిపోతాయి. నిజానికి ప్రశ్న ఒక్కటే అది ఒకటి నుండి రెండు, రెండు నుండి నాలుగు అయిపోతాయి. ఇలా ప్రసన్నంగా ఉండే తరంగాలకు బదులు ప్రశ్నల యొక్క తరంగాలు

Created by Universal Document Converter

తొందరగా వ్యాపిస్తాయి. అవును, అలాగా.... అంటే వారికి ఇంకా ప్రోత్సాహం ఇచ్చినట్లు. అవునా అంటేఆశ్చర్యార్ధకం యొక్క గుర్తు వచ్చింది కదా! బిందువు పెట్టినట్లు కాదు కదా? అలాగే స్వయం గురించి కూడా అంటే ఇది నా ద్వారా జరగకూడదు, ఇది నాకు లభించాలి, ఇది ఇతరులకి ఉండకూడదు, ఇలా కావాలి, కావాలి అనేది ప్రశ్న చిత్తులుగా తయారు చేస్తుంది. ప్రసన్నంగా ఉండనివ్వదు. అందరి లక్ష్యం ఏమిటి? సంతుష్టంగా మరియు ప్రసన్నంగా అవ్వాలి. ఎవరైతే ప్రసన్న చిత్తంగా ఉంటారో వారి మనస్సులో, బుద్ధిలో వ్యర్ధం యొక్క వేగం ఎక్కువగా ఉండదు. సదా నిర్మలంగా, నిర్మానంగా ఉంటారు. నిర్మానంగా ఉన్న కారణంగా అందరికి తమ ప్రసన్నత యొక్క ఛాయలో శీతలతను ఇస్తారు. ఎటువంటి అగ్ని సమానమైన కాలిపోయే లేదా చాలా వేడైన బుద్ధి కలవారైనా కానీ ప్రసన్నత తరంగాల యొక్క ఛాయలో శీతలంగా అయిపోతారు. కాని ఏమి బలహీనత వస్తుంది? స్వయంతో మంచిగానే నడుస్తున్నారు, సరిగ్గానే ఉంటున్నారు కానీ సంబంధ సంపర్కాలలోకి వచ్చినప్పుడు ఇతరుల యొక్క బలహీనతలను చూస్తూ వింటూ, వర్ణన చేస్తూ వాటి ప్రభావంలోకి వచ్చేస్తున్నారు. మరలా వీరు చేసారు కదా, అందువలన నా ద్వారా కూడా జరిగిపోయింది అంటున్నారు. వారు అన్నారు అప్పుడే నేను అన్నాను అంటారు. వారు 50 సార్లు అన్నారు నేను ఒకసారి అన్నాను అంటారు. మరలా బాబా ముందు కూడా చాలా మధురాతి మధురమైన విషయాలు చెప్తారు, బాబా నువ్వు అర్ధం చేసుకోవాలి, ఎంత వరకు సహిస్తాము, ఇంకా పురుషార్ధులం కదా, ఎంతో కొంత వస్తుంది కదా! ఇలా బాబాకి కూడా అర్ధం చేయించడం మొదలు పెడతారు. అలాగే నిమిత్తమైన వారికి కూడా చాలా కథలు వినిపిస్తారు. వినిపిస్తారు కదా! ఇలా కదా, ఇలా కదా, ఇలా కదా ..... అంటూ ఇలా ఇలా అనే మాల జపిస్తారు. బాప్‌దాదా సదా సైగ చేస్తూ ఉంటారు, ఇటువంటి విషయాలను రెండు మాటలలో వర్ణన చేయండి, ఎక్కువగా వర్ణన చేయకండి.ఎందుకంటే ఇటువంటి వ్యర్ధవిషయాలు చాలా రుచిగా ఉంటాయి. మజాగా అనిపిస్తాయి. తినటానికి పుల్లగా,తియ్యగా ఉండే పదార్థాలు బావుంటాయి కదా! రుచిలేకుండా, సాధారణంగా ఉంటే ఇవైతే తింటూనే ఉంటాం కదా! అంటారు. వ్యర్ధ విషయాలు అంటే వ్యర్ధం మాట్లాడటం, వినటం మరియు చేయటం వీటిలో ఉంటూ ఉంటూ ఆసక్తి పెరిగిపోతుంది. మరలా ఆలోచిస్తారు - నేను వినాలనుకోలేదు కానీ వారు చెప్పారు అని. మంచిది. వారు మీకు విన్పించి వారి మనస్సుని ఖాళీ చేసుకున్నారు. మరియు మీ మనస్సు నిండిపోయింది.ఇలా కొద్దికొద్దిగా మనస్సులో నింపుకుంటూ, నింపుకుంటూ సంస్కారంగా అయిపోతుంది, సంస్కారంగా అయిపోతే ఇది తప్పు అని కూడా అనుభవమే అవ్వదు. ఈ వ్యర్ధ సంస్కారం బుద్ధి యొక్క నిర్ణయాన్ని సమాప్తి చేసేస్తుంది. అందువలన సదా సంతుష్టంగా ఉండటానికి అన్నింటికంటే సహజమైన విధి-సదా ఏదోక విశేష ప్రాప్తిని మీ ఎదురుగా ఉంచుకోండి. ఎందుకంటే ప్రాప్తినైతే మర్చిపోరు. జ్ఞానం యొక్క విషయాలు అయితే మర్చిపోవచ్చు కానీ ప్రాప్తినైతే మర్చిపోరు. బాబా ద్వారా ఏమేమి లభించాయి, ఎంత లభించిది, వెరైటీ అంటే ఇష్టం కదా! ఒకేవిధంగా ఉండేవి ఇష్టం అనిపించవు. కనుక మీరు మీ యొక్క ప్రాప్తులను చూసుకోండి - జ్ఞానఖజానా ఎంతగా లభించింది,యోగం ద్వారా శక్తుల యొక్క ప్రాప్తి ఎంతగా లభించింది, దివ్యగుణాల యొక్క ప్రాప్తి ఎంతగా లభించింది, ప్రత్యేకంగా నషాలో, సంతోషంలో ఉండటానికి ఎన్ని ప్రాప్తులు లభించాయి? చాలా జాబితా ఉంది కదా! ఇంతకు ముందు కూడా చెప్పాను

Created by Universal Document Converter

ఒక్కొక్కసారి ఒక్కొక్క గుణం యొక్క ప్రాప్తిని ఎదురుగా ఉంచుకుని సంతుష్టంగా ఉండండి. ఎందుకంటే ఒక గుణాన్ని మీదిగా చేసుకుంటే వికారాలకు ఎలాగైతే పరస్పరం లోతైన సంబంధం ఉంటుందో, బయటికి కోపం ప్రత్యక్షం అవుతుంది కానీ ఆంతరంగికంగా పరిశీలిస్తే క్రోధంతో పాటు లోభం, అహంకారం కూడా ఉంటాయి. ఇవన్నీ పరస్పర సహయోగులు. కొన్ని ప్రత్యక్షరూపంలో ఉంటాయి, కొన్ని గుప్తంగా ఉంటాయి. అలాగే గుణాలకు కూడా పరస్పరం సంబంధం ఉంటుంది. ప్రత్యక్షంగా ఒక గుణాన్ని ఉంచుకోండి మిగిలిన గుణాలు దానితో పాటు గుప్తంగా ఉంటాయి. రోజు ఏదోక ప్రాప్తి స్వరూపం యొక్క అనుభవాన్ని తప్పక చేసుకోండి. ప్రాప్తి ప్రత్యక్షంగా ఉంటే ప్రాప్తి ముందు అప్రాప్తి సమాప్తి అయిపోతుంది మరియు సదా సంతుష్టంగా ఉంటారు. ప్రపంచంలో కూడా అందరు ముఖ్యంగా ఏ ప్రాప్తి కోరుకుంటున్నారు?

1. ప్రతి ఒక్కరు మా పేరు మంచిగా ఉండాలి 2. గౌరవం 3. కీర్తి. పేరు - గౌరవం - కీర్తి (మర్యాద) కోరుకుంటారు కదా! మీరు కూడా ఏమి కోరుకుంటున్నారు? మీరు హద్దులోనివి కోరుకోవటంలేదు బేహద్‌గా కోరుకుంటున్నారు. ప్రపంచం వారు హద్దులోని పేరు వెనుక పరుగుపెడతారు కానీ మీ పేరు విశ్వంలో ఎంత ఉన్నతమైనది, ఇంత ఉన్నతమైన పేరు ఇంకెవరికి అయినా ఉంటుందా? మీరు మీ పేరుని చూసుకోండి. అందరి పేరు కంటే మీ పేరులో ఉన్న విశేషత ఏమిటంటే మీ పేరుని ఎవరు జపిస్తున్నారు? స్వయం భగవంతుడు మీ నామాన్ని జపిస్తున్నారు. మరి ఇంత కంటే గొప్ప పేరు ఇంకేమి ఉంటుంది? మీ పేరుతో ఈ అంతిమ జన్మలో కూడా అనేకాత్మలు తమ శరీర నిర్వహణ చేసుకుంటున్నారు. మీరు బ్రాహ్మణులు కదా, అయితే బ్రాహ్మణుల పేరుతో ఈరోజు వరకు కూడా నామధారి బ్రాహ్మణులు ఎంత సంపాదించుకుంటున్నారు! ఇప్పటి వరకు నామాధారి బ్రాహ్మణులు కూడా ఎంత ఉన్నతంగా కీర్తించబడుతున్నారు. కానీ పేరు అయితే మీదే కదా లేక వారిదా? మీ పేరే కదా! అయితే మీ పేరుకి ఎంత గొప్ప మహిమ ఉంది. ఇంత శ్రేష్టమైన పేరు మీకు ఉంది అందువలన హద్దులోని పేరు వెనుక వెళ్ళకండి. నా పేరు ఎప్పుడు దేనిలోను తీసుకోవటం లేదు, నా పేరు ఎప్పుడు వెనుకే ఉంటుంది, సేవ నేను చేస్తున్నాను పేరు ఇంకొకరికి వస్తుంది ఇలా హద్దులోని పేరు వెనుక వెళ్ళకండి. బాబా యొక్క హృదయంలో సదా మీ పేరు శ్రేష్టంగానే ఉంటుంది. బాబా హృదయంలో సదా మీ పేరు ఉన్నప్పుడు ఇక ఏ సేవలోనైనా, కార్యక్రమంలోనైనా, ఏవిషయంలోనైనా మీ పేరు లేకపోతే ఏమైంది? బాబా దగ్గర అయితే ఉంది కదా! భక్తిమార్గంలో హనుమంతుని చిత్రం చూపిస్తారు కదా! ఆయన హృదయంలో ఏమి ఉండేది? రాముడే ఉండేవాడు. అలాగే బాబా హృదయంలో ఎవరు ఉంటారు? (పిల్లలు) అయితే ఆ పిల్లలలో మీరు ఉన్నారా? లేరా? అందరు ఉన్నారా? అనువాదం చేసేవారు కూడా ఉన్నారు. మీ సేవ చేస్తున్నారు కదా. మంచిది. అందరి పేర్లు ఉన్నాయి. పక్కాగా చూసుకున్నారా ఎక్కడా మిస్ అవ్వలేదు కదా మీ అందరి పేరు ఉంది. అయితే ఇక వేరే పేరు వెనుక ఎందుకు పడుతున్నారు? ఎందుకంటే చాలామందిని ఈ పేరు, గౌరవం, మర్యాదలే పడవేస్తున్నాయి మరియు ఈ పేరు, గౌరవ మర్యాదలే నషాని కూడా ఎక్కిస్తున్నాయి. అయితే ప్రాప్తి రూపంలో చూడండి. ఒకవేళ ఏ కారణంగా అయినా మీ పేరు గుప్తంగా ఉంది, మీరు అనుకుంటారు నా పేరు ఉండాలి అని మీది యదార్థమే అయినా కానీ ఏదోక ఆత్మతో కర్మలఖాతా కారణంగా లేదా వారి సంస్కారాల కారణంగా మీ పేరు ఉండటంలేదు, మీరు సత్యం, పేరు

Created by Universal Document Converter

అసత్యం అయినా కానీ వారి పేరు ఉంది మీ పేరు లేదు అనుకోండి అయినా ఫర్వాలేదు. విజయీ మాలలో మీ పేరు నిశ్చితం అయిపోయి ఉంటుంది. అందువలన దీని గురించి కూడా చింతించకండి. ఈ రూపంలో మాయ ఎక్కువగా వస్తుంది. అందువలన ఇప్పుడు పొరపాటున మీ పేరు మిస్ అయిపోయినా ఏమీ పర్వాలేదు కానీ విజయీమాలలో మీ పేరు మిస్ అవ్వదు. ముందు మీ పేరే ఉంటుంది. ఇలా మీ పేరు యొక్క మహిమను జ్ఞాపకం ఉంచుకోండి - నా పేరు బాబా హృదయంలో ఉంది, విజయీమాలలో ఉంది, అంతిమం వరకు నా పేరు సేవ చేస్తుంది అని.

మీ యొక్క గౌరవం ఎంత గొప్పది? భగవంతుడు కూడా మిమ్మల్ని తన కంటే ముందు ఉంచారు. ముందు పిల్లలు అంటారా లేదా ముందు బాబా అంటారా? ముందు పిల్లలే అంటారు అంటే స్వయం భగవంతుడు మీకు గౌరవం ఇచ్చారు. మీకు ఎంత గౌరవం ఉంది అంటే దానికి ఋజువు చూడండి అంతిమ జన్మ వరకు మీ జడచిత్రాలకి ఎంత గౌరవం ఉంటుంది! తెలిసినా, తెలియకపోయినా ఏదైనా దేవీ, దేవతా యొక్క చిత్రం ఉంటే ఎంత గౌరవంగా చూస్తారు! మీ జడచిత్రాలకు కూడా ఇప్పటివరకు అందరికంటే శ్రేష్టగౌరవం ఉంది. మీకు ఇదే ఋజువు. మీ చిత్రాలే ఇంత గౌరవనీయంగా, పూజ్యనీయంగా ఉంటే గౌరవంగా ఉండేవారిని పూజ్యనీయంగా కూడా భావిస్తారు. పూజ్యులు అని అంటారు. కదా! వీరు మా పూజ్యనీయులు, పూజ్యులు అని సదా అంటారు కదా! మీకు ప్రత్యక్ష ఋజువు ఏమిటంటే, మీ చిత్రాలకి కూడా గౌరవం ఉంది అంటే చైతన్యంగా మీకు గౌరవం ఉంది కనుకే చిత్రాలకు కూడా గౌరవం ఉంటుంది. చైతన్యంలో మీ గౌరవం గురించి విన్నారా?ఒకవేళ చైతన్యంగా గౌరవం లేకపోతే చిత్రాలకు గౌరవం ఎలా ఉంటుంది? బాబా సదా అంటారు- పిల్లలు ముందు అని. పిల్లలకు డబల్‌పూజ (రెండు రకాలుగా) జరుగుతుంది, బాబాకి సింగిల్ (ఒకేవిధంగా) పూజ జరుగుతుంది. అంటే మీ గౌరవం బాబా కంటే ఎక్కువ అయ్యింది కదా! అంటే ఇంత శ్రేష్టగౌరవం లభించింది. ఎప్పుడైనా హద్దులోని గౌరవం యొక్క విషయం వస్తే పరమాత్మ ద్వారా గౌరవం లభిస్తున్నప్పుడు ఆత్మల యొక్క గౌరవం దేనికి అని ఆలోచించుకోండి. మేము ఇంతగా చేస్తున్నాము కానీ గౌరవం ఇవ్వటం లేదు, అసలు అడగటం లేదు అని ఆలోచించకండి. ఇలా ఆలోచించటం వ్యర్ధం. ఎందుకంటే ఎంతగా మీరు హద్దులోని గౌరవం వెనుక పరుగెడతారో అంతగా ఈ హద్దులోని వస్తువులు ఏవైనా కానీ నీడతో సమానం. నీడను చూసారు కదా. నీడ వెనుక పడితే నీడ దొరుకుతుందా ఇంకా ముందుకి వెళ్ళిపోతుంది? అలాగే ఈ హద్దులోని గౌరవం, పేరు అనేవి నీడలాంటివి. ఇవి మాయ యొక్క ఎండలోనే కనిపిస్తాయి కానీ నిజానికి అది ఉండదు. మీకు పేరు కూడా మీకు లభించింది, గౌరవం కూడా లభించింది మరియు ఎంత మర్యాద లభించింది? ఒక్కొక్క మర్యాదని జ్ఞాపకం చేయండి మరియు మిమ్మల్ని మర్యాదలో కూర్చోపెట్టింది ఎవరు? బాబా కూర్చోపెట్టారు కదా! బాబా యొక్క హృదయ సింహాసనాధికారులు అన్నింటికంటే గొప్ప మర్యాద ఏమిటి? రాజ్య పదవి కదా అయితే మీకు సింహాసనం, కిరీటం లభించాయి కదా! పరమాత్మ హృదయ సింహాసనాధికారులు దీని కంటే గొప్ప మర్యాద ఇంకేముంది?

అప్పుడప్పుడు నిర్ణయం చేయటంలో చిన్న పొరపాటు చేస్తున్నారు. నిజమైన మర్యాద మరియు ఆత్మిక మర్యాద ఎప్పుడూ అవమానం యొక్క అనుభూతి కలుగనివ్వదు. అయితే

Created by Universal Document Converter

అప్పుడప్పుడు ఏం చేస్తున్నారు? అభిమానం ఉంటుంది కానీ ఇది మర్యాద, ఈ మర్యాదలో ఉండాలి కదా అని భావిస్తున్నారు. మర్యాదలో ఉండటం మంచిదే కానీ అది మర్యాదేనా లేదా అభిమానమా అనేది బాగా పరిశీలన చేసుకోండి. అప్పుడప్పుడు అభిమానాన్ని మర్యాద అనుకుంటున్నారు మరియు నిర్మానంగా కాలేకపోతున్నారు. మీరు మర్యాదగా భావిస్తున్నారు కానీ ఇతరులు దానిని అభిమానంగా భావించి ఏదైనా కొంచెం అనేసరికి అవమానంగా అనిపిస్తుంది. అభిమానం ఉన్నవారు తొందరగా అవమానాన్ని అనుభవం చేసుకుంటారు. కొద్దిగా ఎవరైనా నవ్వుతూ ఏదైనా అన్నా కూడా అవమానంగా అనిపిస్తుంది. ఇది అభిమానానికి గుర్తు. నేను ఇలాంటి వాడిని, ఇలా అనకూడదు అని అనుకుంటారు అయితే సరైన నిర్ణయం తీసుకోండి. ఆ సమయంలో నిర్ణయంలో లోపం వచ్చేస్తుంది. యదార్ధానికి బదులు కల్తీ అయిపోతుంది. మరలా దానిని మీరు యదార్ధంగా భావిస్తున్నారు. మామూలుగా కూడా అంటారు కదా, మీరు చాలా మంచివారు కానీ మీరు మాట్లాడే పద్ధతి, లేవటం, కూర్చోవటం అభిమానంగా ఉంటాయి అని. ఇది కూడా ఎవరైనా చెప్తే అవమానం యొక్క ఫీలింగ్‌లోకి వచ్చేస్తారు. అందువలన స్వమానం మరియు అభిమానం యొక్క తేడాని కూడా పరిశీలించుకోండి. ఎంత గొప్ప స్వమానం, ఎంత గొప్ప మర్యాద ఇలా బేహద్ పేరు, గౌరవ, మర్యాదలను సదా ప్రత్యక్షంగా ఉంచుకోండి. గుప్తంగా కాదు, ప్రత్యక్షంగా ఉంచుకోండి. ఒక్కొక్కసారి స్మృతిలో సోమరితనం వచ్చినప్పుడు మేము బాబా వాళ్ళమే కదా, ఏం జ్ఞాపకం చేస్తాం..... అంటారు కానీ ప్రత్యక్షసంకల్పం ద్వారా ప్రాప్తి యొక్క అనుభవం అవుతుంది. అలాగే ధారణలో కూడా సంసిద్ధంగా ఉండండి. సోమరిగా అవ్వద్దు. ఎందుకంటే సమయం సమీపంగా వస్తుంది, సమయం యొక్క సమీపత ఏమి సూచన ఇస్తుంది? సమానంగా అవ్వండి, సంపన్నంగా అవ్వండి అని. సమయం యొక్క ప్రతిజ్ఞను చూడండి. మీకు ఏ అప్రాప్తి లేదు. మరియు ఏమి ప్రాప్తి లభిస్తుంది? స్థూలంగా చూస్తే ఆరోగ్యం కావాలి, ధనం కావాలి, సంబంధీకులు కావాలి అంటారు ప్రాప్తిలో ఇవే కోరుకుంటారు కదా! అయితే మీ ఆత్మ ఎంత ఆరోగ్యవంతమైనది? ఆత్మ యొక్క రక్తప్రసరణ ఎక్కువ, తక్కువ ఉంటుందా? ఒక్కొక్కసారి ఉంటుందా? ఉండటం లేదు కదా! సదా ఆరోగ్యంగా ఉంటున్నారు కదా ఎందుకంటే అమృతవేళ ప్రతి రోజు బాప్‌దాదా "సదా ఆరోగ్యభవ" అనే వరదానం ఇస్తారు. శరీరానికి కర్మలఖాతా ఉండవచ్చు కానీ ఆత్మ సదా ఆరోగ్యం ఉంది కదా! ఆత్మకి ఏ రోగం లేదు కదా? ఆత్మ ఆరోగ్యంగా ఉంది కదా! లేదా? అప్పుడప్పుడు అనారోగ్యం వస్తుందా?

డబల్ విదేశీయులకి అనారోగ్యం వస్తుందా? కొద్దికొద్దిగా విశ్రాంతి తీసుకుంటున్నారా? డబల్ విదేశీయులు అంటే డబల్ ఆరోగ్య వంతులు. ఇటువంటి డబల్ ఆరోగ్యవంతులని చూసి రోగంతో ఉన్న వారు కూడా ఆరోగ్యవంతులుగా అయిపోతారు. ఆరోగ్యం యొక్క ప్రాప్తి మీకు ఎంతగా లభించింది! మరియు సంబంధంలో కూడా చూడండి, ప్రపంచంలో వారికైతే కొన్ని సంబంధాలు ఉంటాయి, కొన్ని ఉండవు. ఉన్నా కానీ అప్పుడప్పుడు అవి సమాప్తి కూడా అయిపోతాయి కానీ మీకు సర్వసంబంధాలు ఒకే బాబాతో ఉన్నాయి. ఏ సంబంధం అయినా లోటుగా ఉందా? కేవలం బాబా తండ్రియే కానీ స్నేహితుడు కాదు అనుకోవటం లేదు కదా! సర్వసంబంధాలు బాబాతోనే ఉన్నాయి. బాబాను ఏ సంబంధంతో జ్ఞాపకం చేసినా సదా ఆ సంబంధాన్ని నిలబెట్టుకోవటానికి బాబా హాజరుగా ఉంటారు. బాబాకి ఆలస్యం అవుతుందా!

Created by Universal Document Converter

ఒకే సమయంలో అందరితో సంబంధాన్ని నిలుపుకుంటారు. నేను స్నేహితుని సంబంధం కావాలనుకుంటున్నాను కానీ బాబా ఇంకొక సంబంధంతో బిజీగా ఉన్నారు అని అనుకోవటం లేదు కదా? ఏ సెకనులో ఏ సంబంధంతో జ్ఞాపకం చేసినా ఆ సంబంధంతో బాబా బాలక్ సో మాలిక్ పిల్లలూ అలాగే అని హాజరైపోతారు. యజమాని పిలిచినప్పుడు రాకపోవటం అనేది ఎలా జరుగుతుంది! అలాగే సంబంధాలలో కూడా చూడండి - సర్వసంబంధాలు లభించాయా? ఈ అనుభవం ఉందా లేదా కేవలం విన్నారా? అలా లేరు కదా? అవునా లేక కాదా? వెనుక వారు కూడా అవును అంటున్నారా లేక లేదా? వెనుక వారు ముందు కూర్చోవటాన్ని త్యాగం చేశారు కదా అందువలన బాప్‌దాదా కూడా మాటిమాటికి వెనుకకి చూస్తున్నారు.

ఎప్పుడైనా మీ స్థితిని అనుసరించి బిందువు జ్ఞాపకం రాలేదు అనుకోండి, బిందువు సూక్ష్మం కదా, మీ స్థితి బలహీనంగా ఉంది, స్థూలంలో ఉన్నప్పుడు సూక్ష్మ బిందువుని జ్ఞాపకం చేసినా కానీ జ్ఞాపకం రాలేదు, అటువంటి సమయంలో యుద్ధం చేయకండి, బిందువుగా అవ్వాలి, బిందువు రావాలి, రావాలి, రావాలి... అని. ఆ సమయంలో ప్రాప్తిని జ్ఞాపకంచేసుకోండి, సంబంధాలను జ్ఞాపకం చేసుకోండి, సాకార కలయికను జ్ఞాపకం చేసుకోండి, మీ యొక్క రకరకాల విచిత్ర అనుభవాలను జ్ఞాపకం చేసుకోండి. ఇదైతే సహజమే కదా! ఎవరికైనా ఉపన్యాసం చెప్పటం రాలేదు అప్పుడు వారు నేను ఉపన్యాసం చెప్పేవిధంగా తయరుకాలేదు అనుకుంటారు కానీ అన్నింటికంటే మంచి ఉపన్యాసం, అనుభవం వినిపించటం. ఇది అందరికి వస్తుంది కదా, లేదా? దీనికోసం ఏమైనా తయారవ్వాలా? ఏ విషయం చెప్పాలి ఏ విషయం చెప్పకూడదు? అని. అనుభవం యొక్క రూపంతో చెప్పండి అప్పుడు నెంబర్‌వన్ అయిపోతారు. మీరు చేసుకున్న రకరకాల అనుభవాలను పంచి పెడుతూ వెళ్తే పెరుగుతూ ఉంటాయి. ఉపన్యాసం చెప్పటం అయితే అందరికీ వస్తుంది, 5 సంవత్సరాల పిల్లవానికి కూడా వస్తుంది. అందువలన యుద్ధంలో సమయాన్ని పోగొట్టుకోకండి. ఇదే ఉండాలి అని అనుకోకూడదు. ఏదోక విధితో వ్యర్థాన్ని సమాప్తి చేయండి మరియు సమర్థతను ప్రత్యక్షంలోకి తీసుకురండి. యుద్ధం చేస్తూ చేస్తూ ఏమి అవుతుంది? బలహీనత అనేది సంస్కారంగా అయిపోతుంది మరలా నాకు ఇది అవ్వటం లేదు, బాబా వికర్మలు వినాశనం చేయండి అంటున్నారు కానీ అది జరగటం లేదు అని. వికర్మలు వినాశనం అవ్వకపోతే సుకర్మలను తయారుచేసుకోండి అంతేకానీ వ్యర్థంలో సమయం పోగొట్టుకోకండి. ఎంతెంతగా శ్రేష్ట కర్మల యొక్క ఖాతా పెరుగుతూ ఉంటుందో అంతంతగా వికర్మల యొక్క ఖాతా సమాప్తి అయిపోతుంది. అందువలన సమయాన్ని పోగొట్టుకోకండి. అన్నింటికంటే విలువైనది సమయం ఎందుకంటే ఈ సమయానికే మహిమ ఉంది, ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు అని. ఒకొక్క సెకను ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. కనుక సమయాన్ని పోగొట్టుకోకండి. నడుస్తూ, తిరుగుతూ, దారిలో నడుస్తూ, రెండు విషయాలు విన్నాను, రెండు విషయాలు చేసాను అంటున్నారు అంటే దీనిలో కూడా సమయం వ్యర్థంగా పోతుంది.ఎంతగా సమయాన్ని పోగొట్టుకుంటారో అంతగా వ్యర్థసంస్కారం పక్కా అయిపోతుంది. ఏదైనా పెద్ద విషయం ఉంటే దానిని చిన్నది చేయండి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - వ్యర్థ విషయాల యొక్క వర్ణన చాలా పెద్దదిగా ఉంటుంది. వ్యర్థం నుండి రక్షించుకోండి. నేను ఏమీ చేయలేదు, వినలేదు, మాట్లాడలేదు కానీ నడుస్తూ, నడుస్తూ రెండు మాటలు వారు మాట్లాడారు, రెండు మాటలు నేను వారితో

Created by Universal Document Converter

మాట్లాడాను అంటున్నారు కానీ వ్యర్థఖాతా జమ అయిపోతుంది. వినటం ద్వారా కూడా వ్యర్థం జమ అయిపోతుంది. ఒకవేళ ఎవరైనా మీకు విన్పించినా దానిని కూడా తక్కువ చేయండి వారికి కూడా నేర్పించండి. ఇదే శుద్ధసేవ మరియు దయ చూపించటం, దయా హృదయులు కదా!

నలువైపుల ఉన్న సదా సర్వ ప్రాప్తి స్వరూప ఆత్మలకి, సదా సంతుష్టంగా, సదా ప్రసన్న చిత్తులుగా ఉండే శ్రేష్టాత్మలకు, సదా స్వయాన్ని శ్రేష్ట పేరు, గౌరవ, మర్యాదలకి అధికారిగా అనుభవం చేసుకునే సమీపాత్మలకు, సదా సర్వులకు సంతుష్టత యొక్క తరంగాల యొక్క ప్రకాశాన్ని, శక్తిని ఇచ్చే ప్రసన్నచిత్త్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణ జీవితంలో అన్నింటికంటే శ్రేష్టమైన ఖజానా – సంకల్ప ఖజానా ... 25-3-95

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క ఖజానాల ఖాతాను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డకి చాలా ఖజానాలు లభించాయి, మరియు అవినాశిగా, లెక్కలేనన్ని ఖజానాలు లభించాయి. కేవలం ఈ జన్మకే కాదు అనేక జన్మలకి గ్యారంటీ. ఇప్పుడు కూడా వెంట ఉంటాయి మరియు ఇక ముందు కూడా వెంట ఉంటాయి. ఈ రోజు విశేషంగా అన్నింటికంటే శ్రేష్ట ఖజానా, స్వరఖజానాలకి విశేష ఆధారం అయిన దానిని చూస్తున్నారు, ఆ ఖజానా అందరి ఖాతాలో ఎంతవరకు జమ అయ్యింది? అని. లెక్కలేనన్ని ఖజానాలైతే లభించాయి కానీ ఎంత జమ అయ్యింది? అనేది చూస్తున్నారు. అన్నింటికంటే శ్రేష్టఖజానా – సంకల్పఖజానా. మీ అందరి శ్రేష్ట సంకల్పమే బ్రాహ్మణ జీవితానికి ఆధారం. సంకల్ప ఖజానా అనేది చాలా శక్తివంతమైనది. సంకల్పం ద్వారా సెకను కంటే తక్కువ సమయంలో పరంధామం వరకు చేరుకుంటున్నారు. సంకల్పశక్తి అనేది ఆటోమేటిక్ రాకెట్‌కంటే తీవ్ర వేగం గల రాకెట్. దీని ద్వారా ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకుంటున్నారు. కూర్చుని ఉన్నా లేదా ఏ పని చేస్తున్నా కానీ సంకల్ప ఖజానాతో లేదా శక్తితో ఏ ఆత్మ దగ్గరికి చేరుకోవాలంటే వారికి సమీపంగా మిమ్మల్ని మీరు అనుభవం చేసుకుంటున్నారు. ఏ స్థానానికి చేరుకోవాలో ఆ స్థానానికి చేరుకుంటున్నారు. ఏ స్థితి కావాలంటే అది అంటే శ్రేష్టస్థితి అయినా, సంతోషం యొక్క స్థితి అయినా, వ్యర్థం యొక్క స్థితి అయినా, బలహీనస్థితి అయినా ఏదైనా కానీ ఒక సెకను యొక్క సంకల్పంతో మీదిగా చేసుకుంటున్నారు. ఒక్క సెకనులో నేను శ్రేష్ట బ్రాహ్మణాత్మను అని సంకల్పం చేయగానే ఒక సెకనులో శ్రేష్టస్థితి మరియు శ్రేష్ట అనుభూతి అవుతుంది మరలా ఒక సెకను నేను బలహీన ఆత్మను, నాలో ఏ శక్తి లేదు అనుకుంటే సెకనులో సంతోషం మాయం అయిపోతుంది. స్థితిలో అలజడి యొక్క గుర్తులు అనుభవం అవుతాయి. కానీ రెండు స్థితులకు కూడా ఆధారం సంకల్పం. స్మృతిలో కూర్చున్నప్పుడు కూడా సంకల్పం ఆధారంగానే స్థితిని తయారుచేసుకుంటారు. నేను బిందువుని, నేను ఫరిస్తాను అనే స్థితి కూడా సంకల్పం ద్వారానే తయారవుతుంది, అంటే సంకల్పం ఎంత శక్తిశాలి!

Created by Universal Document Converter

మాట్లాడాను అంటున్నారు కానీ వ్యర్థఖాతా జమ అయిపోతుంది. వినటం ద్వారా కూడా వ్యర్థం జమ అయిపోతుంది. ఒకవేళ ఎవరైనా మీకు విన్పించినా దానిని కూడా తక్కువ చేయండి వారికి కూడా నేర్పించండి. ఇదే శుద్ధసేవ మరియు దయ చూపించటం, దయా హృదయులు కదా!

నలువైపుల ఉన్న సదా సర్వ ప్రాప్తి స్వరూప ఆత్మలకి, సదా సంతుష్టంగా, సదా ప్రసన్న చిత్తులుగా ఉండే శ్రేష్ఠాత్మలకు, సదా స్వయాన్ని శ్రేష్ట పేరు, గౌరవ, మర్యాదలకి అధికారిగా అనుభవం చేసుకునే సమీపాత్మలకు, సదా సర్వులకు సంతుష్టత యొక్క తరంగాల యొక్క ప్రకాశాన్ని, శక్తిని ఇచ్చే ప్రసన్నచిత్త్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణ జీవితంలో అన్నింటికంటే శ్రేష్ఠమైన ఖజానా - సంకల్ప ఖజానా ... 25-3-95

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క ఖజానాల ఖాతాను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డకి చాలా ఖజానాలు లభించాయి, మరియు అవినాశిగా, లెక్కలేనన్ని ఖజానాలు లభించాయి. కేవలం ఈ జన్మకే కాదు అనేక జన్మలకి గ్యారంటీ. ఇప్పుడు కూడా వెంట ఉంటాయి మరియు ఇక ముందు కూడా వెంట ఉంటాయి. ఈ రోజు విశేషంగా అన్నింటికంటే శ్రేష్ట ఖజానా, సర్వఖజానాలకి విశేష ఆధారం అయిన దానిని చూస్తున్నారు, ఆ ఖజానా అందరి ఖాతాలో ఎంతవరకు జమ అయ్యింది? అని. లెక్కలేనన్ని ఖజానాలైతే లభించాయి కానీ ఎంత జమ అయ్యింది? అనేది చూస్తున్నారు. అన్నింటికంటే శ్రేష్టఖజానా - సంకల్పఖజానా. మీ అందరి శ్రేష్ట సంకల్పమే బ్రాహ్మణ జీవితానికి ఆధారం. సంకల్ప ఖజానా అనేది చాలా శక్తివంతమైనది. సంకల్పం ద్వారా సెకను కంటే తక్కువ సమయంలో పరంధామం వరకు చేరుకుంటున్నారు. సంకల్పశక్తి అనేది ఆటోమేటిక్ రాకెట్‌కంటే తీవ్ర వేగం గల రాకెట్. దీని ద్వారా ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకుంటున్నారు. కూర్చుని ఉన్నా లేదా ఏ పని చేస్తున్నా కానీ సంకల్ప ఖజానాతో లేదా శక్తితో ఏ ఆత్మ దగ్గరికి చేరుకోవాలంటే వారికి సమీపంగా మిమ్మల్ని మీరు అనుభవం చేసుకుంటున్నారు. ఏ స్థానానికి చేరుకోవాలో ఆ స్థానానికి చేరుకుంటున్నారు. ఏ స్థితి కావాలంటే అది అంటే శ్రేష్టస్థితి అయినా, సంతోషం యొక్క స్థితి అయినా, వ్యర్థం యొక్క స్థితి అయినా, బలహీనస్థితి అయినా ఏదైనా కానీ ఒక సెకను యొక్క సంకల్పంతో మీదిగా చేసుకుంటున్నారు. ఒక్క సెకనులో నేను శ్రేష్ట బ్రాహ్మణాత్మను అని సంకల్పం చేయగానే ఒక సెకనులో శ్రేష్టస్థితి మరియు శ్రేష్ట అనుభూతి అవుతుంది మరలా ఒక సెకను నేను బలహీన ఆత్మను, నాలో ఏ శక్తి లేదు అనుకుంటే సెకనులో సంతోషం మాయం అయిపోతుంది. స్థితిలో అలజడి యొక్క గుర్తులు అనుభవం అవుతాయి. కానీ రెండు స్థితులకు కూడా ఆధారం సంకల్పం. స్మృతిలో కూర్చున్నప్పుడు కూడా సంకల్పం ఆధారంగానే స్థితిని తయారుచేసుకుంటారు. నేను బిందువుని, నేను ఫరిస్తాను అనే స్థితి కూడా సంకల్పం ద్వారానే తయారవుతుంది, అంటే సంకల్పం ఎంత శక్తిశాలి!

Created by Universal Document Converter

జ్ఞానానికి కూడా ఆధారం – సంకల్పం. నేను ఆత్మను, శరీరాన్ని కాదు అనే సంకల్పం చేస్తున్నారు. రోజంతటిలో మనస్సు, బుద్ధికి శుద్ద సంకల్పాలు ఇస్తున్నారు లేదా మననంలో శుద్ధ సంకల్పాలు చేస్తారు అంటే మనన శక్తికి కూడా ఆధారం ఏమిటి? దానికి కూడా ఆధారం సంకల్పశక్తి. ధారణ చేస్తున్నారు అంటే మనస్సు, బుద్ధికి సంకల్పం ఇస్తున్నారు, ఈరోజు నేను సహనశక్తిని ధారణ చేయాలి అని అంటే ధారణకి కూడా ఆధారం సంకల్పం. సేవ చేస్తున్నారు, ప్లాన్ తయారుచేసుకుంటున్నారు ప్లాన్ ఎలా తయారవుతుంది? అనుభవమే కదా! శుద్ధసంకల్పాలే నడుస్తాయి కదా, శుద్ధసంకల్పాల ద్వారానే ప్లాన్ తయారవుతుంది. అందువలన బ్రాహ్మణజీవితం యొక్క విశేష శ్రేష్ఠఖజానా – సంకల్ప ఖజానా. ఒకవేళ మీరు మీ సంకల్ప ఖజానాను సఫలం చేసుకుంటే మీ స్థితి, కర్మ రోజంతా చాలా మంచిగా ఉంటుంది మరియు సంకల్ప ఖజానాను వ్యర్థంగా పోగొడితే ఫలితం ఏమి ఉంటుంది? ఏ స్థితి కోరుకుంటున్నారో ఆ స్థితి రాదు. మీ అందరికీ తెలుసు, వ్యర్ధసంకల్పాలు బుద్దిని బలహీనం చేసేస్తాయి మరియు స్థితిని కూడా బలహీనం చేసేస్తాయి. ఎవరికి వ్యర్థం ఉంటుందో వారి బుద్ధి బలహీనంగా ఉంటుంది, అలజడి అయిపోతుంది. నిర్ణయం మంచిగా ఉండదు, సదా అయోమయం అయిపోతారు. ఏం చేయను, ఏం చేయవద్దు అనే నిర్ణయం యదార్ధంగా ఉండదు మరియు వ్యర్ధ సంకల్పాల వేగం కూడా చాలా తీవ్రంగా ఉంటుంది. అనుభవమే కదా! వ్యర్ధసంకల్పాలు అందరికీ అనుభవమే. వికల్పాలు లేవు కానీ వ్యర్థం యొక్క అనుభవం అందరికి ఉంది. వాటి వేగం చాలా తీవ్రంగా ఉంటుంది కనుక అదుపు చేసుకోలేకపోతున్నారు. అదుపు తప్పిపోతుంది. అలజడి, సంతోషం మాయం అయిపోవటం, మనస్సు ఉదాశీనంగా ఉండటం, జీవితంలో మజా లేకపోవటం ఇవన్నీ వ్యర్ధ సంకల్పాలకు గుర్తులు. నా స్థితి ఇలా ఎందుకు అయిపోయింది? అనేది కొందరికి తెలియనే తెలియటం లేదు. పెద్ద,పెద్ద విషయాలను చూసుకుంటున్నారు, ఏ వికర్మ చేయలేదు కదా, ఏ పొరపాటు చేయలేదు కానీ సంతోషం ఎందుకు తక్కువ అవుతుంది, ఉదాశీనత ఎందుకు వస్తుంది, జీవితం మజాగా ఎందుకు ఉండటంలేదు! జీవించాలని అనిపించటం లేదు వీటన్నింటికి కారణం ఏమిటి? వికర్మలను, వికల్పాలను, పెద్ద,పెద్ద పొరపాట్లను పరిశీలించు కుంటున్నారు కానీ కానీ ఈ సూక్ష్మ పొరపాట్లు ఖజానాను వ్యర్ధంగా పోగొడుతున్నాయి. అంటే వ్యర్థం యొక్క ఖాతా పెరిగిపోతుంది. ఎలా అయితే శారీరక రోగం కూడా మొదట పెద్దగా రాదు, చిన్నగా వస్తుంది కానీ ఆ చిన్నది పెరుగుతూ, పెరుగుతూ పెద్దదిగా అయిపోతుంది. ఆ పెద్దది పైకి కనిపిస్తుంది కానీ చిన్నరూపం కనిపించదు. అలాగే వ్యర్థఖాతా, పోగొట్టుకునే ఖాతా పెరిగిపోతూ ఉంటుంది. పాపఖాతా వేరు కానీ ఇది ఖజానాను వ్యర్థంగా పొగొట్టుకునే ఖాతా. పాపం అయితే స్పష్టంగా కనిపిస్తుంది, ఈరోజు ఈ పాపం చేసాను కదా అందువలనే సంతోషం లేదు అని అనుభవం అయిపోతుంది. కానీ ఖజానాను వ్యర్థంగా పోగొట్టుకునే ఖాతా యొక్క పరిశీలన తక్కువగా ఉంటుంది మరియు మీరు అనుకుంటారు, ఈరోజు అయిపోయింది, మంచిగానే ఉంది, ఏ పొరపాటు చేయలేదు అని కానీ మీ సంకల్పం యొక్క శ్రేష్ట ఖజానాను జమ చేసుకున్నానా లేదా వ్యర్థంగా పోగొట్టుకున్నానా? అనేది పరిశీలించుకోండి. జమ చేసుకోలేదు అంటే పోగొట్టుకున్నట్లే కదా! చాలా చేసేస్తున్నాం అని లోపల అనుకుంటున్నారు కానీ ఖాతాని పరిశీలించుకోండి – ఈరోజు ఏయే ఖజానాలను జమ చేసుకున్నాను? అని. పరిశీలించుకోవటం వస్తుందా? మీకు మీరు

Created by Universal Document Converter

పరిశీలకులుగా అవుతున్నారా లేదా ఇతరులను పరిశీలించేవారిగా అవుతున్నారా? ఎందుకంటే మీకు మీరు లోపల చూసుకుంటున్నారు మరియు ఇతరులను అయితే బయటకి చూస్తున్నారు, ఇది సహజంగా ఉంటుంది. బాప్‌దాదా చూస్తున్నారు, విశేష ఖజానా అయిన శ్రేష్ఠ సంకల్పాల ఖజానా చాలా వ్యర్థం అయిపోతుంది. వ్యర్థం అయ్యిందా లేదా సమర్థంగా ఉందా? అనేది కూడా తెలియటంలేదు.

బ్రహ్మాబాబాని పొదుపు యొక్క అవతారం అని అంటారు. మీరందరు ఎవరు? మీరు కూడా మాస్టర్ కదా! పొదుపు చేయటం రావటం లేదా? ఖర్చు చేయటం వస్తుంది. డబల్ విదేశీయులకు లౌకిక జీవితంలో కూడా జమాఖాతా తయారు చేసుకోవటం తక్కువగా వస్తుంది. తినేస్తారు మరియు ఖర్చు చేసేస్తారు అంటే అయిపోతుంది. అలా ఉంటారు కదా? బ్యాంక్ బేలన్స్ తక్కువగా ఉంచుకుంటారు కానీ దీనిలో పొదుపు యొక్క అవతారం అవ్వాలి. ఎవరు? వెనుక వారు చెప్పండి. ఎవరు? పొదుపు యొక్క అవతారాలేనా? అవునా లేక కాదా? పొదుపు చేయటం వస్తుందా లేక ఖర్చు చేయటం వస్తుందా? బాప్‌దాదా చూస్తున్నారు ఎంత శ్రేష్ఠ సంకల్పాల ఖాతా జమ అవ్వాలో అంత జమ అవ్వటంలేదు, దానిలో వ్యర్థ ఖాతా ఎక్కువగా చూసారు. సంకల్పం వ్యర్థం అయితే మిగిలిన ఖజానాలు స్వతహాగానే వ్యర్థం అయిపోతాయి. సంకల్పం వ్యర్థం అయితే కర్మ ఏమౌతుంది? మాట ఏమౌతుంది? వ్యర్థమే అవుతాయి కదా! పునాది, సంకల్పం అందువలన సంకల్పాన్ని పరిశీలించుకోండి. తేలికగా వదిలి వేయకండి. మంచిగానే ఉంది, రెండు నిమిషాలు వ్యర్థం అయ్యాయి అంతే, ఎక్కువ వ్యర్థం అవ్వలేదు...అని కాదు ఎందుకంటే ఆ రెండు నిమిషాలలో ఎన్ని సంకల్పాలు నడుస్తాయి? వ్యర్థసంకల్పాలు చాలా వేగంగా ఉంటాయి కదా! ఒక్క సెకనులో ఆబూ నుండి అమెరికా చేరిపోతాయి. స్థూలంగా వెళ్ళటానికి ఎన్ని గంటలు పడతాయి? సంకల్పం చాలా తీవ్రవేగంతో ఉంటుంది, ఆ వేగం అనుసరించి పరిశీలించుకోండి, మరియు రక్షించుకోండి. మీ సంకల్పశక్తి యొక్క పొదుపుచేయండి మరలారాత్రి పరిశీలించుకోండి. ధ్యాస పెట్టి దేనినైనా పొదుపు చేస్తే చేసింది కొంచెం అయినా కానీ ఆ పొదుపు ద్వారా చాలా సంతోషం అనుభవం అవుతుంది. 10 పౌండ్లు లేదా డాలర్ ఖర్చు అవ్వాల్సిందే దానిలో మీరు ఒక పౌండ్ లేదా డాలర్ మిగిల్చినా ఒక పౌండ్ మిగిల్చాము అని చాలా సంతోషంగా ఉంటుంది. మీ సంకల్పాలపై మీరు అదుపు ఉంచుకోండి. అనుకోవటం లేదు, అర్థంచేసుకుంటున్నాము కానీ అయిపోతుంది ఏమి చేయము అని అనకండి. అయిపోతుంది అని ఎవరు అంటారు? యజమానియా లేక నౌకరా? యజమానికి అదుపులో ఉంటారు కదా. యజమానినే ఎవరైనా మోసం చేస్తే అతను యజమానియా? అందువలన పరిశీలించుకోండి – నియంత్రణాశక్తి ఉందా? అని. 1. పొదుపు చేయండి, వ్యర్థాన్ని సమర్థఖాతాలో జమ చేయండి 2. పొదుపు చేయలేకపోతే వ్యర్థాన్ని సమర్థ సంకల్పాలలోకి పరివర్తన చేయండి. అదుపు చేసుకోలేకపోతే పరివర్తన అయితే చేసుకోగలరు కదా? దాని వేగాన్ని తొందరగా పరివర్తన చేయాలి. లేకపోతే అలవాటు అయిపోతుంది. ఒక గంటలో 5,10 నిమిషాలు అయినా వ్యర్థంగా వెళ్తున్నప్పుడు ఆ 5 నిమిషాలు కూడా వ్యర్థం నుండి శ్రేష్ఠంలోకి పరివర్తన అయిపోతే 12 గంటలలో 5,5 నిమిషాలు కలుపుకుంటే ఎన్ని అవుతాయి? మరియు ఎంత సంతోషంగా ఉంటుంది? ఎంతగా శ్రేష్ఠ సంకల్పాల ఖాతా జమ అయ్యి ఉంటుందో అంతగా అది సమయానికి కార్యంలో ఉపయోగపడుతుంది. లేకపోతే స్థూలధనం కూడా జమ అయ్యి లేకపోతే సమయానికి

Created by Universal Document Converter

మోసపోతారు అలాగే ఇక్కడ కూడా ఏదైనా పరీక్షవస్తే మనస్సు, బుద్ధి ఖాళీగా అనిపిస్తాయి, శక్తి ఉండదు. అప్పుడేమి చేయాలి? జమ చేసుకోవటం నేర్చుకోండి. తర్వాత సంవత్సరం చూస్తే అందరి శ్రేష్ఠ సంకల్పాల ఖాతా నిండుగా ఉండాలి. ఖాళీ ఖాళీగా ఉండకూడదు. ఈ శ్రేష్ఠసంకల్పాల ఖజానాయే శ్రేష్ఠ ప్రాలబ్ధానికి ఆధారం అవుతుంది. జమ చేసుకోవటం వస్తుందా? లేదా ఎవరికైనా రావటం లేదా? రాజయోగులు అంటే పరిశీలించుకోవటం మరియు జమ చేసుకోవటం కూడా వస్తుంది. ఎవరికి ఖాతా జమ అయ్యి ఉంటుందో వారి నడవడిక, ముఖం సదా నిండుగా కనిపిస్తాయి. ఒకసారి ఒకలా, ఇంకొకసారి ఇంకొకలా, ఈరోజు చూస్తే ముఖం చాలా మెరిసిపోతూ ఉంటుంది, రేపు చూస్తే ఉదాశీనంగా అయిపోతారు. ఇలా ఉండరు. రోజంతటిలో పరిశీలించుకోండి, మీరు ఎన్ని ఫోజులు మారుస్తున్నారు! ఎప్పుడైనా పరిశీలించుకున్నారా? చాలా ఫోజులు మారతాయి. బాప్‌దాదా అయితే అందరి ఫోజులు చూస్తారు కదా! చూసి ఏం చేస్తారు? ఒక్కొక్కసారి కొంతమంది పిల్లలు కర్మ చేయటంలో ఎక్కువ సమయం ఉపయోగించటంలేదు కానీ కర్మ చేసేసిన తర్వాత పశ్చాత్తాపంలో ఎక్కువ సమయాన్ని పోగొట్టుకుంటున్నారు. మరలా మూడురోజులు అయిపోయింది. సంతోషం లేదు అని అంటున్నారు. ఎందుకు సంతోషం లేదు? ఎక్కడికి వెళ్ళిపోయింది? ఎవరు తీసుకెళ్ళిపోయారు? ఖజానా అయితే మీదే కానీ ఎవరు తీసుకెళ్ళిపోయారు? పశ్చాత్తాపం పడటం మంచిదే ఎందుకంటే పశ్చాత్తాపం పరివర్తన చేయిస్తుంది కానీ ఎక్కువ సమయం దానిలో ఉపయోగించకండి. పశ్చాత్తాపంతో ఏడుస్తూ ఉంటే వారం అంతా ఏడుస్తూనే ఉంటారు. పశ్చాత్తాప పడ్డారు, చాలా మంచిది కానీ పశ్చాత్తాపపడాలి మరియు ప్రాప్తి యొక్క సంతోషంలోకి రావాలి. ఇక ముందు కోసం సెకనులో ఇది చేయాలి, లేదా ఇది చేయకూడదు అని నిర్ణయించుకోవాలి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా – నాట్ మరియు డాట్ ఈ రెండు మాటలను జ్ఞాపకం ఉంచుకోండి. ఆలోచించకండి మరియు బిందువు పెట్టేయండి. నాలుగు గంటలు ఏడ్చారు, కంటి నుండి నీళ్ళు రాకపోయినా కానీ మనస్సులో ఏడుస్తూ ఉన్నారు. అరగంట కంటి నుండి నీళ్ళు వచ్చాయి మరియు నాలుగు గంటలు మనస్సులో ఏడ్చారు అంటే ఇది చాలా ఎక్కువ కనుక అంతగా పశ్చాత్తాపపడకండి. పశ్చాత్తాపానికి కూడా హద్దు ఉంచుకోండి.

బాప్‌దాదాకి డబల్ విదేశీయుల యొక్క ఒక విశేషత మంచిగా అనిపిస్తుంది వారికి ఏడవటం ఇష్టమనిపించదు కానీ ఒక విశేషత మంచిగా అనిపిస్తుంది అది ఏమిటి? సత్యమైన మనస్సుకి యజమాని రాజీ అవుతారు. సత్యం చెప్పటంలో భయపడరు, దాచుకోరు. సత్యమైన మనస్సు ఉంటుంది. అందువలనే బాబాయొక్క డబల్ ప్రేమకి కూడా పాత్రులు అయ్యారు. సత్యమైన మనస్సు ఉంది కనుక యజమానిని కూడా రాజీ చేసుకున్నారు. కానీ పరివర్తన కూడా అంత త్వరగా అవ్వాలి. ఇది అయిపోయింది, అయిపోయింది, అయిపోయింది.... అని మాటిమాటికి వర్ణన చేయకండి. అయిపోయింది అంతే. ఇక ముందు ధ్యాసతో ఉండాలి. కానీ ఒక్కొక్కసారి ధ్యాస పెట్టుకోవడానికి బదులు అలజడి చేసేస్తున్నారు. అలా చేయకూడదు. ఉన్నతోన్నత న్యాయమూర్తిగా అవ్వండి. మామూలుగా కూడా ముఖ్యన్యాయమూర్తి ఉంటారు కదా కానీ మీరు వారికంటే ముఖ్య న్యాయమూర్తులు, కనుక ఇది తప్పా, ఒప్పా అని మీ గురించి మీరు త్వరగా నిర్ణయించుకోండి. తప్పు అయితే చేయకండి (నాట్) మరియు బిందువు (డాట్) పెట్టేయండి. ఇలా జరగకపోతే అలా అవుతుంది, ఇలా చేయకపోతే అలా అవుతుంది..... అలా పోగొట్టుకునే

Created by Universal Document Converter

ఖాతాను జమ చేసుకుంటున్నారు. సంపాదన మరియు జమ ఖాతా కూడా సమాప్తి అయిపోతుంది. ఆలోచించండి కానీ వ్యర్థం కాదు. ఒక గంటలో ఇంత జమ చేసుకున్నాము అనే ఫలితం చూపించండి. వ్యర్థం నడిచింది కానీ మేము వ్యర్థాన్ని పరివర్తన చేసుకున్నాము మరియు జమ చేసుకున్నాము  అనే ఫలితం చూపించండి.  వ్యర్థం నుండి రక్షణగా ఉండండి. ఈ పొదుపు యొక్క ఖాతా చాలా సంతోషాన్ని ఇస్తుంది.

ఈ సంవత్సరం బాప్‌దాదా పొదుపు యొక్క ఖాతాను నిండుగా చూడాలనుకుంటున్నారు. చేయగలరు కదా? చేయటం వస్తుందా? ఇప్పుడు తీవ్రవేగంతో చేయాలి. ఎందుకంటే సమయం కూడా వేగంగా వెళ్ళిపోతుంది కదా!  దీనిలో నెంబర్‌వన్ ఎవరు వస్తారో చూస్తాను. పొదుపు యొక్క ఖాతా ఎవరిది ఎక్కువగా ఉంటుందో చూస్తాను. రోజంతటిలో కేవలం ఒక గంట సాధారణంగా వెళ్ళినా మిగిలిన 11 గంటలు జమ అయ్యాయి కదా అంటే అద్భుతం కదా నెంబర్‌వన్ ఎవరు వస్తారో చూస్తాను? పొదుపు యొక్క ఖాతాలో ఎవరెవరు నెంబర్‌వన్ వచ్చారో జాబితా తీస్తాను. సంకల్పాన్ని నియంత్రించుకుంటే మిగలిన వాటిని నియంత్రణ చేసే శ్రమ చేయనక్కర్లేదు. కొందరు అంటున్నారు. మాట్లాడాలనుకోలేదు, కానీ నోటి నుండి వచ్చేసింది అని కానీ ఏదైనా మొదట సంకల్పంలోనే  వస్తుంది. ఆ తర్వాత మాట వస్తుంది. ఆ తర్వాత కర్మలోకి కూడా వస్తుంది. సంకల్పం వచ్చిన తర్వాతనే కర్మ జరుగుతుంది. ఒకవేళ ఎవరిపైనైనా  కోప్పడాలి అంటే ముందుగానే  సంకల్పంలో ప్లాన్ తయారుచేసుకుంటారు,  ఇలా చేస్తాను, ఇలా మాట్లాడతాను, వారేమనుకుంటున్నారో... ఇలా ప్లాన్ తయారవుతుంది. మరలా  దానిలో  సమయాన్ని  కూడా ఉపయోగిస్తారు.  ఎప్పుడు వస్తారు, ఎవరు వసార్తు ....అని సమయం  కోసం  ఎదురుచూస్తూ ఉంటారు. అంటే సంకల్ప ఖజానాతో పాటూ సమయం యొక్క ఖజానా కూడా వ్యర్థం అయిపోతుంది. రెండింటికి సంబంధం ఉంది. అందువలన సంకల్పాలను పొదుపు చేస్తే స్వతహాగానే సమయాన్ని  రక్షించుకున్నట్లు. ఇప్పుడు డైమండ్ జూబ్లీ జరుపుకునేటందుకు ప్లాన్ తయారు చేస్తున్నారు కదా? డైమండ్ జూబ్లీలో బాప్‌దాదా పిల్లల యొక్క ఒక దృశ్యం  చూడాలను కుంటున్నారు. దీపావళి జరుగుతుంది కదా లేదా ఏదైనా ఉత్సవం జరుగుతున్నప్పుడు ప్రతీ చోట లైట్స్  వెలుగుతూ కనిపిస్తాయి కదా! చూసారు కదా? మీ దేశాలలో (విదేశాలు) అయితే క్రిస్‌మస్ జరుపుకుంటారు కదా. అప్పుడు ఎన్ని బల్బులు వెలుగుతూ ఉంటాయి. అన్నీ వెలుగుతూనే ఉంటాయి. ఇక్కడ చూసినా, అక్కడ చూసినా అంతా వెలుగుతూనే ఉంటుంది. అలాగే డైమండ్ జూబ్లీలో నిజమైన ఆత్మిక వజ్రం ప్రతి చోట వెలుగుతున్నట్లు కనిపించాలి. ఈ మెరుపు ఏమిటి?అని అందరు అనుభవం చేసుకోవాలి. వజ్రం మెరుస్తూ ఉంటుంది కదా! మట్టిలో దాచేసినా  తన మెరుపుని పోగొట్టుకోదు. అలాగే మీరు ఎక్కడ ఉన్నా, ఏ దేశంలో ఉన్నా ,ఏ స్థానంలో ఉన్నా అందరు మిమ్మల్ని ప్రకాశిస్తున్న వజ్రంలా అనుభవం చేసుకోవాలి. వారికి తరంగాలు వ్యాపించాలి. ఎక్కడైనా లైట్స్  వెలుగుతూ అందంగా అలంకరించబడి ఉంటే మీరు చూడాలనుకున్నా, వద్దనుకున్నా కానీ దృష్టి ఆకర్షితం అయిపోతుంది కదా! అలాగే మొత్తం విశ్వంలో ఎన్ని వజ్రాలు వ్యాపించి ఉన్నాయి. మొత్తం విశ్వంలో ప్రకాశిస్తున్న వజ్రాలు తమ మెరుపుని చూపించినప్పుడు ఆ దృశ్యం ఎలా ఉంటుంది? చాలా బావుంటుంది కదా! ఆ దృశ్యాన్ని బాప్‌దాదా ఫోటో తీస్తారు. ఎందుకంటే మీరు అయితే అన్ని చోట్లకు వెళ్ళలేరు. బాప్‌దాదా అయితే వెళ్ళగలరు. ఈ స్థూల కెమెరా తీసుకుని

Created by Universal Document Converter

ఎక్కడికి వెళ్తారు! ఇలా ప్రకాశిస్తున్న వజ్రాల యొక్క దృశ్యం విశ్వంలో కనిపించాలి. దీనిలో ఏదో అద్భుతం ఉంది అని ప్రారంభం అవ్వాలి. మొదట దీనిలో ఏదో ఉంది అంటారు. చివరికి అంతా దీనిలోనే ఉంది అంటారు. అయితే దానికి ఆధారం సంకల్పఖజానా యొక్క ఖాతాను జమ చేసుకోవాలి. చిన్న చిన్న విషయాలలో పురుషార్థం చేసి అలసిపోకండి. ఈర్ష్య ఇంకా పోలేదు, కొంచెం కోపం వచ్చేస్తుంది, మాట అలా వచ్చేస్తుంది .... ఇలా ఒక్కొక్క విషయంలో శ్రమ చేయకండి. బీజాన్ని సరిచేస్తే వృక్షం స్వతహాగానే సరి అయిపోతుంది. అంటే వీటన్నింటికి బీజం సంకల్పం కదా! అందువలన సంకల్పం శ్రేష్టంగా అయితే అన్నీ శ్రేష్టంగా అయినట్లే. శ్రమ చేయవలసిన అవసరం లేదు లేకపోతే శ్రమ అనిపిస్తుంది, ఇప్పుడు ఇంకా ఇంత చేయాలి అని. 10 సంవత్సరాలు అయ్యింది, 20 సంవత్సరాలు అయ్యింది, 40 సంవత్సరాలు అయ్యింది, 50 సంవత్సరాలు అయ్యింది ఇంకా ఈ బలహీనత పోలేదు అని. పునాదిని కనుక పరిశీలన చేసుకుంటే నాలుగు సెకనులు కూడా పట్టదు. మీ యొక్క మనసా సేవ ఎంత వేగంగా జరుగుతుంది! ఇప్పుడు మనసా శక్తి వ్యర్థంగా వెళ్తుంది, కార్యంలోకి రావటంలేదు కానీ దానిని పొదుపు చేస్తే కార్యంలో ఉపయోగపడుతుంది కదా! అప్పుడిక శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. నడుస్తూ, తిరుగుతూ లైట్‌హౌస్‌గా, మైట్‌హౌస్‌గా అనుభవం అవుతారు. లైట్‌హౌస్ ఒక్కొక్కరి దగ్గరికి వెళ్ళి మార్గం చెప్పదు. దూరం నుండే సైగ చేస్తుంది - ఇదీ మార్గం అని. మీరందరు కూడా మెరిసే డైమండ్, లైట్‌హౌస్, మైట్‌హౌస్‌గా అయిపోతే విశ్వంలో ఏమి ఉంటుంది? అంధకారం ఉంటుందా? ఇష్టమా?లేదా కేవలం డైమండ్ జూబ్లీ కార్యక్రమం చేసేస్తే డైమండ్ జూబ్లీ అయిపోతుందా? అలా చేయరు కదా! మొదట స్వయం, ఆ తర్వాత విశ్వం. చూడండి, మీరు ఉపన్యాసం చెప్తారు అలాగే మహా మండలేశ్వరులు కూడా చెప్తారు కానీ మీరు చెప్పిన దానికి ప్రభావం పడుతుంది, మనస్సుకి హత్తుకుంటుంది ఎందుకంటే మీరు చేసిన తర్వాత చెప్తారు. కానీ వారు కేవలం చెప్తారంతే కానీ చేయరు. అందువలన అందరికీ తేడా తెలుస్తుంది కదా! ఎవరైతే స్వయం చేసి చెప్తారో దాని ప్రభావం వేరుగా ఉంటుంది. ఇక్కడ కూడా అంటారు కదా, ఫలానా అక్కయ్య లేదా అన్నయ్య చెప్పినవి మనస్సులో ఉండిపోయాయి అని అలాగే కొంతమంది యొక్క ఉపన్యాసం వింటారు, బావుంది అంటారు అంతే అయితే తేడా ఏమిటి? కేవలం చెప్పటం మరియు చేసి చెప్పటంలో తేడా ఉంటుంది. చేసి చెప్పేవారి మాటకి స్వతహాగానే ప్రభావితం అవుతారు. అందరు వజ్రాలే కదా లేదా కొంతమంది బంగారం, కొంతమంది వెండి, కొంతమంది వజ్రంగా ఉన్నారా? అందరూ వజ్రాలే కదా! వజ్రాలే కానీ కొంచెం మెరుపు చూపించాలి. బాప్‌దాదాకి చాలా సంతోషం ఉంది ఎందుకంటే బాబా ఖజానాలో చాలా వజ్రాలు ఉన్నాయి మరియు ఒక్కొక్క వజ్రం ఎంత విలువైనది? అని. ఇన్ని ఆత్మిక వజ్రాలు ఎక్కడైనా దొరుకుతాయా? ఎవరి దగ్గరైనా దొరుకుతాయా? అమెరికా, ఆఫ్రికా అంతా తిరిగి రండి వెతికి రండి. దొరుకుతాయా? కానీ ఇక్కడ చూడండి - ఎన్ని నిజమైన వజ్రాలు బాబాకి లభించాయో, కానీ ఆ తరంగాల యొక్క మెరుపు వెదజల్లే విధంగా తయారవ్వాలి. నేను వజ్రాన్ని అని మీలో మీరు సంతోషపడిపోవటం కాదు. వజ్రం యొక్క మెరుపు దాగదు. సత్యమైన వజ్రం యొక్క మెరుపు ఎప్పుడైనా దాగుతుందా! ఎంతగా మార్చి మార్చి చూపించినా కానీ మెరుపు కనిపిస్తూనే ఉంటుంది. ఈరోజుల్లో బయటవారు సత్యమైన వజ్రాలు అనుకునేవి సత్యమైనవి కాదు. మీ స్వర్గం యొక్క వజ్రాలు సత్యమైనవి. వీటి ముందు అవి ఏమీ కాదు.

Created by Universal Document Converter

సత్యమైన వజ్రం యొక్క గుర్తు ఏమిటంటే దాని మెరుపు నలువైపులకి వ్యాపిస్తూ ఉంటుంది. ఎలాగైతే లైట్ వెలిగితే నలువైపుల ప్రకాశం వెదజల్లుతుంది కదా, ఎంత శక్తివంతంగా ఉంటే అంత ప్రకాశం వ్యాపిస్తుంది. అలాగే మీరు కూడా తరంగాల ద్వారా సత్యమైన వజ్రం అయిన మీ మెరుపు వ్యాపింపచేయాలి. మధువనంలో చూడండి, బాబా గదిలోకి వెళ్ళగానే విశేష అనుభవం అవుతుంది కదా, తరంగాలు వస్తాయి కదా. తెలిసినా, తెలియకపోయినా, నిశ్చయం ఉన్నా, లేకపోయినా శాంతి యొక్క తరంగాలు అనుభవం అవుతాయి కదా! అలాగే మీతో ఉన్నవారికి కూడా మీ మెరుపు యొక్క తరంగాలు అనుభవం అవ్వాలి. వీరు ఎలా ఉండేవారో అలాగే ఉన్నారు అని అనకూడదు. మొదట మనతో ఉండేవారికి అనుభవం అయితే ఆ తర్వాత దూరం వరకు కూడా వెళ్తుంది.

పరివర్తనా శక్తి బావుంది కదా? లేదా తక్కువగా ఉందా? పరివర్తనా శక్తి మంచిగా ఉంది కదా? దేనినైనా పరివర్తన చేసుకోవాలంటే సమయం పట్టడం లేదు కదా లేదా చూస్తాం, చేస్తాం ఇలా ఆలోచిస్తున్నారా! చేయాల్సిందే, ఎవరు చేసినా చేయకపోయినా నేను చేయాల్సిందే అనుకోవాలి. సాకులు చెప్పటం అయితే అందరికి మంచిగా వస్తుంది. సాకులు చెప్పటం రానివారు ఎవరూ ఉండరు, తెలివైనవారు. ఏమేమి సాకులు తయారుచేస్తున్నారంటే – ఇలా అయ్యింది కనుక అలా అయ్యింది, వారు చేశారు కనుకే అలా అయ్యింది, నేనైతే బాగానే ఉన్నాను. వీరు నడుస్తూ ఉంటే చెంపదెబ్బ కొట్టారు అందువలన పడిపోయాను, వారు దెబ్బకొట్టకపోతే పడిపోను కానీ వారు దెబ్బకొట్టారు అని అంటారు. కానీ మిమ్మల్ని మీరు ఎందుకు రక్షించుకోలేకపోయారు! దెబ్బతీసేవారి పని దెబ్బతీయటం కానీ మీ పని మిమ్మల్ని మీరు రక్షించుకోవటమా లేదా వారు దెబ్బతీశారు కనుకే పడిపోయాను అని సాకులు చెప్పటమా? రక్షించుకోవటం మీ పనా లేక అది కూడా ఇతరులు చేస్తారా? అలా అయితే ఇది కూడా ఒక సాకు. ఇది సరిపోయింది, చూడండి ..... ఇలా చాలా మధురాతి మధురమైన విషయాలు వినిపిస్తారు. రేపటి నుండి ఇది అయిపోతుంది కదా అప్పుడు తీవ్రపురుషార్ధి అయిపోతాం అంటారు. మరలా రేపు ఇంకొక విషయం వస్తుంది అప్పుడు ఎల్లుండి అయిపోతాం అని అంటారు. ఇలా సాకులు చెప్పకండి. ఎగిరేకళ యొక్క ఆటలో నెంబర్ పొందండి. సాకులు చెప్పటంలో కాదు. మీ సహయోగులందరు అంధకారంలో ఉన్నారు, నలువైపుల అంధకారం ఉంది కనుక మేము వెలుగు ఇవ్వకలేకపోతున్నాము అని అనటంలేదు కదా! అంధకారంలో ఉన్నవారికే మీరు వెలుగు కదా! అంధకారంగా ఉంది అందువలనే మోసపోయాము అని అంటున్నారు అంటే లైట్‌హౌస్ ఎక్కడికి వెళ్ళిపోయింది! మీకు మీరు కూడా ప్రకాశం ఇచ్చుకోలేకపోతున్నారా! సంవత్సరాలు గడిచిపోతూ ఉన్నాయి. ఇప్పుడు సంకల్పాలలో సాధారణ సంకల్పాలు చేయకండి, ప్రతిజ్ఞ చేయండి. శరీరం వదిలేసినా కానీ ప్రతిజ్ఞను మాత్రం వదలకూడదు. ఎంత సహించవలసి వచ్చినా, పరివర్తన చేసుకోవలసి వచ్చినా కానీ ప్రతిజ్ఞను వదలకండి.దీనినే ధృడ సంకల్పం అంటారు. ఆలోచించడం చాలా బాగా ఆలోచిస్తున్నారు, దానికి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఇది చేస్తాము, ఇది చేస్తాము, ఇది చేయము ఇలా సంతోషపెట్టేస్తున్నారు. దీనిలో ధృఢత ద్వారా సదా అనే శబ్దాన్ని కలపండి. కొద్దిసమయం అయితే ప్రభావం చూపిస్తున్నారు, దీని కొరకు ముందే చెప్పాను కదా స్వయాన్ని సదా పొదుపు యొక్క అవతారంగా భావించండి. పొదుపు (ఎకానమీ), ఒకే పేరు (ఏకనామి) మరియు ఏకాంతవాసిగా

Created by Universal Document Converter

అవ్వండి. మాటలలోకి ఎక్కువగా రాకండి. ఏకాంతవాసిగా అవ్వండి. ఎవరైతే రోజంతా మాట్లాడుతూ ఉంటారో వారి సంకల్పం, సమయం అన్ని ఖజానాలు ఎక్కువగా వ్యర్థం అవుతాయి. ఏకాంతవాసి అంటే రెండు అర్థాలు ఉన్నాయి. కేవలం బయటికి ఏకాంతంగా ఉండటం కాదు కానీ ఒకరి అంతంలో లీనం అవ్వాలి, ఇదే ఏకాంతం. అలా కాకుండా బయటికి ఏకాంతంగా ఉంటే బోర్ అనిపిస్తుంది. రోజులు ఎలా గుడుస్తాయో తెలియటంలేదు అంటారు. ఒకే బాబా యొక్క అంతంలో లీనం అయిపోండి.ఎలా అయితే సాగరం యొక్క లోతులకి వెళ్తే ఎన్ని ఖజానాలు దొరుకుతాయి! అలాగే అంతంలోకి వెళ్ళండి అంటే బాబా ద్వారా ఏవైతే ప్రాప్తులు లభిస్తున్నాయో ఆ ప్రాప్తులలో లీనం అవ్వండి. కేవలం పైపై అలలలో తేలియాడకండి. అంతంలోకి వెళ్ళిపోండి. లీనం అయిపోండి. అప్పుడు ఎంత మజా వస్తుందో చూడండి. అన్ని ఖజానాలను పొదుపు చేయండి. మరియు ఏక్‌నామిగా అవ్వండ, ఏక్‌నామి అంటే ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు. దానినే ఏక్‌నామి అంటారు. అటువంటి స్థితిలో స్థితులయ్యేవారే తమ యొక్క సర్వఖజానాలను జమ చేసుకోగలరు. లేకపోతే జమ అవ్వదు. అయితే పొదుపు చేయటం గురించి తెలుసు కదా? అందరికీ తెలుసు కదా! ఎవరితో అయితే ప్రేమ ఉంటుందో ఆ ప్రేమకు గుర్తు వారిని తమకంటే ముందుకు తీసుకువెళ్తారు. ఇదే ప్రేమకి గుర్తు. అలాగే బాప్‌దాదా కూడా ప్రతి ఒక్క బిడ్డ నాకంటే ముందుకు వెళ్ళాలి అనుకుంటున్నారు. ఇదే ప్రేమకు గుర్తు. ఎవరిలో ఏ లోపం ఉండకూడదు, అందరు సంపూర్ణంగా,సంపన్నంగా అవ్వాలి అనుకుంటారు. సంపన్నంగా అయితే సంపూర్ణంగా అవుతారు. డబల్ విదేశీయులంటే డబల్ ప్రేమ ఉంది కదా! ఎందుకంటే స్థాపనాపాత్రలో డబల్‌విదేశీయులు విశేషమైన శోభ. స్థాపనాపాత్ర యొక్క విశేష శృంగారం. జమాఖాతాలో విదేశీయులు నెంబర్‌వన్ తీసుకుంటారో, భారతవాసీయులు నెంబర్‌వన్ తీసుకుంటారో చూస్తాను. ఎందుకంటే డబల్‌విదేశీయులలో ఉన్న స్వతహా సంస్కారం ఏమిటంటే ఏ లైన్‌లోకి వెళ్ళినా చాలా వేగంగా వెళ్తారు. పడిపోయినా వేగంగా పడిపోతారు, ఎక్కినా వేగంగా ఎక్కేస్తారు. ఇప్పుడు ఈ సంస్కారాన్ని జమాఖాతాలో తీవ్రంగా ఉపయోగించండి. చిన్న చిన్న స్థానాలు ఏవైతే ఉన్నాయో అవి ఇంకా ముందు నెంబర్ తీసుకోవాలి.

నలువైపుల ఉన్నటువంటి ఆత్మిక, సత్యమైన వజ్రాలైన ఆత్మలకు, సదా పొదుపు యొక్క అవతారాలైన విశేషాత్మలకు, సదా ఏక్‌నామి అంటే ఒకేపేరు మరియు ఏకాంతప్రియులుగా ఉండే విశేషాత్మలకు, తమ తరంగాల వృత్తి యొక్క మెరుపు ద్వారా విశ్వంలో ప్రకాశాన్ని వ్యాపింపచేసే మెరిసే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# పరమాత్మ కలయిక మేళా యొక్క బహుమతి – కిరీటము, సింహాసనము మరియు తిలకం ... 31-3-95

ఈరోజు బేహద్ బాబా తన పిల్లలందరినీ బేహద్‌లో చూస్తున్నారు. తండ్రి బేహద్ మరియు మీరందరు కూడా బేహద్ యజమానులు మరియు పిల్లలు. బాప్‌దాదా తన స్నేహి, సహయోగి పిల్లలందరిని చూసి సంతోషిస్తున్నారు మరియు పిల్లలు బాబాను చూసి సంతోషిస్తున్నారు. బాబాకి ఎక్కువ సంతోషమా, పిల్లలకు ఎక్కువ సంతోషమా అంటే ఏమంటారు? ఇద్దరికి ఉంది అంటారా! దీనినే పరమాత్మ కలయిక యొక్క మేళా అంటారు. మేళాలు అయితే చాలా జరుగుతాయి కానీ పరమాత్మ కలయిక మేళా ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. మొత్తం కల్పంలో ఇక ఎప్పుడూ జరుగదు. ఇప్పుడు జరుగుతుంది మరియు ఇక ముందు కూడా జరుగుతుంది. మీ అందరికి కూడా ఈ మేళా మంచిగా అనిపిస్తుంది. కదా! బాప్‌దాదా అయితే పిల్లల భాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు మరియు ఓహో పిల్లలు! ఓహో!! అని మనస్సులో పాట పాడుతున్నారు. ఈ భాగ్యం గురించి కలలో కూడా అనుకోలేదు, సంకల్పంలో కూడా లేదు కానీ ఇప్పుడు ఆ శ్రేష్ట భాగ్యాన్ని సాకారంలో అనుభవం చేసుకుంటున్నారు. ప్రతి ఒక్కరి మస్తకంలో శ్రేష్ట భాగ్యరేఖ మెరుస్తూ ఉంది. అందరు మెరిసే సితారలే కదా? మీ యొక్క ఈ శ్రేష్ట భాగ్యం స్మృతి ఉంటుంది కదా! ఎందుకు శ్రేష్ట భాగ్యం అయ్యింది? ఎందుకంటే భాగ్యవిధాత ద్వారా శ్రేష్ట భాగ్యవాన్ ఆత్మలైన మీకు దివ్య బ్రాహ్మణ జన్మ లభించింది. బాబాను కూడా భాగ్యవిధాత అంటారు. బ్రహ్మను కూడా భాగ్యవిధాత అంటారు. మీ అందరి జన్మ బాప్‌దాదా ద్వారా లభించింది. ఎవరి తండ్రి అయితే స్వయం భాగ్యవిధాతయో వారి భాగ్యం ఎంత శ్రేష్టంగా ఉంటుంది! పరమాత్మ కలయిక జరుపుకుంటున్నారు కదా! (డబల్ విదేశీయులతో) వీరు కూడా జరుపుకుంటున్నారు కదా! బేహద్ మేళాలో డబల్ విదేశీయులు లేకపోతే దానిని బేహద్ అనరు. మీకు కూడా విశేష పాత్ర ఉంది, అది చూసి బాబా మరియు పిల్లలందరు కూడా హర్షిస్తున్నారు. భాగ్యవిధాత ద్వారా జన్మ లభించటం అనేది అన్నింటికంటే మొదటి నెంబర్ భాగ్యం. దానితో పాటు మొత్తం కల్పంలో ఈ జన్మలోనే ఒకే పరమాత్మ తండ్రిగా, శిక్షకునిగా, సద్గురువుగా కూడా అయ్యారు మరియు సర్వ సంబంధాలు కూడా నిలుపుతున్నారు ఇటువంటి భాగ్యం మొత్తం కల్పంలో సత్యయుగం నుండి కలియుగం వరకు ఎవరికైనా లభించిందా? ఇప్పుడు మీకే లభించింది. ఇప్పుడు మీరు నిశ్చయం మరియు నషాతో అంటున్నారు, మిమ్మల్ని పాలన చేసేవారు పరమాత్మ అని. బయటవారు కేవలం పైపైకి పరమాత్మ పాలన చేస్తున్నారు అని అంటారు కానీ మీరు ప్రత్యక్ష అనుభవంతో అంటున్నారు, పరమాత్మ మా తండ్రి ఆ తండ్రే మిమ్మల్ని పాలన చేస్తున్నారు అని. ఇలా నషా ఉంది కదా లేదా కొంచెం కొంచెం మర్చిపోతున్నారా? నడుస్తూ, నడుస్తూ మీ శ్రేష్ట భాగ్యాన్ని సాధారణంగా భావిస్తున్నారు. భాగ్యం అయితే శ్రేష్టమే కానీ సాధారణంగా భావిస్తున్నారు. అందువలన ఏ నషా మరియు మెరుపు సదా ఉండాలో అది ఉండటంలేదు. ఒక సెకను కూడా మర్చిపోవటంలేదు కానీ బాబా లభించేసారు, మావాడిగా అయిపోయారు, మేము కూడా బాబా వారిగా అయిపోయాము.... అని సాధారణంగా భావిస్తున్నారు. మనవాడిగా అయిపోయినప్పుడు నషా

Created by Universal Document Converter

ఉండాలి కదా? మన తండ్రి పరమాత్మ, శిక్షకుడు కూడా పరమాత్మ ఆయన ఏమి శిక్షణ ఇచ్చారు? మనల్ని ఏవిధంగా తయారు చేస్తున్నారు? త్రినేత్రి, త్రికాలదర్శి, త్రిలోకనాథులుగా తయారుచేసారు. ఇటువంటి చదువు ఎవరైనా చదివిస్తారా! ఈ డిగ్రీ గురించి ఎప్పుడైనా విన్నారా? జడ్జ్, బ్యారిష్టర్, డాక్టర్, ఇంజనీర్... ఈ డిగ్రీల గురించి విన్నారు కానీ త్రిలోకనాథులు, త్రికాలదర్శి, త్రినేత్రి, నాలెడ్జ్‌ఫుల్ ఇటువంటి డిగ్రీల గురించి విన్నారా? ద్వాపరయుగం నుండి కలియుగం వరకు ఎవరికైనా ఈ డిగ్రీ లభించిందా? మీకు లభించిందా? మీరు 63 జన్మలు తీసుకున్నారు కదా, ఎవరికి లభించలేదు మరియు లభించదు. మన శిక్షకుడు అంత ఉన్నతమైనవారు. విజ్ఞానం వారు ఎంత ప్రయత్నం చేసినా కానీ మూడు లోకాల వరకు చేరుకోలేదు. మూడు లోకాల యొక్క జ్ఞానాన్ని పొందలేరు. కానీ మీలో 5 సంవత్సరాల పిల్లవాడు కూడా మూడులోకాల జ్ఞానం చెప్తాడు. ఆ చిన్న పిల్లవాడు కూడా చాలా నిశ్చయంతో చెప్తాడు, ఇది సూక్ష్మవతనం, ఇది మూలవతనం అని. ఇలా పరమాత్మ మనకి శిక్షకుడు కూడా, శ్రేష్ఠ శిక్షణ ద్వారా ఈ డిగ్రీ అయితే పొందారు. కానీ ప్రపంచంలో అన్నింటికంటే ఉన్నతమైన పదవి రాజ్య పదవి. చదువుతో పదవి కూడా లభిస్తుంది కదా! అలాగే మిమ్మల్ని కూడా రాజుగా తయారుచేసిందా? ఇప్పుడు రాజులేనా లేక అవ్వాలా? అవ్వటానికి రాజులే కానీ కూర్చున్నది పట్టాపై. గట్టి ఇంటిలో కూడా కాదు, టెంట్‌లో కూర్చున్నారు. అన్నింటికంటే శ్రేష్ఠాతి శ్రేష్ఠ పదవి రాజ్యపదవి. మీరు ఇప్పుడు కూడా స్వరాజ్యాధికారులు మరియు భవిష్యత్తులో కూడావిశ్వరాజ్యాధికారిగా అవ్వవలసిందే. ఇది పక్కాయే కదా? ఎవరిపై రాజ్యం చేయాలి? మీరు రాజ్యం చేస్తారా లేక మీపై ఎవరైనా రాజు లేదా మీపై మీరే రాజ్యం చేసుకుంటారా? పరమాత్మ మీకు శిక్షకులు, రాజ్యపదవి ఇచ్చేవారు కనుక మీ భాగ్యం ఎంత ఉన్నతమైనది! మరలా సద్గురువుగా కూడా అవుతున్నారు. గురువు ఏమి చేస్తారు? మంత్రం ఇస్తారు కదా! అయితే సద్గురువు ఏ మంత్రం ఇచ్చారు? మన్మనాభవ. సద్గురువు ద్వారా మహామంత్రం కూడా లభించింది మరియు సర్వ వరదానాలు కూడా లభించాయి. ఎన్ని వరదానాలు లభించాయి? వరదానాల యొక్క జాబితా చూడండి,ఎంత పెద్దది? రోజూ వరదానం లభిస్తుంది కదా! ఎంత సమయం నుండి లభిస్తుంది! ఇన్ని వరదానాలు ఏ గురువు ఏ శిష్యునికి ఇవ్వరు. రోజూ వరదానాన్ని ఇచ్చే సద్గురువును చూసారా? ఇప్పుడు నషా ఉంది కదా? (ఉంది) చాలా మంచిది. సదా ఉంచుకోవాలి. ఇక్కడ నుండి బస్సులో వెళ్ళేటప్పుడు నషా దిగిపోకూడదు, సదా పెరుగుతూ ఉండాలి. బాప్‌దాదా పిల్లలందరినీ ప్రతి సబ్జక్టులో నెంబర్‌వన్‌గా చూడాలనుకుంటున్నారు. అయితే అందరు నెంబర్‌వన్‌యేనా లేక ఇప్పుడు అవ్వాలా? మేము అవ్వకపోతే ఇంకెవరు అవుతారు అని నషాతో చెప్పండి. డబల్ విదేశీయులకి డబల్ నషా ఉంది కదా! మంచిది. బాబా కూడా సంతోషిస్తున్నారు – నా యొక్క ఒక్కొక్క బిడ్డ రాజా బిడ్డ, ప్రజలు కాదు అని. ప్రజలు అయితే తర్వాత వచ్చేవారు. మీరు అదృష్టవంతులు ఇంతగా అయినా మీకు అవకాశం లభించింది. టెంట్‌లో ఉండవలసి వచ్చినా కానీ ఏమైంది? మట్టిపై అయితే నిద్రపోవటం లేదు కదా! తివాచీపై నిద్రపోతున్నారు కదా. బ్రహ్మాభోజనం కూడా మంచిగా దొరుకుతుంది కదా? మట్టితో ఉన్నది అయితే కాదు కదా? ప్రేమగా తింటున్నారు కదా? కొంచెం కష్టం అయితే ఉంటుంది, ఉండాల్సిందే. ఎందువలన? మాయ మరియు ప్రభువు యొక్క ఆట రెండు వెనువెంట జరుగుతున్నాయి. పరమాత్మ కలయిక జరుగుతుంటే మాయ కూడా తప్పకుండా అలజడి చేస్తుంది. మీ పని బాబాని కలుసుకోవటం,

Created by Universal Document Converter

దాని పని అలజడి చేయటం. అలజడి కూడా జరిగింది మరియు కలయిక కూడా జరిగింది. (తుఫాను వచ్చింది) ఏమీ పర్వాలేదు. మీకు పురుషార్థంలో తుఫానులు వస్తాయి. ఇదైతే గాలి తుఫాను. ఏమయ్యిందో అని భయపడటం లేదు కదా? తుఫాను వచ్చినా, వర్షం వచ్చినా, ఎంత అలజడి అయినా కానీ మీ మనస్సు అయితే అచంచలంగా ఉంది కదా? టెంట్ ఎగిరిపోతే ఏం చేయాలి అని మాతలు భయపడ్డారా? కొంచెం కొంచెం భయపడ్డారా ఏమౌతుందో, ఆరోగ్యం బావుంటుందో, లేదో? అని. ఎంతైనా కానీ భక్తిలో కంట ఇప్పుడు ఎదురుదెబ్బలు, శ్రమ తక్కువే కదా! భక్తిలో వలె ఎదురు దెబ్బలు తినటం లేదు కదా, మజాగా ఉంటున్నారు కదా! ఈ కలయిక మంచిగా అనిపిస్తుందా లేదా అలజడి చూసి భయపడిపోయారా? ఎవరు భయపడలేదా? ఒకరిద్దరు భయపడి ఉంటారు? మజా వస్తుందా? ఇంకా రెండు రోజులు ఉంచితే? మంచిది. బాప్‌దాదా కూడా మాయ యొక్క అలజడిని చూసి చక్రం తిరుగుతూ ఉంటారు. పిల్లలు ఏం చేస్తున్నారు మరియు మాయ ఏం చేస్తుంది అనే ఆట చూస్తున్నారు.

బాప్‌దాదా పిల్లల స్నేహం చూసి సంతోషిస్తున్నారు. స్నేహమే మేళాని రచించింది. బాబాకి కూడా స్నేహం ఉంది మరియు పిల్లలకి కూడా స్నేహం ఉంది. రెండూ కలిస్తే ఏమయ్యింది? మేళా అయ్యింది. దృశ్యం కూడా ఎంత బాగా అనిపిస్తుంది. ఇంత పెద్ద పరివారం లభిస్తుంది అని ఎప్పుడైనా ఆలోచించారా? ఇంత పరివారం ఎవరికైనా ఉంటుందా? మీకు ఎన్ని ఇళ్ళు? (ఒక్కటే) మీ సేవాస్థానాలు ఎన్ని? (చాలా ఉన్నాయి) వాటిని కూడా బాబా ఇళ్ళు అంటారు కదా! అయితే బాబా ఇల్లే మీ ఇల్లు. బయట ప్రపంచం వారు అయితే అంటారు వీరు ఇళ్ళు,వాకిళ్ళు వదిలేస్తారు అని అంటారు కానీ మీరు ఎన్ని ఇళ్ళు కట్టుకున్నారు! లెక్క పెట్టలేరు. జ్ఞాపకం ఉంచుకోవలసి వస్తుంది. అందువలన ఇది వదిలేయటం కాదు తయారు చేసుకోవటం. ఇక కుటుంబాన్ని వదిలివేశారా లేదా కలుసుకోవటానికే కష్టం అయ్యేటంత పరివారాన్ని తయారు చేసుకున్నారు. బ్రాహ్మణులందరు ఎంతమంది ఉన్నా, ఎక్కడ ఉన్నా అందరు ఒకే చోట కలుసుకోగలరా? కష్టం అవుతుంది కదా! ఎందుకంటే ఇది ఇతరుల రాజ్యం కదా, మీ రాజ్యం అయితే లేదు కదా. కానీ బాబా లభించారు, బేహద్ పరివారం లభించింది. బేహద్‌ని జ్ఞాపకం చేసుకోవటం ద్వారా బేహద్ నషా, సంతోషం ఉంటాయి. నేను ఫలానా దేశంలోని వాడిని, నేను ఫలానా జోన్ ఇలా హద్దుగా భావిస్తే హద్దు ఉంటుంది. వీరు ఫలానా జోన్, ఫలానా స్థానం అని కేవలం గుర్తు కోసం నిమిత్తమాత్రంగా అంటారు అంతే. కానీ మిమ్మల్ని మీరు బేహద్‌గా భావిస్తున్నారు కదా! నియమం కూడా పెట్టవలసి వస్తుంది. కొందరు అనుకుంటున్నారు, ఏమిటి, బ్యాడ్జి పెట్టుకుంటేనే భోజనం దొరుకుతుందా? మిమ్మల్ని భోజనం గురించి విసిగిస్తున్నారు కదా? కానీ ఇవన్నీ చేయవలసిందే. ఎందుకంటే నియమంలోనే లాభం ఉంటుంది. ఇది బంధన కాదు విఘ్నాల నుండి నిర్బంధనంగా తయారుచేసే సాధనం. ఇది ఏమిటి ఇలా క్రొత్తగా మొదలు పెట్టారు అని ఆలోచించకూడదు. సంకల్పాలు అయితే బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటాయి కదా! కానీ మర్యాదా పురుషోత్తములు మీరే కదా! లేదా పెద్ద దాదీలు మర్యాదా పురుషోత్తములు మీరు సాధారణమైనవారా? మర్యాదాపురుషోత్తములు అంటే మర్యాదలో ఉండేవారు, మర్యాదలో నడిచేవారు. అలాగే అనే పాఠం ఫక్కాగా ఉంది కదా? మంచిది. ఏదైనా విషయం వచ్చేసరికి అలాగే అంటున్నారా లేక కాదు అంటున్నారా? ఇటువంటి విషయాలలో అలాగే అనటానికి బదులు కాదు అనే పాఠంతో

Created by Universal Document Converter

ఎంతగా పక్కా అయిపోతున్నారంటే బాబా చెప్పినా వినటంలేదు. స్థాపన ఆదిలో చిన్న చిన్న పిల్లలు వచ్చేవారు, బాప్‌దాదా వారికి పాఠాన్ని పక్కా చేయించడానికి చెప్తూండేవారు - కాదు (నా)అన్నారంటే నాస్తికులు, అవును (హా) అన్నారంటే ఆస్తికులు. అయితే మీరందరు ఎవరు? ఆస్తికులు కదా! నాస్తికులు కాదు కదా! అప్పుడప్పుడు నాస్తికులుగా అవుతున్నారా! ఆట ఆడుతున్నారా! మాయ యొక్క జ్ఞాన సాగరులుగా కూడా అయిపోయారు. ఎందుకంటే మాయ కూడా నాలెడ్జ్‌ఫుల్. పడవేయటంలో మాయ తెలివైనది మరియు ఎగరటంలో మీరు తెలివైన వారు. మాయ కూడా మీరు పైకి, క్రిందకి ఎగురుతూ ఉంటే అది చూసి యుద్ధం చేస్తుంది. కానీ మీరు జ్ఞాన సాగరులుగా అయిన కారణంగా అది తెలుసుకుంటున్నారు, ఓడిపోవటంలేదు కానీ విజయం కంఠహారంగా అవుతుంది. అందరి మెడలో విజయీహారం ఉందా లేదా అప్పుడప్పుడు తీసేస్తున్నారా? మంచిది.

వెనుక ఉన్నవారు మజాలో ఉన్నారా? అది కూడా మధువనం యొక్క స్థానమే కదా, మధువనంలో తప్ప మరెక్కడైనా ఇంత పెద్ద మేళా జరుగుతుందా? జరుగదు కదా! మధువనం అంటే బేహద్ ఇల్లు. అందరు మీ భాగ్యం ద్వారా పరమాత్మ మేళాకి చేరుకున్నారు. ఈ కల్పంలో ఎవరైతే మొదటిసారి వచ్చారో వారు చేతులెత్తండి! (13,14 వేల మంది అన్నయ్యలు, అక్కయ్యల సభ ఉంది, దీనిలో చాలామంది క్రొత్త అన్నయ్యలు, అక్కయ్యలు ఉన్నారు) మంచిది, టి.విలో చూస్తున్నారు. చాలా విజ్ఞాన సాధనాలు ఇప్పుడే వచ్చాయి. కొన్ని సంవత్సరాల క్రితం ఆ విజ్ఞాన సాధనాలు కూడా లేవు. కానీ ఇప్పుడు ఎందుకోసం తయారయ్యాయి? మీ కోసం తయారయ్యాయి. వైజ్ఞానికులకు బాప్‌దాదా కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే బాబా పిల్లలు వాటి ద్వారా సుఖం పొందుతున్నారు కదా! కానీ ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? స్థాపన అయ్యి ఎన్ని సంవత్సరాలు అయ్యింది? డైమండ్‌జూబ్లీ జరుపుకునేటందుకు తయారవుతున్నారు. బాప్‌దాదా ఇప్పుడు పిల్లలందరినీ రాజా పిల్లలు అంటున్నారు కదా, అందరు రాజులే. రాజ్యసింహాసనాధికారిగా అవుతారు కదా? రాజ్యానికి గుర్తు - కిరీటము, సింహాసనము, తిలకము. బాప్‌దాదా ఈ సంవత్సరంలో క్రొత్తవారైనా, పాతవారైనా, ఒకవేళ క్రొత్తవారైనా కానీ సమాప్తి సమయం అనేది క్రొత్తవారికి, పాతవారికి కూడా సమీపంగా ఉంది. మాకు 60 సంవత్సరాల తర్వాత సమాప్తి అవుతుంది అనుకోకండి. మీరు అలంకరించుకోవాలి. చివర వచ్చినా వేగంగా వెళ్ళాలి.సమాప్తి సమయం, సంపన్నంగా అయ్యే సమయం అందరికీ ఒకటే అందువలన క్రొత్తవారైనా, పాతవారైనా కానీ నేను స్వరాజ్యాధికారి ఆత్మను అనే స్మృతి తిలకం సదా పెట్టుకునే ఉండాలి. అప్పుడప్పుడు తొలగిపోయేలా, అప్పుడప్పుడు ఉండేలా పెట్టుకోకూడదు. స్వరాజ్యాధికారి అంటే తిలకధారి, ఈ స్మృతి తిలకం అవినాశిగా ఉండాలి, సాధారణంగా ఉండకూడదు. నేను తిలకధారిని, నేను విశ్వకళ్యాణకారి బాధ్యతాకిరీటధారిని అనే స్మృతిలో ఉండాలి. ఎంత పెద్ద విశ్వం మరియు మీరందరు విశ్వకళ్యాణకారులు. బాబా ఒంటరిగా చేయరు. మీరందరు కూడా బాబాకి సహయోగులు. విశ్వకళ్యాణం యొక్క బాధ్యతాకిరీటధారులు మరియు సదా బాబా యొక్క హృదయ సింహాసనాధికారులు. క్రిందికి రాకూడదు.సదా సింహాసనాధికారులుగా ఉండాలి. చాలా ప్రియమైన, గారాభమైన పిల్లలు ఉంటే తల్లి,తండ్రి వారిని మట్టిలోకి వెళ్ళనివ్వరు, భూమిపై పాదం పెట్టనివ్వరు. మరి మీరెంత గారాభమైనవారు! మీరు గారాభమైనవారా లేదా తర్వాత వచ్చేవారా? మీరే కదా! కనుక సింహాసనాన్ని వదిలి సాధారణ స్వరూపం, సాధారణ సంకల్పం....

Created by Universal Document Converter

అనే మట్టిలో లేదా భూమిపై పాదం పెట్టకండి. బుద్ధి రూపీ పాదం సదా సింహాసనంపై ఉండాలి. పరమాత్మ తండ్రి యొక్క పిల్లలు. మహాత్ముని లేదా ధర్మాత్ముని పిల్లలు కాదు, పరమాత్ముని పిల్లలు. ఇప్పుడు అందరు నషాలో మంచిగా ఉన్నారా, నషా అయితే కనిపిస్తుంది కానీ సదా ఉండాలి కదా? కొద్దికొద్దిగా ఉండటం మరలా యుద్ధం చేయటం, విజయం పొందటం ఇలా లేరు కదా? బ్రాహ్మణులా లేదా క్షత్రియులా? బ్రాహ్మణులు కదా! క్షత్రియులు కాదు, యుద్ధం చేయటం లేదు కదా? లేదా అప్పుడప్పుడు బ్రాహ్మణులుగా, అప్పుడప్పుడు క్షత్రియులుగా అవుతున్నారా? ఒకవేళ మాయతో యుద్ధం చేయవలసి వస్తుంది అంటే క్షత్రియులుగా అయినట్లే. బ్రాహ్మణులు అంటే విజయీలు మరియు క్షత్రియులు అంటే యుద్ధం చేసేవారు. బాప్‌దాదాకి అప్పుడప్పుడు పిల్లలపై చాలా దయ వస్తుంది, కూర్చునేది యోగంలో, చేసేది యుద్ధం అని. ఒక గంట యోగం చేసాము అంటారు కానీ ఒక గంటలో యుద్ధం ఎంత సమయం చేసారు మరియు యోగం ఎంత సమయం చేసారు? ఒకవేళ ఏ కారణంగా అయినా అనుభూతి అవ్వటంలేదు అంటే తప్పకుండా అది యుద్ధం యొక్క స్థితియే. బాప్‌దాదా అయితే యోగి పిల్లలు అంటున్నారు మరి మీరు యుద్ధం చేసేవారిగా అవుతున్నారా! అంతిమం వరకు యుద్ధం చేస్తారా! యుద్ధం చేయండి అని అవకాశం ఇమ్మంటారా! అవకాశం కావాలా? వద్దా? మరి మరలా ఎందుకు యుద్ధం చేస్తున్నారు? బలహీనంగా అయితే మాయ ఎంత ఆధీనంగా చేసేస్తుందంటే చేయాలనుకోవటం లేదు కానీ చేసేస్తున్నారు. ఎలా అయితే చూడండి, కొంతమంది సేవాధారులు చాలా అమాయకంగా ఉంటారు కనుక యజమాని వారిని ఆధీనం చేసేసుకుంటారు. ఆ సేవాధారి చేయలేని పని కూడా ఆ యజమాని చేయమంటారు, ఆ పని చేయకపోతే ఉద్యోగం ఎందుకు చేస్తున్నారు అంటారు. మాయ కూడా అలాగే చేస్తుంది, మీరు అనుకోవటం లేదు కానీ బలహీనంగా అయిపోయిన కారణంగా మాయకు ఆధీనం అయిపోతున్నారు.ఆ సమయంలో యోగులా లేదా యుద్ధం చేసేవారా? బాప్‌దాదాకి పిల్లల యొక్క యుద్ధం మంచిగా అనిపించటంలేదు. పరమాత్ముని పిల్లలు సదా మజాలో ఉండేవారు, ఆనందంలో ఉండేవారు అంతేకానీ యుద్ధం యొక్క శ్రమ చేసేవారు కాదు. కనుక ఎలా అవుతారు? యోగీపిల్లలుగా అవుతారా లేదా యుద్ధం చేసేవారిగా అవుతున్నారా? యోగిగా అవుతారా లేదా కొద్దికొద్దిగా యుద్ధం చేయటం మంచిగా అనిపిస్తుందా? అనటంలో అయితే అలాగే, అలాగే అంటున్నారు కానీ చేసే సమయంలో ఫోటో తీస్తాను. సదా స్వరాజ్యాధికారి యొక్క చార్ట్ ఈ సంవత్సరం ఉండాలి. ఆధీనత సమాప్తి అవ్వాలి. 63 జన్మల నుండి ఆధీనంగా ఉన్నారు, ఇప్పుడు ఈ ఒక జన్మ అధికారిగా అయ్యేటందుకు లభించింది, దీనిలో కూడా ఆధీనంగా ఉంటారా? ఆధీనం అయ్యేటందుకు ఒక జన్మ ఎగ్‌స్ట్రాగా ఇమ్మంటారా, మజా పొందవచ్చు. వద్దా! అధికారం అయితే లభించింది, కేవలం ఆ అధికారాన్ని సంభాళించుకోండి. సోమరిగా అవ్వకండి, బలహీనంగా అవ్వకండి. అనటం అయితే నేను మాస్టర్ సర్వశక్తివంతుడిని అని అంటున్నారు, ఎవరైనా నేను మాస్టర్ బలహీనుడిని అని అంటున్నారా? కానీ అవ్వటం ఎలా అవుతున్నారు? మాస్టర్ సర్వశక్తివంతులుగా అవుతున్నారా లేదా బలహీనంగా అవుతున్నారా! ఇది బావుంటుందా? వినటానికి కూడా బావుండలేదు.

అన్నివైపుల నుండి దేశ, విదేశాలలో సూక్ష్మ స్వరూపంతో దృశ్యం చూసే ఆత్మలకు, నలువైపుల ఉన్న సదా శ్రేష్ఠ పాలనలో పాలింపబడే వారికి, శ్రేష్ఠ సమయంలో రాజ్య పదవి పొందే

Created by Universal Document Converter

ఆత్మలకు, సద్గురువు ద్వారా సర్వ వరదానాలు పొందే ఆత్మలకు, సదా మాయాజీత్, విజయీ రత్నాలకు, సదా యుద్ధాన్ని వదిలి రాజయోగి స్థితిలో స్థితులయ్యే సర్వశ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పవిత్రత యొక్క ఆత్మిక వ్యక్తిత్వం యొక్క స్మృతిస్వరూపం ద్వారా మాయాజీత్ అవ్వండి ... 6-4-95

ఈరోజు స్నేహ సాగరుడు అయిన బాప్‌దాదా నలువైపుల ఉన్న స్నేహి పిల్లలందరిని చూస్తున్నారు. ప్రతీ ఒక్క స్నేహి పిల్లల ముఖంలో ఆత్మిక వ్యక్తిత్వం యొక్క మెరుపు చూస్తున్నారు. బయటరూపంతో సాధారణ వ్యక్తిత్వం కలవారు కానీ ఆత్మిక వ్యక్తిత్వంలో అందరికంటే నెంబర్‌వన్, ప్రపంచంలో అనేక రకాలైన వ్యక్తిత్వం, ఏదైనా విశేష పొజిషన్ యొక్క వ్యక్తిత్వం కానీ అందరి ముఖంలో, నడవడికలో ఏమి వ్యక్తిత్వం ఉంది? పవిత్రత యొక్క వ్యక్తిత్వం పవిత్రతయే వ్యక్తిత్వం. ఎంతెంత ఎవరు పవిత్రంగా ఉంటారో అంతంతగా వారి వ్యక్తిత్వం కనిపించటమే కాదు అనుభవం కూడా అవుతుంది. అందరు మీ యొక్క ఆత్మిక వ్యక్తిత్వాన్ని అనుభవం చేసుకుంటున్నారా? మీ వంటి వ్యక్తిత్వం సత్యయుగం నుండి ఇప్పటివరకూ ఇంకెవరికి అయినా ఉందా? మొత్తం కల్పమంతా తిరిగి చూడండి మీ వంటి వ్యక్తిత్వం ఉందా? లేదు కదా? అయితే మీకు మీ ఆత్మిక వ్యక్తిత్వం యొక్క నషా ఉందా? అనాది కాలంలో, పరంధామంలో విశేష ఆత్మలైన మీ వ్యక్తిత్వం అందరికంటే ఉన్నతమైనది. ఆత్మలు అన్నీ మెరిసే జ్యోతులు అయినా కానీ ఆత్మిక వ్యక్తిత్వం గల మీ ఆత్మల యొక్క మెరుపు అతీతంగా మరియు అతి ప్రియంగా ఉంటుంది. మీ అనాది కాలం యొక్క వ్యక్తిత్వాన్ని స్మృతిలోకి తీసుకునిరండి. వచ్చిందా స్మృతిలోకి? చూస్తున్నారా? బాప్‌దాదాతో పాటు ఎటువంటి ఆత్మిక వ్యక్తిత్వంలో కనిపిస్తున్నారు? మిమ్మల్ని మీరు చూసుకోగలుగుతున్నారా? అనాది కాలంలోకి వెళ్ళండి. ఎంత సమయంలో వెళ్ళగలరు? వెళ్ళడానికి ఎంత సమయం పడుతుంది? సెకను కంటే తక్కువ సమయంలో ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్ళగలరా. అయితే మీ అనాది కాలం యొక్క మీ వ్యక్తితాన్ని చూశారా? ఇప్పుడు అనాది కాలం నుండి ఆది కాలంలోకి రండి. వచ్చేశారా లేక ఇప్పుడు వెళ్తున్నారా? చేరిపోయారా? అనాది కాలం నుండి ఆది కాలంలో మీ ఆత్మిక వ్యక్తిత్వాన్ని చూడండి - ఎంత శ్రేష్టమైన వ్యక్తిత్వం, తనువు, మనసు, ధనం మరియు సంబంధాలు అన్ని రకాలైన వ్యక్తిత్వం ఎంత శ్రేష్టమైనది. ఆదికాలం యొక్క వ్యక్తిత్వాన్ని చూస్తున్నారా? ఎంత అందంగా అనిపిస్తుంది. ఎంతగా అలంకరించబడి ఉన్నారు, ఎంత సుఖం, శాంతి, ప్రేమ, ఆనంద స్వరూపమో ఇలా ఆది కాలంలో కూడా మీ వ్యక్తిత్వాన్ని చూడండి. స్పష్టంగా కనిపిస్తుందా లేక 5000 సం॥లు అయిపోయినది కదా అందువలన కొంచెం స్పష్టంగా లేదా? అందరికీ స్పష్టంగా ఉందా! అందరూ తెలివైనవారు. మీ ఆదికాలం కూడా చూశారు. ఇప్పుడు మధ్యకాలంలోకి

Created by Universal Document Converter

ఆత్మలకు, సద్గురువు ద్వారా సర్వ వరదానాలు పొందే ఆత్మలకు, సదా మాయాజీత్, విజయీ రత్నాలకు, సదా యుద్ధాన్ని వదిలి రాజయోగి స్థితిలో స్థితులయ్యే సర్వశ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పవిత్రత యొక్క ఆత్మిక వ్యక్తిత్వం యొక్క స్మృతిస్వరూపం ద్వారా మాయాజీత్ అవ్వండి ... 6-4-95

ఈరోజు స్నేహ సాగరుడు అయిన బాప్‌దాదా నలువైపుల ఉన్న స్నేహి పిల్లలందరిని చూస్తున్నారు. ప్రతీ ఒక్క స్నేహి పిల్లల ముఖంలో ఆత్మిక వ్యక్తిత్వం యొక్క మెరుపు చూస్తున్నారు. బయటరూపంతో సాధారణ వ్యక్తిత్వం కలవారు కానీ ఆత్మిక వ్యక్తిత్వంలో అందరికంటే నెంబర్‌వన్, ప్రపంచంలో అనేక రకాలైన వ్యక్తిత్వం, ఏదైనా విశేష పొజిషన్ యొక్క వ్యక్తిత్వం కానీ అందరి ముఖంలో, నడవడికలో ఏమి వ్యక్తిత్వం ఉంది? పవిత్రత యొక్క వ్యక్తిత్వం పవిత్రతయే వ్యక్తిత్వం. ఎంతెంత ఎవరు పవిత్రంగా ఉంటారో అంతంతగా వారి వ్యక్తిత్వం కనిపించటమే కాదు అనుభవం కూడా అవుతుంది. అందరు మీ యొక్క ఆత్మిక వ్యక్తిత్వాన్ని అనుభవం చేసుకుంటున్నారా? మీ వంటి వ్యక్తిత్వం సత్యయుగం నుండి ఇప్పటివరకూ ఇంకెవరికి అయినా ఉందా? మొత్తం కల్పమంతా తిరిగి చూడండి మీ వంటి వ్యక్తిత్వం ఉందా? లేదు కదా? అయితే మీకు మీ ఆత్మిక వ్యక్తిత్వం యొక్క నషా ఉందా? అనాది కాలంలో, పరంధామంలో విశేష ఆత్మలైన మీ వ్యక్తిత్వం అందరికంటే ఉన్నతమైనది. ఆత్మలు అన్నీ మెరిసే జ్యోతులు అయినా కానీ ఆత్మిక వ్యక్తిత్వం గల మీ ఆత్మల యొక్క మెరుపు అతీతంగా మరియు అతి ప్రియంగా ఉంటుంది. మీ అనాది కాలం యొక్క వ్యక్తిత్వాన్ని స్మృతిలోకి తీసుకునిరండి. వచ్చిందా స్మృతిలోకి? చూస్తున్నారా? బాప్‌దాదాతో పాటు ఎటువంటి ఆత్మిక వ్యక్తిత్వంలో కనిపిస్తున్నారు? మిమ్మల్ని మీరు చూసుకోగలుగుతున్నారా? అనాది కాలంలోకి వెళ్ళండి. ఎంత సమయంలో వెళ్ళగలరు? వెళ్ళడానికి ఎంత సమయం పడుతుంది? సెకను కంటే తక్కువ సమయంలో ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్ళగలరా. అయితే మీ అనాది కాలం యొక్క మీ వ్యక్తితాన్ని చూశారా? ఇప్పుడు అనాది కాలం నుండి ఆది కాలంలోకి రండి. వచ్చేశారా లేక ఇప్పుడు వెళ్తున్నారా? చేరిపోయారా? అనాది కాలం నుండి ఆది కాలంలో మీ ఆత్మిక వ్యక్తిత్వాన్ని చూడండి - ఎంత శ్రేష్టమైన వ్యక్తిత్వం, తనువు, మనసు, ధనం మరియు సంబంధాలు అన్ని రకాలైన వ్యక్తిత్వం ఎంత శ్రేష్టమైనది. ఆదికాలం యొక్క వ్యక్తిత్వాన్ని చూస్తున్నారా? ఎంత అందంగా అనిపిస్తుంది. ఎంతగా అలంకరించబడి ఉన్నారు, ఎంత సుఖం, శాంతి, ప్రేమ, ఆనంద స్వరూపమో ఇలా ఆది కాలంలో కూడా మీ వ్యక్తిత్వాన్ని చూడండి. స్పష్టంగా కనిపిస్తుందా లేక 5000 సం॥లు అయిపోయినది కదా అందువలన కొంచెం స్పష్టంగా లేదా? అందరికీ స్పష్టంగా ఉందా! అందరూ తెలివైనవారు. మీ ఆదికాలం కూడా చూశారు. ఇప్పుడు మధ్యకాలంలోకి

Created by Universal Document Converter

రండి. మధ్యకాలంలో మీ వ్యక్తిత్వం ఏమిటి? మీ జడచిత్రాలు ఎంత విధి పూర్వకంగా పూజింపబడు తున్నాయి మరియు మహిమ చేయబడుతున్నాయి? ఎంత ధర్మాత్ములు అయినా, మహాత్ములు అయినా, నేతలు అయినా మంచి వ్యక్తిత్వం గల వారిగా కీర్తించబడతారు కానీ మీ జడచిత్రాల వ్యక్తిత్వం ముందు వారి వ్యక్తిత్వం గొప్ప కాదు. మీకు ఎలా పూజ జరుగుతుందో అలాగే మహాత్ములకు కానీ, నేతలకు కానీ, ధర్మాత్ములకు కానీ విధిపూర్వకంగా పూజ జరుగుతుందా? ఎప్పుడైనా చూశారా? మీ జడచిత్రాలకి ఉండే అలంకరణ ఇంకెవరికైనా ఉంటుందా? అందువలన మధ్యకాలంలో కూడా మీ ఆత్మల యొక్క పవిత్రత వ్యక్తిత్వం యొక్క విశేషత ఎంత శ్రేష్టమైనది! మీ చిత్రం చూసారా? మీకు పూజ జరుగుతుందా, లేదా? ఎవరో పెద్ద పెద్ద వారికి జరుగుంతుంది, మాకు కాదు అనుకుంటున్నారా? డబల్ విదేశీయులకు మందిరాలు ఉన్నాయా? దానిలో మీ చిత్రం చూసారా? కేవలం విని అవును ఉంటాయి అని అంటున్నారా? స్మృతిలో ఉందా? మధ్యకాలంలో కూడా మీ వ్యక్తిత్వం అతి శ్రేష్టమైనది ఇప్పుడు చివరి జన్మలో కూడా మరజీవ బ్రాహ్మణజన్మ యొక్క వ్యక్తిత్వం ఎంత గొప్పదో చూడండి! ఎంత మహిమ ఉంది, ఏ శ్రేష్టకార్యం అయినా ఇప్పటి వరకు నామధారి బ్రాహ్మణులే చేస్తారు. ఇప్పుడు బ్రాహ్మణులు బ్రాహ్మణులుగా ఉండటం లేదు కానీ పేరుకి బ్రాహ్మణులు కదా! కనుక మీ యొక్క పేరుతో, మీ యొక్క వ్యక్తిత్వం కారణంగా వారు కూడా శ్రేష్టంగా కీర్తించబడుతున్నారు. బ్రాహ్మణ జన్మ యొక్క వ్యక్తిత్వం ఎంత శ్రేష్టమైనది! ఆది కాలం, అనాది కాలం, మధ్యకాలం మరియు ఇప్పుడు అంతిమకాలం మొత్తం కల్పంలో మీ యొక్క వ్యక్తిత్వం సదా మహాన్‌గా ఉంటుంది.

లౌకిక వ్యక్తిత్వం గలవారికి పేరు వస్తుంది, వారి పేరు విశేషమైన పుస్తకంలో ఫలానా, ఫలానా వారు అని వ్రాస్తారు కానీ మీ పేరు దేనిలో ఉంటుంది? సాధారణ పుస్తకాలలో ఉండదు, శాస్త్రాలలో ఉంటుంది. ఆది కాలం నుండి ఏవైతే శాస్త్రాలు తయారయ్యాయో వాటిలో ఎవరి చరిత్ర ఉంది? ఎవరి మహిమ ఉంది? ఎవరి కథలు ఉన్నాయి? లౌకిక వ్యక్తిత్వం కలవారి మహిమ విశేషంగా ఒక పుస్తకంలో ఉంటుంది. కానీ మీ మహిమ విశేషంగా శాస్త్రాలలో ఉంటుంది, మరి శాస్త్రాలకి ఎంతగా గౌరవం ఇస్తారు! చాలా విధి పూర్వకంగా శాస్త్రాలను సంభాళన చేస్తార, వాటిని కూడా గొప్పగా పూజ్యరూపంలో చూస్తారు. ఎవరైతే సత్యమైన భక్తులు ఉంటారో వారు శాస్త్రాలను విధి పూర్వకంగా ఉంచుతారు కూడా మరియు చదువుతారు. సాధారణ పుస్తకాల వలె ఉంచరు. కనుక మీ పవిత్రత యొక్క వ్యక్తిత్వాన్ని సదా ప్రత్యక్షరూపంలో సదా స్మృతి ఉంచుకోండి. తెలుసు... లేదా మేమే.... ఇలా గుప్తంగా ఉంచకండి. స్మృతి స్వరూపంలో ఉంచుకోండి. ఎవరి బుద్ధిలో అయితే ఇది ప్రత్యక్షరూపంలో స్మృతి ఉంటుందో, ఆ స్మృతియే సమర్థతకి ఆధారం. ఎక్కడ సమర్థత ఉంటుందో అక్కడ మాయ రాగలదా? సమర్థఆత్మ వద్దకు మాయ రావడం అసంభవం. శ్రమ చేయవలసిన అవసరమే ఉండదు. మాయ పని రావటం, కానీ ఇప్పుడు సమయప్రమాణంగా మీ పని దానిని తొలగించుకోవటం కాదు, మాయ వచ్చింది మరియు దానిని పాలద్రోలాను అనటంకాదు. మీ పని సదా మాయాజీత్‌గా ఉండటం, మాయాజీత్‌గా ఉన్నారా లేదా లేక మాయని మాటిమాటికి పాలద్రోలేవారా? ఇప్పుడింకా దానిని పాలద్రోలవలసి వస్తుందా? కొద్దికొద్దిగా దర్శనం ఇవ్వడానికి వస్తుందా? రావటంలేదు కదా? డబల్ విదేశీయులు మాయను సదాకాలికంగా పాలద్రోలారా? లేదా పాలద్రోలుతూనే ఉంటారా? పరిస్థితి ఏమిటి? మాయ

Created by Universal Document Converter

సదాకాలికంగా పారిపోయిందా? ఇప్పుడిక రాదు కదా? లేదా కొంచెం కొంచెం వచ్చినా పర్వాలేదా? అర్ధకల్పం నుండి స్నేహితురాలు కదా? దానిని అలాగే వదిలేస్తారా? ఇక మరలా రాకూడదు. ఎందుకంటే చెప్పాను కదా – సమయం యొక్క సమాప్తికి ముందే చాలాకాలం నుండి మాయాజీత్‌గా అయ్యే అభ్యాసం ఉండాలి. అంతిమంలో మాయాజీత్‌గా కాలేరు. ఒకవేళ అంతిమంలో మాయాజీత్‌గా అయ్యే పురుషార్ధం చేస్తే పరిస్థితి ఎలా ఉంటుంది? బాప్‌దాదా చిలుక కథ చెప్తారు కదా, రామచిలుకకు కుళాయిపై కూర్చోవద్దు అని చెప్తే దాని మీదే కూర్చుని మరలా అదే మాట మాట్లాడుతూ ఉంటుంది. అలాగే అంతిమ సమయంలో ముందు నుండి చాలాకాలం యొక్క అభ్యాసం లేకపోతే మనస్సులో నేను ఆత్మను, నేను ఆత్మను అనుకుంటారు, నేను ఆత్మను అని ప్రయత్నం చేస్తారు కానీ ఆ స్థితి రాదు, అందువలన ఏమి చేయాలి? ఇప్పటినుండి మాయాజీత్‌గా అయ్యే అభ్యాసం చేయండి. మరియు దానికి సహజసాధనం–మీ ఆత్మిక వ్యక్తిత్వాన్ని స్మృతిస్వరూపంలో ఉంచుకోండి. వ్యక్తిత్వం గలవారి గుర్తు ఏమిటి? ఉన్నతమైన వ్యక్తిత్వం కలవారికి ఎక్కడ కూడా, దేనిపైకి దృష్టి వెళ్ళదు. దేనిలోను ఉండదు. వీరు ఇలా ఉన్నారు, వీరు ఇలా చేస్తున్నారు, నేనెందుకు చేయకూడదు, నేనెందుకు చేయలేను, చేయగలను... ఇలా ఇతరుల ప్రాప్తి వైపు వారి దృష్టి వెళ్ళదు. ఎందువలన? ఆత్మిక వ్యక్తిత్వం కలిగినవారు సర్వప్రాప్తులతో సంపన్నంగా ఉంటారు. స్వభావంలో కూడా సంపన్నంగా, సంస్కారాలలో కూడా సంపన్నంగా, సంబంధ సంపర్కాలలో కూడా సంపన్నంగా మరియు నిండుగా ఉంటారు. వారు ఎప్పుడు కూడా తమ ప్రాప్తుల యొక్క ఖజానాలో ఏ అప్రాప్తి అనుభవమే చేసుకోరు. ఎందుకు? ఆత్మిక వ్యక్తిత్వంలో ఉన్న కారణంగా వారు సదా మనస్సుతో నిండుగా ఉన్న కారణంగా సంతుష్టంగా ఉంటారు. స్వయంలో అప్రాప్తిని అనుభవం చేసుకున్నప్పుడే ఇతరుల ప్రాప్తి వైపు దృష్టి వెళ్తుంది. ఏదైనా అప్రాప్తి ఉందా? పాట ఏమి పాడతారు? బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు ఏదీ లేదు అని. ఈ పాట నోటితో కాదు, మనస్సుతో పాడుతున్నారు కదా? ఎవరు పాడుతున్నారో వారు చేతులెత్తండి. డబల్ విదేశీయులు కూడా పాట పాడుతున్నారు కదా! అచ్ఛా.

బాప్‌దాదా ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలలో పవిత్రత యొక్క వ్యక్తిత్వాన్ని పరిశీలిస్తున్నారు. పవిత్రత యొక్క పరిభాషను బాగా తెలుసు కుంటున్నారా! పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్య వ్రతం కాదు. బ్రహ్మచర్య వ్రతాన్ని అయితే ఈ రోజుల్లో అజ్ఞాని ఆత్మలు కూడా కొన్ని పరిస్థితుల అనుసారంగా పాటిస్తున్నారు. వారిలో జ్ఞానం ఉండి కాదు, పరిస్థితులను చూసి పాటిస్తున్నారు. కొంతమంది భక్తులు కూడా ఉంటున్నారు. అదేమీ గొప్ప విషయం కాదు. కానీ పవిత్రతను మొత్తం రోజంతటిలో పరిశీలించుకోండి, పవిత్రతకు గుర్తు స్వచ్ఛత మరియు సత్యత. మొత్తం రోజంతటిలో లేవటంలో, కూర్చోవటంలో, మాట్లాడటంలో, సేవలో అంటే అది స్థూల సేవ అయినా, సూక్ష్మ సేవ అయినా కానీ విధి పూర్వకంగా లేకపోతే అంటే విధిలో కొంచెం అయినా కానీ తేడా వస్తే అది కూడా స్వచ్ఛత అంటే పవిత్రత కాదు. వ్యర్ధ సంకల్పాలు కూడా అపవిత్రత. ఎందుకు? మీరు అనుకుంటారు, మేము ఏ పాపం చేయలేదు, ఎవరికి దు:ఖం ఇవ్వలేదు అని కానీ వ్యర్ధంగా నడిచారు, సమయాన్ని పోగొట్టుకున్నారు, సంకల్పాలు వ్యర్ధంగా వెళ్ళిపోయాయి, సంతుష్టత లేదు అంటే మీ పవిత్రత యొక్క అంతిమస్థితి యొక్క డిగ్రీలో తేడా వచ్చేస్తుంది. 16 కళల సంపూర్ణంగా కాలేరు. 15 కళల వారిగా, 14 కళలవారిగా, పడిపోతున్నారు కళలవారిగా

Created by Universal Document Converter

అంటే నెంబర్‌వారీగా అయిపోతారు. అందువలన అపవిత్రత అంటే కేవలం ఎవరికైనా దు:ఖం ఇవ్వటం లేదా పాపకర్మ చేయటం కాదు, స్వయంలో స్వచ్ఛత, సత్యత విధిపూర్వకంగా అనుభవం చేసుకుంటే పవిత్రత ఉన్నట్లు. అలా వచ్చేసింది, మాట్లాడాలి అని అనుకోలేదు కానీ మాట్లాడేసాను అని అనేవారిని ఏమంటారు? యజమాని అయినట్లేనా? అందువలన అమృతవేళ నుండి రాత్రి వరకు మీ యొక్క సంకల్పాన్ని, కర్మని, సేవని అన్నింటిని పరిశీలించుకోండి. పైపైకి స్థూల రూపంలో పరిశీలించుకోవటంకాదు, చంద్రవంశీయులకి స్థూలరూపంలో అంబులపొదిని ఇచ్చారు, కానీ సూర్యవంశీయులకి ఎంత చిన్న మురళి చూపించారు. మురళి ఎంత తేలికగా ఉంటుంది! అంబులపొది ఎంత బరువుగా ఉంటుంది! ఆ బరువును ఎత్తి పట్టుకుని గురి చూడవలసి వస్తుంది, కానీ మురళీని చూడండి, దానితో నాట్యం చేయండి, పాడండి, నవ్వుకోండి, ఆడుకోండి. అందువలన ఇప్పుడు పైపై రూపంలో పురుషార్థం చేయకండి మరియు పైపై రూపంలో పరిశీలించుకోవటం కాదు, లోతైన బుద్ధి గలవారిగా అవ్వండి. ఎందుకంటే సమయం అకస్మాత్తుగా సమాప్తి అయిపోతుంది, ముందు చెప్పి జరుగదు. బాప్‌దాదా అయితే ముందుగానే చెప్పేసారు కనుక ఇక బాబా నువ్వు ఎందుకు చెప్పలేదు అని బాబాని నిందించవద్దు. బాబా ఎప్పుడు కూడా సమయం యొక్క అభిమానిగా తయారు చేయరు. ఇప్పుడు పూర్తి వజ్రంగా తయారు కావాలి కదా! ఈ ప్రతిజ్ఞ చేసారు కదా! డైమండ్ జూబ్లీ జరుపుకోవాలా లేదా డైమండ్‌గా తయారుకావాలా? ఏం చేయాలి? తయారవ్వాలి మరియు జరుపుకోవాలి కూడా! రెండూ వెనువెంట చేయాలి. బాప్‌దాదా తరువాత సంవత్సరంలో పరిశీలిస్తారు, ప్రతిజ్ఞ నిలుపుకున్నారా? లేదా కేవలం నోటిని మధురంగా చేసారా? అని. ఎవరు మీరు? కేవలం చెప్పేవారా లేదా నిలుపుకునే వారా? చూడండి టి.వి.లో మీ అందరి ఫోటో వచ్చేస్తుంది, మరలా అందరు మారిపోకూడదు, నేను లేనేలేను, నేను అలా అనలేదు అని. తయారవ్వటం మంచిదే కదా! మంచి విషయాన్ని తొందరగా చేయాలా లేదా ఆలశ్యంగా చేయాలా? తొందరగా చేయాలి కదా!

సెకనులో ఎవరెడి కాగలరా? సెకనులో అశరీరీగా కాగలుగు తున్నారా? లేదా నేను శరీరాన్ని కాదు, నేను శరీరాన్ని కాదు అని యుద్ధం చేయవలసి వస్తుందా? అలా లేరు కదా? ఆలోచించగానే స్థితులైపోవాలి. (బాప్‌దాదా కొన్ని నిమిషాల వరకు ఈ వ్యాయమం చేయించారు) బావుంది అనిపిస్తుంది కదా? రోజంతటిలో మధ్య మధ్యలో ఈ అభ్యాసం చేయండి. ఎంత బిజీగా ఉన్నా కానీ మధ్యమధ్యలో ఒక్క సెకను అయినా కానీ అశరీరిగా అయ్యే అభ్యాసం తప్పకుండా చేయండి. ఈ అభ్యాసం చేయటానికి నేను బిజీగా ఉన్నాను అని ఎవరూ అనలేరు కదా! దీని కోసం ఒక్క సెకను తీయవలసిందే, అభ్యాసం చేయవలసిందే, ఒకవేళ ఎవరితో అయినా మాట్లాడుతున్నా, ఎవరితో పనిచేస్తున్నా వారితో కూడా ఒక్క సెకను ఈ అభ్యాసం చేయించండి. ఎందుకంటే సమయప్రమాణంగా ఈ అశరీరి స్థితి యొక్క అనుభవం లేదా అభ్యాసం ఎవరిలో ఎక్కువగా ఉంటుందో వారే ముందు నెంబర్ తీసుకుంటారు. ఎందుకంటే చెప్పాను కదా! సమయం అకస్మాత్తుగా సమాప్తి అయిపోతుంది. అశరీరీగా అయ్యే అభ్యాసం ఉంటే వెంటనే సమయం యొక్క సమాప్తి యొక్క తరంగాలు వస్తాయి. అందువలన ఇప్పటినుండి ఈ అభ్యాసాన్ని పెంచండి. తరువాత చేస్తాం అని అనకండి. ఎంతగా చాలా కాలాన్ని కలుపుకుంటారో అంత రాజ్యభాగ్యం యొక్క ప్రాప్తిని కూడా ముందు నెంబర్ తీసుకుంటారు. మధ్యమధ్యలో ఈ అభ్యాసం చేస్తూ ఉంటే

Created by Universal Document Converter

స్వతహాగానే శక్తిశాలి స్థితిని సహజంగా అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు చిన్న చిన్న విషయాల కొరకు పురుషార్థం చేయవలసి వస్తుంది, అప్పుడు అవన్నీ సమాప్తి అయిపోతాయి.

**నలువైపుల ఉన్నటువంటి ఆత్మిక పవిత్రత యొక్క వ్యక్తిత్వం కలిగిన విశేషాత్మలకు, సదా ఆది నుండి అంతిమం వరకు వ్యక్తిత్వం యొక్క మెరుపు చూపించే శ్రేష్ఠాత్మలకు, సదా పవిత్రత, స్వచ్ఛత మరియు సత్యత శక్తి ద్వారా స్వయాన్ని మరియు విశ్వాన్ని పరివర్తన చేసే విశ్వపరివర్తకులైన ఆత్మలకు, సదా నిమిత్తభావంతో సేవాధారి అయ్యి ప్రత్యక్షఫలాన్ని అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బాప్‌దాదాకి విశేషంగా ప్రియమైనది మరియు జ్ఞానానికి పునాది - పవిత్రత ... 7-11-95

ఈరోజు ప్రేమ సాగరుడైన బాప్‌దాదా తన ప్రేమ స్వరూప పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. పిల్లలందరిలో బాబా యొక్క ప్రేమ నిండి ఉంది. ప్రేమ అనేది పిల్లలందరినీ దూరం నుండి సమీపానికి తీసుకువస్తుంది. మీరు భక్తి ఆత్మగా ఉన్నప్పుడు బాబాకు ఎంత దూరంగా ఉండేవారు అందువలన నలువైపుల వెతుకుతూ ఉండేవారు. కానీ ఇప్పుడు ఎంత సమీపంగా అయిపోయారంటే ప్రతి ఒక్క బిడ్డ నిశ్చయం మరియు నషాతో అంటారు - నా బాబా నా తోడుగా ఉన్నారు అని. తోడుగా ఉన్నారా లేదా ఇంకా వెతకవలసి ఉందా? ఇక్కడ ఉన్నారు, అక్కడ ఉన్నారు అని ఇంకా వెతుకుతున్నారా? అంటే ఎంత సమీపంగా అయిపోయారు? ఎవరైనా పరమాత్మ ఎక్కడ ఉన్నారు అని అడిగితే ఏం చెప్తారు? నా తోడుగా ఉన్నారు అంటారు కదా! నషాగా చెప్తారు బాబా నేను లేకుండా ఉండలేరు. అంటే అంత సమీపంగా, తోడుగా అయిపోయారు. మీరు కూడా బాబా లేకుండా ఒక్క సెకను అయినా కానీ ఉండలేరు కదా!అయితే మాయ వచ్చినప్పుడు తోడు ఎవరు? ఆ సమయంలో బాబా తోడుగా ఉంటే మాయ రాగలదా? కానీ వద్దనుకున్నా మధ్యమధ్యలో పిల్లలు బాబాతో కళ్ళగంతల ఆట ఆడుతున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క ఈ ఆట చూస్తున్నారు, పిల్లలు ఒకవైపు నా బాబా! నాబాబా! అంటున్నారు, మరొకవైపు బాబాని వేరు చేసేస్తున్నారు. ఒకవేళ ఇక్కడ కూడా ఎవరైనా మిమ్మల్ని ఒక ప్రక్కకి వేరు చేసేస్తే మీరు కనిపించరు కదా. అదేవిధంగా మీరు కూడా మాయ వైపుకి వెళ్ళిపోతున్నారు. బాబాని చూసే దృష్టి మూసుకునిపోతుంది, మాయని చూసే దృష్టి తెరుచుకుంటుంది. ఇటువంటి దాగుడుమూతల ఆట అప్పుడప్పుడు ఆడుతున్నారా? అయినా కానీ బాబా పిల్లలపై దయాహృదయులుగా అయ్యి మాయ నుండి ఏదోకరకంగా వేరుచేస్తున్నారు. మాయ మూర్ఛితంగా చేస్తుంది. బాబా మరలా మీరు నా వారు అంటూ తెలివిలోకి తీసుకువస్తున్నారు. మూసుకుపోయిన నేత్రాన్ని స్మృతి యొక్క గారడీతో తెరుస్తున్నారు. బాప్‌దాదా అడుగుతున్నారు అందరికి ప్రేమ ఎంత శాతంలో ఉంది? అని. అందరు అంటారు 100 శాతం కంటే ఎక్కువ, కోటానుకోట్ల రెట్లు ప్రేమ ఉంది అని

Created by Universal Document Converter

స్వతహాగానే శక్తిశాలి స్థితిని సహజంగా అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు చిన్న చిన్న విషయాల కొరకు పురుషార్ధం చేయవలసి వస్తుంది, అప్పుడు అవన్నీ సమాప్తి అయిపోతాయి.

**నలువైపుల ఉన్నటువంటి ఆత్మిక పవిత్రత యొక్క వ్యక్తిత్వం కలిగిన విశేషాత్మలకు, సదా ఆది నుండి అంతిమం వరకు వ్యక్తిత్వం యొక్క మెరుపు చూపించే శ్రేష్ఠాత్మలకు, సదా పవిత్రత, స్వచ్ఛత మరియు సత్యత శక్తి ద్వారా స్వయాన్ని మరియు విశ్వాన్ని పరివర్తన చేసే విశ్వపరివర్తకులైన ఆత్మలకు, సదా నిమిత్తభావంతో సేవాధారి అయ్యి ప్రత్యక్షఫలాన్ని అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బాప్‌దాదాకి విశేషంగా ప్రియమైనది మరియు జ్ఞానానికి పునాది - పవిత్రత ... 7-11-95

ఈరోజు ప్రేమ సాగరుడైన బాప్‌దాదా తన ప్రేమ స్వరూప పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. పిల్లలందరిలో బాబా యొక్క ప్రేమ నిండి ఉంది. ప్రేమ అనేది పిల్లలందరినీ దూరం నుండి సమీపానికి తీసుకువస్తుంది. మీరు భక్తి ఆత్మగా ఉన్నప్పుడు బాబాకు ఎంత దూరంగా ఉండేవారు అందువలన నలువైపుల వెతుకుతూ ఉండేవారు. కానీ ఇప్పుడు ఎంత సమీపంగా అయిపోయారంటే ప్రతి ఒక్క బిడ్డ నిశ్చయం మరియు నషాతో అంటారు - నా బాబా నా తోడుగా ఉన్నారు అని. తోడుగా ఉన్నారా లేదా ఇంకా వెతకవలసి ఉందా? ఇక్కడ ఉన్నారు, అక్కడ ఉన్నారు అని ఇంకా వెతుకుతున్నారా? అంటే ఎంత సమీపంగా అయిపోయారు? ఎవరైనా పరమాత్మ ఎక్కడ ఉన్నారు అని అడిగితే ఏం చెప్తారు? నా తోడుగా ఉన్నారు అంటారు కదా! నషాగా చెప్తారు బాబా నేను లేకుండా ఉండలేరు. అంటే అంత సమీపంగా, తోడుగా అయిపోయారు. మీరు కూడా బాబా లేకుండా ఒక్క సెకను అయినా కానీ ఉండలేరు కదా!అయితే మాయ వచ్చినప్పుడు తోడు ఎవరు? ఆ సమయంలో బాబా తోడుగా ఉంటే మాయ రాగలదా? కానీ వద్దనుకున్నా మధ్యమధ్యలో పిల్లలు బాబాతో కళ్ళగంతల ఆట ఆడుతున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క ఈ ఆట చూస్తున్నారు, పిల్లలు ఒకవైపు నా బాబా! నాబాబా! అంటున్నారు, మరొకవైపు బాబాని వేరు చేసేస్తున్నారు. ఒకవేళ ఇక్కడ కూడా ఎవరైనా మిమ్మల్ని ఒక ప్రక్కకి వేరు చేసేస్తే మీరు కనిపించరు కదా. అదేవిధంగా మీరు కూడా మాయ వైపుకి వెళ్ళిపోతున్నారు. బాబాని చూసే దృష్టి మూసుకునిపోతుంది, మాయని చూసే దృష్టి తెరుచుకుంటుంది. ఇటువంటి దాగుడుమూతల ఆట అప్పుడప్పుడు ఆడుతున్నారా? అయినా కానీ బాబా పిల్లలపై దయాహృదయులుగా అయ్యి మాయ నుండి ఏదోకరకంగా వేరుచేస్తున్నారు. మాయ మూర్ఛితంగా చేస్తుంది. బాబా మరలా మీరు నా వారు అంటూ తెలివిలోకి తీసుకువస్తున్నారు. మూసుకుపోయిన నేత్రాన్ని స్మృతి యొక్క గారడీతో తెరుస్తున్నారు. బాప్‌దాదా అడుగుతున్నారు అందరికి ప్రేమ ఎంత శాతంలో ఉంది? అని. అందరు అంటారు 100 శాతం కంటే ఎక్కువ, కోటానుకోట్ల రెట్లు ప్రేమ ఉంది అని

Created by Universal Document Converter

అంటారు కదా? మంచిది. కోట్లానుకోట్ల కంటే తక్కువ కోట్లు, లక్ష, వేయి లేదా నూరు శాతం ఉంది అనేవారు చేతులు ఎత్తండి. (ఎవరూ ఎత్తలేదు) మంచిది. అందరు పక్కాగా ఉన్నారు. బాప్‌దాదా మరలా రెండవ ప్రశ్న అడుగుతున్నారు మరలా మారిపోకూడదు. మంచిది. చాలా మంచి శుభవార్త వినిపించారు, అందరికి కోటానుకోట్ల రెట్లు ప్రేమ ఉంది.

ఇప్పుడు బాబా అడుగుతున్నారు ప్రేమకి ఋజువు ఏమిటి? (సమానంగా అవ్వటం) అయితే సమానంగా అయ్యారా? (లేదు) అంటే కోట్లానుకోట్ల కంటే తక్కువ అయినట్లే కదా! ఇంకా ఇప్పుడు సంపూర్ణంగా అవ్వటంలో సమయం ఉంది, అది కూడా అయిపోతుందిలే, అని అంటున్నారా? ప్రేమ ఉన్నవారు నా ప్రేమ కోసం నీ ప్రాణాన్ని త్యాగం చేయి అని అంటే ప్రాణం ఇవ్వడానికి కూడా తయారైపోతారు. కానీ ఇక్కడ బాప్‌దాదా అయితే ప్రాణం తీసుకోవటంలేదు, ఎందుకంటే ఆ ప్రాణంతోనే సేవ చేయాలి కదా! కానీ ఒక విషయం గురించి బాబా కొంచెం సమయం ఆశ్చర్యపడవలసి వస్తుంది. ఆశ్చర్యపడకూడదు అని మీకు కూడా చెప్తారు, కానీ బాప్‌దాదాకి ఆశ్చర్యపడవలసి వస్తుంది అటువంటి పాత్ర అభినయిస్తున్నారు. ప్రాణ త్యాగం గురించి వదిలివేయండి కానీ ప్రేమకి గుర్తు బలిహారం అవ్వటం, ఏది చెప్తే అది చేయాలి. బాబా కేవలం ఒక విషయంలో బలిహారం అవ్వటం చూడాలనుకుంటున్నారు. విషయాలు చాలా ఉన్నాయి, కానీ బాబా అనేక విషయాలు తీసుకోవటం లేదు. కేవలం ఒక విషయంలో బలిహారం అవ్వాలి. దాని కొరకే చేతులు ఎత్తమని అంటున్నారు, ప్రతిజ్ఞ కూడా చేస్తున్నారు కానీ మరలా చేస్తున్నారు, అది ఏమిటి? మాటిమాటికి బాబా నుండి వేరు అయిపోవడానికి గల ముఖ్య సంస్కారం లేదా ముఖ్య బలహీనత ఏమిటి అనేది ప్రతి ఒక్కరికి తెలుసు కదా! ప్రతి ఒక్కరు తమ ముఖ్య బలహీనతను తెలుసుకుంటున్నారు కదా? ఆ బలహీనత ఏమిటో తెలిసి కూడా ఎందుకు బలిహారం చేయటం లేదు? 63 జన్మల నుండి తోడు కనుక దానితో ప్రేమ ఉందా?

ప్రేమ అంటే ప్రేమించేవారికి ఏది ఇష్టమో అదే చేయాలి. ప్రేమించినవారు చెప్పేది ఒకటి, మనం చేసింది ఇంకొకటి అయితే ఏమౌతుంది? ప్రేమ అవుతుందా లేక పోట్లాట అవుతుందా? ఆ సమయంలో దానిని ప్రేమ అంటారా! కర్ర తీసుకుని ఒకరినొకరు కొట్టుకుంటారు. అయితే బాబాకి ఏది ఇష్టం? బాప్‌దాదా అంటున్నారు సమానంగా అవ్వటంలో అనేక విషయాలు ఉన్నాయి. బ్రహ్మాబాబా యొక్క విశేషతలను చూడండి, బ్రహ్మాబాబా సమానంగా అవ్వాలంటే ఎంత పెద్ద జాబితా ఉంటుంది! దాని గురించి కూడా బాబా ఏమీ అనటం లేదు. ఒకటి, రెండు విషయాలు తక్కువ అయినా పర్వాలేదు. కానీ ముఖ్య పునాది లేదా బ్రహ్మాబాబాకు ఇష్టమైనది మరియు జ్ఞానానికి ఆధారం ఏమిటి? బ్రహ్మాబాబాకు మరియు శివబాబాకు విశేషంగా ప్రియమైనది ఏమిటి? (పవిత్రత, అంతర్ముఖత, నిశ్చయబుద్ధి, స్వచ్ఛత - సత్యత) వాస్తవానికి పునాది - పవిత్రత. కానీ పవిత్రత యొక్క పరిభాష చాలా గహ్యామైనది. పవిత్రత ఎక్కడ ఉంటుందో అక్కడ నిశ్చయం, సత్యత, స్వచ్ఛత అన్నీ వచ్చేస్తాయి. కానీ బాప్‌దాదా చూస్తున్నారు, పవిత్రత యొక్క గుహ్యాభాష, పవిత్రత యొక్క గుహ్యారహస్యం ఇప్పుడింకా బుద్ధిలో స్పష్టంగా లేదు. వ్యర్ధ సంకల్పాలు నడవటం మరియు నడిపించటం, ఇవి స్వయంలో కూడా వస్తున్నాయి మరియు ఇతరులలో కూడా ఉత్పన్నం చేయడానికి నిమిత్తం అవుతున్నారు. ఈ వ్యర్ధసంకల్పాలు అనేవి పవిత్రతయా? సంకల్పం యొక్క పవిత్రతారహస్యాన్ని అందరు ప్రత్యక్షంలోకి తీసుకురావాలి కదా! పరివర్తనాకాలంలో కామం Created by Universal Document Converter

అయినా, మోహం అయినా అంటే మొదటిది కామం, చివరిది మోహం కానీ ఏ వికారం అయినా మొదట సంకల్పంలోనే ఉత్పన్నం అవుతుంది. వ్యర్థ సంకల్పాలు క్రోధాన్ని కూడా ఉత్పన్నం చేస్తాయి, అలాగే కామం అంటే వ్యర్థ దృష్టి, ఏ ఆత్మ పట్ల అయినా వ్యర్థ దృష్టి ఉంటే ఆ సమయంలో దానిని పవిత్రత అని అనరు. అయితే ఈ వ్యర్థ సంకల్పాలను బాబా ప్రేమలో ఎందుకు బలిహారం చేయటం లేదు?(చేయగలం) "అలాగే" అనటం చాలా సహజం. కానీ బాప్‌దాదా దగ్గర అయితే అందరి చార్ట్ ఉంటుంది కదా! ఇప్పటి వరకు పంచవికారాల యొక్క వ్యర్థ సంకల్పాలు ఎక్కువ మందిలో నడుస్తున్నాయి. అది ఏ వికారం అయినా అవ్వవచ్చు. ఇది ఎందుకు, ఇది ఏమిటి, ఇలా అవ్వకూడదు, అలా అవ్వాలి... అని అంటున్నారు మరియు ఒక సాధారణ విషయం బాప్‌దాదా చెప్తున్నారు, జ్ఞాని ఆత్మలలో తమ గుణం యొక్క విశేషత యొక్క అభిమానం వస్తుంది లేదా ఎంతగా ముందుకి వెళ్తున్నారో అంతగా ఏదోక విషయంలో లోపాన్ని చూసి, అది స్వపురుషార్థంలోనిది కాదు, కానీ పేరు, గౌరవం, మర్యాద అడగటంలో, ముందుకి రావటంలో, సెంటర్‌కి ఇన్‌చార్జి చేయటంలో, సేవలో, విశేషపాత్ర ఇవ్వటంలో లోపాలను చూస్తున్నారు, ఈ వ్యర్థ సంకల్పాలు కూడా విశేషంగా జ్ఞాని ఆత్మలకు చాలా నష్టం చేస్తాయి. మరియు ఈరోజుల్లో ఈ రెండు విషయాలే విశేషంగా వ్యర్థ సంకల్పాలకు ఆధారం. మీరు సేవకి వెళ్ళినప్పుడు ఒకరోజు యొక్క దినచర్యని నోట్ చేసుకోండి మరియు పరిశీలించుకోండి, ఒక రోజులో ఈ రెండింటిలో అంటే అభిమానం, అవమానం అంటే "నేను ఏం తక్కువ, నాకు కూడా ఈ పదవి కావాలి, నన్ను కూడా ముందు ఉంచాలి" అంటే ఇది అవమానంగా భావిస్తున్నట్లు కదా! ఈ రెండు విషయాలు అంటే అభిమానం మరియు అవమానం ఈ రెండే వ్యర్థ సంకల్పాలకి కారణం. ఈ రెండింటిని బలిహారం చేసేస్తే బాబా సమానంగా అవ్వటం కష్టం కాదు. అయితే బలిహారం చేసే శక్తి ఉందా? మంచిది. ఎంత సమయంలో చేస్తారు? ఇది నవంబర్ కదా, ఇంకొక రెండు నెలలలో క్రొత్త సంవత్సరం వచ్చేస్తుంది కదా కనుక క్రొత్త సంవత్సరంలో క్రొత్త ఖాతా పెట్టుకుంటారు. అందువలన ప్రతి ఒక్కరు అంటే టీచర్ అయినా, విద్యార్థి అయినా, మహారథి అయినా, కాలిబలం వారు అయినా చేయాలి. అంతే కానీ ఇది మహారథీల కోసం, మేము అయితే చిన్న వాళ్ళం అని అనుకోవద్దు. రాజ్యభాగ్యం తీసుకునే సమయంలో మేము చిన్నవాళ్ళం అని ఎవరు అనరు. నన్నే రెండవ నారాయణుడిగా చేయండి అంటారు. ప్రతి ఒక్కరు రెండు మాటలలో మీ సమాచారం ఇవ్వాలి, ఆ కవరుపై "స్థితి యొక్క లెక్కాచారం" అని వ్రాసి పంపండి. అప్పుడు ఆ కవరు వేరేగా ఉంటుంది. ఆ ఉత్తరంలో వ్యర్థ సంకల్పాలు ఎంత వరకు బలిహారం చేసారో వ్రాయండి. 50 శాతం చేసారా లేదా 100 శాతం చేసారా? అనేది కేవలం ఒకే లైన్ వ్రాయాలి, పెద్దగా వ్రాయకండి. పెద్దగా వ్రాస్తే దానిని మొదటే చించేస్తారు. అయితే తయారేనా? గట్టిగా చెప్పండి – చేస్తారా లేక చేయరా? దీని కొరకు ధైర్యం కావాలి, సమయం కావాలి అనేవారు ఇప్పుడే చేతులు ఎత్తండి. దాని కొరకు మీకు అవకాశం ఇప్పిస్తాను. ఎవరైనా ఉన్నారా? లేదా తర్వాత పురుషార్థం చాలా చేసాను కానీ అవ్వలేదు అని వ్రాస్తారా? అలా వ్రాయరు కదా? పక్కాయేనా? మంచిది. బాప్‌దాదా అయితే చూసారు ప్రేమ అనేది మధువనం వరకు తీసుకువస్తుంది, కానీ ఈ ప్రేమతోనే ఇంకెక్కడికి చేరుకోవాలి? బాబా సమానంగా అవ్వాలి కదా! ఎలాగైతే మధువనానికి పరిగెత్తుకుంటూ, పరిగెత్తుకుంటూ వస్తారు కదా," నా పేరు తప్పక వ్రాయండి, నా పేరు తప్పక వ్రాయండి"

Created by Universal Document Converter

అంటారు. వ్రాయకపోతే టీచరుపై కళ్ళు ఎఱ్ఱచేస్తారు. ఎలాగైతే మధువనానికి ప్రేమతో పరిగెత్తుకుంటూ వస్తారో అలాగే బాబా సమానంగా అవ్వటంలో నా పేరు ముందు ఉండాలి అనే పురుషార్థం చేయండి. ఈ పవిత్రత యొక్క పునాదిని గట్టిగా చేసుకోండి. బ్రహ్మాబాబా పవిత్రత కారణంగా, ఈ నవీనత కారణంగానే నిందలు కూడా పడ్డారు. అందువలన పవిత్రతయే పునాది, బ్రహ్మచర్యవ్రతం పాటించటం పవిత్రత యొక్క సాధారణ విషయం, కానీ ఇప్పుడింకా ముందుకి వెళ్ళాలి, బాల్యస్థితి కాదు, ఇప్పుడు వానప్రస్త స్థితిలోకి వెళ్ళాలి. నేను బ్రహ్మచారిగానే ఉన్నాను, నాకు పవిత్రత ఉంది అని కేవలం దీనితో సంతోషం అయిపోకండి. ఇప్పుడు దృష్టి,వృత్తి యొక్క పవిత్రత పై ఇంకా ధ్యాస (అండర్‌లైన్) పెట్టండి, ముఖ్య పునాది అయిన మీ సంకల్పాలను శుద్ధంగా చేసుకోండి, జ్ఞాన స్వరూపంగా, శక్తి స్వరూపంగా తయారుచేసుకోండి. ఏం చేయము, చేయలేకపోతున్నాము, ఏమయ్యిందో తెలియటంలేదు ....అంటే ఇది పవిత్రతా శక్తియా? ఏం చేయము, అయిపోయింది, అలా అయిపోతుంది, అవ్వాలి అని అనుకోవటంలేదు కానీ... ఇలా పవిత్ర ఆత్మ అంటుందా? ఇలా ఎటువంటి ఆత్మ అంటుంది? పవిత్ర ఆత్మ అంటుందా లేదా బలహీన ఆత్మ అంటుందా? త్రికాలదర్శి ఆత్మలు కదా! ఎందుకు, ఏమిటి అనే వారిని బాప్‌దాదా అంటారు, వీరిని జిజ్ఞాసువుల దగ్గర కూర్చోపెట్టండి అని. వారికి 84 జన్మల చిత్రం గురించి చెప్తారు కదా! 84 జన్మలు గురించి చెప్తారు కానీ ఏమిటి, ఎందుకు? అని అంటున్నారా! అన్నీ తెలిసి ఉన్నవారు ఏమిటి, ఎందుకు అంటారా? ఇది దీనికారణంగా జరుగుతుంది అని వారికి తెలిసిపోతుంది కదా! ఏమిటి అనే ప్రశ్నకు సమాధానం స్వయానికే బుద్ధిలోకి వచ్చేస్తుంది, వీరు మాయా ప్రభావానికి పరవశం అయ్యి ఉన్నారు అని. వారు మహారథీలు అయినా, కాలిబలం వారు అయినా, మహారథీల ద్వారా కూడా పొరపాటు జరుగుతుందంటే ఆ సమయంలో వారు మహారథి కాదు, పరవశులు, పరవశం అయిన వారు అలల్లో కొట్టుకుంటారు కానీ వీరు మహారథీ అయి ఉండి కూడా చేస్తున్నారు అని మీరు ఆ రూపంలో చూస్తున్నారు. కానీ ఆ సమయంలో వారు మహారథీ కాదు, పరవశులు. అర్థమైందా? క్రొత్త సంవత్సరంలో ఏమి చేయాలి? వ్యర్థం యొక్క సమాప్తి యొక్క క్రొత్త ఖాతా ప్రారంభించాలి. బావున్నారా? పక్కాగా ఉన్నారా లేదా ఏదైనా కారణం చెప్తారా? ఇంకా ఏమైనా కారణం ఉంటే క్రొత్త ప్లాన్ చెప్తాను. ఇప్పుడు చెప్పను. ఇప్పుడు చెప్పేస్తే మరలా మీరు ఏదోక కారణం తీస్తారు. కారణం కాదు, నివారణ చేయాలి. సమస్యాస్వరూపంగా కాదు, సమాధాన స్వరూపంగా అవ్వాలి.

ఇప్పుడు ప్రకృతి కూడా అలసిపోయింది. ప్రకృతి యొక్క శక్తి కూడా మొత్తం సమాప్తి అయిపోతుంది. ప్రకృతి కూడా ప్రకృతిపతులైన మీకు విన్నవించుకుంటోంది. ఇప్పుడు త్వరగా చేయండి, ఆలస్యం చేయద్దు అని. మంచిది.

బాప్‌దాదా కూడా శరీరాన్ని నడిపించవలసి వస్తుంది. నడిచినా, నడవకపోయినా నడిపించవలసి వస్తుంది. ఎందుకంటే బాబాకి పిల్లలంటే ఇష్టం. ఇంత ప్రియమైన ఆత్మలు వచ్చినప్పుడు బాబా ఆత్మిక సంభాషణ చేయకపోతే ఎలా ఉంటుంది? అందువలన బలవంతంగా అయినా నడిపించవలసి వస్తుంది. మంచిది. అందరు సంతోషమేనా? బాబాని లభించారు కదా కనుక సంతుష్టమే కదా?

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న కోటానుకోట్ల ప్రేమ స్వరూప ఆత్మలకు, సదా స్వయాన్ని నిర్వికల్పంగా తయారుచేసుకునే విశేషాత్మలకు, సదా బాబా మరియు నిర్విఘ్న సేవ యొక్క సంలగ్నతలో నిమగ్నం అయ్యే ఆత్మలకు, సదా బాబా యొక్క స్నేహంలో బలిహారం అయ్యే ఆత్మలందరికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బాప్‌దాదా యొక్క కోరిక – డైమండ్ జూబ్లీ సంవత్సరాన్ని తగుల్పాటు నుండి ముక్తులుగా అయ్యే సంవత్సరంగా జరుపుకోండి ... 16–11–95

ఈరోజు బాప్‌దాదా సదా మనస్సుతో బాబా యొక్క స్మృతిలో ఉండే తన స్నేహి, సహయోగి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఎంతగా పిల్లలకి స్నేహం ఉందో అంతగా బాబాకి కూడా పిల్లలతో స్నేహం ఉంది. బాబా పిల్లలందరికి ఒకేవిధమైన అతి స్నేహాన్ని ఇస్తున్నారు. కానీ పిల్లలు తమ తమ శక్తిననుసరించి స్నేహాన్ని ధారణ చేస్తున్నారు. అందువలన బాబా కూడా నెంబర్‌వారీగా ప్రియస్మృతులు ఇవ్వవలసి వస్తుంది. కానీ బాబా అయితే పిల్లలందరికి అమృతవేళ నుండి నెంబర్‌వన్ హృదయపూర్వక ప్రేమ ఇస్తున్నారు. అందువలనే విశేషంగా పిల్లల కోసం అమృతవేళ నిర్ణయించబడి ఉంది. ఎందుకంటే అమృతవేళ మొత్తం రోజంతటికి ఆది సమయం. ఏ పిల్లలైతే ఆది సమయంలో బాబా స్నేహాన్ని హృదయంలో ధారణ చేస్తారో అటువంటి పిల్లల హృదయంలో పరమాత్మ స్నేహం నిండి ఉన్న కారణంగా ఇక ఏ స్నేహం వారిని ఆకర్షించదు. ఒకవేళ మీ స్థితి అనుసారంగా పూర్తిగా హృదయంలో స్నేహం ధారణ చేయలేదు, సగం నింపుకున్నారు, కొంచెం ఖాళీగా ఉంచారు అంటే హృదయంలో ఖాళీ ఉన్న కారణంగా మాయ రకరకాల రూపాల ద్వారా అనేక స్నేహాలు, అంటే వ్యక్తి, వైభవం ఈ రెండు రూపాల యొక్క స్నేహంలో ఆకర్షితం చేసేస్తుంది.

కొంతమంది పిల్లలు బాప్‌దాదాతో అంటున్నారు – మా దగ్గరికి ఇప్పటికి మాయ ఎందుకు వస్తుంది? అని. మాస్టర్ సర్వశక్తివంతులుగా అయిపోయినప్పుడు మాయ వచ్చే ప్రశ్నే లేదు. కానీ కారణం ఏమిటంటే ఆదికాలం అయిన అమృతవేళ మీ హృదయంలో పరమాత్మ స్నేహాన్ని సంపూర్ణ రూపంతో ధారణ చేయటంలేదు. ఏదైనా వస్తువు సగం నిండి ఉండి కొంచెం ఖాళీగా ఉంటే అది కదులుతు ఉంటుంది కదా! అలాగే కూర్చుంటున్నారు, మేల్కొంటున్నారు, లక్ష్యం కూడా ఉంది, నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరు లేరు అని అంటున్నారు. కానీ ఇది హృదయంతో అంటున్నారా? లేదా నోటితో అంటున్నారా? అయినా కానీ మనస్సులో ఇతర ఆకర్షణలకి కారణం ఏమిటి? అంటే తప్పకుండా ఏదోక వ్యక్తి లేదా వైభవం వైపు స్నేహం వెళ్ళిపోతుంది, అందువలన అది ఆకర్షిస్తుంది. హృదయంలో పూర్తిగా పరమాత్మ స్నేహం నిండి ఉండటంలేదు. మీరే ఆలోచించండి, ఎవరైనా ఒక చేతికి వజ్రం, రెండవ చేతికి మట్టి ముద్ద ఇస్తే మీ ఆకర్షణ ఏ వైపు వెళ్తుంది?

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న కోటానుకోట్ల ప్రేమ స్వరూప ఆత్మలకు, సదా స్వయాన్ని నిర్వికల్పంగా తయారుచేసుకునే విశేషాత్మలకు, సదా బాబా మరియు నిర్విఘ్న సేవ యొక్క సంలగ్నతలో నిమగ్నం అయ్యే ఆత్మలకు, సదా బాబా యొక్క స్నేహంలో బలిహారం అయ్యే ఆత్మలందరికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బాప్‌దాదా యొక్క కోరిక – డైమండ్ జూబ్లీ సంవత్సరాన్ని తగుల్పాటు నుండి ముక్తులుగా అయ్యే సంవత్సరంగా జరుపుకోండి ... 16–11–95

ఈరోజు బాప్‌దాదా సదా మనస్సుతో బాబా యొక్క స్మృతిలో ఉండే తన స్నేహి, సహయోగి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఎంతగా పిల్లలకి స్నేహం ఉందో అంతగా బాబాకి కూడా పిల్లలతో స్నేహం ఉంది. బాబా పిల్లలందరికి ఒకేవిధమైన అతి స్నేహాన్ని ఇస్తున్నారు. కానీ పిల్లలు తమ తమ శక్తిననుసరించి స్నేహాన్ని ధారణ చేస్తున్నారు. అందువలన బాబా కూడా నెంబర్‌వారీగా ప్రియస్మృతులు ఇవ్వవలసి వస్తుంది. కానీ బాబా అయితే పిల్లలందరికి అమృతవేళ నుండి నెంబర్‌వన్ హృదయపూర్వక ప్రేమ ఇస్తున్నారు. అందువలనే విశేషంగా పిల్లల కోసం అమృతవేళ నిర్ణయించబడి ఉంది. ఎందుకంటే అమృతవేళ మొత్తం రోజంతటికి ఆది సమయం. ఏ పిల్లలైతే ఆది సమయంలో బాబా స్నేహాన్ని హృదయంలో ధారణ చేస్తారో అటువంటి పిల్లల హృదయంలో పరమాత్మ స్నేహం నిండి ఉన్న కారణంగా ఇక ఏ స్నేహం వారిని ఆకర్షించదు. ఒకవేళ మీ స్థితి అనుసారంగా పూర్తిగా హృదయంలో స్నేహం ధారణ చేయలేదు, సగం నింపుకున్నారు, కొంచెం ఖాళీగా ఉంచారు అంటే హృదయంలో ఖాళీ ఉన్న కారణంగా మాయ రకరకాల రూపాల ద్వారా అనేక స్నేహాలు, అంటే వ్యక్తి, వైభవం ఈ రెండు రూపాల యొక్క స్నేహంలో ఆకర్షితం చేసేస్తుంది.

కొంతమంది పిల్లలు బాప్‌దాదాతో అంటున్నారు – మా దగ్గరికి ఇప్పటికి మాయ ఎందుకు వస్తుంది? అని. మాస్టర్ సర్వశక్తివంతులుగా అయిపోయినప్పుడు మాయ వచ్చే ప్రశ్నే లేదు. కానీ కారణం ఏమిటంటే ఆదికాలం అయిన అమృతవేళ మీ హృదయంలో పరమాత్మ స్నేహాన్ని సంపూర్ణ రూపంతో ధారణ చేయటంలేదు. ఏదైనా వస్తువు సగం నిండి ఉండి కొంచెం ఖాళీగా ఉంటే అది కదులుతు ఉంటుంది కదా! అలాగే కూర్చుంటున్నారు, మేల్కొంటున్నారు, లక్ష్యం కూడా ఉంది, నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరు లేరు అని అంటున్నారు. కానీ ఇది హృదయంతో అంటున్నారా? లేదా నోటితో అంటున్నారా? అయినా కానీ మనస్సులో ఇతర ఆకర్షణలకి కారణం ఏమిటి? అంటే తప్పకుండా ఏదోక వ్యక్తి లేదా వైభవం వైపు స్నేహం వెళ్ళిపోతుంది, అందువలన అది ఆకర్షిస్తుంది. హృదయంలో పూర్తిగా పరమాత్మ స్నేహం నిండి ఉండటంలేదు. మీరే ఆలోచించండి, ఎవరైనా ఒక చేతికి వజ్రం, రెండవ చేతికి మట్టి ముద్ద ఇస్తే మీ ఆకర్షణ దేనివైపు వెళ్తుంది?

Created by Universal Document Converter

వజ్రం వైపుకి వెళ్తుందా? మట్టి వైపుకి వెళ్తుందా? మట్టితో ఆడుకోవటం కూడా బావుంటుంది కదా! అయితే వ్యర్థ సంకల్పాలు అనేవి ఏమిటి? వజ్రమా లేక మట్టియా? మట్టితో ఆడుకుంటున్నారు కదా! అలవాటు అయిపోయింది అందువలన ఆడుకుంటున్నారు. వ్యక్తులు కూడా ఎవరు? మట్టి కదా! మట్టి (దేహం) మట్టిలోనే కలిసిపోతుంది. చూడటానికి చాలా అందంగా కనిపిస్తారు, ముఖం ద్వారా కానీ, విశేషత ద్వారా కానీ, గుణం ద్వారా కానీ మంచిగా కనిపిస్తారు, నాకు తగుల్పాటు లేదు, స్నేహం లేదు కానీ వీరిలో ఈ గుణం మంచిగా అనిపిస్తుంది అంటున్నారు, అంటే కొంచెం గుణం యొక్క ప్రభావం పడుతుంది లేదా వీరిలో సేవ యొక్క విశేషత చాలా ఉంది, సేవ యొక్క విశేషత కారణంగా కొంచెం స్నేహం ఉంది అని అంటున్నారు. కానీ విశేషంగా ఏ వ్యక్తివైపు అయినా, వైభవం వైపు అయినా మాటిమాటికి సంకల్పం వచ్చింది అంటే – వీరు లేదా ఇది ఉంటే బావుంటుంది అని వచ్చినా అది కూడా ఆకర్షణ. ఆ వ్యక్తికి ఆ సేవ యొక్క విశేషత ఇచ్చిన దాత ఎవరు? ఆ వ్యక్తియా లేక బాబాయా? ఎవరు ఇచ్చారు? అయితే ఈ వ్యక్తి చాలా మంచివారు అంటున్నారు, మంచివారు అంటే మంచిదే కానీ ఎప్పుడైనా ఏదైనా విశేషత, గుణం లేదా సేవని చూస్తున్నప్పుడు ఆ విశేషత ఇచ్చిన దాతని మర్చిపోవద్దు. ఆ వ్యక్తి కూడా తీసుకునేవారే కానీ దాత కాదు. బాబా వారిగా అవ్వకుండా ఆ వ్యక్తిలో ఆ సేవ యొక్క గుణం లేదా విశేషత వస్తుందా? లేదా ఆ విశేషతని అజ్ఞానం నుండి తీసుకువచ్చారా? ఈశ్వరీయ సేవ యొక్క విశేషత అజ్ఞాన కాలంలో ఉండదు. ఒకవేళ అజ్ఞానంలో కూడా ఏదైనా విశేషత లేదా గుణం ఉన్నా కానీ జ్ఞానంలోకి వచ్చిన తర్వాత ఆ గుణం లేదా విశేషతలో జ్ఞానం నింపుకోకపోతే ఆ విశేషత లేదా గుణం ద్వారా అంతగా సేవ జరగదు. మన సహజ గుణంలో కూడా జ్ఞానం నింపుకోవల్సిందే. అయితే జ్ఞానం నింపేవారు ఎవరు? బాబా. అంటే అది ఎవరు ఇచ్చినట్లు? దాత ఎవరు? మీకు తీసుకునేవారు ఇష్టమా లేదా దాత ఇష్టమా? అయితే తీసుకునేవారి వెనుక ఎందుకు పరుగు పెడుతున్నారు?

బాబా ముందు, దాదీల ముందు చాలా మధురాతి మధురంగా మాట్లాడుతున్నారు, దాదీతో చెప్తారు – దాదీ! నాకు తగుల్పాటు లేదు, అస్సలు లేదు కానీ సేవ కారణంగా కొంచెం ఉంది. కొంచెమే అంటూ తప్పించుకుంటారు. కానీ ఈ తగుల్పాటు గుణం యొక్క తగుల్పాటు లేదా సేవ కారణంగా తగుల్పాటు ఉంటే అది ఈరోజు కాకపోతే రేపు ఎక్కడికి తీసుకు వెళ్తుంది? కొందరిని ఈ తగుల్పాటు అనేది పాత ప్రపంచం వరకు కూడా తీసుకువెళ్ళిపోతుంది కానీ ఎక్కువ మంది పాతప్రపంచం వరకు వెళ్ళటంలేదు, కొంతమంది వెళ్ళిపోతున్నారు. ఎక్కువమందిని ఈ తగుల్పాటు అనేది పురుషార్థంలో సోమరితనం వైపుకి తీసుకుని వెళ్ళిపోతుంది. ఈ మాత్రం కొంచెం అందరికి ఉంటుంది అని ఆలోచిస్తున్నారు. మరలా బాబాకి కూడా చెప్పటం ప్రారంభిస్తున్నారు, అంటున్నారు బాబా మీరైతే సాకారంలో లేరు, బ్రహ్మబాబా కూడా అవ్యక్తం అయిపోయారు, నువ్వు అయితే బిందువు, జ్యోతి, కానీ మేము అయితే సాకారంలో ఉన్నాం ఇంత పెద్ద శరీరం ఉంది శరీరంతో అన్నీ చేయాలి, నడవాలి అంటే మేము సాకారం మీరైతే ఆకారి మరియు నిరాకారి కనుక సాకారంలో మాకు ఎవరో ఒకరు కావాలి కదా! ఎక్కువమంది కాదు కానీ ఒకరైనా కావాలి కదా! అంటున్నారు. ఒకరు కూడా అవసరంలేదా? చూస్కోండి మరి, బాప్‌దాదా అయితే ఒకరు అవసరం అంటున్నారు. అవసరం లేదా? (ఒకే బాబా కావాలి) బాబా అయితే ఉంటారు కానీ కొన్నిసార్లు మనస్సులో కొన్నికొన్ని విషయాలు వస్తాయి అప్పుడు మనస్సు బరువు అయిపోతుంది అప్పుడు

Created by Universal Document Converter

మనస్సుని తేలిక చేసుకోనంత వరకు యోగం కూడా కుదరదు. అప్పుడేమి చేస్తారు? బాబాకి కూడా ప్రశ్న వస్తుంది. అటువంటి సమయంలో ఏమి చేయాలి? మనస్సు భారంగా ఉంది, యోగం కుదరటంలేదు. ఏంచేస్తారు? దానిని వాంతి చేసుకోకపోతే లోపల తినేస్తూ ఉంటుంది. వైద్యులుఏమి చెప్తారు? పొట్ట బరువుగా అయిపోతే వాంతి చేసి తొలగిస్తారు కదా లేక లోపలే ఉంచుకోమని చెప్తారా? ఏం చేస్తారు? వాంతి చేసుకోవాలి కదా? వైద్యులు కూడా వాంతి చేసుకోమని చెప్తారు.

వారు తనువుకి వైద్యులు, మీరందరు మనస్సుకి వైద్యులు. తనువుకి సంబంధించిన వైద్యులు సమాధానం చెప్పారు, ఇప్పుడు మనస్సుకి వైద్యులు అయిన మీరు చెప్పండి, ఒకవేళ మనస్సులో ఏదైనా అలజడి ఉంటే ఎక్కడ వాంతి చేసుకోవాలి? బాబా ముందు దానిని చెప్తారా? లేకపోతే ఎక్కడ వాంతి చేసుకుంటారు? (బాబా గదిలోకి వెళ్ళి చెప్తాం) ఆలోచించండి. బాబా ముందు చెప్తారా? లేకపోతే ఎక్కడ చెప్తారు? ఏదైనా స్థానం చెప్పండి. పిల్లల వైపు నుండి బాప్‌దాదా చెప్తున్నారు, ఆ సమయంలో ఎవరోఒకరు కావాలి కదా అని. (బాబాకి చెప్తాం) ఒకవేళ బాబా వినకపోతే ఏం చేస్తారు? కొంతమంది పిల్లల ఫిర్యాదు ఏమిటంటే మేము అయితే బాబాకి వినిపించాం కానీ బాబా వినలేదు, జవాబు ఇవ్వలేదు. మేము ఏం చేయము? అని. వాస్తవానికి హృదయంలో పరమాత్మ ప్రేమ, శక్తులు, జ్ఞానం కొంచెం కూడా ఖాళీ లేకుండా నిండుగా ఉంటే ఎప్పుడు ఏ వైపు తగుల్పాటు లేదా స్నేహం అనేది వెళ్ళదు.

కొందరు తగుల్పాటు లేదు, కానీ కేవలం మంచిగా అనిపిస్తున్నారు అంటున్నారు అంటే దీనిని ఏ వరుస అంటారు? తగుల్పాటు లేదు కానీ మంచిగా అనిపిస్తున్నారు అంటే ఏమిటి? వారితో కూర్చోవటం, మాట్లాడటం, వారితో సేవ చేయిటం మంచిగా అనిపిస్తుంది అంటారు దీనికి అవకాశం ఇమ్మంటారా? కొంచెం కావాలి, ఇప్పుడింకా సంపూర్ణంగా అవ్వలేదు కదా, పురుషార్థం చేస్తున్నాము కదా! కొంచెం అవకాశం కావాలి అనేవారు చేతులు ఎత్తండి! ఇప్పుడు ఎవరూ చేతులు ఎత్తరు. ఎందుకంటే సిగ్గుగా అనిపిస్తుంది కదా! ఒకవేళ మీకు కొద్దిగా అవకాశం కావాలంటే వ్యక్తిగతంగా దాదీకి చీటి వ్రాసి ఇవ్వండి. దాదీతో 5 నిమిషాలు మాట్లాడతాను అని అడగకండి. అలా అయితే దాని కొరకు సమయం కావాలి. చీటి వ్రాసి ఇవ్వండి. బాప్‌దాదా వారిని మంచి సంఘటన చేస్తారు. అప్పుడింకా మంచిగా అయిపోతుంది కదా! ఇప్పుడు అందరు వద్దు అంటున్నారు, అందుకే వీడియో తీస్తున్నారు. ఇప్పుడు వద్దు అని తర్వాత చేస్తే అప్పుడు ఈ క్యాసెట్ పంపిస్తారు, మీరే కదా అన్నారు మరలా ఎందుకు చేసారు అని లేదా రక్షణగా ఉంటారా? పక్కాయేనా? లేదా కొద్దికొద్దిగా పచ్చిగా కొద్దికొద్దిగా పక్కాగాఉన్నారా?

ఈ సీజన్‌లో మీరందరు కాన్ఫరెన్స్‌లు, ఉపన్యాసాలు, మేళాలు యొక్క చాలా ప్రోగ్రామ్స్ తయారు చేసుకున్నారు కానీ బాప్‌దాదా విశేషంగా ఒక ప్రోగ్రామ్ తయారు చేయించాలని అనుకుంటున్నారు. తయారేనా? బాప్‌దాదా అనుకుంటున్నారు – ఈ డైమండ్ జూబ్లీలో ఎవరిని చూసినా అంటే 2 సంవత్సరాల వారైనా,60 సంవత్సరాల వారైనా, 2 నెలల వారైనా, టీచర్ అయినా, విద్యార్థి అయినా, సమర్పణ అయిన వారైనా, ప్రవృత్తిలో ఉండేవారైనా కానీ ఈ డైమండ్ జూబ్లీ సంవత్సరంలో బాబాతో పాటూ మీరందరు కూడా పవిత్రతతో ప్రకృతిని కూడా పావనం చేస్తాము అని పవిత్రతావ్రతం తీసుకున్నారు కదా! ఈ సంకల్పం ఉంది కదా! లేక బాబాయే

Created by Universal Document Converter

పావనం చేయాలా? బాబాకి సహయోగులే కదా లేదా కొంచెం చేయి వెనుక పెట్టుకుని చతురత చూపిస్తున్నారా? అలా చేయకూడదు.

ప్రతీ ఒక్కరు సాధనాలు లేదా వ్యక్తుల యొక్క తగుల్పాటు నుండి ముక్తులు అవ్వాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. సాధనాలతో కూడా తగుల్పాటు ఉండకూడదు. ఉపయోగించుకోవటం వేరు, తగుల్పాటు వేరు. బాప్‌దాదా మోహముక్త సంవత్సరం జరుపుకోవాలని అనుకుంటున్నారు. ఈ కార్యక్రమం చేయాలని అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మీరు సహయోగి అవుతారా? మరలా ఏదోక కారణం చెప్పకూడదు. ఏ కారణం అయినా, హిమాలయపర్వతాలు పడిపోయినా కానీ వాటిని దాటుకుని వచ్చేయాలి. అంత ధైర్యం ఉందా? మొదట టీచర్స్ చెప్పండి. బాప్‌దాదా మా టీచర్స్‌కి చెప్తున్నారని అని విద్యార్థులు సంతోషపడుతున్నారు. టీచర్స్ అయితే సహయోగం ఇవ్వటానికి సదా వెంటే ఉంటారు కదా ఎందుకంటే ఇక ముందు ముందు ఈనాటి ప్రపంచంలో ఎవరైతే ధర్మాత్మలు, మహానాత్మలు అని పిలవబడుతున్నారో వారి పవిత్రతా పునాది కూడా కదులుతుంది. ఆదిలో బ్రహ్మాబాబా స్థాపనకి నిమిత్తం అయినప్పుడు ఏ విషయం కారణంగా నిందపడ్డారు? పవిత్రత కారణంగానే కదా! లేకపోతే బ్రహ్మాబాబా యొక్క గత జీవితంలో ఎంత పెద్దవారైనా బ్రహ్మాబాబాని వ్రేలు ఎత్తి చూపే ధైర్యం ఎవ్వరికి ఉండేది కాదు. ఆయనది అటువంటి వ్యక్తిత్వం. కానీ పవిత్రత కారణంగా నిందలు పడ్డారు. ఈ పరమాత్మ జ్ఞానం యొక్క నవీనతయే – పవిత్రత. ప్రతిజ్ఞ చేశారు కదా! దంపతులు చేతులు ఎత్తండి! దంపతులందరు ఈ ప్రతిజ్ఞ చేశారు కదా లేక కొంచెం కొంచెం అగ్ని అంటుకుంటే ఆర్పుకుంటున్నారా? విశ్వానికి ప్రతిజ్ఞ చేశారు కదా! మీరు ఉపన్యాసాలలో చెప్తారు కదా, పవిత్రత లేకుండా జ్ఞానిగా, యోగిగా కాలేరు అని. ఇది మీ అందరి ప్రతిజ్ఞ కదా? మేము ఈ ప్రతిజ్ఞ చేసాం అనే దంపతులు చేతులు ఎత్తండి! మంచిది, ఒకే గ్రూప్‌లో చాలామంది సాతీలు ఉన్నారు. అయితే డైమండ్ జూబ్లీలో ఏం చేస్తారు? తగుల్పాటు నుండి ముక్తులుగా అవ్వాలి. క్రోధముక్తులుగా అయ్యారు కదా! కొంచెం, కొంచెం క్రోధం బాప్‌దాదా ఇంకా కొందరిలో చూశారు కానీ ఈసారి కొంచెం వదిలేశాను. అయినా కానీ దేశ, విదేశాలలోని పిల్లలు ధ్యాస పెట్టుకుని సంపూర్ణరూపంలో క్రోధముక్త జీవితాన్ని ప్రత్యక్షంగా అనుభవం చేసుకుని చూపించిన వారికి బాప్‌దాదా కోటానుకోట్లకంటే ఎక్కువ రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే ఈ సమయంలో దేశీయులు అయినా విదేశీయులు అయినా అందరి బుద్ధి రూపి టెలిఫోన్ మధువనంలో ఉంది. అందరి కనెక్షన్ మధువనంలో ఉంది. మంచి ధృడ సంకల్పం చేసిన వారికి బాప్‌దాదా నుండి ఎక్కువ సహాయం లభించినట్లు అందరు అనుభవం కూడా చేసుకున్నారు కదా! ఒక సంవత్సరం క్రోధముక్తులుగా అయిపోయాము, ఇప్పుడిక స్వేచ్ఛగా ఉండచ్చు అని అనుకోవద్దు. సంపూర్ణంగా తగుల్పాటు నుండి ముక్తులుగా అనుభవం చేసుకుంటే స్వతహాగానే క్రోధముక్తులుగా అయిపోతారు. ఎందువలన? క్రోధం కూడా ఎందుకు వస్తుంది? ఏ విషయాన్ని, ఏ వస్తువుని మీరు కోరుకుంటున్నారో అది పూర్తి కానప్పుడు, అది లభించనప్పుడు క్రోధం వస్తుంది కదా! క్రోధానికి కారణం – మన యొక్క సంకల్పాలు అంటే మంచి అయినా, చెడు అయినా ఆ సంకల్పం పూర్తి కాకపోతే క్రోధం వస్తుంది. ఉదాహరణకి కాన్ఫరెన్స్ లేదా ఏదైనా కార్యక్రమం జరుగుతుంటే దానిలో మీరు కూడా పాల్గొనాలని అనుకుంటారు. చివరికి మాకు ఎప్పుడు అవకాశం లభిస్తుంది? అంటే మీకు కోరిక ఉంది. వారికి సైగ చేసినా

Created by Universal Document Converter

కానీ అవకాశం లభించకపోతే ఆ సమయంలో చిటపటలు వస్తాయా, రావా? మహాక్రోధం రాదు కానీ ఎవరైతే వద్దు అన్నారో వారి గురించి వ్యర్థ సంకల్పాలు నడుస్తాయి కదా! అయితే అది పవిత్రత కాదు కదా? అవకాశం కోరటం, మన ఆలోచన చెప్పటం మంచిదే కానీ ఆ ఆలోచన కోరికగా మారకూడదు. సంకల్పం కోరిక రూపంలో మారిపోతే చిటపటలు వస్తాయి, నోటి ద్వారా క్రోధం చూపిస్తారు, లేదా కాళ్ళు, చేతులు కూడా పనిచేస్తాయి అంటే అది మహాక్రోధం, కానీ నిస్వార్థంగా అయ్యి మీ ఆలోచన చెప్పండి, కానీ నేను చెప్పింది చేయవలసిందే అని స్వార్థం పెట్టుకోకండి. అవకాశం కోరటం తప్పు కాదు. కానీ ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలలోకి వెళ్ళకండి. లేకపోతే ఈర్ష్య, అసూయ ఇవన్నీ ఒకదానికొకటి తోడు ఇవన్నీ వచ్చేస్తాయి. అందువలన పవిత్రతా వ్రతాన్ని పక్కాగా పాటించి, తగుల్పాటు నుండి ముక్తులుగా అయిపోతే నేను చెప్పింది జరగాలి అనే తగుల్పాటు కూడా ఉండదు. జరగవలసిందే అని అనకూడదు. అవకాశం కోరారు మంచిదే, మీ నిస్వార్థకోరిక తొందరగా చేరుకుంటుంది. స్వార్థానికి లేదా ఈర్ష్యకి వశం అయ్యి కోరితే అది ఇంకా క్రోధాన్ని ఉత్పన్నం చేస్తుంది. టీచర్స్ ఏమి చేస్తారు? 100 శాతం తగుల్పాటు నుండి ముక్తులుగా అవ్వాలి. చేస్తారా? చేయరా? చెప్పండి. చేస్తాం అని విదేశీయులు చెప్పండి.

బాప్‌దాదాకి అయితే టి.వి.లో చాలా క్రొత్త క్రొత్త విషయాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు 60 సం॥లు పూర్తి అవుతున్నాయి ఇప్పటివరకు జరగని విషయాల యొక్క క్రొత్త క్రొత్త ఆటలు చాలా కనిపిస్తున్నాయి. ఈ సీజన్‌లో ఒక్కొక్కటి వర్ణన చేస్తాను కానీ జ్ఞాపకం ఉంచుకోండి, ఒకవేళ ఎవరిపట్ల అయినా కలలో అయినా కానీ తగుల్పాటు, స్వార్థం ఉంటే దానిని సమాప్తి చేయండి. కొందరు అంటున్నారు మేము కర్మలోకి రావటం లేదు కానీ కలలు వస్తున్నాయి అని కానీ ఒకవేళ వ్యర్థం లేదా వికారీ స్వప్నాలు, తగుల్పాటు యొక్క స్వప్నాలు వస్తున్నాయి అంటే తప్పకుండా నిద్రపోయే సమయంలో మీరు సోమరితనంగా నిద్రపోయినట్లే. కొందరు అంటున్నారు రోజంతటిలో నాకు ఏ సంకల్పాలు నడవటం లేదు, ఏమి జరుగలేదు కూడా,అయినా కానీ కల వచ్చింది అని అంటే పరిశీలించు కోండి, నిద్రపోయే సమయంలో రోజంతటి యొక్క లెక్కాచారం అంతా బాబాకి ఇచ్చేసి బుద్ధిని ఖాళీ చేసుకుని పడుకున్నానా? అని. అంతే కానీ అలసిపోయి వచ్చి పడకమీదకి వెళ్ళి నిద్రపోతే అది సోమరితనం. మీరు వికర్మ చేయకపోవచ్చు, సంకల్పం కూడా చేయలేదు కానీ అది సోమరితనం యొక్క శిక్ష. ఎందుకంటే బాప్‌దాదా యొక్క ఆజ్ఞ ఏమిటంటే నిద్రపోయే సమయంలో సదా మీ బుద్ధిని స్పష్టంగా చేసుకోండి, మంచి అయినా, చెడు అయినా అంతా బాబాకి అర్పించండి మరియు మీ బుద్ధిని ఖాళీ చేసుకోండి. బాబాకి ఇచ్చేసారు ఇక బాబాతో పాటు నిద్రపోండి, ఒంటరిగా కాదు. ఒంటరిగా నిద్రపోతేనే కలలు వస్తాయి. బాబాతో పాటు పడుకుంటే ఎప్పుడు అటువంటి కలలు రావు కానీ ఆజ్ఞని పాటించటం లేదు కనుక ఆజ్ఞకి బదులు ఆశ మిగులుతుంది. మరలా ఉదయం లేచిన తర్వాత నా పవిత్రత కలలో సమాప్తం అయిపోయింది అని అనుకుంటున్నారు. దీనికి కారణం సోమరితనం. సోమరిగా అవ్వకండి. ఎలా వచ్చారో అలా ఇక్కడి విషయాలు, అక్కడి విషయాలు చెప్పుకుంటూ, చెప్పుకుంటూ నిద్రపోతున్నారు. ఎందుకంటే సమాచారాలు చాలా ఉంటాయి మరియు వ్యర్థమే మనసుకి ఇష్టమైన సమాచారం. కొందరు అంటున్నారు - సమయం దొరకటం లేదు అందువలన పడుకునే గదిలో చర్చించుకుంటున్నాము. కానీ ఎప్పుడు కూడా వ్యర్థ విషయాలు వర్ణన చేసుకుంటూ, చేసుకుంటూ

Created by Universal Document Converter

నిద్రపోకూడదు. ఇది సోమరితనం. ఇది ఆజ్ఞని ఉల్లంఘించటం. సమయం లభించటం లేదు అంటున్నారు  కానీ అది ముఖ్యమైన విషయం అయితే నిద్రపోయే గదిలో కాకుండా ఆ గది బయటికి వెళ్ళి ఒకటి, రెండు సెకనులలో ఒకరికొకరు చెప్పుకోండి కానీ  నిద్రపోతూ, నిద్రపోతూ మాత్రం చెప్పుకోకండి. కొంతమంది పిల్లలకి ఈ అలవాటు ఉంది. కనుక ఎలా నిద్రపోతున్నారు? అనేది కూడా బాప్‌దాదా చూస్తారు. ఒక్క సెకనులో బాప్‌దాదా మొత్తం విశ్వం అంతా తిరుగుతారు. ఎలా నిద్రపోతున్నారు, ఎలా మాట్లాడుకుంటున్నారు అనేది టి.వి.లో చూస్తారు. బాప్‌దాదా అన్నీ చూస్తారు. బాప్‌దాదాకి అయితే చూడటానికి ఒక్క సెకనే పడుతుంది, ఎక్కువ సమయం కూడా పట్టదు. ప్రతి ఒక్క సెంటర్, కుటుంబంలోని వారిని అంతా చూస్తారు. కేవలం సెంటర్‌నే చూస్తారు అని అనుకోకండి. మీ ఇల్లు గురించి కూడా టి.వి.లో వస్తుంది. ఎప్పుడైతే ఆది అంటే అమృతవేళ నుండి అంతం అంటే నిద్రపోయే వరకు మంచిగా ఉంటుందో అప్పుడు మధ్యస్థితి  స్వతహాగానే మంచిగానే ఉంటుంది. అర్థమైందా?  ఇతర మాటలు మాట్లాడుకుంటూ కొందరు 12 - 12.30గం॥ల వరకు కూడా ఉంటున్నారు. వాటిలో నిమగ్నం అయిపోతున్నారు, వారికి సమయం కూడా తెలియటం లేదు. మరలా అమృతవేళ లేచి కూర్చుంటున్నారు, సగం సమయం నిద్రాలోకంలో, సగం సమయం యోగంలో ఉంటున్నారు. ఎందుకంటే ఎవరైతే సోమరితనంగా నిద్రపోతారో వారు అమృతవేళ కూడా సోమరితనంగానే ఉంటారు కదా! మమ్మల్ని ఎవరూ చూడటంలేదు అని అనుకోవద్దు. బాప్‌దాదా చూస్తున్నారు, నిద్ర కూడా చాలా శాంతిని, సుఖాన్ని ఇస్తుంది. అందువలన దానిని కూడా కలిపేస్తున్నారు. ఒకవేళ అడిగితే నేను నిద్రపోవటంలేదు, నేను చాలా శాంతిని అనుభవం చేసుకుంటున్నాను అంటారు. నిద్రని కూడా విశ్రాంతి అంటారు. ఏదైనా అనారోగ్యం  వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకోమని వైద్యులు చెప్తారు కదా!  విశ్రాంతి అంటే చేయాలి? విశ్రాంతి అంటే సమయానికి నిద్రపోవటం. నిద్ర కూడా విశ్రాంతిని ఇస్తుంది. అది కూడా తాజాగా చేస్తుంది. నిద్రతో తాజాగా అయిపోయి మేల్కొన్న తరువాత ఈరోజు (యోగంలో) చాలా తాజాగా ఉంది అంటున్నారు.

అందరు దూరదూరాలనుండి వచ్చారు కదా! ఈ గ్రూప్‌లో మొదటిసారి వచ్చిన వారు చేతులెత్తండి. చిన్న పిల్లలు పెద్దవారికంటే ఎక్కువగా ప్రియంగా అనిపిస్తారు. కానీ  క్రొత్తగా వచ్చిన వారు ఇప్పుడు అలంకరించుకోవాలి. పెద్దవారు 10 సంవత్సరాలలో చేసినది మీరు 10 రోజులలో చేయాలి, చేయగలరు. ఎందుకంటే బాప్‌దాదా అనుకుంటున్నారు, క్రొత్తవారిగా ఉన్నప్పుడు ఉత్సాహ, ఉల్లాసాలు చాలా ఉంటాయి పాతవారిగా  అయ్యే కొలదీ..... పాతవారు అర్థం చేసేసుకున్నారు. అందువలన చెప్పవలసిన అవసరం లేదు. క్రొత్తవారందరు, కుమారీలైనా, కుమారులైనా, కుటుంబంలోని వారైనా, కుటుంబంలో ఉండేవారు మహాత్ములందరినీ చరణాలపై వంగింప చేసుకోవాలి. వీరు కుటుంబంలో ఉంటూ కూడా నిర్విఘ్నంగా పవిత్రత యొక్క బలంతో ముందుకు వెళ్తున్నారు అని అందరు గుణదానం చేస్తారు. మీ అందరి ముందు ఈ మహాత్ములందరు తలవంచే రోజు వస్తుంది. కానీ మీ ప్రతిజ్ఞ జ్ఞాపకం ఉంచుకోవాలి, తగుల్పాటు నుండి ముక్తులుగా ఉండాలి.

**నలువైపుల ఉన్న హృదయంలో లీనమయ్యే బాప్‌దాదా యొక్క గారాభమైన శ్రేష్టాత్మలకు, సదా బాబా యొక్క ప్రతి ఆజ్ఞను పాటించటం ద్వారా స్వయం మరియు ఇతరుల యొక్క ఆశీస్సు**

Created by Universal Document Converter

సమర్పితం చేయించేవారికి, సదా పవిత్రత యొక్క స్థంభాన్ని గట్టిగా చేసుకునేవారికి, మరియు పవిత్రత యొక్క లైట్‌హౌస్‌గా, మైట్‌హౌస్‌గా అయ్యి పవిత్రత యొక్క ప్రకాశాన్ని వెదజల్లే విశేషాత్మలకు, సదా స్వయాన్ని మోహముక్తులుగా చేసుకుని బాబాకి సమీపంగా వచ్చేవారికి, బాబాకు సమీపంగా ఉండే  పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరమతం, పరచింతన మరియు పరదర్శనం నుండి ముక్తులుగా అవ్వండి మరియు పరోపకారిగా అవ్వండి ... 25-11-95

ఈరోజు బాప్‌దాదా  నలువైపుల ఉన్న బాబా పిల్లల్లోని విశేషమైనవారు  ఎవరైతే ఉన్నారో ఆ విశేషాత్మలను  చూస్తున్నారు. భారతవాసీయులు అయినా, విదేశంలో ఏ మూల ఉన్నా కానీ బాప్‌దాదా విశేష పిల్లలందరినీ సమీపంగా చూస్తున్నారు. బాప్‌దాదాకి తన విశేష పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఎలాగైతే పిల్లలు అయిన మీరు బాబాని చూసి సంతోషపడతారు కదా! సంతోషంగా ఉంటుంది కనుకనే పరిగెత్తుకుని వచ్చారు కదా! అలాగే నా యొక్క ఒక్కొక్క పిల్లవాడు విశేషాత్మ అని బాబాకి కూడా సంతోషంగా ఉంటుంది. వృద్ధులు అయినా, చదువురాని వారు అయినా, చిన్నపిల్లలు అయినా, యువకులు అయినా, కుటుంబంలోని వారు అయినా కానీ మొత్తం విశ్వం ముందు విశేష ఆత్మలు. వైజ్ఞానిక అద్భుతాలు చూపించే పెద్దపెద్ద వారు ఉన్నారు, చంద్రుని వరకు  వెళ్ళిన వారు ఉన్నారు కానీ బాబా యొక్క  విశేష పిల్లల ముందు వారు కూడా అజ్ఞానులే. ఎందుకంటే పంచతత్వాల గురించి తెలుసుకున్నారు, వాటిపై విజయం కూడా సాధించారు కానీ చిన్న బిందువు అయిన ఆత్మని తెలుసుకోలేదు. కానీ ఇక్కడ నీవెవరు? అని చిన్న పిల్లవాడిని అడిగితే ఏం చెప్తాడు? నేను ఆత్మను అని చెప్తాడు కదా! ఆత్మ ఎక్కడ ఉంటుందో కూడా చెప్తాడు. ఆత్మ అంటే ఏమిటి అని వైజ్ఞానికులని అడిగితే ఏమంటారు? ఆత్మ జ్ఞానాన్ని ఇప్పటికి తెలుకోలేదు. చరిత్రపరంగా లేదా ఈ ప్రపంచం వారి దృష్టిలో ఎంత విశేషం అయిన వారు అయినా కానీ స్వయాన్ని తెలుసుకోలేదు అంటే వారికంటే ఇక్కడ ఉన్న 5 సంవత్సరాల పిల్లవాడు విశేషం. ఆదిలో మీరందరు మంచి నషాగా ఒకపాట పెట్టుకునేవారు, ఆ పాట ఏమిటో గుర్తుందా? ఒక పాట ఉండేది - ఎంత పెద్ద శేఠ్ అయినా, స్వామి అయినా  కానీ ఈశ్వరుని గురించి తెలుసుకోలేదు..... అని. అలాగే ఎంత పెద్దవారు అయినా, నేతలైనా, అభినేతలైనా కానీ స్వయం గురించి తెలుసుకోలేదు. అంటే వారికి ఇంకేమి తెలిసినట్లు? మీరు అటువంటి విశేషాత్మలు. ఇక్కడ చదువురాని వృద్ధమాతని ఒకవైపు, రెండవవైపు ఒక మంచి మహాత్మని ఉంచితే  - మేము పరమాత్మని పొందాం అని వృద్ధమాత మంచి నషాతో చెప్తుంది. పరమాత్మను పొందటం చాలా కష్టం అని మహాత్మ అంటారు. కానీ  ఇక్కడ 100 సంవత్సరాల ఆయుష్షు కలిగిన వారు అయినా కానీ నిశ్చయబుద్ధితో ఏమి చెప్తారు? మీరు వెతుకుతున్నారు, మేము పొందాము అని అంటారు. అంటే మహాత్మ కూడా మీ ముందు ఎవరు? ప్రకృతిలో ఉండేవారు కూడా గట్టిగా చెప్తారు, మేము

Created by Universal Document Converter

సమర్పితం చేయించేవారికి, సదా పవిత్రతత యొక్క స్థంభాన్ని గట్టిగా చేసుకునేవారికి, మరియు పవిత్రతత యొక్క లైట్‌హౌస్‌గా, మైట్‌హౌస్‌గా అయ్యి పవిత్రతత యొక్క ప్రకాశాన్ని వెదజల్లే విశేషాత్మలకు, సదా స్వయాన్ని మోహముక్తులుగా చేసుకుని బాబాకి సమీపంగా వచ్చేవారికి, బాబాకు సమీపంగా ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరమతం, పరచింతన మరియు పరదర్శనం నుండి ముక్తులుగా అవ్వండి మరియు పరోపకారిగా అవ్వండి ... 25-11-95

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న బాబా పిల్లల్లోని విశేషమైనవారు ఎవరైతే ఉన్నారో ఆ విశేషాత్మలను చూస్తున్నారు. భారతవాసీయులు అయినా, విదేశంలో ఏ మూల ఉన్నా కానీ బాప్‌దాదా విశేష పిల్లలందరినీ సమీపంగా చూస్తున్నారు. బాప్‌దాదాకి తన విశేష పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఎలాగైతే పిల్లలు అయిన మీరు బాబాని చూసి సంతోషపడతారు కదా! సంతోషంగా ఉంటుంది కనుకనే పరిగెత్తుకుని వచ్చారు కదా! అలాగే నా యొక్క ఒక్కొక్క పిల్లవాడు విశేషాత్మ అని బాబాకి కూడా సంతోషంగా ఉంటుంది. వృద్ధులు అయినా, చదువురాని వారు అయినా, చిన్నపిల్లలు అయినా, యువకులు అయినా, కుటుంబంలోని వారు అయినా కానీ మొత్తం విశ్వం ముందు విశేష ఆత్మలు. వైజ్ఞానిక అద్భుతాలు చూపించే పెద్దపెద్ద వారు ఉన్నారు, చంద్రుని వరకు వెళ్ళిన వారు ఉన్నారు కానీ బాబా యొక్క విశేష పిల్లల ముందు వారు కూడా అజ్ఞానులే. ఎందుకంటే పంచతత్వాల గురించి తెలుసుకున్నారు, వాటిపై విజయం కూడా సాధించారు కానీ చిన్న బిందువు అయిన ఆత్మని తెలుసుకోలేదు. కానీ ఇక్కడ నీవెవరు? అని చిన్న పిల్లవాడిని అడిగితే ఏం చెప్తాడు? నేను ఆత్మను అని చెప్తాడు కదా! ఆత్మ ఎక్కడ ఉంటుందో కూడా చెప్తాడు. ఆత్మ అంటే ఏమిటి అని వైజ్ఞానికులని అడిగితే ఏమంటారు? ఆత్మ జ్ఞానాన్ని ఇప్పటికి తెలుకోలేదు. చరిత్రపరంగా లేదా ఈ ప్రపంచం వారి దృష్టిలో ఎంత విశేషం అయిన వారు అయినా కానీ స్వయాన్ని తెలుసుకోలేదు అంటే వారికంటే ఇక్కడ ఉన్న 5 సంవత్సరాల పిల్లవాడు విశేషం. ఆదిలో మీరందరు మంచి నషాగా ఒకపాట పెట్టుకునేవారు, ఆ పాట ఏమిటో గుర్తుందా? ఒక పాట ఉండేది - ఎంత పెద్ద శేట్ అయినా, స్వామి అయినా కానీ ఈశ్వరుని గురించి తెలుసుకోలేదు...... అని. అలాగే ఎంత పెద్దవారు అయినా, నేతలైనా, అభినేతలైనా కానీ స్వయం గురించి తెలుసుకోలేదు. అంటే వారికి ఇంకేమి తెలిసినట్లు? మీరు అటువంటి విశేషాత్మలు. ఇక్కడ చదువురాని వృద్ధమాతని ఒకవైపు, రెండవవైపు ఒక మంచి మహాత్మని ఉంచితే - మేము పరమాత్మని పొందాం అని వృద్ధమాత మంచి నషాతో చెప్తుంది. పరమాత్మను పొందటం చాలా కష్టం అని మహాత్మ అంటారు. కానీ ఇక్కడ 100 సంవత్సరాల ఆయుష్షు కలిగిన వారు అయినా కానీ నిశ్చయబుద్ధితో ఏమి చెప్తారు? మీరు వెతుకుతున్నారు, మేము పొందాము అని అంటారు. అంటే మహాత్మ కూడా మీ ముందు ఎవరు? ప్రకృతిలో ఉండేవారు కూడా గట్టిగా చెప్తారు, మేము

Created by Universal Document Converter

రెండు పడకలపై పడుకుంటున్నాం, కలిసి ఉండి కూడా పవిత్రంగా ఉంటున్నాం ఎందుకంటే మా మధ్యలో బాబా ఉన్నారు అని. కానీ మహాత్ములు ఏమంటారు? నిప్పు మరియు దూది కలిసి ఉండటం అసంభవం అంటారు. కానీ మీకు అయితే ఏమిటి? ప్రవృతి వారు చెప్పండి. పవిత్రంగా ఉండటం సహజమా లేక కష్టమా? సహజమేనా లేదా అప్పుడప్పుడు కష్టం అనిపిస్తుందా? పక్కా అయిన వారు పెద్ద సభలో అయినా కానీ పవిత్రత మా స్వధర్మం అని నషాగా చెప్తారు. పవిత్రత అనేది పరధర్మం కాదు, స్వధర్మం. స్వయానిది సహజం అనిపిస్తుంది, ఇతరులది కష్టం అవుతుంది. అపవిత్రత పరధర్మం కానీ పవిత్రత స్వధర్మం, ఇలా మీ విశేషత గురించి తెలుసుకుంటున్నారు కదా? ఎందుకంటే క్రొత్త క్రొత్త వారు చాలా మంది వచ్చారు కదా! కానీ ఎంత క్రొత్తవారు అయినా పవిత్రతా పాఠం పక్కాయే కదా! సంవత్సరం కూడా పూర్తి కాకుండానే బాబాని కలుసుకోవడానికి వచ్చేస్తున్నారు కొంతమంది పిల్లలు ఇలా కూడా చేస్తున్నారు. ఈ నియమం పక్కా అని అందరికీ తెలుసు కానీ మధువనం వచ్చేవరకు బాగానే ఉంటున్నారు కానీ ఆ తర్వాత బాబాని చూసేసాము, బాబా దగ్గరకి వెళ్ళి వచ్చేసాము అని తిరిగి వచ్చేసిన తర్వాత సోమరిగా కూడా అయిపోతున్నారు కానీ పవిత్రత యొక్క ప్రతిజ్ఞ ఎవరితో చేసారు? బాబాతో చేశారు కదా? బాబా ఆజ్ఞ కదా. బాబాతో ప్రతిజ్ఞ చేసి మరలా సోమరిగా అయిపోతే ఎవరికి నష్టం? బ్రాహ్మణ పరివారంలో అయితే ఒకరు వెళ్ళిపోతే 10 మంది వస్తారు. వారికే నష్టం కలుగుతుంది. అందువలన క్రొత్తగా మొదటిసారి వచ్చినవారు బాబా ఇంటికి చేరుకున్నారు ఇది భాగ్యమే కానీ ఈ భాగ్యరేఖను ఎప్పుడూ తక్కువ చేసుకోకూడదు. అదృష్టాన్ని పెంచుకోవాలి.

ఎంతమంది వచ్చారో అందరి పేరు రిజిష్టర్‌లో అయితే ఉంది. రిజిష్టర్‌లో మీ పేరు పక్కాగా వ్రాయించుకున్నారా లేదా కొద్దికొద్దిగా పచ్చిగా ఉన్నారా? ఎక్కడి నుండి వచ్చిన క్రొత్తవారు ఎవరైతే ఉన్నారో వారందరి జాబితా టీచర్స్ దగ్గర అయితే ఉంటుంది కదా. ప్రెజెంట్ మార్క్ వేస్తున్నారా? లేదా? టీచర్స్ నిజం చెప్పండి. ఒక్కొక్కసారి నిద్ర వస్తుంది, ఒక్కొక్కసారి అనారోగ్యం వస్తుంది, అప్పుడు క్లాస్‌కి రాకపోతే ప్రెజెంట్ మార్క్ వేసుకుంటున్నారా? రోజూ రిజిష్టర్‌లో ప్రెజెంట్ మార్క్ ఉన్న టీచర్స్ చేతులు ఎత్తండి! మంచిది, రెగ్యులర్‌గా ఉన్నారా లేదా అప్పుడప్పుడు తేడా వస్తుందా? రెండు, మూడు రోజులు మిస్ అయిపోతున్నారా? టీచర్స్ అందరూ పాస్ అయితే అందరు చప్పట్లు కొట్టండి. అయితే ఇప్పుడేమి చేయాలి? మీరు తీసుకువచ్చిన క్రొత్తవారిని వారు అక్కయ్య అయినా, అన్నయ్య అయినా వారిని మూడు,నాలుగు నెలల తర్వాత చూడండి ఎందుకంటే మొదట్లో చాలా నషా ఉంటుంది, తర్వాత నెమ్మది నెమ్మదిగా తక్కువ అయిపోతుంది కనుక నాలుగు నెలల తర్వాత వారందరూ నిలకడగా ఉన్నారా లేక ఎక్కడికైనా చుట్టు తిరగడానికి వెళ్ళిపోయారా? అనే ఫలితం వ్రాయండి. ఎందుకంటే కొందరు అలా తిరుగుతు కూడా ఉంటారు. ఒకటి రెండు సం॥లు మాయ యొక్క యాత్ర చేసి మరలా వస్తారు. అందువలన కేవలం ఫలితం వ్రాయండి, 60 మంది వచ్చారంటే 60 మంది ఉన్నారా లేదా 60 మంది వచ్చారు, కానీ 40 మంది మిగిలారు. ఇలా కేవలం ఈ రెండు అక్షరాలే రత్న మోహినిదాదీ పేరుకి ఉత్తరం వ్రాయండి.బయట అంటే పోస్ట్ కవర్‌పై బ్రహ్మాకుమారీస్ అని వ్రాస్తారు కానీ ఈ కవర్‌పై పెద్ద అక్షరాలలో రత్నమోహినిదాదీ పేరు వ్రాయండి. అప్పుడది దాదీకి వ్రాసారు అని అర్థం అవుతుంది. లేకపోతే సాధారణ ఉత్తరాలు అయితే ఈషు బెహన్ దగ్గరకి వెళ్ళిపోతాయి. ఎంతమంది మహాత్ములు

Created by Universal Document Converter

తమ విశేషతను చూపిస్తారో చూస్తాను. లౌకికంలో కూడా బిడ్డ పుడితే ఏమంటారు? సదా దీర్ఘాయువుతో జీవించాలి అంటారు కదా! అలాగే బాప్‌దాదా కూడా విశేషాత్మల యొక్క విశేషతను అవినాశిగా చూడాలనుకుంటున్నారు. కొంచెం సమయం కాదు. ఒకటి, రెండు సంవత్సరాలు నడవటం కాదు. అవినాశిగా ఉండేవారికే అవినాశి ప్రాలబ్ధం లభిస్తుంది. అయితే మాతలు కూడా పక్కాయేనా? మీరు ఒక సంవత్సరం వారు అయినా, రెండు లేదా నాలుగు సంవత్సరాల వారు అయినా కానీ పరిసమాప్తి అనేది ఒకే సమయంలో అవుతుంది కదా! వినాశనం అయితే ఒకేసారి జరుగుతుంది కదా! లేక మేం వచ్చి రెండు సంవత్సరాలు అయ్యింది, మాకు సిల్వర్‌జూబ్లీ అయిపోయిన తర్వాత వినాశనం అవ్వాలి అంటారా? ఇలా జరుగదు. అందువలన వెనుక వచ్చేవారు ఇంకా ముందుకి వెళ్ళిపోవాలి. కొంచెం సమయంలో చాలా సంపాదన చేసుకోగలరు. అయినా కానీ మీకు అయితే పురుషార్థానికి సమయం లభించింది. ఇక ముందు ఈ మాత్రం సమయం కూడా లభించదు. ఇప్పుడు ఆలస్యం అయ్యింది అనే బోర్డ్ పెట్టారు. కానీ ఇంకా బాగా ఆలశ్యం అయ్యింది అనే బోర్డ్ పెట్టలేదు. కేవలం మీ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుని ముందుకి వెళ్తూ ఉండాలి. ఇక ఏ విషయాలలోకి వెళ్ళకండి.

ఈరోజు బాప్‌దాదా చూస్తున్నారు పిల్లల పురుషార్థం యొక్క సమయం ఎందుకు వ్యర్థంగా వెళ్ళిపోతుంది? అని. ఎవరు వ్యర్థంగా పోగొట్టుకోవాలి అనుకోవటంలేదు, మా సమయం సఫలం అవ్వాలి అని అనుకుంటున్నారు కానీ మధ్యమధ్యలో అరగంట, పావుగంట లేదా అయిదు నిమిషాలు వ్యర్థంగా వెళ్ళిపోతున్నాయి దానికి కారణం ఏమిటి? ఈరోజు బాప్‌దాదా చూశారు, చాలా మంది యొక్క పురుషార్థం తక్కువగా, బలహీనంగా అయిపోవడానికి మూడు కారణాలు ఉన్నాయి. ఇంతకు ముందు కూడా చెప్పాను, క్రొత్తవేమీ కాదు కానీ డైమండ్ జూబ్లీలో విశేషంగా ఏ ధ్యాస ఉండాలో మొదటి నుండి చెప్తున్నారు, అయితే ఆ మూడు కారణాలు ఏమిటంటే -

మొదటిది - నడుస్తూ, నడుస్తూ శ్రీమతంలో ఆత్మల యొక్క పరమతం కూడా కలిపేస్తున్నారు. ఎవరో ఒకరు ఏదొక విషయం చెప్పారు, మీరు అనుకుంటున్నారు వారు చాలా మంచివారు, సత్యమైన మహారథి అని మరియు మీకు వారిపై నమ్మకం కూడా ఉంటుంది కనుక ఆ ఆత్మ అటువంటి విషయాలు వినిపిస్తుంటే అవి వినాలనే అభిరుచి వస్తుంది, సమాచారం బావుంటుంది...... బయట ప్రపంచం వారికి వార్తలు ఎలాగైతే ఇష్టమో అలాగే బ్రాహ్మణ పరివారంలో కూడా వార్తలు వినటం ఇష్టం అనిపిస్తుంది. మీరు మహారథి అని వారిపై నమ్మకం పెట్టుకుని వారి విషయాలు విన్నారు అంటే, మీరు నింపుకున్నారు అంటే దానిని త్రెంచలేదు అంటే నిజానికి ఆ విషయాలు సత్యమైనవే, అన్నీ అసత్యాలు ఉండవు, సత్యమైనవే అయినా కానీ బాబా ఆజ్ఞ ఏమిటి? అటువంటి సమాచారం వినండి అని బాబా ఆజ్ఞ ఇచ్చారా? ఇవ్వలేదు కదా! వాటితో మీకు ఏమీ సంబంధం లేదు, కేవలం వినడానికి మనస్సు ఇష్టపడుతుంది కానీ అవి విని మీరేమీ చేయలేరు కేవలం విన్నారు అంటే బుద్ధిలోకి వెళ్ళాయి దాని వలన సమయం వ్యర్థం అయ్యిందా,లేదా? ఇంకా చెప్పాలంటే బాబా శ్రీమతంలో పరమతం కలిపేసారు. ఎందుకంటే బాబా ఆజ్ఞ ఏమిటంటే - అటువంటి విషయాలు వింటూ కూడా వినకండి. అయితే మరి మీరెందుకు విన్నారు? వారికి అలవాటు చేశారు అంతే. ఒకసారి వారు మీకు చెప్పారు, మీకు కూడా చాలా మంచిగా అనిపించింది, క్రొత్త విషయాలు తెలిశాయి, ఇలా కూడా జరుగుతున్నాయా అనేది

Created by Universal Document Converter

తెలిసింది, అయితే ఒకసారి మీరు వారి విషయాలు విన్నారు అంటే రెండవసారి వారు ఎక్కడికి వెళ్తారు? మీ దగ్గరికే వస్తారు. అంటే మీరు వారికి ఒక చెత్త కుండి అయ్యారు. ఏదైనా అటువంటి సమాచారం తెలిస్తే ఇక మీ దగ్గరికే వచ్చి చెప్తారు. ఎందుకంటే మీరు విన్నారు కనుక మీ దగ్గరే చెప్తారు. అందువలన వారికి కూడా చెప్పి అటువంటి విషయాల నుండి వారిని కూడా ముక్తులు చేయండి. వాటిని మీరు విని వారి అభిరుచి పెంచకండి. ఒకవేళ మీరు విన్నారు అంటే వాటికి సదాకాలికంగా బిందువు పెట్టగల శక్తి ఉండాలి. స్వయంలో కూడా బిందువు పెట్టాలి. ఏ వ్యక్తి గురించి మీరు సమాచారం విన్నారో ఆ వ్యక్తి పట్ల దృష్టిలో కానీ, సంకల్పంలో కానీ అసహ్యభావన ఉండకూడదు. ఇంత శక్తి మీలో ఉంటే అది వినినట్లు అవ్వదు, కళ్యాణం చేయటం అవుతుంది. కానీ ఫలితం చూస్తే ఎక్కువ మందికి కొంచెం, కొంచెం చెత్త ప్రోగవటం వలన అసహ్యభావన వస్తుంది లేదా నడవడికలో కూడా తేడా వచ్చేస్తుంది. ఇక ఏమీ అవ్వదు కానీ ఆ ఆత్మ పట్ల సేవ చేయాలనే భావన ఉండదు, భారంగా అనిపిస్తుంది.దీనినే శ్రీమతంలో పరమతం కలపటం అంటారు.

సమాచారాలు అయితే బాప్‌దాదా కూడా వింటూంటారు కానీ ఈ విషయంలో జరుగుతున్నది ఏమిటి? ఎక్కువ విషయాలలో భావమే మారిపోతుంది. చెప్పటంలో కూడా భావం మారిపోతుంది. ఒకరు వచ్చి అంటారు - వీరిద్దరు మాట్లాడుకుంటున్నట్లు నేను చూశాను అని అంటారు. అది విన్న రెండవవారు అంటారు - అవును, వారిద్దరు నిల్చున్నారు, మంచి పద్ధతిలో కూడా నిల్చోలేదు అంటారు అంటే ఇక్కడ మరో విషయం కలిసిపోయింది, ఆ తర్వాత మూడవ వారు అంటారు - వారు అలా చేస్తూనే ఉంటారు అంటారు. చివరికి చూడండి భావం ఎంతగా మారిపోయిందో! అసలు వారి భావన ఏమిటి మరియు ఇలా చెప్పుకోవటంలో భావం ఎంతగా మారిపోయిందో! ఈ పరమతం వాయుమండలాన్ని పాడు చేస్తుంది. సమయం వ్యర్థంగా పోవడానికి మొదటి కారణం - పరమతం మరియు రెండవ కారణం - పరచింతన. ఒక విషయం విని అది ఎనిమిది, పదిమందికి చెప్పకుండా ఉండలేరు. ఒకవేళ ఎవరైనా దూరదేశంలో ఉన్నా వారికి కూడా ఉత్తరం వ్రాస్తారు, ఇక్కడ చాలా క్రొత్త విషయం జరిగింది. మీరు వచ్చినప్పుడు తప్పకుండా చెప్తాను అని వ్రాస్తారు. అంటే ఇది ఏమయ్యింది? పరచింతన అయ్యింది కదా ఉదాహరణకి మీరు ఒక నలుగురుకి చెప్పారు అనుకోండి అంటే ఆ నలుగురికి ఆ ఆత్మ పట్ల ఉన్న భావనని పాడు చేసారు మరియు పరచింతన ప్రారంభమయ్యింది అంటే దీని యొక్క వేగం చాలా తీవ్రంగా మరియు పెద్దగా ఉంటుంది. పరచింతన అనేది ఒకటి రెండు సెకనులలో పూర్తి అవ్వదు. బాప్‌దాదా చెప్తూ ఉంటారు కదా, ఎవరికైనా జ్ఞానం చెప్పేటప్పుడు వారికి అభిరుచి పెంచటానికి కథరూపంలో చెప్పండి అని. మొదట ఇలా జరిగింది, తర్వాత ఏమయ్యింది, తర్వాత ఏమయ్యింది అంటే అభిరుచి పెరుగుతుంది కదా అలాగే పరచింతన అనేది కూడా ఒకటి వారు చాలా అభిరుచితో ఉంటారు మరియు రెండవది వారు తప్పకుండా ఆలోచిస్తూ ఉంటారు, తర్వాత ఏమయ్యింది, తర్వాత ఇలా అయ్యింది, అవును నిజమే ఇలా అయ్యింది.... ఇలా ఈ కథలు కూడా చాలా పెద్దవి. బాప్‌దాదా పిల్లలందరి మనస్సు యొక్క మాటలు వింటున్నారు మరియు చూస్తున్నారు కూడా ఎంత దాచడానికి ప్రయత్నించినా కానీ అక్కడక్కడ బాప్‌దాదా లోక సంగ్రహణార్థం పైకి చెప్పరు. కానీ అన్నీ తెలుసు, అన్నీ చూస్తారు. ఇది నేను ఎప్పుడు చేయలేదు అని చెప్పినా కానీ ఎన్నిసార్లు చేసారు, ఏమేమి

Created by Universal Document Converter

చేసారు, ఏ సమయంలో చేసారు, ఎంతమందితో చేసారు అనే రిజిష్టర్ అంతా బాప్‌దాదా దగ్గర ఉంటుంది. అయినా కానీ అక్కడక్కడ నిశ్శబ్దంగా ఉండవలసి ఉంటుంది. రెండవ విషయం - పరచింతన. వారికి ఎప్పుడూ స్వచింతన నడవదు. పరచింతన చేసేవారు ఏ విషయం జరిగినా తమ పొరపాటు కూడా ఇతరులపై పెట్టేస్తారు. మరియు పరచింతన చేసేవారు విషయాలు తయారు చేయటంలో నెంబర్‌వన్‌గా ఉంటారు. వారి యొక్క పొరపాటు అంతా ఇతరులపై పెట్టేసి, వినే పెద్దవారు కూడా నిశ్శబ్దంగా అయిపోయే విధంగా రుజువు చేస్తారు.

కేవలం జ్ఞానం యొక్క పాయింట్స్ రిపీట్ చేయటం, లేదా కేవలం జ్ఞానం యొక్క పాయింట్స్ వినటం మరియు వినపించటమే స్వచింతన కాదు. కానీ స్వచింతన అంటే మీలో ఉన్న సూక్ష్మ బలహీనతలను, చిన్న చిన్న పొరపాట్లను చింతన చేసి తొలగించుకోవాలి. పరివర్తన చేసుకోవాలి. ఇదే స్వచింతన. జ్ఞానం వినటం మరియు వినిపించడంలో అందరు తెలివైనవారే. జ్ఞానాన్ని చింతన చేస్తున్నారు, మననం చేస్తున్నారు. కానీ స్వచింతన యొక్క లోతైన అర్థాన్ని స్వయం పట్ల ఉపయోగించాలి. ఎందుకంటే ఫలితంలో వీరు జ్ఞానాన్ని మంచిగా మననం చేస్తారు లేదా సేవలో మంచిగా జ్ఞానం ఉపయోగించారు అని చూడరు, ఈ ఫలితం కంటే ముందు స్వచింతన మరియు పరివర్తన అవ్వడం.అంతిమ ఫలితంలో ప్రత్యక్షధారణా స్వరూపానికే మొదట మార్కులు లభిస్తాయి. ధారణా స్వరూపంగా ఉండేవారు స్వతహాగానే యోగిగా ఉంటారు. స్వచింతన యొక్క అర్ధమే పరివర్తన చేసుకోవటం. ఒకవేళ ఎక్కువ మార్కులు పొందాలంటే ఈనాటి విలువల గురించి ఇతరులకు ఏవిధంగా అయితే ఉపన్యాసం చెప్తున్నారో దానిని మొదట స్వయంలో పరిశీలించుకోండి. ఎందుకంటే సేవకి 1 మార్కు వస్తే ధారణకి 10 మార్కులు వస్తాయి. ఒకవేళ మీరు జ్ఞానం చెప్పలేరు కానీ మీ ధారణతో ప్రభావం వేస్తే అది కూడా మీ యొక్క సేవాఖాతాలో మార్కులు జమ అవుతాయి. ఈరోజుల్లో కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు, మాకు సేవ యొక్క అవకాశం తక్కువగా లభిస్తుంది, వేరేవారికి ఎక్కువ లభిస్తుంది, మాకు కూడా కావాలి, నాకెందుకు అవకాశం ఇవ్వటం లేదు అంటున్నారు. సేవ చేయటం చాలా మంచిది. ఎందుకంటే ఒకవేళ బుద్ధి ఖాళీగా ఉంటే చాలా వ్యర్ధం వచ్చేస్తుంది. అందువలన బుద్ధిని సేవలో బిజీగా ఉంచటం అనేది మంచి సాధనం. సేవ యొక్క ఉత్సాహం మంచిగానే ఉంది. కానీ డ్రామానుసారంగా లేదా పరిస్థితులు అనుసారంగా మీకు అవకాశం లభించలేదు అనుకోండి మీ స్థితి ఇతరుల యొక్క సేవకి బదులు మీకు మీరే పడిపోతే లేదా ఆ సేవ మిమ్మల్ని అలజడిలోకి తీసుకువస్తే ఆ సేవ ఏమయ్యింది? ఆ సేవకి ఏ ప్రత్యక్షఫలం లభిస్తుంది? సత్యమైన సేవకి, ప్రేమతో చేసే సేవకి, అందరి ఆశీర్వాదాలతో చేసే సేవకి ప్రత్యక్షఫలంగా సంతోషం లభిస్తుంది. అలా కాకుండా సేవలో ఫీలింగ్ వచ్చింది అంటే బ్రాహ్మణాత్మలు ఆ ఫీలింగ్‌ని ఏమంటారు? ఫ్లూ అంటారు. ఫ్లూ వచ్చినవారు ఏం చేస్తారు? నిద్రపోతూ ఉంటారు. తిండి తినకుండా నిద్రపోతారు. అలాగే ఇక్కడ కూడా ఫీలింగ్ వస్తే తినడం మానేస్తారు లేదా అలిగిపోతారు. అంటే ఇది కూడా ఫ్లూ జ్వరం అయ్యింది కదా! మీరు ధారణాస్వరూపంగా ఉన్నారు, సత్యమైన సేవాధారులే, స్వార్ధ సేవాధారులు కాదు. 1. కళ్యాణం యొక్క భావన ద్వారా చేసే సేవ, 2. స్వార్ధం యొక్క సేవ. నాకు పేరు వస్తుంది, పత్రికలలో నా ఫోటో వేస్తారు, నా ఫోటో టి.వి.లో వస్తుంది, బ్రాహ్మణ పరివారంలో పేరు వస్తుంది, అక్కయ్య నన్ను ముందు పెడతారు, అడుగుతారు....ఈ భావాలన్నీ స్వార్ధసేవ యొక్క భావాలు. సమయ

Created by Universal Document Converter

ప్రమాణంగా, ప్రత్యక్షత అనుసరించి ఇప్పుడు సేవ మీ దగ్గరికి వస్తుంది. ఆదిలో స్థాపనా విషయం వేరు కానీ ఇప్పుడు మీరు సేవ వెనుక వెళ్ళవలసిన అవసరం లేదు, మీ దగ్గరికే స్వయంగా సేవ నడిచి వస్తుంది. అందువలన మీరు సత్యమైన సేవాధారులు మీకు ఏ సేవా లభించలేదు అనుకోండి బాప్‌దాదా చెప్తున్నారు, మీ ముఖం ద్వారా, నడవడిక ద్వారా సేవ చేయండి. మీ ముఖం బాప్‌దాదా యొక్క సాక్షాత్కారం చేయించాలి. మీ నడవడిక, మీ ముఖం బాబా యొక్క స్మృతిని ఇప్పించాలి. ఈ సేవ నెంబర్‌వన్ సేవ. అటువంటి సేవాధారులలో స్వార్థ భావం ఉండదు. నాకే అవకాశం లభించాలి అని అనుకోకూడదు. ఎందుకు లభించదు, లభించవలసిందే అనే ఇటువంటి సంకల్పాలని కూడా స్వార్థం అంటారు. బ్రాహ్మణ పరివారంలో మీకు పేరు లేకపోయినా, మీరు మంచి సేవాధారులే కానీ మీకు పేరు లేదు కానీ బాబా దగ్గర అయితే ఉంది కదా! బాబా హృదయంలో పేరు ఉంటే ఇంకేమి కావాలి? కేవలం బాబా హృదయంలోనే కాదు అంతిమంలో నెంబర్ లభించేటప్పుడు కూడా మీ నెంబర్ ముందు ఉంటుంది. ఎందుకంటే బాప్‌దాదా లెక్క చూస్తారు – మీకు అవకాశం లభించలేదు, మీరు సత్యమే అయినా కానీ అవకాశం లభించలేదంటే అది కూడా నోట్ అయిపోతుంది. మీరు అడిగి అవకాశం తీసుకున్నారు మరియు చేశారు మంచిదే కానీ దానికి కూడా మార్కులు కట్ అయిపోతాయి. ధర్మరాజు యొక్క ఖాతా తక్కువేమీ కాదు. చాలా సూక్ష్మ లెక్కల ఖాతా. అందువలన నిస్వార్థ సేవాధారిగా అవ్వండి, మీ స్వార్థం ఉండకూడదు. కళ్యాణం యొక్క స్వార్థం ఉండాలి. ఒకవేళ మీకు అవకాశం లభించింది కానీ ఇంకొకరు కూడా యోగ్యమైనవారే వారు కూడా అవకాశం కావాలనుకుంటారు కానీ దొరకలేదు. ఆ సమయంలో మీ అవకాశం వారికి ఇస్తే దానిలో వాటా మీకు జమ అయిపోతుంది. మీరు ఆ పని చేయలేదు, కానీ వారికి అవకాశం ఇచ్చారు. అంటే దానిలో వాటా మీకు జమ అయిపోతుంది. ఎందుకంటే సత్యమైన వజ్రంగా అవ్వాలి కదా! అందువలన లెక్కలు గురించి కూడా తెలుసుకోండి. బాగానే ఉన్నాము, అయిపోయింది..... అని సోమరిగా అవ్వవద్దు. చాలా సూక్ష్మమైన లెక్కల ఖాతా ఉంటుంది. బాబా కూడా ఏమీ చేయలేరు, స్వతహాగా నడుస్తూ ఉంటుంది.అప్పుడప్పుడు బాప్‌దాదా కూడా పిల్లల యొక్క ఖాతా చూస్తూ ఉంటారు. మొదటి విషయం పరమతం మరియు రెండవ విషయం పరచింతన.

మూడవ విషయం – పరదర్శనం. ఇతరులను చూడటంలో చాలామంది తెలివిగా ఉన్నారు. పరదర్శనం అంటే ఏదైనా చూసినప్పుడు చూసిన తర్వాత ఆ విషయం ఎక్కడికి వెళ్తుంది? బుద్ధిలోకే వెళ్తుంది కదా! ఇతరులని చూడటంలో సమయం ఉపయోగించేవారికి స్వయాన్ని చూసుకోవటానికి సమయం ఎక్కడ ఉంటుంది? చాలా విషయాలు ఉంటాయి కదా! ఆ విషయాలు వినిపిస్తాయి మరియు కనిపిస్తాయి. ఎందుకంటే ఎంత పెద్ద సంఘటన ఉంటే అన్ని విషయాలు ఉంటాయి. ఈ విషయాలు ఎందుకు జరుగుతున్నాయి? ఈ విషయాలు ఇలా జరగకూడదు అని కొందరు అనుకుంటున్నారు. జరగకూడదు అని అనుకోవటం మంచిదే కానీ ఇలా జరగకూడదు అన్న విషయంలో మీరు ఎందుకు సమయాన్ని ఉపయోగిస్తున్నారు? ఈ విషయాలే పరీక్ష. ఎంత పెద్ద చదువు ఉంటే అంత పెద్ద పేపర్ కూడా ఉంటుంది. ఇటువంటి వాయుమండలాన్ని తయారుచేయటం అనేది అందరికి పరీక్ష పరమతం, పరచింతన మరియు పరదర్శనం నుండి ఎంత వరకు మిమ్మల్ని మీరు రక్షించుకుంటున్నారు అని.

Created by Universal Document Converter

1. బాధ్యత ఉంటుంది కనుక దాని కారణంగా వినవలసి ఉంటుంది. చూడవల్సి ఉంటుంది. దానిలో కళ్యాణకారి భావనతో వినాలి మరియు చూడాలి. బాధ్యత కనుక కళ్యాణకారి భావనతో వినటం సరైనదే. కానీ 2. స్వస్థితిని అలజడిలోకి తీసుకువచ్చేసి చూడటం, వినటం లేదా ఆలోచించటం అనేది తప్పు. ఒకవేళ అది మీ బాధ్యతగా భావిస్తే ఆ బాధ్యత ముందు మీ బ్రేక్‌ని శక్తివంతంగా చేస్కోండి. పర్వతం ఎక్కేటప్పుడు మొదటే సూచన ఇస్తారు, మీ బ్రేక్‌ని మంచిగా పరిశీలించుకోండి అని అలాగే బాధ్యత అనేది కూడా ఉన్నతస్థితి. బాధ్యత నిర్వర్తించండి కానీ ఒక్క సెకనులో బిందువు పెట్టగల్గుతామా? అనేది పరిశీలించుకోండి. లేదా బిందువు పెట్టాలనుకుని ప్రశ్నార్థకం పెడుతున్నారా? అది తప్పు. దానిలో సమయం మరియు శక్తి వ్యర్థం అయిపోతాయి. అందువలన మొదట మీ బ్రేక్‌ని శక్తివంతంగా చేసుకోండి. చూసారు లేదా విన్నారు. ఎంతవరకు కళ్యాణం చేయాలో చేశారు అంతే బిందువు పెట్టేయాలి. ఇటువంటి స్థితి ఉంటే బాధ్యత తీసుకోండి. లేకపోతే చూస్తూ కూడా చూడకండి, వింటూ కూడా వినకండి, స్వచింతనలో ఉండండి. దీనిలోనే లాభం ఉంది.

ఈరోజు పాఠం ఏమిటి? పరమతం, పరచింతన మరియు పరదర్శనం నుండి ముక్తులు అవ్వండి మరియు ఒక్క విషయం ధారణ చేయండి. పరోపకారిగా అవ్వండి. మూడు రకాలైన "పర" అనే వాటిని సమాప్తి చేసి ఒకే "పర" అంటే పరోపకారి అవ్వండి. అవ్వటం వస్తుందా? ఏ విషయాలతో ముక్తులు అవుతారు? మాతలు ఏం చేస్తారు? పిల్లల ఉపకారియా లేక పర-ఉపకారియా? సర్వులకు ఉపకారిగా అవ్వాలి. సహజమేనా లేదా కష్టమా? క్రొత్తవారు ఏమనుకుంటున్నారు? ఇది సహజమా లేదా కష్టమా? టీచర్స్ చెప్పండి సహజమేనా? (సహజమే) కాదు బాప్‌దాదా కష్టమని అనుకుంటున్నారు. చాలా విషయాలు ఉంటాయి కదా చాలా కష్టం కదా! ఇప్పుడు ఇక్కడ కూర్చున్నారు కనుక సహజం, సహజం అంటున్నారు. రైలు నుండి దిగగానే ఏదైనా చిన్న విషయం వచ్చినా కష్టమంటారు. ఇంటికి లేదా సెంటర్‌కి వెళ్ళిపోయిన తర్వాత ఏదోక విషయం తప్పకుండా పరీక్షగా వస్తుంది. డబల్ విదేశీయులకి సహజంగా అనిపిస్తుందా, కష్టంగా అనిపిస్తుందా? సహజం అని అనుకునే వారు చేతులెత్తండి. టీచర్స్ మొదటి నెంబర్ తీసుకుంటారు కదా? మరలా ఆ సమయంలో మాకు తెలియనే తెలియదు, మాకు ఆ జ్ఞానం లేదు అని అనకూడదు.అందువలన బాప్‌దాదా మొదటే దేనిలో మార్కులు జమ అవుతాయి మరియు దేనిలో మార్కులు కట్ అవుతాయి అనేది చెప్తున్నారు. ఒకవేళ మొదటి నెంబర్ తీసుకోవాలంటే అలంకరించుకోండి. ఇప్పుడింకా ఎవరైనా చేయవచ్చు. ఇంకా ఏ సీట్స్ నిర్ణయించబడలేదు. బ్రహ్మాబాబా, మరియు జగదంబ సరస్వతి యొక్క సీట్లు తప్ప మిగిలిన అన్ని సీట్లు ఖాళీయే. ఎవరైనా తీసుకోవచ్చు. ఒక సంవత్సరం వారైనా తీసుకోవచ్చు.

అయితే సదా ఏమి స్మృతి ఉంచుకుంటారు? మీ విశేషతలను జ్ఞాపకం ఉంచుకోండి. విశేషంగా భావిస్తే ఈ ఆటలు ఉండవు. ఇప్పుడు మరియు మొత్తం కల్పంలో కూడా విశేషంగా అవుతారు. ఇక ఏ ధర్మనేతకు లేదా మహాత్మలకి కూడా ఇటువంటి విధిపూర్వక పూజ జరుగదు. దేవతలకి జరిగినంతగా ఇంకెవరికి పూజ జరుగదు. నేతల విగ్రహాలనైతే ఎండలో పెట్టేస్తారు. మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న విశ్వం యొక్క విశేషాత్మలకు, సదా స్వచింతన, జ్ఞానచింతన చేసే శ్రేష్టాత్మలకు, సదా బాబా యొక్క శ్రేష్టమతానుసారంగా సంకల్పం, మాట మరియు కర్మ చేసే సమీప ఆత్మలకు, నలువైపుల డైమండ్ జూబ్లీలో స్వయాన్ని మరియు సేవని ముందుకు తీసుకువెళ్ళే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## యదార్ధ నిశ్చయం యొక్క పునాది ద్వారా సంపూర్ణ పవిత్రతను ధారణ చేయండి ... 4-12-95

ఈరోజు బాప్‌దాదా దేశవిదేశాలలో నలువైపుల ఉన్న క్రొత్త క్రొత్త పిల్లలను చూస్తున్నారు. సాకారంగా మధువనంలో ఉన్నా, ఆకారరూపంలో తమతమ సేవాస్థానాలలో ఉన్నా కానీ క్రొత్త క్రొత్త పిల్లలను చూసి బాప్‌దాదా అందరి నిశ్చయాన్ని పరిశీలిస్తున్నారు. ఎందుకంటే నిశ్చయమే ఈ బ్రాహ్మణ జీవితం యొక్క సంపన్నతకి పునాది మరియు పునాది గట్టిగా ఉంటే సహజంగా మరియు తీవ్రవేగంతో సంపూర్ణత వరకు చేరుకోవటం అనేది నిశ్చితం అయిపోతుంది. బాప్‌దాదా చూస్తున్నారు, నిశ్చయం అనేది కూడా రకరకాలుగా ఉంది. యదార్ధ నిశ్చయం అంటే స్వయాన్ని ఆత్మ స్వరూపంలో తెలుసుకోవటం, అంగీకరించటం, నడవటం మరియు బాబాని కూడా ఎవరో అలా తెలుసుకోవాలి.

రెండవ నిశ్చయం - యోగం ద్వారా కొంచెం సమయం అశాంతి నుండి శాంతి యొక్క అనుభవం చేసుకుంటారు మరియు స్థానం యొక్క శక్తిశాలి శాంతి వాతావరణం ఆకర్షితం చేస్తుంది లేదా బ్రాహ్మణ పరివారంలోని బ్రాహ్మణాత్మల యొక్క ఆత్మికప్రేమ మరియు పవిత్రతా జీవితం యొక్క ప్రభావం పడుతుంది, సాంగత్యం బావుంది అనిపిస్తుంది, ప్రపంచలోని వాయుమండలం కంటే ఇక్కడి సాగత్యం మంచిగా అనిపిస్తుంది, జ్ఞానం, పరివారం, వాయుమండలం అన్నీ బావుంటాయి ..... ఇలా బావుంది అనే పునాది ఆధారంగా నడుస్తూ ఉంటారు, ఇది రెండవ నెంబర్. మొదటి నెంబర్ వారు యదార్ధ నిశ్చయంతో ఉంటారు మరియు రెండవ నెంబర్ వారు బావుంది అని వస్తారు. మూడవ నెంబర్ వారు - ప్రపంచంలో సంబంధీకుల యొక్క దు:ఖమయ వాతావరణం నుండి రక్షించుకుని ఎంత సమయం సేవాకేంద్రంలో ఉంటారో అంత సమయం దు:ఖం నుండి వేరు అయ్యి శాంతిని అనుభవం చేసుకుంటారు. జ్ఞానం యొక్క గుహ్యతలోకి వెళ్ళరు కానీ శాంతి లభిస్తున్న కారణంగా ఒక్కొక్కసారి వస్తారు మరియు ఒక్కొక్కసారి రారు కానీ యదార్ధ నిశ్చయబుద్ధి అయిన వారే విజయీగా అవుతారు. మొదట వచ్చేటప్పుడు అశాంతితో విసిగిపోయి శాంతి యొక్క కోరికతో వస్తారు, దాహంగా ఉన్న వారికి నీటి యొక్క ఒక్క బిందువు లభించినా అది చాలా గొప్ప విషయంగా భావిస్తారు. అలాగే వారికి అప్రాప్తి నుండి ప్రాప్తి లభిస్తుంది, పరివారంలో, జ్ఞానంలో, యోగంలో వాయుమండలంలో తేడా కనిపిస్తుంది. అందువలన మొదట చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో నడుస్తారు, చాలా నషా ఉంటుంది, సంతోషం

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న విశ్వం యొక్క విశేషాత్మలకు, సదా స్వచింతన, జ్ఞానచింతన చేసే శ్రేష్టాత్మలకు, సదా బాబా యొక్క శ్రేష్టమతానుసారంగా సంకల్పం, మాట మరియు కర్మ చేసే సమీప ఆత్మలకు, నలువైపుల డైమండ్ జూబ్లీలో స్వయాన్ని మరియు సేవని ముందుకు తీసుకువెళ్ళే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## యదార్ధ నిశ్చయం యొక్క పునాది ద్వారా సంపూర్ణ పవిత్రతను ధారణ చేయండి ... 4-12-95

ఈరోజు బాప్‌దాదా దేశవిదేశాలలో నలువైపుల ఉన్న క్రొత్త క్రొత్త పిల్లలను చూస్తున్నారు. సాకారంగా మధువనంలో ఉన్నా, ఆకారరూపంలో తమతమ సేవాస్థానాలలో ఉన్నా కానీ క్రొత్త క్రొత్త పిల్లలను చూసి బాప్‌దాదా అందరి నిశ్చయాన్ని పరిశీలిస్తున్నారు. ఎందుకంటే నిశ్చయమే ఈ బ్రాహ్మణ జీవితం యొక్క సంపన్నతకి పునాది మరియు పునాది గట్టిగా ఉంటే సహజంగా మరియు తీవ్రవేగంతో సంపూర్ణత వరకు చేరుకోవటం అనేది నిశ్చితం అయిపోతుంది. బాప్‌దాదా చూస్తున్నారు, నిశ్చయం అనేది కూడా రకరకాలుగా ఉంది. యదార్ధ నిశ్చయం అంటే స్వయాన్ని ఆత్మ స్వరూపంలో తెలుసుకోవటం, అంగీకరించటం, నడవటం మరియు బాబాని కూడా ఎవరో అలా తెలుసుకోవాలి.

రెండవ నిశ్చయం - యోగం ద్వారా కొంచెం సమయం అశాంతి నుండి శాంతి యొక్క అనుభవం చేసుకుంటారు మరియు స్థానం యొక్క శక్తిశాలి శాంతి వాతావరణం ఆకర్షితం చేస్తుంది లేదా బ్రాహ్మణ పరివారంలోని బ్రాహ్మణాత్మల యొక్క ఆత్మికప్రేమ మరియు పవిత్రతా జీవితం యొక్క ప్రభావం పడుతుంది, సాంగత్యం బావుంది అనిపిస్తుంది, ప్రపంచంలోని వాయుమండలం కంటే ఇక్కడి సాగత్యం మంచిగా అనిపిస్తుంది, జ్ఞానం, పరివారం, వాయుమండలం అన్నీ బావుంటాయి ..... ఇలా బావుంది అనే పునాది ఆధారంగా నడుస్తూ ఉంటారు, ఇది రెండవ నెంబర్. మొదటి నెంబర్ వారు యదార్ధ నిశ్చయంతో ఉంటారు మరియు రెండవ నెంబర్ వారు బావుంది అని వస్తారు. మూడవ నెంబర్ వారు - ప్రపంచంలో సంబంధీకుల యొక్క దు:ఖమయ వాతావరణం నుండి రక్షించుకుని ఎంత సమయం సేవాకేంద్రంలో ఉంటారో అంత సమయం దు:ఖం నుండి వేరు అయ్యి శాంతిని అనుభవం చేసుకుంటారు. జ్ఞానం యొక్క గుహ్యాతలోకి వెళ్ళరు కానీ శాంతి లభిస్తున్న కారణంగా ఒక్కొక్కసారి వస్తారు మరియు ఒక్కొక్కసారి రారు కానీ యదార్ధ నిశ్చయబుద్ధి అయిన వారే విజయీగా అవుతారు. మొదట వచ్చేటప్పుడు అశాంతితో విసిగిపోయి శాంతి యొక్క కోరికతో వస్తారు, దాహంగా ఉన్న వారికి నీటి యొక్క ఒక్క బిందువు లభించినా అది చాలా గొప్ప విషయంగా భావిస్తారు. అలాగే వారికి అప్రాప్తి నుండి ప్రాప్తి లభిస్తుంది, పరివారంలో, జ్ఞానంలో, యోగంలో వాయుమండలంలో తేడా కనిపిస్తుంది. అందువలన మొదట చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో నడుస్తారు, చాలా నషా ఉంటుంది, సంతోషం

Created by Universal Document Converter

కూడా ఉంటుంది కానీ ఒకవేళ మొదటి నెంబర్ యదార్ధ నిశ్చయం యొక్క పునాది పక్కాగా లేకుండా రెండవ, మూడవ నెంబర్ యొక్క నిశ్చయం ఉంటే నెమ్మది నెమ్మదిగా ఆదిలో ఉండే సంతోషం మరియు ఆవేశంలో తేడా వచ్చేస్తుంది. ఈ సీజన్‌లో చాలా మంది క్రొత్తక్రొత్తవారు వచ్చారు. అవకాశం కూడా లభించింది ఇది అయితే చాలా బావుంది. బాప్‌దాదాకి కూడా క్రొత్తక్రొత్త పిల్లలను చూసి సంతోషం వస్తుంది, వీరు మరలా తమ పరివారంలోకి చేరుకున్నారు అని కానీ నిశ్చయం యొక్క పునాది గట్టిగా ఉందా? అనేది పరిశీలించుకోండి. మా నిశ్చయం మొదటి నెంబరా లేదా రెండవ నెంబరా? అని. నెంబర్‌వన్ నిశ్చయం ఉంటే నడుస్తూ నడుస్తూ ముఖ్యంగా పవిత్రతను ధారణ చేయటంలో కష్టం అనిపించదు. ఒకవేళ కలలో అయినా పవిత్రత చలించినా లేదా అలజడి అయినా నెంబర్‌వన్ నిశ్చయం యొక్క పునాది బలహీనంగా ఉన్నట్లు భావించండి ఎందుకంటే ఆత్మ యొక్క స్వధర్మమే పవిత్రత. అపవిత్రత అనేది పరధర్మం, పవిత్రత స్వధర్మం. స్వధర్మంలో నిశ్చయంగా ఉంటే పరధర్మం కదపలేదు. కొంతమంది పిల్లలు అంటున్నారు, మొదట్లో చాలా మంచిగా ఉండేది ఇప్పుడు ఏమైందో తెలియదు?అని. ఏమి అయ్యిందంటే బాబా ఎవరు, ఏవిధంగా ఉంటారు అనేది అనుభవంలోకి రాలేదు. బాబా తోడు ఉన్నారా? అని అడిగితే అందరు చేతులు ఎత్తుతారు.చేయి ఎత్తడం చాలా సహజం కానీ బాబా అయితే తోడు ఉన్నారు మరైతే బాబా యొక్క మొట్టమొదటి మహిమ - సర్వశక్తివంతుడు అని మరి ఈ మహిమను అంగీకరిస్తున్నారా లేదా కేవలం తెలుసుకున్నారా?సర్వశక్తివంతుడైన బాబా తోడు ఉన్నప్పుడు సర్వశక్తివంతుని ముందుకు అపవిత్రత రాగలదా? రాలేదు. ఒకవేళ వస్తుంది అంటే ఎక్కడ నుండి వస్తుంది? ఇంకా వేరే ఏదైనా స్థలం ఉందా? దొంగలు తాము రావడానికి ప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేసుకుంటారు. దొంగల ద్వారం వేరేగా ఉంటుంది. అలాగే మీ దగ్గర కూడా దొంగదారి ఏదీ లేదు కదా? పరిశీలించుకోండి. లేకపోతే మాయ ఎక్కడి నుండి వచ్చింది? పై నుండి వచ్చేసిందా? ఒకవేళ పై నుండి కూడా వచ్చేస్తుంటే పైనే సమాప్తి చేసేయాలి. మీకు తెలియకుండా రహస్యద్వారం గుండా ఏమైనా వస్తుందా? అయితే పరిశీలించుకోండి మాయ ఏమి దొంగద్వారం తయారుచేసుకుని ఉంచుకోలేదు కదా!అని. ఆ ద్వారం కూడా ఎలా తయారుచేసుకుంటుందో తెలుసా? మీలో విశేషంగా ఏదైతే స్వభావం లేదా సంస్కారం బలహీనంగా ఉంటుందో అదే మాయ తన ద్వారంగా చేసుకుంటుంది. ఎందుకంటే ఏవైనా బలహీన స్వభావ సంస్కారాలు ఏమైనా ఉంటే మీరు ఆ ద్వారాన్ని ఎంతగా మూసినా మూయబడదు ఎందుకంటే ద్వారం బలహీనంగా ఉంటుంది, మాయకి అన్ని తెలుసు, ఈ ద్వారం బలహీనంగా ఉంది, దీని నుండి మార్గం లభించవచ్చు మరియు లభిస్తుంది కూడా అని. నడుస్తూ నడుస్తూ అపవిత్రత యొక్క సంకల్పాలు కూడా వస్తాయి, మాట మరియు కర్మ కూడా జరుగుతుంది అంటే ద్వారం తెరచి ఉంది కనుకనే మాయ వచ్చింది. అయితే బాబా ఎలా తోడు ఉన్నట్లు? సర్వశక్తివంతుడు తోడు ఉన్నారు అని అనటం అయితే అంటున్నారు మరలా ఈ బలహీనత ఎక్కడి నుండి వచ్చింది? బలహీనత ఉండగలదా?ఉండలేదు కదా? అయితే ఎందుకు ఉంటుంది? పవిత్రతలో ఏ వికారం అయినా, లోభం అయినా అవ్వవచ్చు లోభం అంటే తినటం, త్రాగటంలో కాదు. కొందరు అనుకుంటున్నారు, మాకు ధరించటంలో, తినటంలో, ఉండటంలో ఏ ఆకర్షణ లేదు, ఏది ఉంటే, ఏది తయారుచేసుకుంటే అది తినేస్తున్నాం అంటారు కానీ ముందుకి వెళ్ళే కొలది మాయ రాయల్‌రూపంలో మరియు సూక్ష్మరూపంలో

Created by Universal Document Converter

లోభాన్ని తీసుకువస్తుంది. అయితే ఆ రాయల్ లోభం ఏమిటి? విద్యార్థి అయినా, టీచర్ అయినా ఇద్దరిలో కూడా మాయ రాయల్ లోభం తీసుకురావడానికి పూర్తిగా ప్రయత్నం చేస్తుంది.

ఒక విద్యార్థి చాలా మంచి నిశ్చయబుద్ధిగా, సేవాధారిగా, అన్నింటిలో మంచిగా ఉంటారు కానీ ముందుకి వెళ్తున్న కొలది ఆ విద్యార్థికి కూడా ఈ రాయల్ లోభం ఎలా వస్తుందంటే – నేను ఇంతగా చేస్తున్నాను, అన్ని విధాల సహాయకారి అవుతున్నాను, తనువు, మనసు, ధనాలతో ఏ సమయంలో కావాలనుకుంటే ఆ సమయంలో హాజరు అయిపోతున్నాను, అయినా కానీ నాపేరు టీచర్ ఎప్పుడూ వర్ణన చేయలేదు, వీరు చాలా మంచి విద్యార్థి అనలేదు అని వస్తుంది. ఒకవేళ ఈ రూపంగా రాకపోతే ఇంకా ఎలా వస్తుందంటే – వారికి పేరు వచ్చింది, ఆ పేరు వింటూవింటూ – నేనే అలా ఉన్నాను, నేనే చేస్తాను, నేనే చేయగలను. ఇలా అభిమానరూపంలో వస్తుంది. లేదా మీరు చాలా పనిచేసి వచ్చారు, ఎవరూ మిమ్మల్ని పలకరించలేదు, ఒక గ్లాసు మంచినీళ్ళు కూడా ఇవ్వలేదు, అసలు చూడనేలేదు. వారి విశ్రాంతిలో, వారి పనిలో వారు ఉన్నారు అనుకోండి. అప్పుడు నేను అంత చేసినా కానీ ఎవరూ అడగలేదు, అలాంటప్పుడు చేసినా ఒకటే, చేయకపోయినా ఒకటే, అసలు అడిగేవారే లేరు దీని కంటే హాయిగా ఇంట్లోనే ఉండటం మంచిది, ఎప్పుడు కావాలంటే అప్పుడు సేవ చేయవచ్చు ఇలా రకరకాలుగా వికారాల యొక్క రాయల్ రూపం వస్తుంది. ఒక వికారం అయినా అంటే లోభం రాలేదు కానీ అభిమానం వచ్చింది, నన్ను గౌరవించాలి లేదా మాకు విలువ ఉండాలి అనే ఇలాంటి భావన వచ్చింది అంటే ఇలా ఎక్కడైనా ఒక వికారం ఉంటే అక్కడ దాని నలుగురు సహయోగులు గుప్తరూపంలో ఉంటాయి. మరియు మీరు ఆ సమయంలో ఒక దానికి అవకాశం ఇచ్చారంటే గుప్తంగా ఉన్న మిగిలిన వికారాలన్నీ కూడా సమయానుసారంగా తమ అవకాశం తీసుకుంటూ ఉంటాయి. అప్పుడు అంటారు, మొదట్లో ఉండే నషా ఇప్పుడు లేదు, మొదట చాలా మంచిగా ఉండేది, ఆదిలో స్థితి బావుండేది, ఇప్పుడు ఏమి అయ్యిందో తెలియటంలేదు అంటారు. మాయ దొంగదారి నుండి వచ్చేసింది. ఇదైతే తెలుసు,తెలియలేదు అనకండి.

టీచర్స్‌కు కూడా లోభం వస్తుంది. టీచర్స్‌కి ఏమి కావాలి? సెంటర్ మంచిగా ఉండాలి, బట్టలు ఎలా ఉన్నా కానీ సెంటర్ మాత్రం కొంచెం ఉండటానికి యోగ్యంగా మంచిగా ఉండాలి మరియు తోడుగా ఉండేవారు మంచిగా ఉండాలి, విద్యార్థులు మంచిగా ఉండాలి, బాబా భండారా మంచిగా ఉండాలి అని. ఒకవేళ మంచి విద్యార్థి కొంచెం ఏమైనా మారిపోతే గుండె వేగంగా కొట్టుకుంటుంది. మరలా అనుకుంటారు, ఏమి చేయము, వీరు మంచి సహాయకారి కదా అలాంటి వారు వెళ్ళిపోయారు అని. ఆ జిజ్ఞాసువు సహాయకారియా? లేదా బాబా సహాయకారియా? ఆ సమయంలో ఎవరు కనిపిస్తున్నారు? జిజ్ఞాసువా లేక బాబానా? అంటే ఇలా వచ్చే రాయల్‌మాయ పునాదిని కదపడానికి ప్రయత్నం చేస్తుంది. మీకు సర్వశక్తివంతుడు తోడు ఉన్నారు, అనే నిశ్చయం ఉంటే కనుక ఆ సమయంలో బాబా ఎవరో ఒకరిని నిమిత్తం చేస్తారు. కొందరు మాకు తక్కువలో తక్కువ ఒకసారి అయినా కానీ మౌంట్‌ఆబూ కాన్ఫరెన్స్‌లో అవకాశం లభించాలి, పోనీ యోగశిబిరంలో అయినా కావాలి, ఈ అవకాశం అయినా ఉండాలి కదా, ఉపన్యాసం చెప్పకపోయినా వేదికపైకి అయినా రావాలి, చివరికి వినాశనం అయిపోయేలా ఉంది కానీ వినాశనం వరకు కూడా మాకు అవకాశం లభించదేమో! మాకు అవకాశం కావాలి కదా! అనుకుంటారు కానీ

Created by Universal Document Converter

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు మీరు దానికి యోగ్యమైనవారైతే అవకాశం లభిస్తే సంతోషంగా చేయండి కానీ మాకు కూడా అవకాశం కావాలి అనటం అనేది కూడా అడుక్కోవటం. కావాలి,కావాలి అనటం కూడా రాయల్‌గా అడుక్కోవటం. ఇలా జరగాలి..... మమ్మల్ని ఎవరు గుర్తించటం లేదు, దాదీ, దీదీలు కూడా అందరినీ గుర్తించటం లేదు, ముందు వచ్చిన వారిని ముందు పెట్టేస్తున్నారు, ఇటువంటి సంకల్పాలు రావటం అనేది కూడా సూక్ష్మంగా అడుక్కోవటం. కానీ బాప్‌దాదా చెప్పారు కదా, మీరు వేదికపైకి వచ్చారు, ఏదోక విశేషత కారణంగా, యోగం లేకున్నా కానీ స్థితి మంచిగా లేకపోయినా కానీ వచ్చారు ఎందుకంటే కొందరి వాణీలో మాధుర్యం ఉంటుంది, స్పష్టత ఉంటుంది మరియు గ్రహణశక్తి ఉంటుంది, ఇక్కడి, అక్కడి ఉదాహరణలు అన్నీ సేకరించి చెప్తారు. అందువలన వారికి పేరు కూడా వస్తుంది. ఎవరు కావాలి అంటే ఫలానా వారు కావాలి అంటారు. ఎవరు వచ్చారు అంటే ఫలానా వారు వచ్చారు అంటారు. వారు యోగంలో గట్టిగా లేకపోయినా అవకాశం లభిస్తుంది. కానీ దీని ఆధారంగా నెంబర్ నిర్ణయం అవ్వదు. అంతిమ నెంబర్‌లో-వీరు ఇన్ని ఉపన్యాసాలు చెప్పారు లేదా వీరు ఇంతమంది విద్యార్థులను, ఇన్ని సెంటర్స్‌ని తయారుచేశారు అని చూడరు కానీ ఎంతమందిని యోగ్యంగా తయారుచేశారు? అనేది చూస్తారు. సెంటర్స్ తయారుచేయటం గొప్ప విషయం కాదు ఎంత మంది ఆత్మలను యోగ్యంగా చేసారు? 30 సెంటర్స్‌కి ఇన్‌చార్జి అనే పేరు అయితే ఉంటుంది కానీ 30సెంటర్స్‌లో 15 సెంటర్స్ కదులుతున్నాయి, 15 మంచిగా ఉన్నాయనుకోండి దాని వలన లాభం ఉందా లేదా కేవలం ఇన్ని సెంటర్స్ ఉన్నాయనే పేరు ఉందా? ఫలానావారికి 30 సెంటర్స్ ఉన్నాయి అనే పేరే ఉంటుంది. కానీ దీని ఆధారంగా నెంబర్ లభించదు. ఎంతమందికి సుఖం ఇచ్చారు, ఎంతగా స్వయం శక్తిశాలిగా ఉన్నారు, దాని ప్రకారం నెంబర్ లభిస్తుంది. అందువలన కావాలి కావాలి అనే దానిని సమాప్తి చేయండి. లేకపోతే యోగం కుదరదు. ఫలానా చోట ప్రోగ్రామ్ జరిగింది అయినా కానీ నన్ను పిలవలేదు, మొన్న అక్కడ జరిగింది, నిన్న ఇక్కడ జరిగింది, ఇలా రోజూ చూసుకుంటూఉంటారు. అలా అయితే యోగం కుదురుతుందా? లేదా లెక్క పెట్టుకుంటూ కూర్చుంటారా?

ముఖ్య విషయం ఏమిటంటే యదార్ధ నిశ్చయాన్ని పక్కా చేసుకోండి. నేను ఆత్మను మరియు బాబా సర్వశక్తివంతుడు అని అనడం అయితే అంటున్నారు కానీ ప్రత్యక్ష కర్మలోకి తీసుకురావాలి. తండ్రి సర్వశక్తివంతుడే కానీ మిమ్మల్ని మాయ ఊపుతుంది అంటే మీ తండ్రి సర్వశక్తివంతుడు అని ఎవరు అంగీకరిస్తారు? ఎందుకంటే ఆయనకంటే ఎవరు గొప్పవారు లేరు. అయితే బాప్‌దాదా ఈరోజు నిశ్చయం యొక్క పునాదిని చూస్తున్నారు. క్రొత్తవారైనా, పాతవారైనా ఈ నిశ్చయం యొక్క పునాదిని ప్రత్యక్షంలోకి తీసుకురండి మరియు సమయానుసారంగా ఉపయోగించండి. సమయం అయిపోయిన తర్వాత బాబా ముందుకు పశ్చాత్తాపరూపంలో వస్తున్నారు, ఏం చేయము, బాబా ఇలా అయిపోయింది, మీరు దయాహృదయులు కదా నా పై దయ చూపించండి.... అంటున్నారు అంటే ఇది ఏమయ్యింది? ఇది కూడా రాయల్ పశ్చాత్తాపం. బాబా తోడు ఉంటే ఎవరికీ ధైర్యం ఉండదు, నిశ్చయబుద్ధి అంటేనే విజయీ. ఒకవేళ ఏదైనా కర్మలఖాతా వచ్చినా కానీ మనస్సుని చంచలం చేసుకోకండి. స్థితిని పైకి, క్రిందికి చేసుకోకండి. అది వచ్చింది, వెంటనే దూరం నుండే సమాప్తి చేసేయండి. ఇప్పుడిక యుద్ధం చేసే వీరులుగా

Created by Universal Document Converter

అవ్వకండి. కొంతమంది ఇంకా ఇప్పుడు నిరంతర యోగిగా అవ్వలేదు. కొద్ది సమయం యోగిగా, కొద్ది సమయం యుద్ధం చేసే వీరునిగా ఉంటున్నారు కానీ మిమ్మల్ని మీరు ఏమని పిలిపించుకుంటున్నారు? యుద్ధం చేసే యోగులా? సహజయోగి అని పిలిపించుకుంటున్నారు కదా! క్రొత్తగా ఎవరైతే వచ్చారో వారికి బాప్‌దాదా భాగ్యం పొందిన దానికి మరలా శుభాకాంక్షలు ఇస్తున్నారు కానీ శుభాకాంక్షలతో పాటు పునాది మొదటి నెంబర్‌గా ఉందా లేదా రెండవ నెంబర్‌గా ఉందా? అని పరిశీలించుకోండి.

కొందరు అంటున్నారు జ్ఞానం, యోగం చాలా మంచిగా అనిపిస్తున్నాయి అని మంచిది అని అనిపించటం బావుంది కానీ కర్మలోకి తీసుకుస్తున్నారా? జ్ఞానం అంటే ఆత్మ గురించి, పరమాత్మ గురించి, డ్రామా గురించి.... చెప్పటం కాదు. జ్ఞానం అంటే తెలివి. తెలివైనవారు ఎటువంటి సమయమో ఆ సమయానుసారంగా తెలివిని ఉపయోగించి సదా సఫలత పొందుతారు. జీవితంలో ఎప్పుడైనా దు:ఖం వస్తే ఏమి ఆలోచిస్తారు? నాకు ఇది ఎందుకు తెలియలేదు అని అంటారు కదా అంటే అటువంటి వారు తెలివైనవారా? జ్ఞానులా? అవునా, కాదా చెప్పండి? (అవును). అవును అని చాలా బాగా అంటున్నారు. తెలివైనవారు ఎప్పుడూ మోసపోరు అంటే ఇది జ్ఞాని అయిన వారి గుర్తు. యోగి అయిన వారి గుర్తు ఏమిటంటే సదా స్వచ్ఛంగా, స్పష్టమైన బుద్ధి కలిగి ఉంటారు. స్వచ్ఛంగా కూడా ఉంటారు మరియు స్పష్టంగా కూడా ఉంటారు. తెలియదు, తెలియదు అనే మాట యోగిఆత్మలు మాట్లాడరు. వారి బుద్ధి సదా స్పష్టంగా ఉంటుంది. ధారణా స్వరూపానికి గుర్తు సదా స్వయం కూడా డబల్‌లైట్‌గా ఉంటారు. ఎంత బాధ్యత ఉన్నా కానీ ధారణాస్వరూపులైనవారు సదా డబల్‌లైట్‌గా ఉంటారు, మేళాలో అయినా, అలజడిలో అయినా డబల్‌లైట్‌గా ఉంటారు. మరియు సేవాధారికి గుర్తు - సదా నిమిత్తంగా మరియు నిర్మాణభావంతో ఉంటారు. కనుక ఈ గుర్తులన్నీ మీలో పరిశీలన చేసుకోవాలి. నాలుగు సబ్జక్టుల యొక్క ఈశ్వరీయవిద్యార్థులం అని అంటారు కదా కనుక ఆ గుర్తులు మీలో కనిపించాలి. క్రొత్తవారు ఏమి చేస్తారు? మీ నిశ్చయాన్ని మరింత పక్కా చేసుకోవాలి లేకపోతే రెండు, మూడు సంవత్సరాలు జ్ఞానంలో నడిచి మరలా పాత ప్రపంచంలోకి వెళ్ళిపోతారు. తిరిగి వెళ్ళిపోయినవారు మరలా ఆ ప్రపంచంలో కూడా ఉండలేరు, ఈ ప్రపంచంలో ఉండలేరు. అందువలన మీ పునాదిని చాలా గట్టిగా చేసుకోండి. సర్వశక్తివంతుడైన బాబా మా తోడుగా ఉన్నారు అనేది అనుభవం చేసుకోండి. ఈ ఒక్క విషయం అనుభవం చేసుకుంటే చాలు అన్నింటిలో పాస్ అయిపోతారు. ఎవరైనా ప్రధానమంత్రి, మంత్రిగా ఉంటే వారి వెనుక ఉన్నవారికి కూడా నషాగా ఉంటుంది. కానీ బాబా అయితే సర్వశక్తివంతుడు.

ఈ కల్పంలో మొదటిసారి వచ్చినవారు చేతులు ఎత్తండి. మొదటిసారి వచ్చిన వారు సదా సంతోషంగా ఉండాలి మరియు సదా సంపన్నంగా ఉండాలి. టీచర్స్ కూడా చాలా మంది వస్తున్నారు. ఒక సంవత్సరంలో ఎన్నిసార్లు అవకాశం లభిస్తుంది? ఒకేసారి లభిస్తుంది 12 నెలలను 13 నెలలు చేయలేం కదా! బాప్‌దాదాకి అయితే మనస్సులో ఒక కోరిక ఉంది - టీచర్స్ తాజాగా, శక్తిశాలిగా అవ్వాలి. ఏ సెంటర్‌కి ఎవరు వెళ్ళినా కానీ ఒక ఆత్మ కూడా బలహీనంగా కనిపించకూడదు అని. నిర్విఘ్న సేవాకేంద్రంగా ఉండాలి. దానికే మార్కులు లభిస్తాయి. ఈ జోన్‌లో వెయ్యి సెంటర్స్ ఉన్నాయి. వెయ్యి గీతాపాఠశాలలు ఉన్నాయి అని దానికి బాప్‌దాదా

Created by Universal Document Converter

సంతోషించటం లేదు. ఈ జోన్‌లో ఏ గొడవలు లేవు, ఎటువంటి ఫిర్యాదులు లేవు అని అంటే అప్పుడు సంతోషిస్తారు. ఎందుకంటే వాస్తవానికి టీచర్ శ్రమ చేస్తున్నారు మరియు గొడవలు కూడా జరుగుతున్నాయి, వాతావరణం అలజడిగా ఉంది అంటే అది సేవ అయ్యిందా? లేదా గొడవ అయ్యిందా? మీరు ఎందుకు వచ్చారు? బ్రహ్మాకుమారీ, కుమారులుగా ఎందుకు అయ్యారు? గొడవలు పెట్టుకోవడానికా? గొడవలు పెట్టుకోవాలంటే ప్రపంచంలో ఇంకా చాలా స్థానాలు ఉన్నాయి. కావాలంటే బాప్‌దాదా అక్కడి చిరునామా కూడా ఇస్తారు. కానీ బ్రహ్మాకుమారీ, కుమారులుగా అవ్వటం అంటే కలయిక యొక్క మేళా జరుపుకోవాలి కానీ గొడవలు పెట్టుకోకూడదు. ఇప్పుడు మీరు ఇక్కడికి ఏ లక్ష్యంతో వచ్చారు? గొడవల కోసం వచ్చారా? కలయిక జరుపుకోవటం కోసం వస్తే బావుంటుంది కదా! ఎప్పుడైనా కానీ ఏ విద్యార్థి అయినా, టీచర్ అయినా, అవ్వటానికి అందరు విద్యార్థులే కనుక ఎప్పుడు కూడా గొడవ పెట్టకండి. గొడవ పెట్టడం అంటే ఏమి చెప్పను! బాప్‌దాదాకి అయితే అది చెప్పటం కూడా ఇష్టమనిపించటంలేదు. టీచర్ అయినా, మధువనం వారైనా, మధువనం యొక్క ఉపసేవాకేంద్రం వారైనా, గీతాపాఠశాలలవారైనా లేదా మీ జోన్‌లలో ఉపసేవాకేంద్రాలలో వారైనా లేదా కేంద్రాలలో వారైనా బ్రాహ్మణులుగా పిలవబడే వారందరు గొడవలు పెట్టుకుని బ్రాహ్మణుల పేరు పాడు చేయవద్దు, గొడవలు పెట్టుకుంటే క్షత్రియులుగా పిలుచుకోండి. బ్రాహ్మణులు అంటే విజయీ, గొడవలు పెట్టుకుంటే క్షత్రియులు, బ్రాహ్మణులు కాదు.

ఈరోజు ఏ పాఠం పక్కా చేసుకుంటారు? ఏ సంకల్పం చేస్తారు? ప్రతి ఒక్కరు మనసా, వాచా, కర్మణా, సంబంధ సంపర్కాలలో గొడవల నుండి ముక్తులు అవ్వండి. గొడవలు పెట్టుకోకూడదు. ప్రతి రోజు పరిశీలించుకోండి, ఈ వ్యర్థ సంకల్పాలు కూడా గొడవే. ఇది ఇతరులతో జరిగే గొడవ కాదు మీ మనస్సులో జరిగే గొడవ. అయితే అందరు ఏమి సంకల్పం చేస్తారు? ఎలా అవుతారు? చెప్పండి. గొడవల నుండి ముక్తులు అవుతాము అని చెప్పండి. ఎందుకంటే డైమండ్ జూబ్లీ వస్తుంది కదా డైమండ్ జూబ్లీలో గొడవలు పెట్టుకునే వజ్రం కావాలి? మీరు ఇష్టపడతారా? లేదా చాలా అందమైన వజ్రాల మధ్య రెండు, నాలుగు గొడవ గల (కల్తీ) వజ్రాలు ఉంటే ఇష్టపడతారా? ఇష్టపడరు. కానీ దీనికి చాలా సహజవిధి ఉంది, శ్రమ చేయవలసిన అవసరం లేదు. గొడవల నుండి ముక్తి అయ్యే విధి అన్నింటి కంటే సహజం, అదేమిటంటే మొదట స్వయాన్ని గొడవలు నుండి ముక్తులు చేస్కోండి. ఇతరుల వెనుక పడకండి. ఈ విద్యార్థి ఇలా ఉన్నారు, ఈ సహయోగి ఇలా ఉన్నారు, ఈ పరిస్థితి ఇలా ఉంది అని వాటిని చూడకండి. మిమ్మల్ని మీరు గొడవల నుండి ముక్తులు చేస్కోండి. గొడవలు ఉన్నచోట నుండి మీ మనస్సుని, బుద్ధిని వేరు చేస్కోండి. ఈ గొడవ పూర్తి అయిపోతే చాలా మంచిగా అయిపోతుంది, మా సేవ మరియు స్థితి కూడా మంచిగా అయిపోతాయి అని ఆలోచిస్తున్నారు. కానీ గొడవ అనేది పర్వతంతో సమానం. పర్వతానికి తలకొట్టుకుంటే పర్వతం కదులుతుందా? స్వయం వేరు అవ్వండి లేదా ఎగిరేకళతో గొడవ అనే పర్వతం పై నుండి వెళ్ళిపోండి అప్పుడు పర్వతం కూడా మీకు ఒకసారిగా సహజం అనిపిస్తుంది. నేను తయారవ్వాలి అని అనుకోవాలి. నేను గొడవల నుండి ముక్తి అవ్వాలి అని. అమృతవేళ నుండి స్వయంలో సంకల్పం చేస్కోండి. ఇది గొడవల ప్రపంచం కనుక గొడవలే వస్తాయి. కానీ మీ సేవాకేంద్రమే మీకు ప్రపంచం. మీ ప్రపంచమే అది అయినప్పుడు అక్కడికే

Created by Universal Document Converter

వస్తాయి కదా! పేపర్ ఇవ్వడానికి లండన్, అమెరికా వెళ్తారా? సెంటర్‌లోనే ఇస్తారు కదా! కనుక గొడవలు రాకూడదు అని అనుకోకండి. గొడవల నుండి విముక్తులు అవ్వాలి అని అనుకోండి. అవ్వగలరా? లేదా సెంటర్‌కి, మీ ఇంటికి వెళ్ళిన తర్వాత ఈ గొడవని నేను ఏమి చేయ్యలేను అని అంటారా అలా అనరు కదా! పాత ప్రపంచంతో, పాత ప్రపంచం యొక్క ప్రాప్తులతో ఇప్పుడు మీ మనస్సుని బుద్ధిని వేరు చేసుకోండి అని బాబా చెప్పారు. అయితే పాత ప్రపంచంతో లంగర్ తీసేసారా లేక వేసి ఉందా? బంధించబడి లేరు కదా? దీని గురించి ఒక కథ చెప్తారు కదా, అజ్ఞానంగా ఉండటం కూడా అంధకారంతో సమానం. స్థూలమైన చీకటి లేకపోయినా అజ్ఞానం అనే చీకటిలో ఉన్నట్లే. అలాగే మీరు కూడా చీకటిలో ఉండిపోకూడదు. బాగా పరిశీలించుకోండి. ఇలా గొడవల నుండి ముక్తులుగా అవ్వటంలో మొదటి నెంబర్‌లోకి ఏ కేంద్రం లేదా మధువనం వస్తుందో చూస్తాను.

మధువనం వారు కూడా తయారవ్వాలి. ఇప్పుడు వచ్చిన గ్రూప్ ఒకటే తయారవ్వటం కాదు. మధువనం వారందరు క్రింద కూర్చున్నారు కదా! (ఓంశాంతి భవనం నిండిపోయిన కారణంగా మధువనం వారు పాండవభవనంలో కూర్చుని మురళి వింటున్నారు) ఇక్కడ కూర్చున్నా క్రింద కూర్చున్నా కానీ బాప్‌దాదా ఎదురుగానే ఉన్నారు. మీరు టి.వి. ఎదురుగా ఉన్నారు, బాప్‌దాదా మీ ఎదురుగా ఉన్నారు. మధువనం వారైనా దేశ, విదేశాల వారైనా అందరు దీనిలో మొదటి నెంబర్ అవ్వండి. అప్పుడు డైమండ్ జూబ్లీని చాలా వైభవంగా జరుపుకోండి. అందరు ముక్తులు అయిపోతారా అని బాప్‌దాదాకి కొంచెం కొంచెం అనిపిస్తుంది. కానీ బాప్‌దాదా యొక్క ఈ సంకల్పం సరియైనది కాదు కదా! బాబాకి పిల్లలపై నిశ్చయం ఉంటుంది కదా! కానీ కొంచెం కొంచెం అనిపిస్తుంది. మరి ఏం చేస్తారు? ఇక మిగిలి ఉన్నది ఎంత సమయం? ఒక నెల ఉంది. జనవరి నుండి డైమండ్ జూబ్లీ ప్రారంభమవుతుంది. డైమండ్ జూబ్లీ మధ్యలో చేస్తారా లేక ప్రారంభంలో చేస్తారా ఏం చేస్తారు చెప్పండి? సలహా చెప్పండి? డైమండ్ జూబ్లీ ప్రారంభంలో ముక్తులైపోతారా లేదా సమాప్తిలో ముక్తులౌతారా? మాకు కొంచెం సమయం కావాలి, ఇంతలో ఎలా జరిగిపోతుంది, 63 జన్మల సంస్కారం కదా ఒక నెలలో సమాప్తం అవ్వటం కష్టం అని భావించేవారు చేతులెత్తండి? సమయం కావాలా? 2 నెలలు కావాలా లేదా 6 నెలలు కావాలా? కొంచెం సమయం కావాలనేవారు చేతులెత్తండి. చేతులెత్తిన వారందరూ నిల్చోండి. సత్యమే కదా! వీరికి ఫోటో తీయండి, వీరికి సమయం ఇస్తాను. భయపడకండి. చేతులెత్తిన వాళ్ళందరు చీటిలో మీ సెంటర్ పేరు, మీ పేరు వ్రాసి శాంతామణిదాదీకి ఇవ్వండి. ఏమి పర్వాలేదు. మీరు సత్యం చెప్పారు కనుక తొందరగా ముక్తులైపోతారు. ఇంతమంది ముక్తులుగా అయిపోతే మిగిలిన కొద్దిమంది మీ తోక పట్టుకుని అయినా ముక్తులు అయిపోతారు.

**నలువైపుల ఉన్నటువంటి సదా శ్రేష్ట భాగ్యవాన్ ఆత్మలకు, భాగ్యవిధాతను తమ సొంతం చేసుకునే శ్రేష్టాత్మలకు, సదా బాప్‌దాదా యొక్క శ్రీమతం వినగానే వెంటనే చేసే సుపుత్రులకు, సదా సేవలో అంచంచలంగా ఉండేవారికి, గొడవల నుండి ముక్తులుగా మరియు పరమాత్మ మిలనం యొక్క మేళా జరుపుకునే పిల్లలందరికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# వ్యర్థ మాటలు, అలజడి చేసే మాటల నుండి స్వయాన్ని ముక్తులు చేసుకుని మాటలను పొదుపు చేయండి ... 13-12-95

ఈరోజు బాప్‌దాదా మీ అందరితో పాటు నలువైపుల ఉన్న ఆత్మలని కూడా చూస్తున్నారు. ఆకార రూపంలో నలువైపుల ఉన్న పిల్లలందరు కూడా బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. రెండు సభలు ఉన్నాయి. సాకారి మరియు ఆకారి రెండూ పెద్ద సభలే. ఈ రెండు సభల యొక్క పిల్లలని చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. ఎందుకంటే బాప్‌దాదా ప్రతి ఒక్కరిని రెండు రూపాలలో చూస్తున్నారు. 1.ప్రతి ఒక్క బిడ్డ మనుష్యాత్మలందరికి పూర్వీకులు, మొత్తం వృక్షానికి పునాది అని.ఎందుకంటే వేర్ల నుండియే వృక్షమంతా వస్తుంది. 2. పెద్ద వారిని కూడా పూర్వీకులు అని అంటారు. సృష్టి ఆదిలో మీకే పాత్ర ఉంటుంది అంటే అందరికంటే పెద్దవారు అందువలనే సర్వాత్మలకి పూర్వీకులు. దానితో పాటు ఉన్నతోన్నతమైన బాబా యొక్క మొదటి రచన బ్రాహ్మణాత్మలైన మీరే. భగవంతుడు ఎలా అయితే ఉన్నతుడో అలాగే అందరికీ పెద్దవారు పూర్వీకులు మీరే. ఇంత మంది పూర్వీకులైన పిల్లలని చూసి బాబా హర్షిస్తున్నారు. మేము పూర్వీకులము అని మీరు కూడా సంతోషిస్తున్నారా? ఆ నిశ్చయం మరియు నషాలో ఉంటున్నారా? అయితే ఈ రోజు బాప్‌దాదా పూర్వీకుల యొక్క సభ చూస్తున్నారు.

బాబా పిల్లలైన మీరందరూ కూడా మాయ నుంచి రక్షించబడ్డారు. పిల్లలుగా అవ్వడం అంటేనే బాబా వారిగా అవ్వటం. మాయ నుండి రక్షించబడి బాబా పిల్లలుగా అయ్యారు. మీరందరు మాయ నుండి రక్షించబడ్డారు కదా! లేక ఒక్కొక్కసారి మాయా చక్రంలోకి వచ్చేస్తున్నారా? చక్రవ్యూహం అనేది ఉంటుంది కదా, దాని నుండి చాలా యుక్తిగా బయటపడాలి. అలాగే మిమ్మల్ని కూడా బంధించే మాయ యొక్క చక్రవ్యూహం ఏదీ లేదు కదా! లేదా ఏమైనా చక్రాలు ఉన్నాయా? వాటి నుండి రక్షింపబడ్డారా? (రక్షించబడ్డాం) ఇక్కడ అవును అంటున్నారు. మరలా అక్కడికి వెళ్ళి కాదు అని అనకూడదు.ఒకసారి చక్రం నుంచి బయట పడే మార్గం లేదా విధి వచ్చిందంటే ఇక మరలా దానిలో చిక్కుకునే విషయమే ఉండదు. మాయని మంచిగా తెలుసుకున్నారు కదా! లేదా ఒక్కొక్కసారి అజ్ఞానులుగా అయిపోతున్నారా? ఇది మాయ అని మాకు తెలియనే తెలియదు అంటున్నారు. ఎందుకంటే ఈరోజుల్లో ఒక ఫ్యాషన్ ఉంది, రకరకాల ముఖాలు పెట్టుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే మారిపోతూ ఉంటారు. అలాగే మాయ దగ్గర కూడా మనల్ని చిక్కింపచేసుకోవటానికి చాలా ముఖాలు ఉన్నాయి.దాని దగ్గర మంచి దుకాణం ఉంది. ఏ సమయంలో ఏ రూపం ధారణ చేయాలంటే ఆ రూపం ధారణ చేస్తుంది. తెలిసో లేక తెలియకో చిక్కుకున్నారు అంటే బయటపడటానికి మరలా చాలా సమయం పడుతుంది.సంగమయుగంలో ఒక్క సెకను వ్యర్ధంగా వెళ్ళింది అంటే ఒక్క సెకను కాదు, ఒక సంవత్సరం పోగొట్టుకున్నట్లే. సంగమయుగం ఎంత చిన్నదో ఆలోచించండి. ఇప్పుడు డైమండ్ జూబ్లీ జరుపుకుంటున్నారు మరియు ఈ కొంచెం సమయంలో ఎలా తయారవ్వాలి అంటే అలా, ఏది జమ చేసుకోవాలంటే అది ఇప్పుడే జమ చేసుకోగలరు. బాప్‌దాదా చూస్తున్నారు, తయారయ్యే సమయం ఎంత చిన్నది. మరియు మొత్తం కల్పానికి సరిపడనంతగా తయారవుతున్నారు. ఎక్కడ 5000 వేల సంవత్సరాలు ఎక్కడ 60 సంవత్సరాలు ఇక ముందు ఎంత సమయం ఉన్నా వేల సంఖ్యలో అయితే ఉండదు కదా!

Created by Universal Document Converter

ఈ కొంచెం సమయంలో రాజ్యాధికారిగా అవ్వాలన్నా, ఉన్నత కుటుంబంలోకి రావాలన్నా ఏమి చేయాల్సి ఉంటుంది? సంఖ్య పరంగా చూస్తే సత్యయుగంలో సింహాసనం అనేది అందరికి లభించదు కదా. మొదటి లక్ష్మీ,నారాయణులు సింహాసనంపై కూర్చుంటారు కానీ లక్ష్మీనారాయణుల యొక్క ఉన్నత కుటుంబంలో జన్మ తీసుకున్న వారికి కూడా వారి సమానమైన గౌరవం, స్నేహం లభిస్తాయి కనుక మొదటి రాజధాని యొక్క ఉన్నత కుటుంబంలోకి వచ్చేవారు కూడా మొదటి నెంబరే. పెద్ద సింహాసనంపై కూర్చోపోయిన కానీ నెంబర్‌వన్ ప్రాలబ్ధమే లభిస్తుంది. లేకపోతే త్రేతాయుగం వరకు కూడా మీ అందరికి సింహాసనం లభించదు కానీ అందరికి విశ్వ రాజ్యాధికారి అవ్వాలనే లక్ష్యం ఉంది కదా లేదా అక్కడ కూడా ఒక దేశానికి రాజుగా అవుతారా? అందువలన మొదటి నెంబర్ ఉన్నత కుటుంబంలోకి రావటం కూడా శ్రేష్టపురుషార్ధమే. కొందరికి సింహాసనం లభిస్తుంది, మరికొందరికి ఉన్నత కుటుంబం లభిస్తుంది. దీనికి కూడా ఒక గుహ్య రహస్యం ఉంది.

ఎవరైతే సంగమయుగంలో సదా మరియు స్వతహాగా బాబా యొక్క హృదయ సింహాసనాధికారిగా ఉంటారో, అప్పుడప్పుడు కాదు, ఆది నుండి అంతిమం వరకు కలలో కానీ, సంకల్పంలో కానీ అపవిత్రతని తాకకుండా సదా పవిత్రత యొక్క వ్రతంలో ఉంటారో ఆ శ్రేష్టాత్మలే సింహాసనాధికారిగా అవుతారు. ఎవరైతే నాలుగు సబ్జక్టులలో మంచి మార్కులు తీసుకుంటారో, ఆది నుండి అంతిమం వరకు మంచి నెంబర్‌లో పాస్ అవుతారో అటువంటి వారినే పాస్‌విత్ ఆనర్ అంటారు. మధ్యమధ్యలో మార్కులు తక్కువ అయిపోయి మరలా మేకప్ చేసుకునే వారు కాదు ఆది నుండి నాలుగు సబ్జక్టులలో బాబా మనస్సుకి ఇష్టమైన వారే సింహాసనం పొందగలరు. దానితో పాటు బ్రాహ్మణ పరివారంలో సర్వులకి ప్రియంగా, సర్వులకి సహయోగిగా ఉండాలి, బ్రాహ్మణ పరివారం ప్రతి ఒక్కరు మనస్సుతో గౌరవించాలి అటువంటి గౌరవనీయులే సింహానాధికారిగా కాగలరు. ఒకవేళ ఈ అన్ని విషయాలలో ఏ ఒక విషయంలో లోటు ఉన్నా వారు నెంబర్‌వారీగా ఉన్నత కుటుంబంలోకి వెళ్తారు. వారు ఆదిలో అయినా రావచ్చు, ఎనిమిదవ జన్మలోనైనా రావచ్చు లేదా త్రేతాయుగములోనైనా వస్తారు. సింహాసనాధికారిగా అవ్వాలంటే ఈ అన్ని విషయాలు పరిశీలించుకోండి. సేవలో 100 మార్కులు జమ అయ్యి ధారణాలో 25 శాతమే జమ అయితే ఏమౌతుంది? వారు అధికారి అవుతారా! కొంతమంది పిల్లలు అన్ని సబ్జక్టులలో ముందుకు వెళ్తున్నారు కానీ ప్రత్యక్ష ధారణలో ఎటువంటి సమయమో ఆవిధంగా స్వయాన్ని మలుచుకోవాలి అటువంటి వారే సత్యమైన బంగారం. అక్కడక్కడ మాయ పిల్లలకంటే తెలివైనదిగా అయిపోతుంది. అది వెంటనే సమయానుసారంగా స్వరూపాన్ని ధారణ చేసేస్తుంది. కానీ పిల్లలు ఎలా ఉన్నారు? బాబా దగ్గరికి అందరి విషయాలు చేరుకుంటాయి కదా! ఒకరు సత్యం, ఇంకొకరు అసత్యం అనుకోండి లేదా రెండు వైపులా ఏదోక లోపం ఉంటుంది కానీ మిమ్మల్ని మీరు పూర్తిగా సత్యంగా భావిస్తున్నారు, ఇతరులను పూర్తిగా అసత్యమైన వారిగా భావిస్తున్నారు, అంటే మీరు సత్యం వారు అసత్యం అయినా కానీ ఎటువంటి సమయమో, ఎటువంటి వాయుమండలమో చూసుకుని ఆవిధంగా స్వయాన్ని ఇముడ్చుకోవలసి ఉంటుంది, తొలగించుకోవలసి ఉంటుంది, కొన్ని ప్రక్కకు పెట్టవలసి ఉంటుంది కానీ పిల్లలు ఏమంటున్నారంటే ప్రతి విషయంలో ప్రతిసారి మేమే చనిపోయి ఉండాలా అంటున్నారు. చనిపోవటానికి మేము, మజా జరుపుకోవడానికి వారా అని అంటున్నారు. కానీ సదా చనిపోయే ఉండాలి, ఇలా చనిపోవటం చాలా కష్టం. మరజీవాగా

Created by Universal Document Converter

అయిపోయారు,ఇదైతే సహజమే. బ్రహ్మాకుమారీ, కుమారులుగా అయిపోయారంటే మరజీవగా అయ్యినట్లేగా! ఇలా చనిపోవటం అయితే చాలా సహజం అయిపోయింది. చనిపోయారు, బ్రహ్మాకుమారీగా అయితే అయిపోయారు కానీ ఇలా మాటిమాటికి చనిపోవటం అనేది చాలా కష్టం. కష్టమే కదా! చిన్నవారు అంటున్నారు మేమే ఎక్కువగా చనిపోవలసి వస్తుంది అని మరియు పెద్దవారు అంటున్నారు మేము కూడా చాలా వినవలసివస్తుంది అని. చిన్నవారు సహించవలసి వస్తుంది, పెద్దవారు వినవలసి వస్తుంది అయితే ఎవరు చనిపోయినట్లు? ఎవరు చనిపోయారు? ఒకరు చనిపోయారా? ఇద్దరు చనిపోయారా? ఇద్దరూ చనిపోతే ఆ విషయం కూడా సమాప్తి అయిపోతుంది, ఆట కూడా సమాప్తి అయిపోతుంది. చనిపోవటం వస్తుందా లేదా కష్టం అనిపిస్తుందా? కొంచెం శ్వాస ఆడుతుందా! కష్టంగా శ్వాస పోతుందా! కష్టం అవుతుందా? మేమే చనిపోవాలా, మేమే మరాలా, మారవలసిన బాధ్యత మాదేనా? అని అంటున్నారు. బాధ్యత అయితే ఇతరులకు కూడా ఉంది కదా అంటున్నారు. నేను ఇంత చనిపోతాను, నువ్వు ఇంత చనిపో అని సగం సగం పంచుకోండి. బాప్‌దాదాకి అయితే ఆ సమయంలో చాలా దయ వస్తుంది, కానీ ఇలా చనిపోవడం చనిపోవడమే కాదు. ఇలా చనిపోవడం అంటే సదాకాలికంగా జీవించడం. చనిపోకుండా స్వర్గం లభించదు అని బయటవారు అంటారు కదా! అక్కడ చనిపోతే స్వర్గం లభించదు కానీ ఇలా చనిపోతే స్వర్గం యొక్క అధికారం తప్పకుండా లభిస్తుంది. అందువలన ఇలా చనిపోవటం అంటే స్వర్గం యొక్క అధికారిగా అవ్వటం. చనిపోవలసి వస్తుంది, చనిపోవలసి వస్తుంది, సహించవలసి వస్తుంది అని భయపడిపోతునన్నారు. అందువలనే చిన్న విషయం కూడా పెద్దదిగా అయిపోతుంది. దొంగలు లేరు కానీ దొంగలు వస్తారేమో అనే భయం మీలో ఉందనుకోండి ఏమౌతుంది? ఆ భయంతో గుండె వేగంగా కొట్టుకుంటుంది, లేకపోతే బి.పి. పెరిగిపోతుంది. భయంతో అలా జరుగుతుంది కదా! అలాగే ఇక్కడ కూడా భయపడిపోతున్నారు. చనిపోవటం అనేది పెద్ద విషయం ఏమీ కాదు కానీ భయం అనేది ఆ విషయాన్ని పెద్దదిగా చేసేస్తుంది, మరలా మాకు ఏమౌతుందో తెలియటంలేదు అని అంటారు. మరజీవగా అవ్వటంలో భయపడలేదు, ధైర్యంగా, చాలా సంతోషంగా అయ్యారు కదా! అలాగే సంతోషంగా పరివర్తన అవ్వాలి. చనిపోవటం అనే మాటే లేదు మీరే చనిపోవాలి, చనిపోవాలి అనుకుంటున్నారు. అందువలనే భయపడిపోతున్నారు. వాస్తవానికి ఇది చనిపోవటం కాదు, ధారణా అనే సబ్జక్టులో నెంబర్ తీసుకోవటం. సహించటంలో భయపడకండి ఎందుకు భయపడుతున్నారు? అసత్య విషయాలలో మేము ఎందుకు సహించాలి అని అనుకుంటున్నారు. కానీ సహించండి అనే ఆజ్ఞ ఎవరు ఇచ్చారు? అసత్యం మాట్లాడేవారు ఇచ్చారా? కొంతమంది పిల్లలు సహిస్తున్నారు కానీ కష్టంగా సహించటంలో మరియు ప్రేమగా సహించటంలో తేడా ఉంటుంది. ఆ విషయం కారణంగా సహించటం లేదు కానీ బాబా ఆజ్ఞ-సహనశీలంగా అవ్వండి అని అంటే బాబా ఆజ్ఞ పాటిస్తున్నారు, అయితే పరమాత్మ ఆజ్ఞని పాటించటం అనేది సంతోషకరమైన విషయం కానీ కష్టమైన విషయం కాదు కదా? కొన్నిసార్లు సహిస్తున్నారు కూడా కానీ కొంచెం కల్తీ అయిపోతుంది. ప్రేమ ఉంటుంది మరియు శ్రమ కూడా ఉంటుంది. ఎలాగైనా సహిస్తున్నారు కదా, అటువంటప్పుడు సంతోషంగా ఎందుకు సహించకూడదు? శ్రమతో ఎందుకు సహిస్తున్నారు! ఆ వ్యక్తి ఎదురుగా వచ్చినప్పుడు సహించటంలో శ్రమ అనిపిస్తుంది, కానీ ఎదురుగా వచ్చినప్పుడు బాబా ఆజ్ఞని

Created by Universal Document Converter

పాటిస్తున్నాను అని అనుకుంటే ప్రేమగా అనిపిస్తుంది. శ్రమ అనిపించదు. కనుక చనిపోవల్సివస్తుంది అని ఆలోచించకండి. ఈరోజుల్లో ఇది సర్వసాధారణం అయిపోయింది, చనిపోవలసి వస్తుంది, చనిపోవల్సి వస్తుంది,ఇలా ఎంతవరకు చనిపోయి ఉండాలి? అంతిమం వరకా లేక రెండు సంవత్సరాలా? ఒక సంవత్సరమా? ఆరు నెలలా? ఎంత వరకు చనిపోయి ఉండాలో అంత వరకు మంచిగా చనిపోయి ఉంటాము .... కానీ ఎంత వరకు చనిపోయి ఉండాలి? అంటున్నారు. కానీ ఇది చనిపోవటం కాదు, అధికారం పొందటం అయితే ఏం చేస్తారు? చనిపోతారా? చనిపోవటం అనే మాటని సమాప్తి చేయండి. చనిపోతున్నాం అని అనుకుంటున్నారు అందువలన భయం అనిపిస్తుంది. కొంతమంది వారి మృత్యువు విషయం వదిలేయండి కానీ ఇతరుల మృత్యువు చూసి భయపడిపోతారు. అందువలన ఈ మాటని పరివర్తన చేయండి. ఇటువంటి మాటలు మాట్లాడకండి. శుద్ధమైన భాష మాట్లాడండి. బ్రాహ్మణుల డిక్షనరీలో ఈ మాట లేనేలేదు. అసలు ఎవరు మొదలుపెట్టారో తెలియదు. ప్రారంభం అయితే మీలోనే ఎవరో ఒకరు చేస్తారు. మీరు అంటే ఎదురుగా కూర్చున్నవారనే కాదు. బ్రాహ్మణులే ప్రారంభించారు అని అర్ధం. బాప్‌దాదా ఉదాహరణకి ఈ ఒక్క మాట చెప్పారు, కానీ రోజంతటిలో ఇటువంటి వ్యర్ధ మాటలు లేదా వేళాకోళం యొక్క మాటలు చాలా మాట్లాడుతున్నారు, మంచి మాటలు మాట్లాడరు, మరలా నా భావం అది కాదు, వేళాకోళంగా అన్నాను అంతే అంటారు. ఇటువంటి వేళాకోళం చేసుకోండి అని మీ బ్రాహ్మణ జీవితం యొక్క నియమాలలో ఉందా? ఎక్కడా వ్రాసిలేదు కదా? వేళాకోళం చేసుకోవచ్చు అని ఎక్కడైనా చదివారా? వేళాకోళం చేసుకోండి కానీ జ్ఞానయుక్తంగా, యోగయుక్తంగా ఉండాలి. కానీ వ్యర్ధంగా వేళాకోళం చేసుకోవటం మీరు వేళాకోళం అనుకుంటున్నారు, కానీ దాని వలన ఇతరుల స్థితి అలజడి అవుతుంది, అలాంటిది వేళాకోళం అవుతుందా లేదా దు:ఖం ఇవ్వటం అవుతుందా?

ఈరోజు బాప్‌దాదా చూస్తున్నారు 1. అందరికంటే పూర్వీకులు మరియు 2.అందరికంటే ఉన్నతోన్నతమైన పూజ్య ఆత్మలు మీరే. మొత్తం కల్పంలో మీకు జరిగినట్లు ఎవరికి పూజ జరుగదు అంటే పూర్వీకులు మరియు పూజ్యులు కూడా. పూజ్యులే కానీ నెంబర్‌వారిగా ఉన్నారు. బ్రాహ్మణులుగా అయినవారందరికీ తప్పక పూజ జరుగుతుంది కానీ కొందరికి విధిపూర్వకంగా జరుగుతుంది, కొందరికి పని అయిపోవడానికి పూజ చేస్తారు. ఇక్కడ కూడా బ్రాహ్మణులు యోగంలో కూర్చుంటారు, పని అయిపోయింది అనుకుంటారు, కొంచెం నిద్రపోతారు, కొంచెం యోగం చేస్తారు. కొంచెం వ్యర్ధం ఆలోచిస్తారు, కొంచెం శుభం ఆలోచిస్తారు అంటే ఇది పని అయ్యి పోవడానికి చేసేదే కదా! అలాగే అక్కడ కూడా హారతికర్పూరం వెలిగిస్తారు,పని అయిపోయిందను కుంటారు అలాగే ధారణలో కూడా చాలా మంది పని అయిపోవటమే చూసుకుంటారు. ఏదైనా పరిస్థితి వస్తే ఇప్పటికి ఇలా చేసేయండి, తర్వాత చూద్దాం అంటారు అటువంటి వారి పూజ కూడా పనైపోవడానికే చేస్తారు. కొన్ని లక్షల సాలిగ్రామాలు తయారుచేస్తారు. కానీ ఏం చేస్తారు? విధిపూర్వక పూజ జరుగుతుందా? పనైపోవడానికే చేస్తారు కదా! పైపుతో స్నానం చేయించేస్తారు, తిలకం కూడా కటోరి నింపేసుకుని చిమ్మేస్తారు. అంటే అది ఏమయ్యింది? పనైపోవడానికి చేసినట్లే కదా! పూజ్యులుగా అయితే అందరు అవుతారు. కానీ ఎటువంటి పూజ్యులుగా అవుతారు అనే దానిలో నెంబర్ ఉంటుంది. కొందరికి ప్రతీ కర్మకి పూజ జరుగుతుంది. పళ్ళు శుభ్రం చేసేటప్పుడు

Created by Universal Document Converter

కూడా దర్శనం ఉంటుంది. మధురలో అయితే పళ్ళు శుభ్రం చేయడం కూడా చూపిస్తారు. ఏదో పనైపోవడానికి చేసే వారిగా అవ్వకూడదు అలా అయితే పూజ కూడా అదేవిధంగా జరుగుతుంది.

టీచర్స్ ఏమనుకుంటున్నారు? ముందు కూర్చుంటున్నారు కనుక ముందు నెంబర్ తీసుకోవాలి కదా! తక్కువగా ఉండిపోకూడదు. మేము పూర్వీకులం కూడా మరియు పూజ్యులం కూడా అనే నషా ఉంచుకోండి. ఎంత పెద్దవారిగా ఉంటే అంత పెద్ద బాధ్యత ఉంటుంది. పెద్దవారిగా అవ్వటం అంటే కేవలం సంతోషపడే విషయం కాదు. పేరు ఉన్నతమైనది కనుక పని కూడా ఉన్నతంగా ఉండాలి. టీచర్స్ అందరు సంతోషమేనా? లేక ఇప్పటికి మనస్సులో ఏమైనా కోరికలు ఉన్నాయా? ఏదైనా కోరిక ఉంటే అది మంచిగా అవ్వనివ్వదు కనుక కోరికైనా పూర్తి చేసుకోండి లేదా మంచిగా అయిన అవ్వండి. రెండూ మీ చేతులలోనే ఉన్నాయి. ఈ కోరిక అనేది నీడతో సమానం మీరు ఎండలో వెళ్తున్నప్పుడు మీ నీడ మీ ముందు ఉంటుంది, దానిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే దొరుకుతుందా? మీరు మరలా వెనక్కి తిరిగి వచ్చినా ఆ నీడ ఎక్కడికి వెళ్ళిపోతుంది? మీ వెనుకే వస్తూ ఉంటుంది. అలాగే కోరిక అనేది కూడా తనవైపు ఆకర్షించుకుని ఏడిపిస్తూ ఉంటుంది, ఆ కోరికని మీరు వదిలేసినా అదే మీ వెంటే వస్తుంది. అడుగుతూ ఉండేవారు ఎప్పుడు సంపన్నంగా కాలేరు. ఏమీ అడగటం లేదు అనుకుంటున్నారు కానీ రాయల్ కోరికలు చాలా ఉన్నాయి. రాయల్ కోరిక అంటే ఏమిటో తెలుసు కదా? అల్పకాలికంగా కొంచెం పేరు కావాలి, గౌరవం కావాలి, నా పేరు కూడా విశేషాత్మలలో లెక్కించబడాలి, నా పేరు కూడా పెద్ద అన్నయ్యలలో, అక్కయ్యలలో లెక్కించబడాలి, చివరికి మాకు కూడా అవకాశం కావాలి, ఇవన్నీ రాయల్ కోరికలు. ఇలా ఎంత వరకు అడుగుతూ ఉంటారో అంతవరకు సంతోషం యొక్క ఖజానాతో సంపన్నంగా కాలేరు. ఇటువంటి కోరికల వెనుక లేదా హద్దులోని కోరికల వెనుక పరిగెత్తడం అంటే అది మృగతృష్ణతో సమానం, వీటి నుండి సదా రక్షణగా ఉండండి. చిన్నవారిగా ఉండటం ఏమీ చెడు విషయం కాదు. చిన్నవారు భగవంతునితో సమానం. ఎందుకంటే బాప్‌దాదా హృదయంలో మీ నెంబర్ ముందు ఉంటుంది. అల్పకాలిక కోరికల్ని అనుభవం చేసుకుని చూసే ఉంటారు. అవి ఏడిపిస్తాయా? నవ్విస్తాయా? ఏడిపిస్తాయి కదా! రావణుని ఆజ్ఞ ఏడిపించండి అని కానీ మీరు బాబా వారు కదా! బాబా నవ్వించేవారా లేదా ఏడిపించేవారా?

ఈరోజు బాప్‌దాదా విశేషంగా దీనిపై ధ్యాస ఇప్పిస్తున్నారు, వ్యర్థ మాటలను సమాప్తి చేయండి, అవి మీకు మంచిగా అనిపిస్తున్నాయి కానీ ఇతరులకు మంచిగా అనిపించటం లేదు కనుక సదాకాలికంగా అటువంటి మాటలను సమాప్తి చేయండి. ఒకవేళ బాప్‌దాదా రోజంతటిలో పిల్లల యొక్క మాటలను నోట్ చేస్తే చాలా ఫైల్ తయారవుతుంది. ఈ అపశబ్దాలు, వ్యర్థశబ్దాలు గట్టిగా మాట్లాడం..... గట్టిగా మాట్లాడటం కూడా ఇతరులని అలజడి చేయడం. నా మాటే పెద్దది అని అనకండి. మాయాజీత్‌గా అవ్వగల్గుతున్నప్పుడు మాటలపై విజయం పొందలేరా? ఇతరులని అలజడి చేసే మాటలు, వ్యర్థ మాటలు మాట్లాడకండి. ఆ విషయం ఉండేది రెండు మాటలలో కానీ ఆ విషయాన్ని అరగంట వరకు మాట్లాడుతూనే ఉంటారు. ఇలా పెద్దగా మాట్లాడతారు, నాలుగు మాటలలో పనైపోయే విషయాన్ని పన్నెండు, పదిహేను మాటలలో మాట్లాడకండి. మీ యొక్క సూక్తి ఏమిటంటే తక్కువ మాట్లాడండి, నెమ్మదిగా మాట్లాడండి అని.

Created by Universal Document Converter

మేము మాట్లాడాలనుకోవడం లేదు కానీ మా గొంతే పెద్దది అని అనేవారు గొంతులో ఈ స్లోగన్ వేసేసుకోండి. దీని వలన ఏమౌతుంది? మీరు మీ గొడవలో గట్టిగా మాట్లాడుకుంటున్నారు కానీ వచ్చిపోయే వారందరూ వీరు గొంతు పెద్దది అని అనుకోరు, ఇక్కడ ఏమైనా పోట్లాట జరుగుతుందేమో అని అనుకుంటారు. ఇది కూడా డిస్‌సర్వీస్ అయ్యింది కదా! అందువలన ఈరోజు పాఠం చెప్తున్నారు, వ్యర్థ మాటలు లేదా ఎవరినైనా అలజడి చేసే మాటల నుండి స్వయాన్ని ముక్తులుగా చేసుకోండి వ్యర్థమాటల నుండి ముక్తులు అవ్వాలి. అప్పుడు అవ్యక్త ఫరిస్తాగా అవ్వటంలో అది ఎంత సహాయం చేస్తుందో చూడండి. మాటలు, మాటలు,మాటలు మాట్లాడుతూనే ఉంటారు. వాటిని బాప్‌దాదా క్యాసెట్‌లో నింపి వినిపిస్తే మీకు కూడా నవ్వు వస్తుంది. అయితే ఏ పాఠం పక్కా చేసుకున్నారు? మాటల్ని పొదుపు చేయండి, మీ మాట యొక్క విలువ ఉంచుకోండి. సత్యవచన మహారాజు అని మహాత్ములని అంటారు కదా! అలాగే మీ యొక్క మాట కూడా సదా సత్యవచనంగా అంటే ఏదోక ప్రాప్తిని ఇచ్చేవిధంగా ఉండాలి. నడుస్తూ, తిరుగుతూ ఎవరోకరిని వేళాకోళంగా అంటూ ఉంటారు – వీరు పిచ్చివారు, వీరు తెలివి తక్కువవారు... ఇలా ఇంకా చాలా ఉంటాయి. బాప్‌దాదా ఇప్పుడు మర్చిపోయారు కానీ ఇంకా వింటూ ఉంటారు. బ్రాహ్మణులైన మీ నోటినుండి అంటే సత్యవచన మహారాజులైన మీ నోటి నుండి అటువంటి మాటలు రావటం అంటే వారికి శాపం ఇచ్చినట్లు. ఎవరినీ శాపితులుగా చేయవద్దు, సుఖం ఇవ్వండి. యుక్తియుక్త మాటలు మాట్లాడండి, ఉపయోగపడే మాటలు మాట్లాడండి, వ్యర్థమాటలు మాట్లాడకండి. మాట్లాడటం ప్రారంభించినప్పుడు ఒక గంటలో మాటల్ని పరిశీలించుకోండి, ఎన్ని మాటలు వ్యర్థం అయ్యాయి, ఎన్ని సత్యవచనాలైనాయి?అని. మీకు మీ మాట యొక్క విలువ తెలియదు. అందువలన మాట యొక్క విలువని అర్థం చేసుకోండి.

అపశబ్దాలు మాట్లాడకండి, శుభమాటలు మాట్లాడండి. ఎందుకంటే ఇది చివరి నెల మరియు మొదటి నెలలో డైమండ్ జూబ్లీ ఉంటుంది. మొత్తం సంవత్సరమంతా డైమండ్‌గా అవుతారా లేదా 6 నెలలే అవుతారా! మొత్తం సంవత్సరం అంతా అవుతారు కదా! అందువలన బాప్‌దాదా డైమండ్ జూబ్లీకి ముందుగానే పిల్లలకు విశేష ధ్యాస ఇప్పిస్తున్నారు. బాప్‌దాదా నలువైపుల యొక్క దృశ్యం చూస్తూనే ఉంటారు. రోజంతా చూస్తూ ఉండరు. సెకనులో అన్నీ చూడగలరు. అయితే పాఠం పక్కాయేనా! ముక్తులు అవ్వాలి కదా? లేదా కొంచెం కొంచెం యుక్తులుగా కొంచెం కొంచెం ముక్తులుగా అవుతారా? ప్రతీ ఒక్కరు స్వయాన్ని చూసుకోండి. బాబా వాణీలో చెప్పినా కానీ మాట్లాడేస్తున్నారు అని ఇతరులని చూడకండి. నేను బాబా శ్రీమతాన్ని ఎంత పాటించాను? అని స్వయాన్ని చూసుకోండి. వారు అది చేస్తున్నారు... అని ఇప్పుడు ఒకరికి ఒకరు చూసుకుంటున్నారు మరి అధికారం లభించే సమయంలో వారు తక్కువ పదవి పొందితే ఆ సమయంలో మీరు కూడా వారి వెంట వెళ్తారా? ఆ సమయంలో వారిని చూస్తారా? అప్పుడు చూడరు కదా మరి ఇప్పుడెందుకు చూస్తున్నారు?

మంచిది, అందరు ముక్తులుగా అవుతారు కదా? ఎవరైతే ముక్తులుగా అవ్వటం కష్టం అంటారో వారు చేతులెత్తండి! ఇంతకుముందు చీటీ వ్రాసి ఇమ్మని చెప్పాను కదా అయితే బాప్‌దాదా దగ్గరకి ఫలితం అయితే వచ్చింది, ఇప్పుడు వారు వెళ్ళిపోయారు కానీ బాప్‌దాదా అయితే ఆ పిల్లలకు శుభాకాంక్షలతో పాటు ధైర్యం కూడా ఇస్తున్నారు. కొంతమంది 6 నెలలు కావాలి,

Created by Universal Document Converter

కొంతమంది 2 నెలలు కావాలి అని వ్రాసారు ఎంత కావాలి అని వ్రాసారో అంత లభిస్తుంది ఎందుకంటే సత్యం చెప్పారు కదా!

మంచిది, ఇప్పుడు ఒక నెలలో కూడా సగం సమయం అయిపోయింది, ఇక కొద్ది రోజులు మిగిలి ఉన్నాయి కనుక తప్పకుండా ముక్తులుగా అవ్వాలి. తక్కువలో తక్కువ మొదటి లేదా రెండవ నెంబర్ యొక్క ఉన్నత కుటుంబంలోకి అయితే రండి. మంచిది. ఈ కల్పంలో మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి! వచ్చినవారందరు మేము తీవ్రపురుషార్ధిగా అయ్యి మా జీవితంలో మరియు సేవలో డైమండ్‌జూబ్లీ జరుపుకుంటాము అనే ధైర్యం ఉందా? మేము బాబాకి చేసి చూపిస్తాము అనేవారు చేతులెత్తండి! మొదటగా క్రొత్తగా వచ్చినవారు డైమండ్ జూబ్లీ చివరిలో చేస్తాము అనే వారు చేతులెత్తండి! సిగ్గుపడకండి. చేతులెత్తటంలో కొద్దిగా సంకోచిస్తున్నారు కానీ బాప్‌దాదా అటువంటి వారికి కూడా చెప్తున్నారు, ధైర్యంతో చేయలేరా? ధైర్యం పెట్టుకోండి. ధైర్యం ఉంటే కొద్ది సమయంలో కూడా ముందుకు వెళ్ళిపోవచ్చు. కనుక అవుతామా, లేదా అని బలహీనంగా అవ్వకండి.

**నలువైపుల ఉన్న** పూర్వీకులైన ఆత్మలకి, సదా ఈ నిశ్చయం మరియు నషాలో ఉండే శ్రేష్టాత్మలకు, సదా బాబా యొక్క శ్రీమతానుసారంగా ప్రతి కర్మ చేసే కర్మయోగి ఆత్మలకు, సదా ధృడసంకల్పం ద్వారా బాబా యొక్క అడుగులో అడుగు వేసి తండ్రిని అనుసరించే వారికి చాలా చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే. డబల్‌విదేశీ పిల్లలకి డబల్ నమస్తే.

## సర్వప్రాప్తి సంపన్న జీవితం యొక్క విశేషత – అప్రసన్నత నుండి ముక్తులుగా మరియు ప్రసన్నతాయుక్తులుగా ఉండాలి ... 22-12-95

ఈరోజు ప్రేమ సాగరుడైన బాప్‌దాదా తన ప్రేమ స్వరూప ఆత్మలని చూస్తున్నారు. ప్రతి ఒక్కరి హృదయంలో పరమాత్మ ప్రేమ నిండి ఉంది. ఈ పరమాత్మ ప్రేమ ఒకే జన్మలో లభిస్తుంది. 83 జన్మలు దేవాత్మల ద్వారా లేదా సాధారణాత్మల ద్వారా లభిస్తాయి. ఆలోచించండి, జ్ఞాపకం చేసుకోండి, మొత్తం కల్పం తిరగండి. స్వదర్శనచక్రధారులే కదా! ఒక్క సెకనులో మొత్తం కల్పం తిరిగి వచ్చారా? 83 జన్మలలో పరమాత్మ ప్రేమ ఎప్పుడైనా లభించిందా? లభించలేదు కదా! ఈ సంగమయుగం యొక్క ఒక జన్మలోనే పరమాత్మ ప్రేమ లభిస్తుంది. ఆత్మల ప్రేమలో మరియు పరమాత్మ ప్రేమలో ఎంత తేడా ఉంది! తేడా అయితే తెలుసుకున్నారు కదా! సాధారణాత్మల ప్రేమ ఎక్కడికి తీసుకువెళ్ళింది? దాని ద్వారా ఏమి లభించిందో అనుభవమే కదా! మరియు పరమాత్మ ప్రేమ ఎక్కడికి తీసుకువస్తుంది? మీ మధుర ఇంటికి లేదా మధుర రాజధానిలోకి తీసుకువెళ్తుంది. ఆత్మల యొక్క ప్రేమ రాజ్యభాగ్యాన్ని పోగొడుతుంది మరియు పరమాత్మ ప్రేమ రాజ్యభాగ్యాన్ని ఇప్పిస్తుంది. అది కూడా ఈ జన్మలోనే. కేవలం భవిష్యత్తు యొక్క ఆధారంగా నడవటంలేదు. స్వయంగా పరమాత్మ యొక్క ప్రాప్తి ఇప్పుడే లభిస్తుంది. వర్తమానం ముందు భవిష్యత్తు ఏమీ గొప్ప కాదు. స్వర్గంలో ఏమి ఉంటాయి? ఏమి ఉండవు? అనేది మీరు పాట

Created by Universal Document Converter

కొంతమంది 2 నెలలు కావాలి అని వ్రాసారు ఎంత కావాలి అని వ్రాసారో అంత లభిస్తుంది ఎందుకంటే సత్యం చెప్పారు కదా!

మంచిది, ఇప్పుడు ఒక నెలలో కూడా సగం సమయం అయిపోయింది, ఇక కొద్ది రోజులు మిగిలి ఉన్నాయి కనుక తప్పకుండా ముక్తులుగా అవ్వాలి. తక్కువలో తక్కువ మొదటి లేదా రెండవ నెంబర్ యొక్క ఉన్నత కుటుంబంలోకి అయితే రండి. మంచిది. ఈ కల్పంలో మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి! వచ్చినవారందరు మేము తీవ్రపురుషార్థిగా అయ్యి మా జీవితంలో మరియు సేవలో డైమండ్‌జూబ్లీ జరుపుకుంటాము అనే ధైర్యం ఉందా? మేము బాబాకి చేసి చూపిస్తాము అనేవారు చేతులెత్తండి! మొదటగా క్రొత్తగా వచ్చినవారు డైమండ్ జూబ్లీ చివరిలో చేస్తాము అనే వారు చేతులెత్తండి! సిగ్గుపడకండి. చేతులెత్తటంలో కొద్దిగా సంకోచిస్తున్నారు కానీ బాప్‌దాదా అటువంటి వారికి కూడా చెప్తున్నారు, ధైర్యంతో చేయలేరా? ధైర్యం పెట్టుకోండి. ధైర్యం ఉంటే కొద్ది సమయంలో కూడా ముందుకు వెళ్ళిపోవచ్చు. కనుక అవుతామా, లేదా అని బలహీనంగా అవ్వకండి.

**నలువైపుల ఉన్న పూర్వీకులైన ఆత్మలకి, సదా ఈ నిశ్చయం మరియు నషాలో ఉండే శ్రేష్టాత్మలకు, సదా బాబా యొక్క శ్రీమతానుసారంగా ప్రతి కర్మ చేసే కర్మయోగి ఆత్మలకు, సదా ధృడసంకల్పం ద్వారా బాబా యొక్క అడుగులో అడుగు వేసి తండ్రిని అనుసరించే వారికి చాలా చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే. డబల్‌విదేశీ పిల్లలకి డబల్ నమస్తే.**

## సర్వప్రాప్తి సంపన్న జీవితం యొక్క విశేషత - అప్రసన్నత నుండి ముక్తులుగా మరియు ప్రసన్నతాయుక్తులుగా ఉండాలి ... 22-12-95

ఈరోజు ప్రేమ సాగరుడైన బాప్‌దాదా తన ప్రేమ స్వరూప ఆత్మలని చూస్తున్నారు. ప్రతి ఒక్కరి హృదయంలో పరమాత్మ ప్రేమ నిండి ఉంది. ఈ పరమాత్మ ప్రేమ ఒకే జన్మలో లభిస్తుంది. 83 జన్మలు దేవాత్మల ద్వారా లేదా సాధారణాత్మల ద్వారా లభిస్తాయి. ఆలోచించండి, జ్ఞాపకం చేసుకోండి, మొత్తం కల్పం తిరగండి. స్వదర్శనచక్రధారులే కదా! ఒక్క సెకనులో మొత్తం కల్పం తిరిగి వచ్చారా? 83 జన్మలలో పరమాత్మ ప్రేమ ఎప్పుడైనా లభించిందా? లభించలేదు కదా! ఈ సంగమయుగం యొక్క ఒక జన్మలోనే పరమాత్మ ప్రేమ లభిస్తుంది. ఆత్మల ప్రేమలో మరియు పరమాత్మ ప్రేమలో ఎంత తేడా ఉంది! తేడా అయితే తెలుసుకున్నారు కదా! సాధారణాత్మల ప్రేమ ఎక్కడికి తీసుకువెళ్ళింది? దాని ద్వారా ఏమి లభించిందో అనుభవమే కదా! మరియు పరమాత్మ ప్రేమ ఎక్కడికి తీసుకువస్తుంది? మీ మధుర ఇంటికి లేదా మధుర రాజధానిలోకి తీసుకువెళ్తుంది. ఆత్మల యొక్క ప్రేమ రాజ్యభాగ్యాన్ని పోగొడుతుంది మరియు పరమాత్మ ప్రేమ రాజ్యభాగ్యాన్ని ఇప్పిస్తుంది. అది కూడా ఈ జన్మలోనే. కేవలం భవిష్యత్తు యొక్క ఆధారంగా నడవటంలేదు. స్వయంగా పరమాత్మ యొక్క ప్రాప్తి ఇప్పుడే లభిస్తుంది. వర్తమానం ముందు భవిష్యత్తు ఏమీ గొప్ప కాదు. స్వర్గంలో ఏమి ఉంటాయి? ఏమి ఉండవు? అనేది మీరు పాట

Created by Universal Document Converter

పొడతారు కదా! మరియు ఇప్పటి పాట ఏమిటి? పొందవలసింది అంతా పొందాను.... లేదా పొందాలా? పొందారు కదా! పాండవులు పొందారా! గోపికలైతే మహిమ ఉండనే ఉంది. ఈ సమయం యొక్క మహిమ ఏమిటంటే బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు ఏదీ లేదు. దేవతల ఖజనాలో కాదు, బ్రాహ్మణుల ఖజానాలోనే అప్రాప్తి వస్తువు ఏదీ లేదు. ఇప్పుడు బ్రాహ్మణులే కదా! అయితే అప్రాప్తి వస్తువు ఏదీ లేదు అని అనుభవం చేసుకుంటున్నారు కదా! మరియు ఈ ప్రాప్తులు కూడా అవినాశి, అల్పకాలికమైనవి కాదు. సర్వప్రాప్తులు ఉన్నవారి జీవితం యొక్క విశేషత ఏమిటి? అన్ని ప్రాప్తులు ఉన్నాయి, ఏ ప్రాప్తిలోటులేదు అయితే వారి నడవడిక, ముఖంలో ఏమి కనిపిస్తుంది? సదా ప్రసన్నత కనిపిస్తుంది. ఏమైపోయినా కానీ సర్వప్రాప్తి స్వరూప ఆత్మ తన ప్రసన్నతను వదలదు. ఎప్పుడైనా అప్రసన్నత అనుభవం అవుతుంటే పరిశీలించుకోండి, అప్రాప్తి అనుభవం అవుతుందా? సర్వప్రాప్తులు అనుభవం అవుతున్నాయా? అని.

ఈరోజు బాప్‌దాదా చాలా సేవాకేంద్రాలను మరియు ఉపసేవాకేంద్రాలను చూసారు. విదేశాలలో కాదు, భారతదేశంలో ఉన్న సేవాకేంద్రాలను చూసారు. సేవాకేంద్రంలో విశేషంగా సేవాధారులు ఉన్నారు. ఈరోజు బాబా అంతా తిరుగుతూ సేవాకేంద్రాలను, సేవాదారులను చూసారు. చిన్న, పెద్ద అన్ని స్థానాలలో పరిశీలించారు, సేవాధారులు తనువుతో, మనస్సుతో, ధనంతో మరియు సేవ యొక్క సంబంధ సంపర్కంతో ఎంత ప్రసన్నంగా ఉన్నారు?అని ఎందుకంటే ఈ విషయాలే విశేషమైనవి కదా! అయితే ఏమి చూసారు? తనువు అయితే అందరిది పాతదే. యువకులైనా, పెద్దవారైనా, అక్కడక్కడ చిన్నవారు పెద్దవారికంటే బలహీనంగా ఉన్నారు. ఎంత పెద్ద రోగం అయినా నేను బలహీనుడిని, నేను రోగిని అనే ఈ రోగం యొక్క భావన రోగాన్ని పెంచుతుంది.ఎందుకంటే తనువు యొక్క ప్రభావం మనస్సుపై పడినట్లయితే డబల్‌రోగిగా అయిపోయినట్లు. తనువు మరియు మనస్సు రెండూ రోగిగా అయిపోతే మాటిమాటికి ఆత్మాభిమానిగా అవ్వడానికి బదులు రోగాభిమానిగా అయిపోతారు. అయితే ఏంచూసారు? ఎక్కువ మంది ఏ రోగమైనా లేదా కర్మలఖాతా అయినా అది పూర్తి చేసుకుంటున్నారు కానీ 50% డబల్‌రోగిగా ఉన్నారు మరియు 50% సింగిల్‌రోగిగా ఉన్నారు. అసలు ఏమి అవ్వాలి? ఎప్పుడు కూడా నేను రోగిని, నేను రోగిని.... అని మనస్సులో రోగం యొక్క సంకల్పాలు రాకూడదు. కానీ జరిగేది ఏమిటి? నేను రోగిని...అనే పాఠం పక్కా అయిపోతుంది. ఒక్కొక్కసారి నిజానికి రోగం ఏమి ఉండదు కానీ మనస్సులో సంతోషం లేని కారణంగా నాకు నడుంనొప్పిగా ఉంది అని సాకు చెప్తారు. ఎందుకంటే ఎక్కువమందికి కాళ్ళు నొప్పులు లేదా నడుంనొప్పి ఎక్కువగా ఉంటుంది. ఒకోసారి నిజంగా నొప్పి ఉండదు కానీ నాకు నడుంనొప్పిగా ఉంది అంటారు. దానిని ఎలా పరిశీలిస్తారు?నడుంనొప్పి ఉందా? లేదా? అని పరిశీలించే థర్మామీటర్ వైద్యులు దగ్గర ఏమైనా ఉందా? ఎక్స్‌రే తీయించాలంటే చాలా ఖర్చు అయిపోతుంది. తనువు గురించి ఏమి చూసారో చెప్పారు. కొంతమంది సేవాధారులు ఇలా కనిపించారు. మీరందరు కూడా సేవాధారులే. ఇది టీచర్స్ విషయం అని అనుకోకండి. ప్రవృత్తిలో ఉండే మీరు కూడా సేవాధారులే కదా! ఒకోసారి మీ ఇంటికి కూడా వచ్చి చూస్తారు. ఎలా నిద్రపోతున్నారు, ఎలా మేల్కొంటున్నారు అన్నీ చూస్తారు. రెండు పడకలు ఉన్నాయా లేదా ఒకే పడక ఉందా అనేది కూడా చూస్తారు. ఇది ఈరోజు తిరిగిన చక్రం యొక్క సమాచారం.

Created by Universal Document Converter

ఈనాటి లెక్కల్లో మందులు వేసుకోవటం ఏమీ గొప్ప విషయం కాదు. ఎందుకంటే వర్తమాన సమయంలో కలియుగం యొక్క శక్తిశాలి ఫలాలు ఈ మందులే. మందులలో కూడా చాలా రంగులు ఉంటాయి కదా! ఈ మందులు కలియుగ అంతిమం యొక్క ఫలాలు, ప్రేమగా తినండి, కష్టంగా మందులు వేసుకుంటున్నారు. అందువలన రోగం జ్ఞాపకం వస్తుంది. శరీరాన్ని నడిపించడానికి ఒక శక్తి నింపుకుంటున్నాను అనే స్మృతిలో మందు వేసుకుంటే ఆ మందు రోగాన్ని జ్ఞాపకం చేయదు. సంతోషాన్ని ఇస్తుంది, ఆ మందుతో రెండు, మూడు రోజులలో సరి అయిపోతుంది. ఈరోజుల్లో చాలా క్రొత్త ఫ్యాషన్, కలియుగంలో అన్నింటికంటే పెద్ద ఆవిష్కరణ – ఈ మందులే. అన్నింటికీ వేర్వేరు పద్ధతులు వచ్చేసాయి, ఈరోజు ఒక క్రొత్తపద్ధతి కనిపెడుతున్నారు, రేపు ఇంకొక క్రొత్త పద్ధతి కనిపెడుతున్నారు ఇవి కలియుగీ సీజన్ యొక్క శక్తిశాలి ఫలాలు, అందువలన భయపడకండి. కానీ మందును రోగం యొక్క అభిమానంతో వేసుకోకండి. తనువుకి రోగం వస్తూనే ఉంటుంది, ఇదేమీ క్రొత్త విషయం కాదు. అందువలన రోగంతో ఎప్పుడూ భయపడకండి. రోగం వచ్చింది దానికి కొన్ని ఫలాలు పెట్టండి వీడ్కోలు ఇచ్చేయండి. ఇది తనువు యొక్క ఫలితం. ఇంకా ఏమి చూసారు?

మనస్సు గురించి ఏమి చూశారు? ఒక శుభవార్త ఏమిటంటే చాలామంది సేవాధారుల యొక్క మనస్సులో బాబా ప్రేమ మరియు సేవ యొక్క ఉల్లాసం రెండూ ఉన్నాయి. మిగిలిన 25 శాతం కొందరు కష్టంగా నడుస్తున్నారు ఆ విషయం వదిలేయండి. కానీ చాలామంది మనస్సులో ఈ రెండు విషయాలు చూసారు. మరియు ఇది కూడా చూసారు, బాబాతో ప్రేమ ఉన్న కారణంగా స్మృతిలో శక్తిశాలిగా కూర్చోవాలి, నడవాలి, సేవ చేయాలి అని ధ్యాస చాలా పెడుతున్నారు. కానీ ఏమి ఆట ఆడుతున్నారు? స్మృతి యొక్క సీట్‌పై మంచిగా స్థితులు అవ్వాలి అని అనుకుంటున్నారు కానీ కొంచెం సమయం స్థితులవుతున్నారు మరలా కదలటం, జరగటం ప్రారంభం అయిపోతుంది. చిన్న పిల్లలని ఎక్కువ సేపు సీట్‌పై కూర్చోబెడితే కదిలిపోతారు కదా! అలాగే మనస్సు కూడా అదుపులో, ఆజ్ఞలో లేకపోతే కొంచెం సమయం మంచిగా కూర్చుంటుంది, మంచిగా నడుస్తుంది, సేవ కూడా చేస్తుంది, కానీ ఒక్కొక్కసారి సెట్ అవుతుంది, ఒక్కొక్కసారి అప్‌సెట్ అయిపోతుంది. కారణం ఏమిటి? సెట్ అవ్వాలి అనుకుంటున్నారు కానీ అప్‌సెట్ అయిపోతుంది. దీనికి కారణం ఏమిటి? ఏకాగ్రతాశక్తి, ధృఢతాశక్తి యొక్క లోపం. ప్లాన్ చాలా మంచిగా ఆలోచిస్తున్నారు, ఇలా కూర్చుందాం, ఇలా అనుభవం చేసుకుందాం, ఇలా సేవ చేద్దాం, ఇలా నడుద్దాం అని అనుకుంటున్నారు కానీ కర్మలో లేదా కూర్చోవటంలో ధృడతాశక్తి లోపంగా ఉంటుంది. ఇతర విషయాలలోకి మనస్సు, బుద్ధి భ్రమిస్తుంది. పనిలో బిజీగా లేకపోయినా ఈ వ్యర్థసంకల్పాలు అనేవి అన్నింటికంటే పెద్దపని. ఇవివాటి వైపు ఆకర్షించుకుంటాయి. స్థూలపని లేకపోయినా కానీ ధృఢతా శక్తి యొక్క లోపం కారణంగా మనస్సు మరియు బుద్ధి సీట్‌పై సెట్ అవ్వటానికి బదులు అలజడిలోకి వచ్చేస్తాయి.

బాప్‌దాదా మీ అందరికీ ఏదైతే పని ఇచ్చారో అది చూసారు. అందరి చీటిలు బాప్‌దాదా దగ్గరకు చేరుకున్నాయి. కొంతమంది పిల్లలు చాలా చతురులుగా ఉన్నారు. ఏమి చతురత చేస్తున్నారు? చీటి వ్రాస్తున్నారు, కానీ పేరు వ్రాయటం లేదు. బాబాకి తెలుసుకదా అనుకుంటున్నారు. బాబాకి తెలుసు కానీ ఒక పని ఇచ్చినప్పుడు దానిని పూర్తి చేయాలి కదా! ఏదైనా వ్రాయమని

Created by Universal Document Converter

టీచర్ చెప్పినప్పుడు ఇది వ్రాయటం నాకు వచ్చు అని మీకు తెలుసు కదా అని అంటే టీచర్ ఒప్పుకుంటారా? కొందరు అసలు పేరే వ్రాయటంలేదు. ఏ గ్రూప్‌కి ఏ పని ఇచ్చారో దానిలో చాలామంది డైమండ్ జూబ్లీకి చేసి చూపిస్తాము అనే సంతోషకరమైన విషయం వ్రాసారు. చాలా మంది వ్రాసారు. మీకు కూడా ఇదే సంకల్పం ఉంది కదా! జీవన్ముక్తులు అయిపోతారా? అన్నీ విషయాలనుండి ముక్తులు అయిపోతే ఏవిధంగా అవుతారు? జీవన్ముక్తులు అయిపోతారు కదా! విదేశీయులకైనా, భారతదేశీయులకైనా ధైర్యం ఉత్సాహ, ఉల్లాసాలు చాలా ఉన్నాయి. చాలా కొద్దిమంది మాకు కొంచెం సమయం పడుతుంది అని వ్రాశారు. వారికి పట్టనివ్వండి. కానీ మీరు జీవన్ముక్తులు అయిపోండి. చివరికి ఫలితంలో ఏమి చూసారంటే ఈ డైమండ్ జూబ్లీలో ఏదో ఒకటి చేసి చూపిస్తాము అనే ఉల్లాసం అందరికి ఉంది. కానీ బాప్‌దాదా చూసారు, ఎంతగా మిమ్మల్ని మీరు వజ్రంగా తయారుచేసుకోవాలని ఉత్సాహ,ఉల్లాసాలు ఉన్నాయో అంతగానే ఈ డైమండ్‌జూబ్లీ సంవత్సరంలో సేవ యొక్క ప్లాన్స్ కూడా చాలా తీవ్రంగా తయారుచేసారు. తీవ్రంగా తయారుచేసినందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ చాలా సేవ యొక్క బాధ్యత ఉందికదా అందువలన స్థితి కొంచెం తగ్గుతుంది అని అనకూడదు. దానిని బాప్‌దాదా కోరుకోవటంలేదు. స్వయాన్ని మరియు ఇతరులని అలజడి చేసే సేవ, సేవ కాదు. అది స్వార్ధం అవుతుంది. ఎంతో కొంత  స్వార్ధం ఉంటుంది, అందువలన స్థితి అలజడి అవుతుంది. మీ యొక్క లేదా ఇతరుల యొక్క స్వార్ధం పూర్తి అవ్వనప్పుడే సేవలో అలజడి వస్తుంది. అందువలన స్వార్ధానికి అతీతంగా మరియు సంబంధంలో సర్వులకి ప్రియంగా అయ్యే సేవ చేయండి, డైమండ్‌జూబ్లీలో వజ్రం అయ్యి వజ్రోత్సవం జరుపుకుంటామనే సంకల్పం చేసారు కదా, లక్ష్యం పెట్టుకున్నారు కదా అది అప్పుడే పూర్తి అవుతుంది కేవలం నగమే జ్ఞాపకం ఉంచుకోవటం కాదు. డైమండ్‌జూబ్లీ జరుపుకోవడానికే కదా అందువలన దానిలో బిజీగా అయిపోయాం అని అంటున్నారు కానీ బాప్‌దాదా యొక్క రెండు మాటలను జ్ఞాపకం ఉంచుకోండి. సగం కాదు. వజ్రంగా అయ్యి వజ్రోత్సవం జరుపుకోవాలి. కేవలం జరుపుకోవటమే కాదు, తయారయ్యి జరుపుకోవాలి. కేవలంపైపై అర్ధం తీసుకోకూడదు, జరిపేసుకున్నాం అని అనుకోవటం కాదు. కానీ తయారయ్యి జరుపుకున్నారా? తయారయ్యి జరుపుకోవాలి ఇదే డైమండ్ జూబ్లీ యొక్క లక్ష్యం. కేవలం సగం లక్ష్యం పూర్తి చేయటం కాదు. తయారవ్వాలి మరియు జరుపుకోవాలి రెండూ చేయాలి. కేవలం తయారవ్వటం కాదు, కేవలం జరుపుకోవటం కాదు. రెండూ వెనువెంట ఉండాలి. మీ అందరికీ తెలుసుకదా – మీరు డైమండ్ జూబ్లీలో డైమండ్‌గా అయ్యే ప్లాన్ తయారుచేసుకుంటున్నారు అయితే మీ అందరికంటే ముందు మాయ కూడా తన ప్లాన్ తయారుచేసుకుంటుంది. అందువలన ఏమి చేయము? ధైర్యం తక్కువ అయిపోయింది, మాయ చాలా తీవ్రంగా ఉంది, మాయని నీ దగ్గర ఉంచుకో అని అనకండి. రాజ్యం మీరు చేస్తారు, మాయని బాబా సంభాళిస్తారు. రాజ్యం అయితే మీరే చేయాలి కదా! మాయాజీత్‌లే జగత్‌జీత్‌లు అవుతారు. మాయని జయించకుండా జగత్తుని ఏవిధంగా జయిస్తారు. అందువలన దయ ఉంచి నలువైపులా ధ్యాస పెట్టుకోండి. మంచిది.

యాత్ర యొక్క సగం ఫలితం చెప్పాను. మిగిలిన సగం తర్వాత చెప్తాను. కొన్ని సెంటర్స్ చాలా మంచిగా అలంకరించబడి ఉన్నాయి. కొన్ని సాధారణంగా ఉన్నాయి, కొన్ని రీవిగా ఉన్నాయి. కొన్ని మధ్యరకంగా ఉన్నాయి. ఎక్కువ మంది, సెంటర్ రాయల్‌గా అనిపించాలి. ఏదైనా

Created by Universal Document Converter

గొప్పవ్యక్తులు (వి.ఐ.పి) వస్తే మంచిగా అనిపించాలి అని అనుకుంటున్నారు. కానీ ఆది నుండీ ఇప్పటివరకూ బ్రాహ్మణులకి ఉన్న నియమం ఏమిటంటే పూర్తిగా సాధారణంగా ఉండకూడదు. పూర్తిగా రాయల్‌గా ఉండకూడదు. మధ్యస్తంగా ఉండాలి. బ్రహ్మాబాబా చాలా సాధారణంగా కనిపించేవారు మరియు ఉండేవారు కానీ ఇప్పుడు సాధనాలు ఉన్నాయి మరియు సాధనాలు ఇచ్చేవారు కూడా ఉన్నారు. అయినా కానీ ఏ కార్యం చేసినా మధ్యస్థంగా చేయాలి. వీరు ఏంచేశారో ఎవరికీ తెలియదు అని అనకూడదు మరియు వీరికి ఇప్పుడే రాజరికం వచ్చేసింది అని కూడా అనుకోకూడదు. ఈరోజు యొక్క పాఠం ఏమిటి? అన్నింటి నుండీ ముక్తులు అయిపోతారు కదా! అన్నింటి నుండీ ముక్తి అయ్యే ప్రతిజ్ఞ చేశారు కదా! పక్కాయేనా లేక ఇంటికి వెళ్ళిన తర్వాత కష్టం అంటారా? ఫక్కాగా ఉండాలి. డైమండ్‌జూబ్లీలో మాయకి మజా చేసి చూపించాలి. మాస్టర్ సర్వశక్తివంతులు, తక్కువైన వారు కాదు. మంచిది.

డబల్ విదేశీయులు కూడా చాలా మంది వచ్చారు. స్థాపనా కార్యంలో డబల్ విదేశీయులు డబల్ శోభ. ఎంత కష్టంతో, ఎంత యుక్తితో ఇక్కడికి వస్తున్నారో అది బాప్‌దాదాకి తెలుసు. సంలగ్నత తక్కువైతే రావటం కూడా కష్టమే. ఒక వైపు బాప్‌దాదా వింటున్నారు, ధనం విలువ పడిపోయింది అని కానీ రెండవ సంవత్సరం చూస్తే ఇంకా ఎక్కువ విదేశీయులు వచ్చారు. ఇది ధైర్యం అయ్యింది కదా! రష్యా గ్రూప్ వచ్చింది కదా! రష్యా వారు టికెట్ ఎక్కడి నుండి తెచ్చుకున్నారు? వీరి కథలు వినడానికి చాలా బావుంటాయి. ఇవన్నీ జరగవలసిందే. డాలర్ అయినా, పౌండ్ అయినా, ఏదైనా కాగితమే కదా! ఈ కాగితం ఎంతవరకు నడుస్తుంది. బంగారానికి విలువ ఉంది, వజ్రానికి విలువ ఉంది, కాగితానికి ఏమి ఉంటుంది? ధనం యొక్క విలువ పడిపోనున్నదే. కానీ మీ ధనం చాలా విలువైనది. ఆదిలో వార్తాపత్రికల్లో వేసారు కదా – ఓం మండలి ప్రపంచంలో అన్నింటికంటే ధనవంతమైనది అని. సంపాదించుకునే సాధనం ఏదీ లేదు,ఆ సమయంలో బ్రహ్మాబాబాతో పాటూ ఒకరిద్దరు సమర్పణ అయ్యారు అంతే వార్తాపత్రికల్లో ధనవంతమైనదిగా వేసేసారు. ఇప్పుడు కూడా నలువైపుల ఈ స్థూల అలజడి జరుగుతుంది, అప్పుడు మీరు పేపర్‌లో వేయించవలసిన పనిలేదు, ఆ పత్రికల వారే స్వయంగా వచ్చి పత్రికలలో వేస్తారు. బ్రహ్మాకుమారీలే ప్రపంచంలో అందరికంటే ధనవంతులు అని టీ.విల్లో కూడా చూపిస్తారు. ఎందుకంటే ఏది ఏమైపోయినా కానీ మీ ముఖం మెరుస్తూ ఉంటుంది. రోజులో తినడానికి రొట్టె దొరకకపోయినా కానీ మీ ముఖం మెరుస్తూ ఉంటుంది.నలువైపుల దు:ఖం ఉంటుంది, మరియు మీరు సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు. దీనినే పిల్లికి చెలగాటం, ఎలుకకి ప్రాణసంకటం అని అంటారు. అందువలన బాప్‌దాదా ఈ రోజు చెప్పారు సత్యమైన బ్రాహ్మణుల లేదా బ్రాహ్మణ జీవితంలో శ్రేష్ఠ జీవితం యొక్క లక్ష్యం పెట్టుకునే వారి విశేషత – ప్రసన్నత. ఎవరైనా నిందిస్తున్నా కానీ మీ ముఖంలో దు:ఖం యొక్క అల రాకూడదు. ప్రసన్నచిత్తంగా ఉండాలి. నిందించేవారే అలసిపోతారు.... అలా అవుతుందా? వారు ఒక గంట అన్నారు. నేను ఒక సెకనే అన్నాను అని అనకూడదు. ఒక్క సెకను అయినా కానీ మాట్లాడారు, ఆలోచించారు అంటే ముఖంలో అప్రసన్నత వచ్చేసింది, అంటే ఫెయిల్ అయిపోయారు. చాలా సహించారు, ఒక గంట సహించారు కానీ ఒక్క సెకనులో బుడగ నుండి గాలి వచ్చేసింది. ఇలా గాలి బుడగలా అవ్వకూడదు. ఇంకా మీకు ఏమి కావాలి? బాబా లభించారు అంటే అన్నీ లభించినట్లే. ఇదే పాట పాడుతారు కదా! అటువంటి

Created by Universal Document Converter

సమయంలో ఇటువంటి విషయాలు జ్ఞాపకం చేస్కోండి అప్పుడు ముఖంలో మార్పురాదు. అలాగని వారి ముందు గట్టిగా నవ్వుతూ ఉంటే వారు ఇంకా వేడెక్కిపోతారు. ప్రసన్నత అంటే ఆత్మిక చిరునవ్వు. బయటికి నవ్వటం కాదు. ఆత్మికమైన చిరునవ్వు ఉండాలి. ఈరోజు పాఠం ఏమిటి? సదా అప్రసన్నతాముక్తులుగా మరియు ప్రసన్నతాయుక్తులు అవ్వండి. రెండూ అవ్వాలి. అర్ధమైందా? మంచిది.

నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క ప్రేమ స్వరూప ఆత్మలకు, సదా స్వయాన్ని అప్రసన్నత నుండి విముక్తులు చేసుకునే తీవ్ర పురుషార్ధి ఆత్మలకు, సదా స్మృతి మరియు సేవ యొక్క సమానత ద్వారా సేవలో సఫలత పొందే భాగ్యవాన్ ఆత్మలకు, సదా బాబాని ప్రత్యక్షం చేయాలనే ఉత్సాహం ఉల్లాసాలతో ఉండే దేశ, విదేశాలలోని పిల్లలందరికి, బాబాకి తమ శుభవార్త వ్రాసేవారికి, తమ సేవ యొక్క ఉల్లాసం ఉంచుకునే వారికి, బాబాకి సదా స్నేహి మరియు సమీప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## వజ్రతుల్య సంవత్సరంలో ఫరిస్తాగా అయ్యి బాప్‌దాదా యొక్క ఛత్రఛాయ మరియు ప్రేమ యొక్క అనుభూతి చేస్కోండి ... 31-12-95

ఈరోజు విశ్వాన్ని సత్యమైన వజ్రంగా మెరిపింపచేసే, ప్రకృతిని కూడా వజ్రం సమానంగా మెరిపింపచేసే, విశ్వంలోని ఆత్మలలో తనకి డైరెక్ట్ పిల్లలైన వారిని వజ్రంగా తయారు చేసే మరియు క్రొత్త సంవత్సరంతో పాటూ క్రొత్త యుగం మరియు క్రొత్త విశ్వాన్ని స్థాపన చేసే బాబా వజ్రంగా తయారయ్యే పిల్లలను చూస్తున్నారు. సాకార స్వరూపంలో కూడా బాప్‌దాదా ఎదురుగా ఎన్ని వజ్రాలు మెరుస్తున్నాయి మరియు విశ్వం యొక్క మూలమూలల్లో నలువైపుల మెరుస్తున్న వజ్రాలను చూస్తున్నారు. అందరి మస్తకంలో మెరిసే వజ్రం అయిన ఆత్మ ఎంత మంచిగా అనిపిస్తుంది! ఎదురుగా మెరుస్తున్న ఆత్మ వజ్రం మరియు ఇంత సంఘటిత రూపంలో నలువైపుల వజ్రాలే చూడటంలో దృశ్యం ఎంత బాగా అనిపిస్తుంది! ఇది ఎవరి యొక్క సంఘటన? వజ్రాల సంఘటన కదా! నెంబర్‌వారీ అయినా కానీ అందరు మెరుస్తున్నారు. మెరిసే వజ్రాల సభ బాబా ఎదురుగా ఉంది. మీరు కూడా ఏమి చూస్తున్నారు. వజ్రాన్నే చూస్తున్నారు కదా లేక శరీరం చూస్తున్నారా? 63 జన్మలు శరీరాన్నే చూసారు కానీ ఇప్పుడు శరీరంలో మెరుస్తున్న వజ్రం కనిపిస్తుందా? లేక దాగి ఉంది కనుక ఒక్కొక్కసారి కనిపించి ఒక్కొక్కసారి కనిపించటం లేదా?

వజ్రోత్సవం కదా అయితే ఏం చేస్తారు? ఏమి అలంకరిస్తారు? ఈరోజుల్లో రకరకాలైన లైట్లతో చాలా అలంకరిస్తున్నారు. మీరు కూడా చెట్టుకి (క్రిస్‌మస్) అక్కడక్కడ లైట్స్ పెడతారు కదా! వారైతే ఒకరోజే ఉత్సవం జరుపుకుంటారు లేదా ఒక రోజుకే జూబ్లీ జరుపుకుంటారు లేదా ఒక రోజుకే క్రిస్‌మస్ జరుపుకుంటారు లేదా ఏ ఉత్సవం అయినా జరుపుకుంటారు. కానీ మీరు

Created by Universal Document Converter

సమయంలో ఇటువంటి విషయాలు జ్ఞాపకం చేసుకోండి అప్పుడు ముఖంలో మార్పురాదు. అలాగని వారి ముందు గట్టిగా నవ్వుతూ ఉంటే వారు ఇంకా వేడెక్కిపోతారు. ప్రసన్నత అంటే ఆత్మిక చిరునవ్వు. బయటికి నవ్వటం కాదు. ఆత్మికమైన చిరునవ్వు ఉండాలి. ఈరోజు పాఠం ఏమిటి? సదా అప్రసన్నతాముక్తులుగా మరియు ప్రసన్నతాయుక్తులు అవ్వండి. రెండూ అవ్వాలి. అర్ధమైందా? మంచిది.

నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క ప్రేమ స్వరూప ఆత్మలకు, సదా స్వయాన్ని అప్రసన్నత నుండి విముక్తులు చేసుకునే తీవ్ర పురుషార్థి ఆత్మలకు, సదా స్మృతి మరియు సేవ యొక్క సమానత ద్వారా సేవలో సఫలత పొందే భాగ్యవాన్ ఆత్మలకు, సదా బాబాని ప్రత్యక్షం చేయాలనే ఉత్సాహం ఉల్లాసాలతో ఉండే దేశ, విదేశాలలోని పిల్లలందరికి, బాబాకి తమ శుభవార్త వ్రాసేవారికి, తమ సేవ యొక్క ఉల్లాసం ఉంచుకునే వారికి, బాబాకి సదా స్నేహి మరియు సమీప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## వజ్రతుల్య సంవత్సరంలో ఫరిస్తాగా అయ్యి బాప్‌దాదా యొక్క ఛత్రఛాయ మరియు ప్రేమ యొక్క అనుభూతి చేసుకోండి ... 31-12-95

ఈరోజు విశ్వాన్ని సత్యమైన వజ్రంగా మెరిపింపచేసే, ప్రకృతిని కూడా వజ్రం సమానంగా మెరిపింపచేసే, విశ్వంలోని ఆత్మలలో తనకి డైరెక్ట్ పిల్లలైన వారిని వజ్రంగా తయారు చేసే మరియు క్రొత్త సంవత్సరంతో పాటూ క్రొత్త యుగం మరియు క్రొత్త విశ్వాన్ని స్థాపన చేసే బాబా వజ్రంగా తయారయ్యే పిల్లలను చూస్తున్నారు. సాకార స్వరూపంలో కూడా బాప్‌దాదా ఎదురుగా ఎన్ని వజ్రాలు మెరుస్తున్నాయి మరియు విశ్వం యొక్క మూలమూలల్లో నలువైపుల మెరుస్తున్న వజ్రాలను చూస్తున్నారు. అందరి మస్తకంలో మెరిసే వజ్రం అయిన ఆత్మ ఎంత మంచిగా అనిపిస్తుంది! ఎదురుగా మెరుస్తున్న ఆత్మ వజ్రం మరియు ఇంత సంఘటిత రూపంలో నలువైపుల వజ్రాలే చూడటంలో దృశ్యం ఎంత బాగా అనిపిస్తుంది! ఇది ఎవరి యొక్క సంఘటన? వజ్రాల సంఘటన కదా! నెంబర్‌వారీ అయినా కానీ అందరు మెరుస్తున్నారు. మెరిసే వజ్రాల సభ బాబా ఎదురుగా ఉంది. మీరు కూడా ఏమి చూస్తున్నారు. వజ్రాన్నే చూస్తున్నారు కదా లేక శరీరం చూస్తున్నారా? 63 జన్మలు శరీరాన్నే చూసారు కానీ ఇప్పుడు శరీరంలో మెరుస్తున్న వజ్రం కనిపిస్తుందా? లేక దాగి ఉంది కనుక ఒక్కొక్కసారి కనిపించి ఒక్కొక్కసారి కనిపించటం లేదా?

వజ్రోత్సవం కదా అయితే ఏం చేస్తారు? ఏమి అలంకరిస్తారు? ఈరోజుల్లో రకరకాలైన లైట్లతో చాలా అలంకరిస్తున్నారు. మీరు కూడా చెట్టుకి (క్రిస్‌మస్) అక్కడక్కడ లైట్స్ పెడతారు కదా! వారైతే ఒకరోజే ఉత్సవం జరుపుకుంటారు లేదా ఒక రోజుకే జూబ్లీ జరుపుకుంటారు లేదా ఒక రోజుకే క్రిస్‌మస్ జరుపుకుంటారు లేదా ఏ ఉత్సవం అయినా జరుపుకుంటారు. కానీ మీరు

Created by Universal Document Converter

ఏమి జరుపుకుంటున్నారు? వజ్రతుల్య సంవత్సరం అంటున్నారా లేదా వజ్రతుల్య రోజు అంటున్నారా? అయితే వజ్రతుల్య సంవత్సరాన్ని పక్కాగా జరుపుకుంటున్నారా? వజ్రతుల్య సంవత్సరం జరుపుకుంటున్నాం అనే ధృడ సంకల్పం మీ అందరిలో ఉన్నందుకు మీ నోట్లో గులాబ్‌జామ్. జరుపుకోవటం అంటే తయారవ్వటం. మొత్తం సంవత్సరం అంతా వజ్రంగా అవుతారా లేదా కొంచెం కొంచెం మచ్చ ఉంచుకుంటారా? బాప్‌దాదా పిల్లల యొక్క ఉత్సాహ, ఉల్లాసాలను చూసి కోటానుకోట్ల డబల్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈరోజు డబల్ కదా! 1. క్రొత్త సంవత్సరం 2. వజ్రోత్సవం. రెండింటి సంఘటన. వజ్రతుల్య సంవత్సరంలో బాప్‌దాదా ఇదే విశేషత చూడాలనుకుంటున్నారు, ప్రతి బిడ్డని ఎప్పుడు చూసినా, ఎవరు చూసినా మెరిసే వజ్రంగా కనిపించాలి. మట్టిలో ఉండే వజ్రంగా కాదు, మెరిసే వజ్రంలా కనిపించాలి. మొత్తం సంవత్సరానికి ఇలా వజ్రంగా అయిపోయారా? ఎందుకంటే వజ్రంగా అవుతాము మరియు వజ్రాన్నే చూస్తాము అనే సంకల్పం అయితే ఇప్పుడే చేయాలి కదా! ఎదుటి ఆత్మ నల్లని బొగ్గు అయినా అనగా ఎంత తమోగుణి ఆత్మ అయినా కానీ మీరు ఏం చూస్తారు? మీరు ఆ బొగ్గుని చూస్తారా లేదా వజ్రాన్ని చూస్తారా? వజ్రాన్నే చూస్తారు కదా! మంచిది. మీ దృష్టి పడటం ద్వారా వారి నలుపుదనం కూడా తక్కువ అయిపోతూ ఉంటుంది. డైమండ్ జూబ్లీలో ఇదే సేవ చేయాలి కదా? అమృతవేళ నుండి రాత్రి వరకు ఎంతమంది సంబంధ సంపర్కాలలోకి వచ్చినా వజ్రంగా అయ్యి వజ్రాన్నే చూడాలి. ఇది పక్కా చేసుకున్నారా? లేదా ప్రతి స్థానంలో రెండు, మూడు కార్యక్రమాలు చేసేస్తే వజ్రోత్సవం అయిపోతుందా? కార్యక్రమాలు చేయండి, ఆహ్వానించండి, మేల్కొల్పండి ఇది అయితే చేయవలసిందే మరియు చేస్తున్నారు కూడా కానీ కేవలం కార్యక్రమం చేయటం కాదు, ఈ వజ్రోత్సవంలో వజ్రంగా తయారయ్యి, వజ్రాన్నే చూడాలి, వజ్రంగా తయారు చేయాలి ఇదే రోజూ మీరు చేసుకునే ఉత్సవం. రోజూ ఉత్సవం చేసుకుంటారా లేదా రెండురోజులు, నాలుగురోజులు, వారం రోజులు చేసుకుంటారా?

ఈ సంవత్సరంలో పిల్లల పట్ల బాప్‌దాదాకి ఉన్న శుభ ఆశ లేదా శ్రేష్ట శ్రీమతం ఏమిటంటే వజ్రంగా తప్ప ఇంకేవిధంగా అవ్వకూడదు. ఏది ఏమైనా కానీ వజ్రంలో మచ్చ పడకూడదు. ఒకవేళ ఏదైనా విఘ్నానికి లేదా స్వభావ సంస్కారాలకి వశం అయిపోయారు అంటే మచ్చ పడిపోయినట్లే. విఘ్నాలు అయితే రావలసిందే కదా? విఘ్నాలు వచ్చినప్పుడే విఘ్న వినాశకులు అనే బిరుదు లభిస్తుంది కదా! శత్రువు రాకుండా నేను విజయీని అని అంటే ఎవరైనా అంగీకరిస్తారా? అంగీకరించరు. అందువలన ప్రకృతి ద్వారా, ఆత్మల ద్వారా అయినా, అనేకరకాల పరిస్థితులు విఘ్నాలుగా వస్తాయి కానీ మచ్చ యొక్క ప్రభావం మనపై పడకుండా ఉండేటంత శక్తిశాలి వజ్రంగా ఉండాలి. ఉండగలరా?

ఈ వజ్రోత్సవ సంవత్సరం మహాన్ సంవత్సరం.విశేషమాసాలు జరుపుకుంటారు కదా! అదేవిధంగా వజ్రోత్సవ సంవత్సరం విశేషసంవత్సరం. ఈ సంవత్సరంలో బాప్‌దాదా అందరినీ నడుస్తూ, తిరుగుతూ ఫరిస్తాగా చూడాలని అనుకుంటున్నారు. కొందరు అంటున్నారు ఆత్మని చూసే ప్రయత్నం చేస్తున్నాం కానీ ఆత్మ చిన్న బిందువు కదా అందువలన శరీరం కనిపిస్తుంది. చిన్న బిందువు అందువలన ఆత్మ కనిపించటంలేదు. అయితే ఫరిస్తారూపాన్ని చూడండి. ఫరిస్తారూపం అయితే పెద్ద శరీరం ఉంటుంది కదా! బరువు కూడా లేదు! ఫరిస్తా అంటే ప్రకాశరూపం.

Created by Universal Document Converter

ఫరిస్తా స్వరూపంలో స్థితులై ప్రతికర్మ చేయండి. ఫరిస్తా రూపంలో పనిచేయలేము అనుకోకండి. చేయగలరా లేక సాకార శరీరం కావాలా ఎందుకంటే సాకార శరీరంతో అనేక జన్మలు ప్రేమ ఉంది. మరచిపోవాలి అనుకుంటున్నారు కానీ మరచిపోలేకపోతున్నారు. అందువలన బాప్‌దాదా అంటున్నారు మీకు శరీరాన్ని చూడటం అలవాటు అయిపోతే ఏమి పర్వాలేదు, ఇప్పుడు ప్రకాశ శరీరాన్ని చూడండి. శరీరమే కావాలనుకుంటే ఫరిస్తా కూడా ఒక శరీరంలాంటిదే. శివబాబా మరియు బ్రహ్మాబాబా అంటే మాకు చాలా ప్రేమ అంటారు కదా! ప్రేమ అంటే అర్థం సమానంగా అవ్వటం. బ్రహ్మాబాబా ఏవిధంగా అయితే ఫరిస్తా రూపమో అదేవిధంగా బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తా స్వరూపంలో స్థితులై ప్రతి కర్మ చేయండి. ఎందుకంటే వజ్రోత్సవం జరుపుకుంటున్నారు, స్థాపన అయ్యి 60 సంవత్సరాలు పూర్తి అయిపోయాయి విశేషంగా స్థాపనకి నిమిత్తం శివబాబాయే కానీ నిమిత్తంగా బ్రహ్మాబాబా అయ్యారు కదా! అలాగే మీరు కూడా స్వయాన్ని శివకుమారీ, కుమారులు అని పిలుచుకోరు కదా! బ్రహ్మాకుమారీ, కుమారులు అని అంటారు. అంటే బ్రహ్మాబాబా యొక్క స్థాపనాకార్యం యొక్క వజ్రోత్సవం జరుపుకుంటున్నారు. ఎవరి ఉత్సవం జరుపుకుంటున్నారో వారికి ఏమి ఇస్తారు? (బహుమతి) మీరందరూ కూడా బహుమతి ఇస్తారా? లేదా గులాబిపుష్పం తీసుకువచ్చి ఇచ్చేసి బహుమతి ఇచ్చేశాం అంటారా? కొందమంది ఏనుగు బొమ్మ, కొంతమంది గుఱ్ఱంబొమ్మ తీసుకుని వస్తారు. అవి అన్నీ మనోరంజనం కోసం. ఇది కూడా మంచిదే వాటిని చూసి అందరు సంతోషపడతారు. గుఱ్ఱం నాట్యం చేస్తుంది లేదా మనిషి బొమ్మ నాట్యం చేస్తుంది అని ఆ బొమ్మలను చూసి సంతోషపడతారు, అవి తీసుకురండి. కానీ బ్రహ్మాబాబా మనస్సుకి ఇష్టమైన బహుమతి ఏమి ఇస్తారు? ఎవరైనా బహుమతి ఇచ్చేటప్పుడు వీరికి ఏది ఇష్టం అని చూస్తారు కదా! ఇది ఇష్టపడతారా? లేదా? అనేది చూసుకుంటారు కదా! అలాగే బ్రహ్మాబాబాకి ఏది ఇష్టం? ఏ బహుమతి బాబాకి ఇష్టం అనిపిస్తుంది? నడుస్తూ, తిరుగుతూ ఫరిస్తా స్వరూపంగా ఉండటమే బాబాకి ఇష్టమైన బహుమతి. అందువలన ఫరిస్తాగా అవ్వండి. ఫరిస్తా రూపంలో ఏ విఘ్నం కూడా మీపై ప్రభావం వేయలేదు. మీ సంకల్పం, వృత్తి, దృష్టి అన్నీ డబల్ లైట్‌గా అయిపోతాయి. అయితే బహుమతి ఇవ్వడానికి తయారేనా? (తయారే) మీ అందరి మాట రికార్డ్ అయిపోతుంది. స్వర్ణిమ ప్రపంచం తీసుకురావడానికి ఫరిస్తా అవుతారు కదా! మంచిది. వజ్రం ఏవిధంగా అయితే మెరుస్తూ ఉంటుందో అదేవిధంగా ఫరిస్తా రూపం కూడా మెరుస్తూ ఉంటుంది. ఈ అభ్యాసం బాగా చేస్తూ ఉండండి.

అమృతవేళ లేస్తూనే నేనెవరు? అనేది స్మృతిలోకి తెచ్చుకోండి. నేను ఫరిస్తాను అని సంకల్పం చేస్తున్నారు మరియు అలా ఉండాలని అనుకుంటున్నారు అయినా కానీ ఫలితం చూస్తే లేదా ఫలితం వ్రాసి కూడా ఇస్తున్నారు దానిలో చాలామంది అంటున్నారు, ఎంత కావాలనుకుంటున్నామో అంత కాలేదు. 50 శాతం లేదా 60 శాతమే ఉంది అంటున్నారు. వజ్రోత్సవంలో కూడా ఈ శాతంలోనే ఉంటారా లేక పూర్తి శాతంలో ఉంటారా? ఎలా ఉంటారు? విదేశీయులు చెప్పండి ఇంకా శాతం ఉంటుందా? ఉంటుందా, ఉండదా? కొద్దిగా అవకాశం ఇమ్మంటారా! శక్తులలో శాతం ఉంటుందా? ఉండదు, అని ఉల్లాసంతో అనటంలేదు ఆలోచించి అంటున్నారు. డబల్ విదేశీయులు లేదా భారతవాసీయులు శాతం లేకుండా పూర్తిగా పాస్ అయిపోతే బ్రహ్మాబాబా ఏం చేస్తారో తెలుసా? (శభాష్ అంటారు) కేవలం శభాష్ అని అంటారా? ఇంకా ఏం చేస్తారు? రాజా

Created by Universal Document Converter

అమృతవేళ మిమ్మల్ని తన బాహువులలోకి తీసుకుంటారు. బ్రహ్మాబాబా బాహువులలో, అతీంద్రియ సుఖంలో ఊగుతున్నట్లు మీకు కూడా అనుభవం అవుతుంది. చిత్రాలలో చూపిస్తారు కదా తుఫాను వచ్చేసింది, నీళ్ళు పెరిగిపోయాయి అప్పుడు సర్పం ఛత్రచ్ఛాయగా అయ్యింది అని వారు శ్రీకృష్ణుని గురించి స్థూల విషయం చూపించారు. కానీ వాస్తవానికి ఇది ఆత్మిక విషయం. ఎవరైతే ఫరిస్తాగా అవుతారో వారి ఎదురుగా ఏ పరిస్థితి వచ్చినా లేదా ఏ విఘ్నం వచ్చినా కానీ బాబా మీ ఛత్రచ్ఛాయగా అయిపోతారు. చేసి చూడండి. ఎందుకంటే మామూలుగా బాప్‌దాదా చెప్పరు.

వజ్రోత్సవం జరుపుకుంటున్న పిల్లలు చేతులెత్తండి. బాప్‌దాదా వారితో మాట్లాడుచున్నారు. మీరందరు 14 సంవత్సరాలు యోగం అంటే తపస్సు చేసారు కదా ఎన్ని విఘ్నాలు వచ్చాయి కానీ మీకు ఏమైనా అయ్యిందా? బాప్‌దాదా ఛత్రచ్ఛాయగా అయ్యారు కదా! ఎన్ని పెద్ద పెద్ద విషయాలు జరిగాయి. మొత్తం ప్రపంచం, ముఖ్యమైన వారు, నేతలు, గురువులు అందరు వ్యతిరేకం అయిపోయారు కానీ బ్రహ్మాకుమారీలు ఒక్కరే అచంచలంగా ఉన్నారు. బికారీ జీవితం కూడా ప్రత్యక్షంగా చూశారు. తపస్యా సమయంలో రకరకాల విఘ్నాలు కూడా చూసారు. తుపాకులు, కత్తులు అన్నీ మీదకు వచ్చాయి కానీ బాబా ఛత్రచ్ఛాయగా ఉన్నారు కదా! ఏదైనా నష్టం జరిగిందా? పాకిస్తాన్‌లో ఉన్నప్పుడు అలజడులకు భయపడి జనం అందరు అన్నీ వదిలి పారిపోయారు. కానీ మీ సామాన్లతో టెన్నీస్ కోర్టు నిండిపోయింది. ఎందుకంటే మంచి వస్తువులని ఎలా వదులుతారు, వాటితో ప్రేమ ఉంటుంది కదా! అప్పట్లో సింధ్ నివాసీయులు వ్యతిరేకంగా ఉండేవారు, నిందించేవారు కానీ మరలా వారే సామానులు కూడా ఇచ్చారు. నమస్కారం పెట్టి పెద్ద పెద్ద వస్తువులని మీరు ఉపయోగించుకోండి అని ఇచ్చి వెళ్ళిపోయారు. ప్రపంచం వారికి అలజడిగా ఉంటే బ్రహ్మాకుమారీలకు అయిదురూపాయలకే కూరగాయల బండి ఇచ్చేసేవారు. అయిదురూపాయలకే కూరగాయలన్నీ వచ్చేసేవి. మీరు ఎంత ఆనందంగా కూరలు వండుకుని తినేవారు! ప్రపంచం వారు భయపడుతూ ఉండేవారు మరియు మీరు నాట్యం చేసేవారు. ఇలాప్రత్యక్షంగా చూసారు కదా! బ్రహ్మాబాబా, శివబాబా ఇద్దరూ చత్రచ్ఛాయగా అయ్యి ఎంత రక్షణగా స్థాపనాకార్యం చేశారు! వీరికి అనుభవం అయినప్పుడు మీరు అనుభవం చేసుకోలేరా? ముందు మీరు. ఎవరు ఎంత కావాలంటే అంత ఈ వజ్రోత్సవ సంవత్సరం బాప్‌దాదా యొక్క చత్రచ్ఛాయ మరియు బ్రహ్మాబాబా యొక్క ప్రేమను ప్రత్యక్షంగా అనుభవం చేసుకోగలరు. ఇది ఈ సంవత్సరం యొక్క వరదానం అంటే సహజ ప్రాప్తి. ఎక్కువ పురుషార్థం చేయవలసిన పనిలేదు. పురుషార్థంతో అలసిపోతున్నారు కదా! ఎప్పుడైనా ఎవరైనా పురుషార్థంతో అలసిపోతే ఆ సమయంలో వారి ముఖం చూస్తే బాప్‌దాదాకి చాలా దయ వస్తుంది. ఇప్పుడు ఏం చేస్తారు? ఏవిధంగా అవుతారు? ఫరిస్తా అవ్వాలి. ఫరిస్తా రూపంలో నడవటం మరియు తిరగటం ఇదే వజ్రంగా అవ్వటం. చాలా విలువైన, ఖరీదైన, మచ్చలేని వజ్రం యొక్క గుర్తు ఏమిటి? దానిని లైట్ ఎదురుగా పెడితే మెరుస్తుంది మరియు దాని నుండి కిరణాలు వస్తాయి, దానిలో రంగురంగులు కనిపిస్తాయి. అలాగే మీరు కూడా సత్యమైన వజ్రంగా, ఫరిస్తాగా అయినప్పుడు మీ యొక్క ఫరిస్తా స్వరూపంలో అష్టశక్తులు కనిపిస్తాయి. ఎలాగైతే ఆ వజ్రంలో కిరణాలు రూపంలో రంగులుగా కనిపిస్తాయో అలాగే మీరు కూడా వజ్రం అంటే ఫరిస్తా రూపంగా అయితే మీ నుండి అష్టశక్తుల యొక్క కిరణాలు అనుభవం అవుతాయి. కొందరికి మీ నుండి సహనశక్తి యొక్క అనుభవం

Created by Universal Document Converter

అవుతుంది మరియు కొందరికి మీ ద్వారా నిర్ణయశక్తి యొక్క అనుభవం అవుతుంది, కొందరికి ఒక శక్తి, కొందరికి ఇంకొక శక్తి యొక్క అనుభవం అవుతుంది. రేపటి నుండి క్రొత్త సంవత్సరం లేదా వజ్రోత్సవ సంవత్సరం ప్రారంభమవుతుంది. కనుక మీరు మొదటి నెలలో ఫరిస్తా రూపం యొక్క అభ్యాసం చేస్తే రెండవ నెలలో ఆ అభ్యాసం ఇంకా పెరుగుతుంది. మూడవ నెలలో ఇంకా పెరుగుతుంది. ఎంతెంతగా ఇలా పెరుగుతూ ఉంటుందో అంతంతగా మీ ద్వారా ఇతరులకి అనుభవం అవుతుంది. అర్థమైందా? ఇదే బ్రహ్మాబాబాకి ఇచ్చే బహుమతి. అందరూ ఇస్తారా లేక కొందరే ఇస్తారా?

మంచిది. మధువనం వారు కూడా బహుమతి ఇస్తారు కదా! అలాగే అనటంలో మధువనం వారు తెలివైన వారు.( జ్ఞాన సరోవరంలో కూడా మురళి వింటున్నారు) జ్ఞానసరోవరం వారు ఫరిస్తా అయిపోతారా? అనువాదం చేసేవారు, కరెంట్ ఏర్పాటు చేసినవారు, మైక్ ఏర్పాటు చేసినవారు అందరు డబల్ లైట్‌గా, ఫరిస్తాగా అవ్వాలి. కష్టం అనిపించటం లేదు కదా? 63 జన్మల నుండి ఈ శరీరంతో ప్రేమ ఉంది అయితే కష్టం అనిపించదా? ధృడ నిశ్చయం పెట్టుకుంటే నిశ్చయానికి విజయం అనేది చలించదు. పంచతత్వాలు లేదా ఆత్మలు ఎంతగా ఎదుర్కొన్నా కానీ వారు ఎదుర్కొంటారు మీరు ఇముడ్చుకునే శక్తి ద్వారా వారిని కూడా ఇముడ్చుకోవాలి. ఎందుకంటే స్థిరమైన నిశ్చయం ఉంది కదా. స్థాపన యొక్క ఈ 60 సంవత్సరాలలో బ్రహ్మాబాబా మరియు అనన్య (సాటిలేని) పిల్లలదే అద్భుతం. ఎప్పుడు నిశ్చయంలో అలజడి అవ్వలేదు. విజయం తప్పక రానే వస్తుంది, అనే మాట బ్రహ్మాబాబా ఎప్పుడు అనేవారు.

ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబా పిల్లలందరికి విశేష శుభాకాంక్షలు మరియు చాలా చాలా ప్రేమ ఇచ్చారు. ఎంతమంది ఉన్నా కానీ 4 లక్షలు అయినా, 14 లక్షలు అయినా కానీ అందరూ భుజాలే బ్రహ్మాబాబా యొక్క భుజాలు ఎంత విశాలమైనవి అంటే 14 లక్షల మందిని కూడా ఒక్కసారిగా భుజాలలో ఇముడ్చుకోగలరు. అందువలనే భక్తిమార్గంలో పరమాత్మ యొక్క విరాట రూపం చూపించారు, దానిలో అందరు ఇమిడి ఉంటారు. అందరు బ్రహ్మాబాబా యొక్క భుజాలలో ఇమిడి ఉన్నారు. చిన్న పిల్లలని ఎవరైనా ఏమైనా అనినా లేదా చేసినా తల్లితండ్రుల బాహువులలోకి వెళ్ళిపోతారు కదా! అలాగే మీరు కూడా చేయండి పిల్లలే కదా లేక ఇప్పుడు పెద్దవారు అయిపోయారా? 100 సంవత్సరాల వారు కూడా బాబా ముందు అయితే చిన్నపిల్లలే. మీకు కూడా ఏమైనా జరిగితే బ్రహ్మాబాబా యొక్క బాహువులలో లీనం అయిపోండి. ఇదైతే సహజమే కదా?

మంచిది. ఇవి వజ్రోత్సవం యొక్క విషయాలు. ఇప్పుడు దీనితోపాటు క్రొత్త సంవత్సరం కూడా జరుపుకుంటారు కదా! 12 గంటలతో ఈ సంవత్సరం పూర్తి అయిపోతుంది. ఇప్పుడు కొంచెం సమయం ఉంది. ఇంకా ఇప్పుడు పాత సంవత్సరంలోనే ఉన్నారు కానీ క్రొత్త సంవత్సరం జరుపుకుంటున్నారు. దానికోసమే వచ్చారు కదా? డబల్ విదేశీయులు దేనికోసం వచ్చారు? భారతీయులు అయితే వారి అవకాశం వచ్చింది కనుక వచ్చారు అయితే డబల్ విదేశీయులు ఎందుకు వచ్చారు? క్రొత్త సంవత్సరం జరుపుకోవటానికి, క్రిస్‌మస్ జరుపుకోవటానికి వచ్చారు. డబల్ విదేశీయులతో మాట్లాడటం కూడా బాప్‌దాదాకి ఇష్టం అనిపిస్తుంది. క్రొత్త సంవత్సరం జరుపుకోవాలంటే పాత సంవత్సరాన్ని ఏం చేస్తారు? వీడ్కోలు ఇచ్చేస్తారు. వీడ్కోలు అని కేవలం

Created by Universal Document Converter

నోటితో చెప్పేస్తారు లేదా పాతది వెళ్ళిపోతుంది, క్రొత్తది వస్తుంది అని చిత్రం తయారు చేస్తారు. కానీ పాత సంవత్సరానికి ఏవిధంగా వీడ్కోలు ఇస్తారు? కేవలం పాటలు పాడుకుని, నాట్యం చేసి ఎగురుతారు అంతేనా! ఏం పని చేస్తారు? ఈ సంవత్సరం సమాప్తి అయిపోతుంది, వీడ్కోలు తీసుకుంటుంది. మరలా ఈ సంవత్సరం ఎప్పుడు వస్తుంది? (5000 సంవత్సరాల తర్వాత) అంటే 5000 సం॥ల వరకు మీ నుండి వీడ్కోలు తీసుకుంటుంది. మీరు కూడా ఎవరైనా వెళ్ళిపోతున్నప్పుడు బహుమతి ఇస్తారు కదా! అయితే మీరు ఈ పాత సంవత్సరానికి ఏమి ఇస్తారు? ఏమైనా ఇస్తారా లేక ఖాళీగా పంపించేస్తారా? వెళ్ళిపో, వెళ్ళిపో అని పంపించేస్తారా? ఏమి ఇస్తారు? పాత సంవత్సరానికి ఏది ఇష్టం? పాత వస్తువులు అంటే ఇష్టం (బలహీనత ఇచ్చేస్తాం) బాప్‌దాదా చూస్తున్నారు, బలహీనతను ఇచ్చేస్తున్నారు, మరలా తిరిగి తీసేసుకుంటున్నారు. సంవత్సరం తెలివైనది అది 5000 సంవత్సరాల వరకు తిరిగి రాదు కానీ మీరు మీ పాత వస్తువులని తిరిగి ఎందుకు తీసుకుంటున్నారు? చీటి వ్రాసి ఇచ్చేస్తారు బాబా ఇంకేముంది, క్రోధముక్తులుగా అయిపోతాం... అని చాలా బాగా వ్రాస్తారు, ఆత్మిక సంభాషణ కూడా చేస్తారు. చాలా మంచిగా భుజాలు ఊపుతారు, అలాగే, అలాగే అంటారు. అయినా కానీ తిరిగి మరలా ఎందుకు తీసుకుంటున్నారో తెలియదు. పాత వస్తువులతో ప్రీతి పెట్టుకుంటున్నారు. మరలా మేమైతే వదిలేశాం కానీ అవి మమ్మల్ని వదలటం లేదు అంటారు. అయితే బాబా అంటున్నారు మీరు నడిచేటప్పుడు ఏదైనా ముళ్ళు కానీ, ఇంకా ఏదైనా గ్రుచ్చుకుంటే మీరు ఏంచేస్తారు? అది నన్ను వదులుతుందా లేదా నేను దానిని వదలాలా అని ఆలోచిస్తారా? ఎవరు వదులుతారు? మరలా వదిలేసినా అవి గాలిలో ఎగురుకుంటూ వస్తే మీరు ఏం చేస్తారు? ఉంచుకుంటారా లేక పాడేస్తారా? పాడేస్తారు కదా! అయితే ఈ పాత వస్తువులు ఎందుకు పడేయటంలేదు? మీకు ఇష్టంలేని వస్తువులు పొరపాటుగా మీ దగ్గరికి వస్తే వాటిని దాచి ఉంచుకుంటారా? పొరపాటున ఎవరైనా మీకు చెడు వస్తువులు ఇస్తే వాటిని అలమారాలో అలంకరించి ఉంచుతారా? పాడేస్తారు కదా! మరలా వాటి ముఖం కూడా కనిపించకుండా దూరంగా పారేస్తారు. అయితే వీటిని మరలా ఎందుకు తీసుకుంటున్నారు? మరలా తిరిగి తీసుకోండి అనేది బాప్‌దాదా యొక్క శ్రీమతమా? అవి అయితే తిరిగి వస్తాయి ఎందుకంటే వాటికి మీరంటే ప్రేమ కానీ మీకు ప్రేమ లేదు. వాటికి మీరంటే ఇష్టం కానీ మీకు అవంటే ఇష్టం కాదు. అయితే ఏమి చేయాలి? బాప్‌దాదా పిల్లలందరికి చెప్తున్నారు, పాత సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వటం అంటే మనస్సులో ఆలోచించిన విషయాలు ఎన్ని ఉన్నాయి? ఎక్కువగా ఉన్నాయా? (8విషయాలు) పాత సంవత్సరం యొక్క వీడ్కోలుతో పాటూ ఈ 8 విషయాలను కూడా మంచిగా అలంకరించి వీడ్కోలు ఇచ్చేయండి. అర్థమైందా? ఇవ్వగలరా? ఇచ్చే ధైర్యం ఉందా? (ఉంది) ఉంది అని తొందరగా అనేస్తారు ఇదే బాప్‌దాదాకి కూడా ఇష్టం అనిపిస్తుంది.

ఇప్పుడు ఈ సంవత్సరం అనేది అయిదువేల సంవత్సరాల వరకు వీడ్కోలు ఇచ్చేస్తుంది కనుక మీరు తక్కువలో తక్కువ ఈ చిన్న బ్రాహ్మణ జన్మ ఎక్కువ కాదు ఒకే జన్మ దీనిలో కూడా రేపటి నమ్మకం లేదు. ఆ పాతసంవత్సరమే 5000 సం॥లకి వీడ్కోలు ఇస్తుంటే మీరు తక్కువలో తక్కువ ఒక జన్మకి అయినా వీడ్కోలు ఇవ్వండి. ఇవ్వగలరా? అలాగే అని అయితే అంటున్నారు. మరలా అవి తిరిగి వచ్చేసినప్పుడు చాలా కష్టం, అస్సలు వదలటం లేదు. ఏం చేయము అని

Created by Universal Document Converter

అనుకుంటున్నారు. కానీ వదిలేస్తే వదిలిపోతాయి. అవైతే వదలవు కానీ మీరు వదిలేస్తే వదిలిపోతాయి ఎందుకంటే వాటిని మీరు బాగా ప్రేమించారు అందువలన అవి వదలవు, మీరే వదలవలసి ఉంటుంది. ధృడసంకల్పం మరియు సంపూర్ణ నిశ్చయం అనే "ట్రే"లో ఈ 8 విషయాలను అలకరించి పాత సంవత్సరానికి వీడ్కోలు ఇచ్చేయండి ఇక మరలా అవి రావు. నిశ్చయాన్ని కదపుకోకండి. ఏమయ్యింది, అయిపోతుంది, ఇప్పుడింకా రెండువేల సంవత్సరాలు పూర్తి అవ్వలేదు, రెండువేల సంవత్సరాలకు అంతా సరైపోతుంది, ఇలా నిశ్చయంలో సోమరితనం వచ్చేస్తుంది. బాప్‌దాదాకి కూడా చాలా మంచి మంచి విషయాలు చెప్తున్నారు, బాబా మీరు చింతించకండి, రెండువేల సంవత్సరాలకి పూర్తి అయిపోతుంది అని. ఇప్పుడింకా కొంచెం, కొంచెం ... అని అంటున్నారు. కానీ రెండు వేల సంవత్సరాలు అనే తారీఖు బాబా ఇవ్వలేదు, మీరు అలా రెండువేల సంవత్సరాల వరకు ఎదురుచూస్తూ ఉండండి, క్రొత్త ప్రపంచం ముందుగానే తయారైపోతుంది. అందువలన సోమరిగా అవ్వవద్దు. మాటిమాటికి రివైజ్ చేసుకోండి. ఎందుకు మర్చిపోతున్నారు? ఏదైనా పని ప్రారంభించేటప్పుడు చాలా బాగా ఆలోచిస్తున్నారు, నేను ఆత్మను, నేను ఆత్మను, వీరు కూడా ఆత్మ, ఆత్మ శరీరంతో ఈ పని చేయిస్తుంది అని మొదలు పెడుతున్నారు. కానీ పని చేస్తూ చేస్తూ ఆత్మ గుప్తం అయిపోతుంది. మీరు ఏ పని చేస్తున్నా దానిలో చేతిలో పాటు మనస్సు, బుద్ధి సహితంగా దానిలో బిజీ అయిపోతున్నారు. ఆత్మాభిమానిగా కొద్దిగా అవుతున్నారు. కానీ కర్మాభిమానిగా ఎక్కువ అయిపోతున్నారు! మరలా చెప్తున్నారు. బాబా నా ద్వారా ఏ పొరపాటు జరగలేదు. నేను ఎవరికి ఏమి చెప్పలేదు అని కానీ బాప్‌దాదా చెప్తున్నారు. మీరు ఆత్మాభిమాని కాకుండా కర్మాభిమాని అయితే ఆ సమయంలో ఫలితం ఏమి ఉంటుంది? ఆత్మాభిమాని స్థితి ఎంత ఉండాలో అంత ఉండదు. దీనికి విధి - మాటిమాటికి రివైజ్ చేసుకోండి. మాటిమాటికి పరిశీలించుకోండి. పని పూర్తయిపోయిన తర్వాత మరలా మీరు ఆలోచిస్తున్నారు కానీ అలా కాదు. ఎప్పటివరకు నిరంతరం ఆత్మాభిమాని అవ్వరో అప్పటివరకు ఈ సహజవిధి మాటిమాటికి రివైజ్ చేసుకోవాలి. రివైజ్ చేసుకుంటే ఉంటే మరలా తర్వాత ఆలోచించవలసిన అవసరం ఉండదు. రివైజ్ చేసుకోవడానికి సమయం ఉంటుందా లేక చాలా బిజీగా ఉంటున్నారా? ఎప్పుడైనా మీ చార్ట్ పరిశీలించుకునేటప్పుడు రెండు విషయాలు పరిశీలించుకోండి. ఒక విషయంకాదు. నేను చెడు చేయలేదు అంటే ఏమి పోగొట్టుకోలేదు అది అయితే మంచిదే కానీ ఎంత జమ చేసుకున్నారు? పోగొట్టుకోలేదు దీనికి అయితే శుభాకాంక్షలు కానీ పోగొట్టుకోలేదు మరియు సంపాదించుకోలేదు కూడా అటువంటి వారు ఏ లిస్ట్‌లోకి వెళ్తారు? కనుక పరిశీలించుకోండి, నేను ఎంత జమ చేసుకున్నాను ? అని. జమాఖాతా పరిశీలించుకోండి. ఎందుకంటే మొత్తం కల్పంలో రాజ్యం చేసినా, పూజింపబడినా కానీ ఇప్పుడు జమ చేసుకోవాలా లేదా ద్వాపరయుగంలో లేదా సత్యయుగంలో చేసుకుంటారా? నేను ఎంత జమ చేసుకున్నాను? అని పరిశీలించుకోండి. తక్కువలో తక్కువ ఇంత జమ చేసుకోండి, 21 జన్మలు ఉన్నత కుటుంబంలో ప్రాప్తి అనుభవిస్తూ ఉండండి. ఒకవేళ తక్కువగా జమ చేసుకుంటే త్రేతాయుగంలోకి వస్తారు, సత్యయుగం మిస్ అయిపోతారు. త్రేతాలోకి రావటం ఇష్టమేనా? మొత్తం మొట్టమొదటి సుఖం అయితే సూర్యవంశీయులే తీసుకుంటారు, చంద్రవంశీయులకి తర్వాత మిగిలినది లభిస్తుంది. కనుక జమాఖాతా పరిశీలించుకోండి. మొత్తం రోజంతటిలో ఎక్కువలో ఎక్కువ జమ చేసుకుంటే సహజంగానే మీరు

Created by Universal Document Converter

నిర్విఘ్నంగా అవుతారు మరియు ఫరిస్తారూపంలో స్థితులవుతారు. కనుక విధి ఏమి అయ్యింది? ప్రతి గంట రివైజ్ చేసుకోండి. ఏ అభిమానంలో ఉంటారు? ఆత్మాభిమాని అవుతారా?

బాప్‌దాదా అందరి చార్ట్ పరిశీలిస్తే మొత్తం 50 శాతం పిల్లలు ఇతరులని చూసి స్వయం సోమరిగా ఉంటున్నారు. అక్కడక్కడ మంచి, మంచి పిల్లలు కూడా చాలా సోమరితనంలోకి వచ్చేస్తున్నారు. ఇదైతే అవుతూనే ఉంటుంది.... ఇది ఇలా నడుస్తూనే ఉంటుంది... నడవనివ్వండి.....అందరు అలాగే నడుస్తున్నారు..... బాప్‌దాదాకు నవ్వు వస్తుంది, ఒకవేళ ఒకరు మోసపోతే వారిని చూసి మీరు సోమరితనంలోకి వచ్చి మోసపోతున్నారు అంటే మీరు తెలివైన వారా? ఈ సోమరితనం యొక్క పశ్చాత్తాపం చాలా చాలా పెద్దగా ఉంటుంది. ఇప్పుడు పెద్దగా అనిపించడంలేదు, అలాగే నడవండి.... కానీ బాప్‌దాదా అన్నీ చూస్తున్నారు, ఎంత సోమరిగా ఉంటున్నారు. ఎలా ఇతరులని క్రిందికి వెళ్ళిపోవటంలో అనుసరిస్తున్నారు? అని. బాప్‌దాదాకి అయితే చాలా దయవస్తుంది, పశ్చాత్తాపం ఘడియలు ఎంతో కఠినంగా ఉంటాయి అని. అందువలన సోమరితనం యొక్క అలకి, ఇతరులని చూసేటటువంటి అలకి ఈ పాత సం॥లో మనస్సు నుండి వీడ్కోలు ఇవ్వండి. కొద్ది సమయం ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నప్పుడు కొద్ది సమయం కోసం వైరాగ్యం వస్తుంది కానీ అది అల్పకాలిక వైరాగ్యం అవుతుంది. అందువలన బాప్‌దాదా ఏవైతే ముక్తి అయ్యే విషయాలు వినిపించారో వాటిపై చాలా ధ్యాస ఉండాలి. ఎంత పాత వారు అవుతున్నారో అంత చూస్తే పాతవారిలో సోమరితనం ఎక్కువగా వస్తుంది. మొట్టమొదటి ఉత్సాహం, ఆవేశం ఉండటంలేదు, చదువు యొక్క సోమరితనం కూడా వచ్చేస్తుంది, అన్నీ వినేశాము, అన్నీ తెలుసుకున్నాము అనుకుంటున్నారు. ఆలోచించండి, ఒకవేళ అన్నీ అర్థం చేసుకుంటే బాప్‌దాదా చదువు కూడా పూర్తి చేసేస్తారు. విద్యార్థికి చదువు అయిపోతే ఇక ఎందుకు చదువుకుంటారు? సమాప్తి చేసేస్తారు కదా! కానీ ఈ సోమరితనానికి వీడ్కోలు ఇచ్చేయండి. ఇతరులని చూడకండి, బాబాని చూడండి, బ్రహ్మాబాబాని చూడండి. ఒకవేళ ఎవరైనా మోసపోతుంటే మహారథీల పని మోసం నుంచి రక్షించటం అంతే కానీ స్వయం అనుసరించడం కాదు. పాత సంవత్సరానికి మంచిగా వీడ్కోలు ఇస్తారు కదా? ఇప్పుడు ఎంత సమయం అయ్యింది? పావు తక్కువ పది (9.45). ఇప్పుడిక రెండు గంటలు ఉంది. రెండు గంటలలో వీడ్కోలు యొక్క సామానులు తయారు చేయండి. బాప్‌దాదా చూస్తారు, బాబాకి బహుమతి ఇవ్వటంలో ఎక్కువ నెంబర్ డబల్ విదేశీయులు తీసుకుంటారా లేక భారతవాసీయులు తీసుకుంటారా? అని. ఇద్దరూ తీసుకుంటారు కదా? అవునా లేక కాదా చెప్పండి!

**నలువైపుల మెరుస్తూ ఉండే సత్యమైన వజ్రాలకి, సదా నిశ్చయం మరియు దృఢ సంకల్పం ద్వారా స్వయాన్ని సత్యమైన వజ్రంగా చేసుకుని, ఇతరులని కూడా తయారు చేసేవారికి, సదా బాప్‌దాదా సమానంగా డబల్‌లైట్ స్వరూపంలో స్థితులయ్యే శ్రేష్ఠాత్మలకు, సదా బాబా మరియు సేవ రెండింటిలో బిజీగా ఉండే మాయాజీత్ నుండి విశ్వరాజ్యభాగ్యజీత్ ఆత్మలకు, ఇలా సంగమయుగీ వజ్రాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter